Vol. V
No. 1

25th February, 1975
(Tuesday)
6 Phalgun, 1896, S.E

# THE ANDHRA PRADESH Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oral Answers to Questions. | 1 |
| Short-Notice Questions and Answers. | 24 |
| Matters under Rule 341: | |
| re: Refusal of Police Permission to hold public meeting near Charminar (Withdrawn) .. | 31 |
| re: Grading of Virginea tobacco. .. | 32 |
| re: Construction of an Incinerator in the compound of Dental Wing. .. | 34 |
| re: Exemption from payment of registration fees and stamp duty to co-operative societies. | 35 |
| re: Penalty on the excess consumption of electricity by small flour mills. .. | 35 |
| re: Increase in railway freight rates for iron and manganese ore. | 37 |
| Announcement | |
| re: Election of members to the Committee on Subordinate Legislation. | 39 |
| Calling Attention to matters of urgent Public Importance. | |
| re: Installation of Hanuman Idol in the land belonging to Muslim Wakf in Nalgonda town. . | 39 |
| re Police atrocities on Harijan women of Raghunathapalem. .. | 40 |
| re: Urgent need to start classes for Sanitary Inspectors Course .. | 46 |
| re: Damage to castor crop due to hailstorm in Nalgonda district. .. | 48 |
| re: Misappropriation of funds in the Superbazar, Secunderabad. .. | 51 |
| Voting of Demands for Grants for 1975-76: . | 51 |
| Demand No. XLIV—Multipurpose River Projects. , | 55 |
| Demand No. XLV—Irrigation. | 55 |
| Demand No. XLVI—Power Development. .. | 56 |
| Demand No. XXXV—Minor Irregation. ... | 141 |
| —(Discussion Contd.) | |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD
1976

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBI

## PRINCIPAL OFFICERS

**Speaker :** Sri R. Dasaratharama Reddy

**Deputy Speaker :** Sri Syed Rahmat Ali

**Panel of Chairmen:**
1. Sri Kaza Ramanadham
2. Sri Baddam Yella Reddy
3. Sri M. Yellappa
4. Dr. (Mrs.) Fathimunnisa Begu

**Secretary :** Sri G. Ramachandra Naidu.

**Assistant Secretaries:**
1. Sri M. Ramanadha Sastry
2. Sri P. Ranga Rao
3. Sri E. Sadasiva Reddy
4. Sri V. K. Viswanath
5. Sri S. Poornananda Sastry
6. Sri K. Satyanarayana Rao
7. Sri R. N. Sarma

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Twenty-Third Day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 25th February, 1975.

The House met at Half past Eight of the Clock.

( Mr Speaker Sri R Dasaratha Rama Reddy in the Chair )

## ORAL ANSWERS TO QUESTIONS.

### Telugu Typewriters purchased by the State Govt. from Remington Co., Calcutta

221—

* 4290 Q.-Sri Nallapareddy Sreenivasulreddy (Gudur):—Will the Chief Minister be pleased to state.

(a) the number of Telugu Type Writers purchased by the Government of Andhra Pradesh from the Remington Company, Calcutta since 1960,

(b) whether they are put to use ;

(c) whether the English Typists upto taluk level have already been given traning in Telugu Typewriting,

(d) how many more telugu typewriters are necessary for use in taluk level offices where telugu has been introduced as official language, and

(e) whether tenders will be called for the supply of the said numbers?

The Minister for Education (Sri M.V. Krishna Rao):—(a) 446,

(b) Yes Sir;

(c) English typists drawn from various Taluk and District level offices are being trained in Telugu typewriting by conducting classes at District Headquarters. So far, about 2,234 English typists have been trained, under this scheme. The training will continue till all English typists in the Districts are trained in Telugu Typewriting;

(d) 118 Telugu typewriters have so far been supplied to various Taluk level offices and about 700 more are required for supply to the remaining offices;

(e) Yes Sir· Competitive quotations are being obtained from all the manufacturers before purchases are made.

* An asterisk before the name indicates confirmation by the Member,

### TELUGU TYPEWRITERS SUPPLIED TO TALUK OFFICES

222—

* 5269-Q.—Sri M. Nagi Reddy:—Will the Chief Minister be pleased to state:

(a) the total number of Telugu Typewriters acquired by Govt. already;

(b) the number of Telugu Type writers sent to Taluk Offices;

(c) whether it is a fact that more than a hundred typewriters are lying idle at the Text Book Press in Hyderahad;

(d) if so, the reasons therefor,

(e) the total number of Telugu Typewriters required to our state for introducing Telugu at the District level from next Ugadi as declared by the Chief Minister; and

(f) the steps taken by the Government to acquire the necessary Typewriters?

Sri M. V. Krishna Rao:—(a) "396";

(b) 118–43 to Taluk offices and 75 to other taluk level offices;

(c) No, Sir. Only 27 typewriters are now with the Director of Printing, Stationery and Stores Purchase and not with the Text Book Press in Hyderabad.

(d) Since they are defective they have not been distributed;

(e) "About 2,000 Telugu Typewriters; and

(f) "A sum of Rs. 15 lakhs has been sanctioned for the purchase of 500 Telugu typewriters on top priority basis, during the current financial year. It has also been decided to provide another sum of Rs. 15 lakhs during the next financial year [for the purchase of 500 more Telugu Typewriters".

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి — సేకరించి ఉన్నటువంటి టైపు రైటర్సు ఖాళీగా ఉన్నాయనేటటువంటి విషయం యదార్థమేనా? సీలు ఓపెన్ చేయకుండా ఉండడం యదార్థమా? ఇంకా ఎంతమంది ఇంగ్లీషు టైపిస్టులకు తెలుగు టైపు రైటింగు ట్రెయినింగు ఇవ్వాలి? ఎప్పటిలోగా ఇస్తారు?

8-30 a.m. శ్రీ యం. వి. కృష్ణారావు:—తెలుగు టైపురైటర్సు వాడుకోడానికి సప్లయిచేయబడినవి. తాలూకా స్థాయిలోని అన్ని శాఖలలోను తెలుగు అధికార భాషగా ఉపయోగించాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. కాబట్టి అన్నిచోట్ల చేస్తున్నారని అనుకుంటాను. ఎక్కడయినా చేయకపోతే మీరు మాదృష్టికి తీసుకొని వస్తే విచారణచేస్తాము. 2,294 మంది ఇంగ్లీషు టైపిస్టులకు ఇంతవరకు ట్రెయినింగు ఇచ్చారు. ఇంకా ఉన్నవారికి కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—ఇప్పటికి 118 తెలుగు టైపురైటర్సు సరఫరా చేశాము ఇంకా 700 సరఫరా చేయాలని అన్నారు. పైన 446 టైపు రైటర్సు కొనుగోలుచేసినట్లు చెప్పారు. ఈ 446లో 118 మాత్రమే ఎందుకు సరఫరా చేశారు? ఆ 700 ఎప్పటికి సరఫరా చేస్తారు? ఏ కంపెనీలకు ఇండెంటు పెట్టారు? టెండర్సు కాల్ ఫర్ చేశారా? రేటు కంట్రాక్టుకు ఇచ్చారా?

శ్రీ యం. వి. కృష్ణారావు :—27 టైపురైటర్సు మిగిలినవి ఇవి డిఫెక్టుగా ఉండడంవల్ల, ఒక అక్షరం మీద ఇంకొక అక్షరం పడుతూ ఉండడంవల్ల డిస్ట్రిబ్యూట్ చేయలేదు. అవి రెక్టిఫై చేసి డిస్ట్రిబ్యూట్ చేస్తారు.

శ్రీ బి రామశర్మ :—ఆ మెషిన్సు డిస్ట్రిబ్యూట్ చేసిన తాలుకాలుఎన్ని ? చేయనివిఎన్ని ఉన్నాయి ? వాటికి ఎప్పటిలోగా డిస్ట్రిబ్యూట్ చేస్తారు?

శ్రీ యం. వి కృష్ణారావు :—తాలూకావారి ఇన్‌ఫర్మేషన్ లేదు. డిపార్టుమెంటు వారి ఇన్‌ఫర్మేషనుఉంది కావాలంటే టేబులుమీద పెడతాము 569 ఏఏ డిపార్టుమెంటుకు ఇచ్చింది పెడతాము

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట) : ఉత్పత్తి చేసేటటువంటి కంపెనీలు ఏవి ? ఏఏ కంపెనీలు మన దగ్గర టెండర్సు దాఖలు చేసినాయి ? తెలుగు టైపు రైటర్సును ప్రవేశపెట్టే నిర్ణయాన్ని ఎప్పుడు తీసుకున్నారు ? ఎప్పటిలోగా పూర్తిచేస్తారు ?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :—నిర్ణయం తీసుకొని చాలాకాలం అయింది. రెమింగుటన్, హాల్డా—ఈ 2 కంపెనీలవారు మనకు టెండర్సు ఇచ్చారు. రెమింగుటన్‌వారు 2,600 రు. లకు హాల్డావారు 2,800 రు లకు అయితే హాల్డావారు 1975కు మాత్రమే సప్లయి చేస్తామని అన్నారు. రెమింగుటన్‌వారు ఈ సంవత్సరం 200 సప్లయి చేస్తాము, ఇంకా కావాలని అంటే వచ్చే సంవత్సరం సప్లయి చేస్తామని అన్నారు.

శ్రీ సి వి. కె. రావు (కాకినాడ) :—తెలుగు భాషమీద మనం చాలా విపరీతమైన అభిమానాన్ని వెదజల్లుతున్నాము. ఇది కార్పొరేషనుల యుగం కదా. తెలుగు టైపు రైటర్లకు ఒక కార్పొరేషను ఎందుకు పెట్టకూడదు? నిరుద్యోగ ఎమ్. ఎల్. ఏలను కాని ఎమ్ ఎల్. సిలు కాని వారిని కాని చైర్మన్‌గా పెట్టవచ్చు కదా. ఈ విషయం జాగ్రత్తగా పరిశీలిస్తారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—దానికి సి.వి.కె. రావుగారే అర్హులు. దీనికి కార్పొరేషను పెట్టడానికి వీలులేదు. ఫారిన్ కంట్రీవారు తయారు చేసి సప్లయి చేయాలి. అందుచేత కార్పొరేషను పెట్టి మనం తయారు చేయాలంటే అది సాధ్యం కాదు

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):—తాలూకా ఆఫీసులలోను, జిల్లా ఆఫీసులలోను సరిపడు తెలుగు టైపు రైటర్సు సప్లయి చేయకపోతే ఎలాగ? సప్లయి చేయలేకపోతే ప్రభుత్వానికి ఉన్న పాలసీ ఎలాగ అమలు జరుగుతుంది? జిల్లా స్థాయివరకు తెలుగు టైపు రైటర్సు సప్లయి చేయడంలో జాప్యానికి గల కారణం ఏమిటి?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—దీనిలో జాప్యం ఏమి లేదు. త్వరగా ప్రయత్నాలు చేస్తున్నాము. 200 కన్నా సప్లయి చేయలేమని ఆ కంపెనీవారు అంటున్నారు. వచ్చే సంవత్సరానికి కూడా 15 లక్షల రు. లు అలాట్ చేసి ఉంచాము. తాలూకా స్థాయిలో అవసరమైతే కాపీలు వ్రాసి పంపించాలని చెప్పడం జరిగింది.

శ్రీ జి కోటయ్య:— తెలుగు అధికార భాషగా పెట్టాలని నిర్ణయం తీసుకొని చాలా కాలం అయిందని మంత్రిగారు చెబుతున్నారు ఇంకా జాప్యం చేయడానికి కారణమేమిటో కనీసం వచ్చే ఉగాదినుంచి అయినా తెలుగును అధికార భాషగా అమలు చేయడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎమ్. వి. కృష్ణారావు :—తాలూకా స్థాయిలో ఇంప్లిమెంటు చేయడానికి గతసంవత్సరమే ఉత్తర్వులు ఇచ్చాము. చేస్తున్నారు అయితే కొన్ని ఇబ్బందులు ఉన్నాయి టైపురైటర్సు వల్ల. తాలూకా స్థాయిలో ఇబ్బందులు లేకుండా అవసరమైతే కాపీలు వ్రాసి పంపించమని చెప్పడం జరిగింది. జిల్లా స్థాయిలో టైపురైటర్సు లేకపోవడంవల్ల కొంచెము కష్టం అవుతుంది, జిల్లా స్థాయిలో కూడా వెంటనే పెడతాము.

శ్రీ వి బి తిరుమలయ్య(వికారాబాద్):—ఇప్పుడు తాలూకా ఆఫీసుల్లో తెలుగు టైపు నేర్చుకొన్నవాళ్లేలేరు కాబట్టి అక్కడ ట్రయినింగు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ ఎమ్. వి కృష్ణారావు: — నేర్చుకున్నవారు చాలామంది ఉన్నారు. టైపు రైటర్సు లేవు

శ్రీ పి బి. తిరుమలయ్య:—ఎక్కడా లేరు.

శ్రీ ఎమ్ వి. కృష్ణారావు:— 2,204 మంది ఇంగ్లీషు టైపిస్టులకు ఈ ట్రయినింగు ఇచ్చారు.

8-40 a m శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :— అధ్యక్షా, తెలుగు అధికార భాషగా ప్రవేశపెట్టడానికి ఎప్పుడో నిర్ణయం తీసుకొన్నాము అన్నారు. మన కార్లపైన, స్కూటర్సపైన నెంబరు ప్లేట్స్ తెలుగు అక్షరాలలో ఉంటే—మన రాజధాని లోనే పోలీసువారు ఒప్పుకోవటంలేదు. దానిని గురించి ప్రభుత్వం ఏమి చెబుతారు?

శ్రీ ఎం. వి. కృష్ణారావు :— సభ్యులు చెప్పిన సూచన బాగానే ఉన్నది. ఆ సూచన పరిశీలన చేస్తాము,

## DIGGING OF CANALS UNDER GUNTUR CHANNEL

223—

*4780-Q. Sri D. Krishna Reddy (Narasaraopeta) :—Will the Chief Minister be pleased to state ;

(a) whether the Government are aware that a number of land acquisition cases are pending in the courts in respect of the lands acquired by the Government for digging of canals under Guntur channel; and

(b) if so, whether the Government will think of alternative methods for preventing the land-lords from going to courts so that the work of digging of canals may not be deferred?

The Minister for Medium Irrigation (Sri V. Krishnamurthy Naidu) :—(a) No Land acquisition cases in respect of lands acquired by the Government for digging of canals under Guntur Channel are pending now in the Courts.

(b) Does not arise.

ఇక్కడి ఒకటి మాత్రమే పెండింగ్‌లో ఉంది. అది కోర్టులో ఉంది. అది 26 కు పోస్టు చేసినారు. 26 న డిస్పోజ్ ఆఫ్ అవుతుంది.

## DISTRIBUTION OF PROFITS TO CANE-GROWERS FROM SALE OF NON-LEVY SUGAR

224—

* 5151 Q.—Sarvasri A. Hanumantha Rao (Kovvur) and Vanka Satyanarayana .—Will the Minister for Agriculture be pleased to state :

(a) whether any agreement has been reached between the managements of private, Government and co-operative sugar factories and the Government of Andhra Pradesh and the sugar cane growers of Andhra Pradesh about the distribution of the 40% of the additional profits earned throught the sale of non-levy sugar for the year 1971-72 and for the subsequent seasons ;

(b) if so, the factories which have violated the said agreement ;

(c) the additional amount paid per tone for the seasons of 1971-72 and 1972-73 according to the said agreement and whether the amount paid is fully in accordance with the Tripartite agreement , and

(d) if not, the action taken by the State Government ?

The Minister for Agriculture (Sri J. Chokka Rao) :— (a) An agreement has been reached between the managements of Nizam Sugar Factory Limited, and the Co-operative Sugar Factories and the Government of Andhra Pradesh only.

(b) None.

(c) The information is furnished in the Statement placed on the table of the House.

(d) Does not arise.

Statement Laid on the Table of the House in Reply to Part (C) of the L. A. Q. No. 5151 (Starred).

| Sl. No. | Name of the Sugar Factory | Additional per tonne 1971-72 Rs. | Amount paid for the sessions 1972-73 Rs. |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| Cooperative Sugar Factories : | | | |
| (1) | Amadalavalasa | 13.70 | 9.70 |
| (2) | Chodavaram | 7.30 | 9.60 |
| (3) | Chittoor | 14.30 | 17.80 |
| (4) | Palakol | 12.60 | 11·00 |
| (5) | Nizamabad | 1.40 | Exempted |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| | Co-operative Sugar Factories—Contd. | | |
| (6) | Etikoppaka | 18.00 | 15.60 |
| (7) | Anakapalli | 13.90 | 15.00 |
| (8) | Thandana | 5.00 | 11.50 |
| | Government Company | | |
| (9) | Nizam Sugar Factory Ltd. | 14.60 | Exempted. |

శ్రీ వంకా సత్యనారాయణ:— మంత్రిగారు అసలు ఒడంబడిక కుదరలేదు అని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు పిలిచిన మీటింగులో తమరు కూడా పాల్గొన్నారు. వ్రాతమూలకమైన ఒడంబడిక కుదరకపోయినా నోటి ఒడంబడిక అయినా కుదిరినదా? ఒక వేళ కుదిరినట్లయితే—యీ ప్రభుత్వము కోపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలకు ఇచ్చిన డైరెక్షన్ ప్రకారం ప్రయివేట్ ఫ్యాక్టరీలు ఇస్తున్నవా? లేదా?

శ్రీ జె. చొక్కారావు — ప్రయివేట్ ఫ్యాక్టరీ వారితో ఒప్పందానికి రావటానికి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదు. ఈ తీసుకొన్నటువంటి నిర్ణయాన్ని—ప్రయివేట్ ఫ్యాక్టరీలకూడ ఇవ్వాలని ప్రతి సంవత్సరము ప్రయివేట్ ఫ్యాక్టరీల వారిని వత్తిడి చేస్తున్నాము. కొంతమంది ఇస్తున్నారు కొంతమంది యివ్వడము లేదు. ఇప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ప్రయత్నం చేస్తున్నది

శ్రీ ఎ హనుమంతరావు:—ఇపుడు ముఖ్యమంత్రిగా ఉండిన వెంగళరావుగారు అప్పుడు ఇండస్ట్రీస్ మినిస్టర్ గా ఉండి—ట్రయిపార్టేట్ కాన్ఫరెన్స్ పెట్టి—ఈ ప్రయివేట్ మిల్లు యజమానుల చేత 40 శాతం ఫ్రీ మార్కెట్ సుగర్ లో వచ్చిన అదనపు లాభంలో రైతులకు యిచ్చేటట్లు ఒప్పించారు. ఇపుడు వ్యవసాయ మంత్రిగారు దానిని కాంట్రడిక్ట్ చేస్తూ అరకమైన ఒప్పందం జరగలేదు అంటున్నారు. అది నిజమా? అబద్ధమా? ఫ్రీమార్కెట్ సేల్ లో వచ్చిన ప్రాఫిట్ ను కొన్ని ఫ్యాక్టరీలు పంచిపెడుతున్నాయి, కొన్ని ఫ్యాక్టరీలు పంచిపెట్టటంలేదని వ్యవసాయ మంత్రిగారు ఒప్పుకొన్నారు. ఈసంవత్సరం 120 రు. లు మినిమమ్—స్టాట్యుటరీ బైండింగ్ ఇచ్చిన—ఫ్రీమార్కెట్ సేల్ లోది ఇప్పిస్తామని వ్యవసాయ మంత్రిగారు అనేక స్టేట్ మెంట్స్ ఇచ్చారు. కాని, యీరోజువరకు ప్రయివేటు మిల్లు యజమానులు స్టాట్యుటరీ మినిమమ్ యే పే చేస్తున్నారుగాని ఫ్రీమార్కెట్ సుగర్ లోనుండి 120 రు లు పే చేయటంలేదు. ఆవిధంగా పే చేయకపోవటానికి కారణం ఏమిటి? వారి ఒప్పందం ప్రకారంగా వారు అమలు జరపటానికి తీసుకొన్న చర్యలు ఏమిటి?

శ్రీ జె. చొక్కారావు:— 71 లో మన స్టేటు గవర్నమెంటు రైతులకు ఎక్కువ ఇప్పించాలనే ఉద్దేశంతో ఒప్పున నిర్ణయంచేసి పబ్లిక్ సెక్టార్ లో, కోపరేటివ్ సెక్టార్ లో ఉన్న మిల్స్ లో—అవి ప్రభుత్వ అధీనంలో ఉన్న ఫ్యాక్టరీలుకనుక అక్కడ క్రమంగా అమలుజరిపించటం జరుగుతున్నది. ప్రయివేట్ మిల్స్ యజమానులను ఎన్నోసార్లు మనం పిలిచి వారిపైన వత్తిడి తెస్తున్నాముగాని—

మనకు అధికారం లేకపోవటంవల్ల కొంతమంది ఉల్లంఘిస్తున్నారు. ఉల్లంఘించిన వారిని ఎరెస్ట్ చేస్తున్నాము. ఎరెస్ట్ చేసిన దానిమీద కొంతమంది ఇవ్వటము, కొంతమంది ఇవ్వకుండా పోవటం జరుగుతున్నది. ఈ సంవత్సరము ప్రభుత్వం చాలామంది ఉత్పత్తిదారులతో సంప్రదించి 120 రు.లు అడ్‌హాక్ లెవీస్ పైన దాని ధర నిర్ణయించి, ఓపెన్ సేల్‌లో వచ్చే 50 పర్సెంట్ పైన కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉన్నది కనుక దానిని నియమావళిలో చేర్చి యీ సంవత్సరం నిర్ణయం తీసుకోవటం జరిగింది ఈ 50 పర్సెంట్ బదులు మన రాష్ట్రంలో 66 పర్సెంట్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సూచన చేసింది పబ్లిక్ సెక్టార్‌లో ఉన్న ఫ్యాక్టరీ, కో-ఆపరేటివ్ సెక్టార్‌లో ఉన్నవి దీనిని అంగీకరించినవి. ప్రయివేట్‌వారు మినిమమ్ ప్రైయిస్ ఒకరిద్దరు ఇస్తున్నారు. మిగిలినవారు ఇవ్వటం లేదు. 66 పర్సెంట్ ఓపెన్ సేల్‌లో వచ్చిన దానిని ఇవ్వటానికి వారు ఒప్పుకొనటం లేదు దానికొరకు రాష్ట్ర ప్రభుత్వం (ఇపుడు సీజన్ స్టార్ట్ అయినది కనుక) శాసనంలోగాని రూల్సులోగాని ఏదైనా మార్పు తెచ్చి దానిని అమలు చేయాలనే విషయం గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నాము కేంద్ర ప్రభుత్వంతో యీ విషయంలో సంప్రతింపులు చేస్తున్నాము మనం అధికారం చేపట్టేంతవరకు వారిపైన వత్తిడి చేసి అమలు చేయటానికి మనము చూడవలసి ఉంటుంది.

శ్రీ పి. శ్రీరామమూర్తి (నాగరికటకం) —అధ్యక్షా మంత్రిగారు సెల విచ్చినట్లు 71–72 సంవత్సరం నుండి ప్రాఫిట్ బోనసు 40 శాతం ఇవ్వవలసిన పరిస్థితి సుగర్ ఫ్యాక్టరీలకు ఉన్నది. ఆముదాలవలస ఫ్యాక్టరీ 71–72 నుండి మూడు ఎకౌంట్స్ సబ్‌మిట్ చేశారు ఒక ఎకౌంట్ చూపి—ఇన్‌కమ్‌టాక్స్ వారికి లాస్ చూపించారు గ్రోయర్స్ రిజల్యూషన్ పాస్ చేసి మాకు ప్రాఫిట్ బోనసు ఇవ్వమంటే—ఆడిట్ రిపోర్ట్‌లో లాస్ గ చూపించారు. స్టాఫ్‌కు ప్రాఫిట్‌లో మినిమమ్ బోనసు ఇవ్వమంటే మూడున్నర లక్షలు ఇస్యూ చేశారు. దీని గురించి నేను గవర్నమెంట్‌కు మన మంత్రిగారికి మెమోరాండం పంపించాను. సుగర్ ఫ్యాక్టరీ ఎకౌంట్స్ అన్నీ ఒకే మాదిరిగా ఉండాలిగాని వేరువేరుగా ఎట్లా ఉంటాయి ఆ ఫ్యాక్టరీలో ఎకౌంట్స్ సరిగా ఉండేటట్లు చూసి—రైతులకు సవ్యంగా లాభం పంచేటట్లు చూస్తారా ?

శ్రీ జె. చొక్కారావు :—ఆముదాలవలస ఫ్యాక్టరీ '1–72 లో 13.70పై ఎక్‌స్ట్రా ఇవ్వవలసిన దానిలో ఇచ్చారు. 72–73 లో 9 రూ. 70 పై.లు ఇచ్చారు వారి ఎకౌంట్‌లో ఏవైనా పొరపాట్లు ఉంటే—గౌ. సభ్యులు ఇచ్చిన పిటీషన్ ప్రభుత్వం ఎగ్జామిన్ చేస్తుంది. దానిని పరిశీలించినంతవరకు ఆ ఎకౌంట్స్ గురించి నేను ఇపుడు ఏమీ చెప్పలేను.

శ్రీ ఎం ఓంకార్ :— గత సంవత్సరం చల్లపల్లి సుగర్ ఫ్యాక్టరీ మీద కాల్ అటెన్షన్ వచ్చినపుడు మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. లెవీ కానటువంటి సుగర్ మీద వచ్చే దానిలో 40 శాతం రైతులకు, 40 శాతం మిల్లు యజమానులకు, 20 శాతం కార్మికులకు ఇవ్వాలని—కేంద్ర ప్రభుత్వముయొక్క ఆమోదంతో, వారి సలహా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఆ రకమైన నిర్ణయం

చేశారు. అవి చాలా ప్రయివేట్ ఫ్యాక్టరీలు అమలు జరపటం లేదనే విషయం అపుడు చెప్పినపుడు—అమలు జరిపేటట్లు చూస్తామని అప్పుడు మంత్రిగారు మాట ఇచ్చారు. ఆ దృష్ట్యా—రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ ఉండేటట్లు—కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి—ఏదైనా చట్టాన్ని తీసుకువస్తారా ? మన ప్రభుత్వం నుండి గన్ని రకాల సహాయం తీసుకొని ఆ మిల్లులు నడుపుతున్నప్పుడు, ప్రభుత్వము, మిల్లు యజమానులు, రైతులు—యీ ముగ్గురు కలిసి చేసుకొన్న ట్రయిపార్టైట్ ఒప్పందాన్ని ధిక్కరించే ధైర్యం ఆ ప్రయివేట్ మిల్లు యజమానులకు ఎట్లా వస్తుంది ? ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగిస్తుందా ?

8-50 a.m. శ్రీ జె. చొక్కారావు :—చల్లపల్లి షుగర్ ఫ్యాక్టరీలో 71—72 లో 14 రూ. 68 పై. ఇవ్వాలిగాని, వారు దానిని ఇపుడు ఇస్తామని ఒప్పుకొంటున్నారు 72—73 లో 8 రూ. 10 పై. 73—74 లో 12 రూ. 50 పై. ఇచ్చారు ఇపుడు మనకు శాసన రూపకంగా అధికారం లేదు కనుక కొంత ఇబ్బందులు చేస్తున్నారు. ప్రభుత్వం వారికి ఏదో అండగా ఉన్నదని అనుకోవటం తప్పు ప్రభుత్వం చిత్త శుద్ధితో ఆ రైతులకు మేలు చేయించాలనే ప్రయత్నం చేస్తున్నది. ఈ శాసనాన్ని కూడ మార్చే విషయం త్వరలోనే చేస్తామనే విశ్వాసం కనబడుతున్నది.

శ్రీ ఎమ్. నారాయణరెడ్డి (బోధన్ :—చట్టం క్రింద రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలు లేవు. చట్ట రీత్యా వారిపై ఒత్తిడి తెచ్చే పరిస్థితి లేదు అని చెప్పారు. షుగర్ కేన్ పర్‌చేజ్ అండ్ రెగ్యులేషన్ యాక్ట్ 1961, స్టేట్ యాక్ట్ యున్నది. దానిలో సెక్షన్ 19 ప్రైస్ ఫిక్సేషన్ విషయంలో దానిని సవరిసే రాష్ట్ర ప్రభుత్వానికి ఆ అధికారాలు వస్తాయి. ఈ అసెంబ్లీ, కౌన్సిలే పాస్ చేయాలి. మూడు నాలుగు ఏండ్ల నుంచి ఈ సవరణ ఎందుకు చేయలేదు ? కేంద్ర ప్రభుత్వానికి నిర్ణయం చేసే అధికారం ఉన్నా అన్ని రాష్ట్రాలలో ప్రైవేటు రంగంలో ఉన్న చక్కెర ఫ్యాక్టరీలు అమలు చేశాయి. ఎక్కడా అమలు చేయనటువంటి కంప్లయింట్స్ లేవు. ఈ రాష్ట్రంలో తప్ప, దయచేసి యిప్పుడైనా సెక్షన్ 19 సవరించి అధికారాలు తీసుకుంటారా? ఇతర రాష్ట్రాలలో అమలు అవుతున్నది. యిక్కడ ఎందుకు అమలు కావడం లేదు మన యంత్రాంగంలో ఏమి లోపాలు ఉన్నాయి? అన్ని పరిశీలించి అమలు చేయిస్తారా?

శ్రీ జె. చొక్కారావు:—గౌరవసభ్యులకు చాల అనుభవం యున్నది. చాల సంవత్సరాలనుండి శాసన సభలో ఎన్నో సలహాలు యిస్తున్నారు. వారు చెప్పిన సవరణ వ్యవసాయ శాఖ, యిండస్ట్రీస్ శాఖలు. లా డిపార్ట్‌మెంట్ పరిశీలన చేస్తున్నవి. ఒకటి రెండు రోజులలో లా డిపార్టుమెంట్ ఒపీనియన్ వచ్చిన తరువాత ప్రభుత్వం ఆలోచించి ఏమి చేయాలో చర్యలు తీసుకుంటుంది ?

*శ్రీ ఎన్. వెంకయ్య (కొడంగల్) :—ప్రైవేటు షుగర్ ఫ్యాక్టరీస్ వారు వారికి నిర్దేశించిన ప్రాంతాలలో ఉన్న రైతులను యిగ్నోర్ చేస్తూ, యితర ప్రాంతాల వారి దగ్గర తక్కువ ధరకు తీసుకుంటున్నారు అటువంటి దానిని అరికట్టడానికి ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది ?

శ్రీ జె. చొక్కారావు:—జూన్‌లో ఉరడి, వారి చెరుకు తీసుకోకపోతే అటువంటి కంప్లయింట్స్ వస్తే వెంటనే చర్య తీసుకుంటాము.

శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం) :—కో-ఆపరేటివ్ షుగర్ మిల్స్ ఫ్రీ మార్కెట్‌లో అమ్మే చక్కెర ఏ బేసిస్ మీద చేస్తున్నది టెండర్స్ పిలుస్తున్నదా? ఏ రేట్ మీద టెండర్స్ పిలుస్తున్నది. కొనుగోలుదారుకు ఏ ధర మీద అమ్ముతున్నది? ఆ విషయం వివరంగా చెప్పాలి.

శ్రీ జె. చొక్కారావు :-- లెవీ పోగా మిగిలినది ఫ్రీ సేల్ టెండర్స్ పిలుస్తున్నారు. మార్కెట్‌లో ఏ ధర ఉన్నదో అదే పిలుస్తున్నారు అంత కంటె తక్కువ అమ్మాలి అనేటట్లయితే గ్రోయర్స్‌కు యివ్వలేరు.

శ్రీ ఎ. హనుమంతరావు :—ప్రైవేటు మిల్లు యజమానులు ఏ రకమైన ఎమౌంట్ పే చేశారో యిందులో వివరాలు లేవు. ప్రైవేటు మిల్లు యజమానులు, వీరు ఒప్పందం పడినట్లా పడనట్లా? నా ప్రశ్నకు జవాబులేదు. ఒప్పందం జరిగినట్లు నాకు తెలుసు. ట్రైపార్టైట్ మీటింగులో నేను ఉన్నాను 1971-72 సంవత్సరంలో. ఏ పరిస్థితులలోను వారు యివ్వకపోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని పేపర్స్‌లో స్టేట్‌మెంట్స్ వచ్చిన మీదట మేము అడుగుతున్నాము. గత సంవత్సరం ఈ క్వశ్చన్ వేస్తే యిప్పటికి వచ్చినది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 50 పర్సెంట్ స్టాట్యుటరీ పాయింట్ చేసినప్పుడు, ఫ్రీ మార్కెట్ సేల్ 66 పర్సెంట్ యిచ్చే స్థలాలలో ప్రైవేట్ యజమానులు మినిమమ్ 103 వేస్తున్నారు. చాగల్లు ఫాక్టరీ అలా పే చేస్తున్నది. మినిమమ్ చేస్తున్నాయి అదనంగా చేయడంలేదు వాటిపై చర్య తీసుకొని ప్రైవేటు యజమానులు ఏ ప్రకారం చెల్లించారో ఆ వివరాలు కూడ యిప్పించమని కోరుతున్నాను.

శ్రీ జె. చొక్కారావు — మనకు అధికారం లేనిది, ఒప్పందం చేసినమాట సభలో ఉపయోగించకుండా మాట్లాడాను. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని వారు అమలు చేయడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నాము ప్రైవేటు ఫాక్టరీస్ గతంలో ఎంత యిచ్చారో వివరాలు గౌరవసభ్యులు కోరినట్లు ఉంటే, మొత్తం సభముందు పెట్టమన్నా పెట్టడానికి సిద్ధంగా ఉన్నాను ఈ సంవత్సరంకూడ మనం నిర్ణయం చేయడం, మనం వారితో ఒప్పించడానికి ప్రయత్నం చేయడం, అమలు చేయించడానికి ప్రయత్నం చేయడం, వారు ఉల్లంఘించడం జరుగుతూ ఉంటుంది. శాసన రూపంగా ఒక నిర్ణయానికి వచ్చేవరకు దీనికి నేను సమాధానం చెప్పలేను.

శ్రీ సంగ సత్యనారాయణ :—నేను వేసిన ప్రశ్నలోనే ప్రైవేటు ఫాక్టరి యజమానులు ఏ ఏ ఫాక్టరీవారు యిచ్చారు, యివ్వలేదు అని స్పష్టంగా ఉంది. వీరు అంటే భయం లేదని చెప్పినప్పుడు ఆ రహస్యం ఎందుకు బైటపెట్టలేదు? అది బైటపెట్టాలి కోఆపరేటివ్ ఫాక్టరీ మనది కాబట్టి చెప్పారు. ప్రైవేటు వారంటే భయం. ట్రైపార్టైట్ సమావేశంలో స్పష్టంగా ముఖ్యమంత్రిగారు కూడ చెప్పారు అమలుజరుపుతామని. వారు అమలు జరపము అని ప్రభుత్వాన్ని ఛాలెంజి చేశారు వారు అనేక సౌలభ్యాలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తీసుకుంటూ రైతులకు యివ్వకుండా ఉండడం న్యాయంకాదు. ఇవ్వాలని చెప్పినప్పటికి వారు ప్రభుత్వాన్ని ధిక్కరించినప్పుడు ప్రభుత్వానికి అధికారము, ధైర్యము ఉండి రైతులకు యిప్పించాలనే అభిప్రాయం మీకు ఉన్నదా? యజమానులకు

తెర్మినేషన్ చేశారు కాబట్టి లొంగిపోతున్నారు. తే పోతే మిగాడు [illegible] ఎందుకు తీసుకురాలేదు. మీ పార్టీ తీర్మానం చేసినది, అసెంబ్లి తీర్మానం చేసింది. ధైర్యంలేదు. సెంట్రల్ ప్రభుత్వం అధికారం యున్నది ఎందుకు [illegible] చేయరు ?

శ్రీ జె. చొక్కారావు :—ఉత్పత్తి దారుల ప్రతినిధులు [illegible], గౌరవ సభ్యులు నారాయణరెడ్డిగారు, వంక సత్యనారాయణగారు, [illegible] గారు చాలమంది మాట్లాడారు. రైతు సంఘాని [illegible] చిన వారు. మేము నిర్ణయం చేసిన ధర, రైతు సంఘాలలో రైతును [illegible] ఆశించాను

శ్రీ వంక సత్యనారాయణ :—రైతులకు శక్తిలేదు అంటున్నారు. ప్రభుత్వానికి పోలీసు బలగం యున్నది, అధికారం యున్నది.

శ్రీ జె. చొక్కారావు :—రైతులకు శక్తిలేదు అనలేదు. (అంతరాయము) గౌరవసభ్యులు వంక సత్యనారాయణగారికి ఎటువంటి అనుమానం [illegible] లేదు. ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోబోతున్నదో, ఎట్లా ఆలోచిస్తున్నదో గౌరవ సభ్యులకు తెలుసు. ఇటువంటి పరిస్థితులలో రైతాంగానికి సహాయం చేయాలి. నిరాశ కల్పించకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో వున్నది. మీ అందరి [illegible] రైతులకు చేయగలిగిన మేలు అందరము చేద్దాము.

## AMBULANCE CARS IN MEDICAL AND HEALTH DEPT.

225—

* 5610 Q.—Smt. J. Eshwari Bai (Yellareddy):—Will the Minister for Health and Medical be pleased to state:

(a) the number of Ambulance Cars now available with the Medical and Health Department and when were those purchased;

(b) the number of them in working condition and the number declared unfit or unroadworthy; and

(c) whether there is any proposal to purchase more number of Ambulance cars and supply to the needy hospitals in the State?

* The Minister for Health (Sri K. Rajamallu):—48. A Statement showing the approximate year of purchase of each vehicle is placed on the Table of the House.

| (b) No. of Vehicles in working condition. | No. proposed for condemnation. |
|---|---|
| 39. | 8. One is off the road for body-rebuilding. |

(c) There is no proposal to purchase new Ambulance Cars. But it is proposed to convert some condemned Jeep trucks into Ambulances.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE WITH REFERENCE TO ITEM (a) OF L A Q (STARRED) Q. No. 5610.

| Sl. No. (1) | Vehicle No. (2) | | | Make. (3) | Approximate year of Purchase. (4) |
|---|---|---|---|---|---|
| I. | VISAKHAPATNAM | | | | |
| | 1. | APV | 5253 | Dodge | 1965 |
| | 2 | APV | 265 | Studebaker | 1955 |
| | 3. | APV | 8417 | Dodge | 1969 |
| | 4. | APV | 8777 | Std 20 | 1968 |
| | 5. | APV | 8393 | Dodge | 1968 |
| | 6. | AAV | 2850 | Temp. Metador | 1973 |
| II | EAST GODAVARY | | | | |
| | 7. | ADB | 91 | Std. 20. | 1967 |
| III | WEST GODAVARY | | | | |
| | 8. | APW | 4967 | Dodge | 1967 |
| | 9. | APW | 6200 | Dodge | 1968 |
| | 10. | APW | 8192 | FC 160 | 1972 |
| IV | KRISHNA | | | | |
| | 11. | ADB | 3126 | Std 20 | 1967 |
| V | GUNTUR | | | | |
| | 12. | ADX | 4205 | Temp Viking | 1967 |
| | 13 | AAG | 1783 | Std. 20 | 1973 |
| VI | NELLORE | | | | |
| | 14. | APN | 1081 | Fargo | 1957 |
| VII | CHITTOOR | | | | |
| | 15. | APC | 4914 | Dodge | 1968 |
| VIII | KURNOOL | | | | |
| | 16. | APQ | 1332 | Dodge | 1955 |
| | 17. | APQ | 2228 | Dodge | 1961 |
| | 18. | APQ. | 2023 | Bedford utila | 1962 |
| IX | MAHBOOBNAGAR | | | | |
| | 19. | APM | 1126 | Dodge | 1968 |
| X | KARIMNAGAR | | | | |
| | 20. | APR | 1147 | Dodge | 1968 |

| (1) | (2) | | | (3) | (4) |
|---|---|---|---|---|---|
| XI | WARANGAL | | | | |
| | 21. | APO | 2097 | Bedford | 1959 |
| | 22 | F/R | | Std 20 | 1974 |
| | 23 | APO | 1781 | Std. 20 | 1969 |
| | 24 | APO | 337 | International | 1967 |
| XII | KHAMMAM | | | | |
| | 25. | APR | 213 | Dodge | 1948 |
| XIII | NIZAMABAD | | | | |
| | 26. | APJ | 236 | Dodge | 1948 |
| XIV | HYDERABAD DIST & TWIN CITIES | | | | |
| | 27 | APX | 4763 | Chevrolet | 1948 |
| | 28. | APX | 1913 | Dodge | 1949 |
| | 29 | APY | 3754 | Fargo | 1959 |
| | 30. | APU | 8588 | Bedford | 1965 |
| | 31. | ADY | 1485 | Std. 20 | 1968 |
| | 32. | ADY | 3769 | Dodge | 1969 |
| | 33. | ADY | 2913 | Std. 20 | 1968 |
| | 34. | APX | 8108 | Dodge | 1953 |
| | 35. | ADY | 9103 | Renault | 1970 |
| | 36. | APQ | 3782 | Tempo | 1966 |
| | 37. | MPD | 2116 | Amb. Std. Wgn | — |
| | 38. | ADX | 8601 | Volks Wagon | — |
| | 39. | ADX | 8303 | Fargo | — |
| | 40. | F/R | — | Std. 20 | 1974 |
| | 41. | APY | 3540 | Std Baker | 1947 |
| | 42. | APY | 1596 | Chevrolet | 1948 |
| | 43. | APY | 3856 | Stud. Baker | 1955 |
| | 44. | ADY | 2054 | Std. 20 | 1968 |
| | 45. | APX | 3505 | Std. Herald | 1967 |
| | 46. | APT | 1983 | Commer | 1949 |
| XV | ADILABAD | | | | |
| | 47. | API | 992 | Tempo. Viking | 1969 |
| | 48. | API | 876 | Fargo | 1962 |

9-00 a.m. శ్రీ జి కోటయ్య:— టేబుల్ పైన పెట్టిన ఇన్ఫర్మేషన్ ప్రకారం చూస్తే—ప్రకాశం జిల్లాలో ఒక్క ఎంబులెన్స్ కార్ కూడా లేనట్లు తెలుస్తున్నది. జిల్లా ఏర్పడి చాలాకాలం అయింది. ఇంతవరకూ ఎంబులెన్స్ కార్ యివ్వకపోవడానికి గల కారణమేమిటి? వెంటనే ఎంబులెన్స్ కార్ ఇచ్చే ఏర్పాటు చేస్తారా?

*శ్రీ కె. రాజమల్లు — ప్రకాశం జిల్లాకు లేనిమాట నిజమే. ఓల్డ్ కార్స్‌ను కన్వర్టు చేసి, అన్ని జిల్లా హెడ్ క్వార్టర్స్‌కు సప్లయిచేయడానికి ప్రయత్నిస్తున్నాం

శ్రీ యం. ఓంకార్ :— ఇప్పుడు మన రిక్వయిర్ మెంట్ ఎంత? ఆ రిక్వయిర్ మెంట్ పూర్తిచేయడానికి మీరు ఎంత టైము తీసుకుంటారు ?

*శ్రీ కె. రాజమల్లు:— రిక్వయిర్ మెంట్ – నన్నడిగితే – మొత్తము మీద తాలూకా హెడ్ క్వార్టర్సుకు అన్నింటికీ యివ్వాలని వుంది. అయినప్పటికి, అంత ధనంలేదు కాబట్టి, పాత కార్స్ వున్నాయి. అవి పనికిరావడంలేదు, వాటిని కన్వర్టు చేసి, వీలయినంత త్వరలో, వన్ ఇయర్ లో తాలూకా హెడ్ క్వార్టర్సుకు అందజేయాలని ప్రయత్నిస్తున్నాం.

శ్రీ పి. సన్యాసిరావు (విశాఖపట్టణం—2):— విశాఖపట్నం కింగ్ జార్జి హాస్పిటల్ ఎంబులెన్స్ కార్ వుంది. మంత్రిగారు ఇక్కడ ఎలా కూర్చున్నారో అలా ఆ గేటు దగ్గర అది కూర్చున్నది. ఎన్నోమాట్లు కింగ్ జార్జి హాస్పిటల్‌కు వెళ్ళినప్పుడు అక్కడ అదేవిధంగా చూస్తున్నాం. దానిని రిపేర్ చేయడానికి మీరు ఎందుకు బాధ్యత తీసుకోలేదో సెలవిస్తారా ?

*శ్రీ కె. రాజమల్లు:—రిపేరు చేయించడానికి బాధ్యత తీసుకున్నాం.

ఒక గౌరవ సభ్యుడు:— పబ్లిక్ కాంట్రిబ్యూషన్ 50 పర్సెంట్ యిస్తే ఆ తాలూకా హాస్పిటల్‌కు ఎంబులెన్స్ యిచ్చే అవకాశం ఏదయినా వుందా ?

*శ్రీ కె. రాజమల్లు: — తప్పనిసరిగా వుంది

శ్రీ పి. శ్రీరామమూర్తి :— శ్రీకాకుళం జిల్లా విషయము యిందులో ఎత్తలేదు. డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ లో ఎంబులెన్స్ లేకపోవడం చాలా విచారకరం. మోర్ దేన్ 50 బెడెడ్ హాస్పిటల్స్‌లో - శ్రీకాకుళం జిల్లాలో—వున్న వాటిలోనయినా ప్రొవైడ్ చేస్తారా ?

*Sri K. Rajamallu:— I am making all efforts to see that each Taluq Head quarter is supplied with an Ambulance car.

శ్రీ బి. రామశర్మ (దేవరకొండ):—కొన్నిచోట్ల జిల్లాలో వున్న వే మూలపడ్డాయి తాలూకాలలో అసలే లేవు. కొన్నిచోట్ల ప్రైమరీ హెల్తు సెంటర్సుకు కూడా యిచ్చారుగదా. అవయినా పనిచేస్తున్నవా, లేదా ? పనిచేయకుండా మూలపడివున్నవి ఎన్ని ?

*శ్రీ కె. రాజమల్లు: — ప్రైమరీ హెల్తు సెంటర్సుకు సంబంధించినవి కొన్ని ట్రక్కులు కూడా వున్నాయి. ఆ ట్రక్కులు కూడా యిప్పుడు వర్కుషాపులో రిపేరు చేసి, ఎంబులెన్స్‌గా కన్వర్టు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

శ్రీ బి. బసప్ప (ఉరవకొండ):— ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్సులో ఒక ఎంబులెన్స్ కారు ఏర్పాటుచేస్తామని మంత్రిగారు మనవిజేశారు. సబ్-తాలూకాలుగా వుండి, ఇండిపెండెంటు సబ్-తాలూకాలుగా పరిగణించేవాటికి దీనిలో స్కోప్ యివ్వడానికి ప్రయత్నం చేస్తారా ?

*శ్రీ కె. రాజమల్లు:—ఉపయోగించడానికి ఎవరైనా స్టాక్ కాంట్రిబ్యూషన్ కాస్తో కూస్తో యిచ్చేది వుంటే తప్పకుండా ఆలోచిస్తాం.

*శ్రీ ఎన్. వెంకటయ్య — ఈ టేబుల్ పైన పెట్టిన లిస్టు ప్రకారము సుమారు 20 వెహికిల్స్ హైదరాబాదు సిటీలోనే వున్నాయి. ఇంకా 21 జిల్లాలకు 21 లేనట్లుగా కనబడుతున్నది. ప్రజానీకం గ్రామాలలో ఎక్కువగా ఉంటారు. వారికి అవసరమైన సౌకర్యం చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. సిటీలో తక్కువ అవసరం పడుతుంది కాబట్టి, వీటన్నింటినీ జిల్లాలకు తరలిస్తారా?

*శ్రీ కె. రాజమల్లు: — ప్రభుత్వపై బాధ్యత వుంది కాబట్టి, నేను మనవి చేశాను, అన్ని ప్రాంతాలకూ సప్లయ్ చేయడానికి ఏర్పాట్లు చేయబడుతున్నవి.

### HOUSE SITES TO JOURNALISTS IN NELLORE TOWN

226—

*4798-(T) Q.—Sarvasri P. Sriramamurthy and Ch. Parasuram Naidu (Parvathipuram) :—Will the Minister for Revenue be pleased to state .

(a) the number of Journalists to whom house sites have been given in Nellore town by the Government, the number of Journalists for whom houses are being constructed ;

(b) the amount sanctioned by the Government for the above project ;

(c) the number of well to-do people who have their own buildings and moveable and immoveable properties among those in the said project and their names ;

(d) whether all the persons in the above project are working Journalists ; whether any of them have submitted fake certificates ;

(e) whether allotments of houses or sites have been made to two or three persons belonging to the same family ; and

(f) whether a State service or Officer or Houses Panel will be appointed to enquire in to the irregularities in this matter ?

*The Minister for Revenue (Sri P. Narsa Reddy) :—

(a) 24 Journalists of Nellore Town were granted house-sites.

House for 22 Journalists are being constructed by the Housing Board.

(b) Government have not sanctioned any amount for the construction of houses to Journalists.

(c) The particulars are placed on the table of the House.

(d) It is reported that all are working Journalists.

No fake certificates have been produced by them.

(e) No Sir.

(f) As there are no irregularties in granting houses or house-sites to Journalists, the appointment of a State Service Officer or a House Panel to enquire into the matter, does not arise.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE VIDE CLAUSE-C-OF THE L. A. Q NO. 4793-I (STARRED.)

It is reported that there are no well to do people among the Journalists who were alloted House sites and that out of the 24 Jourualists, the following (15) members do not posses house or sites or lands or any other moveble or immoveable properties either in their names or in the name of their family members.

1. Sri M. M K. Mohiddin.
2. Sri Bandi Gopal Reddy.
3. Sri T. Parthasarathy.
4. Sri P. V. Subba Rao.
5. Sri K. Dasarathararami Reddy.
6. Sri P. S. Ranga Swamy.
7. Sri G Venkateshwarlu.
8. Sri Paturu Subbaiamaiah.
9. Sri C. V. Sesha Reddy.
10. Sri Salam Baig.
11. Sri G. R. Krishnamurthy.
12. Sri G. Dasaratha ramaiah.
13. Sri M. Subramanyam
14. Sri Akula Subramanyam.
15. Sri C. Jagannadham.

The remaining 9 Journalists are having some share in their Joint Family properties as noted below.—

1. Sri M. Pattabhiram :—He owns 1/8 share in the Joint family house at Nellore. He owns no lands

2 Sri G. C Kondaiah —He owns 1/3 share in the Joint family house and Acs. 5 00 of wet land in Vasili village of Atmakur Taluk, Nellore district

3. Sri L. Audisesha Reddy —He has no house. He owns Acs. 5-00 dry land in Kodurupadu village of Nellore taluk.

4. Sri P Gopala Krishna Rao :—He has no house, He owns Acs. 5.00 dry land in Pinnepalli village

5. Sri T Sundararami Reddy :—He has 1/3rd share in the joint family house at Nellore and owns 5-00 acres of land in Eduru village of Nellore Taluk.

6. Sri G Vishwanatham :—He owns 1/4th share in the joint family house. He owns no lands any where.

7. Sri N. Sreeramamurthy :—He has 1/3rd share in the joint family house and owns Acs.3-00 wet land in Gudipallipadu village of Nellore taluk.

8. Sri N. Gopalakrishnaiah :—He has 1/5 share in the joint family house and owns no lands.

9. Sri Kotra Audiseshaiah :—He has no house but ows Acs. 5-00 of dry land in Buja Buja Nellore village of Nellore taluk

శ్రీ పి. శ్రీరామమూర్తి :—15 మందికి ఏ ప్రాపర్టీ లేదు వీరికి హౌస్ సైట్స్ ఎలాట్ చేశాము అన్నారు, యీ జర్నలిస్టులకు. కొంతమంది విషయంలో

వన్ థర్డ్ షేర్, వన్ ఫోర్త్ షేర్ వున్నట్లు చెప్పారు. అదేమిటో తెలియజేయాలి తరువాత, దీనికి సంబంధించిన ప్రొసీజర్ ఏమిటి? స్థలాలు ఇస్తున్నారా, ఇవ్వకూడదా? దీనికి సంబంధించి గవర్నమెంటు పెట్టి వున్న ఇన్‌ఫర్‌మేషన్ ఏమిటి?

*శ్రీ పి. నరసారెడ్డి :—అక్కడ జర్నలిస్టులు - వారు ఒక కోఆపరేటివ్ ఏర్పాటు చేసుకున్నారు వారికి ప్రాపర్టీ వుందా? అని అడిగారు కొంత మందికి జాయింట్ ఫామిలీలో షేర్ వుంది కొంత మందికి లేదు. వర్కింగ్ కోఆపరేటివ్ ఏర్పాటు చేసుకున్న దృష్ట్యా అక్కడ యివ్వడం జరిగింది.

శ్రీ సిహెచ్. పరశురామ నాయుడు :—ఈ వన్ థర్డ్ షేర్ అన్ ది జాయింట్ ఫామిలీ అంటే-బహుశా ఫాదర్ అండ్ సన్స్, మైనర్ సన్స్ అయి వుండవచ్చు, జాయింట్ ఫామిలీలో షేర్ అంటే-ఆ డిటెయిల్స్ ఏమిటో చెప్ప గలరా? తరువాత, యీ ఫెసిలిటీ నెల్లూరు జిల్లాలోనే కలిగించారా: లేక మరొక ప్రాంతంలో కూడా యిచ్చారా?

శ్రీ జె. వెంగళరావు :—వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ హైదరాబాద్ సిటీలో ఇచ్చాము. సాధ్యమైనంత వరకు అన్నిచోట్ల యిస్తున్నాము.

Sri Ch Parasurama Naidu :—What exactly is the position " 1/3rd family" We want to know That aspect is not clear. Simply 1/3rd in a Joint Family is a very vague term. Whether the Manager of a Joint Family with only two minor sons coming just like a family unit? Is it the suggestion?

Mr. Speaker.—Is it minor sons and major sons......

*Sri P Narasa Reddy :—I do not have the information about the entire family history, But I would like to invite hon'ble Member's attention that Sri Pattabhi Ram owned a residential house and it is estimated Rs 2,000/-, Another journalist's 1/3rd share which is estimated Rs. 4,000- 1/3rd share of another journalist is estimated Rs.3,000. 1/5th share of another working journalist is estimated to be Rs. 700/-.

Sri A Sriramulu (Eluru):—Sir, this matter is not so straight from the answer the Minister is trying to make. Many of the journalists in the list are not journalists. It is incorrect to state that all these are jourualists Sri C V. Shesha Reddy (Item no. 9 in the list) is not a journalist; he is a Sarpanch of Madamanoor Village. Another gentleman, Mr. G. C. Kondaiah, Ex. M.L.A. has decent bungalow in Nellore Town and Mr. Sesha Reddy too has got a big bungalow in his farm and the Minister is simply asserting without going into the details that the matter is very straight and that no enquiry is necessray. The matter is very fishy. There are hundreds of persons in Nellore town. There is no point in giving so much priority and preference to well-to-do people who are staying themselves as journalists. Atleast now will the Minister ask the First Member, Board of Revenue to investigate into the matter and give correct report?

*Shri P. Narasa Reddy :-Sir, there is nothing fishy about it, Mr' G. C. Kondaiah has got 1/3rd share in his titled house and a landed property of 5 acres in Vasali village of Atmakur Tq. of Nellore District and that is estimated to be Rs. 3,500/-. About Mr. C V Sesha Reddy, the report said that he is a journalist. Simply because he is a Sarpanch, could he be precluded from working journalists?

Shri A. Sriramulu:—On what grounds he is a journalist? I do not know why the Minister asserted on every thing? After all, we are trying to help you so that you get good image of your administration. When we are helping you , you don't want to take our help This is, I say, a very shady transaction. For example, Sri N. Sriramamurthy has got a beautiful bungalow and if you want toestimate Rs. 4,000 or Rs.5,000. on each bungalow, I don't know on what grounds you have been able to calculate. You cannot get even a hut for Rs 5,000/. That is what our Finance Minister said yesterday. Sir, I put a straight question. This is no-body's affair. You are interested and we are also equally interested in protecting the image of the Government. This matter is not free from doubt. Why don't you get this matter investigated by a member, Board of Revenue, because the Collector is a local man under pressure.

*Sri P. Narasa Reddy :—Sir, the total value is Rs. 15,000/— and the ⅓rd share comes to Rs, 5,000/—.

This is not a very serious matter as the Hon'ble Member wants to make out. A Housing Corporation has been organised by them. We have allotted sites to them. Where is the question of my trying to conceal anything here How is the image of the Government going to be affected. We are not trying to conceal anything, what is there to conceal?

We are trying to be of help to the Working Journalists, so that they could be a little free from worries and be able to do the reporting impartially and efficiently. That they are not put to any hardships without houses, we have given them these house-sites.

STALLS GIVEN TO PRIVATE INDIVIDUALS IN HYDERABAD SUPER BAZAR

227—

* 5301 -Q-Sri P. Sanyasi Rao :—Will the Minister for Co-operation be pleaced to state:

(a) whether it is a fact that some of the stalls in the 'Kalpalatha' Super Bazar of Hyderabad are given to private individuals and if so what are those stalls and the name of those individuals,

(b) whether monthly rent is being collected for these private stalls or whether a percentage of the sale proceeds is collected,

(c) whether it is a fact that the profitable toys counter was closed and given to an emplyoee of the same Super Bazar in the

name of his minor son on monthly rent, foregoing the profitable percentage; and

(d) if so, the reasons therefor ?

The Minister for Co-operation (Sri B. Subba Rao): —(a) Yes Sir. A list of stalls with the names of private individuals to whom they have been allotted is placed on the Table of the House.

(b) Yes Sir. Some stalls are allotted on rental basis and some on commission basis.

(c) & (d) Toys counter which was run by the Super Bazar for sometime was closed. It was allotted to a private person on rental basis. It was subsequently noticed that the individual was the minor son of an employee. The lease deed has since been executed on 6-2-1975 by his partner who is a major.

Statement placed on the Table of the House in answer to clause (a) of. L. A. Q No. 5301

LIST OF STALLS ALLOTTED TO PRIVATE PERSONS OR DEPARTMENTS ON RENTAL BASIS

| Sl No | Name of the stall | Name of the stall holder |
|---|---|---|
| 1. | State Bank of Hyderabad | Bank authorities |
| 2. | Pork stall | Animal Husbandary (Piggery Devolopment Department). |
| 3. | Fish stall | Hyderabad Fishermen Co-operative Societies. |
| 4 | Eggs stall | Animal Husbandry (Poultry Devolopment Department). |
| 5. | Chikken stall | Sri H. Shankara Rao. |
| 5. | Tailoring unit | Sri M. Babu Rao. |
| 7. | Ice-cream stall | A.P. Dairy Development Corporation. |
| 8. | H.M.V. Records | M/s. Guddi & Co. |
| 9. | Indalium stall | Sri K. Bhoopala Reddy. |
| 10. | Leather Goods | Leather Industries Devolopment Corporation, A.P. |
| 11. | Toys stall | Sarvasee Omprakash & D. Satyanarayana. |
| 12. | Fish Home | Sri S. R. Gandertar |

STALLS ALLOTED ON COMMISSION BASIS

| | | |
|---|---|---|
| 1. | Pappad sale counter | 1. M/s. S. K. Home Industries. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 2 | Pappad sale counter | II. M/s. Balaji Home Industries. |
| 3. | Pappad sale counter | III. Sree Devi Home Industries. |
| 4. | Crockeries sale | Sri K. S. Chatvai. |
| 5. | Khadi Cloth counter | The Telangana Khadi Gramodyoga Samithi. |
| 6. | Readymade textile Goods counter. | I. M/s. S. B. Rams & Co. |
| 7. | Readymade textile goods counter. | II. M/s Jeelien garments. |
| 8. | Readymade textile goods counter. | III. M/s. M. K. Traders. |
| 9. | Readymade textile goods counter. | IV. M/s. Ruby Dresses. |
| 10. | Indian coir goods counter. | Sri Thomas P. John. |
| 11. | Handicrafts counter | Mallik Moazm Jahn. |
| 12. | Bangles counter | Mohd. Omer, |

శ్రీ పి. సన్యాసిరావు :—ఉద్యోగి తాలూకు మైనర్ సన్ అన్నారు. 9-10 a.m.
మైనర్సుకు ఎక్కడైనా కొట్లు అద్దెకు యివ్వడం జరుగుతుందా? అతను ఉద్యోగి అతని మైనర్ సన్ పేరుపెట్టి, తాను సూపరింటెండెంటుగా వుండి కల్పలత నుంచి జీతం తీసుకొంటూ, తన మైనరు సన్ పేర టాయస్ దుకాణం పెట్టించి కమిషను వల్ల లాభాలు సంపాదిస్తున్నారు ఈ విషయం ప్రభుత్వానికి తెలుసా?

శ్రీ బి. సుబ్బారావు :—అప్లికేషనులో ఓం ప్రకాష్—మైనరు, డి. సత్యనారాయణ అనేవారి సంతకాలున్నాయి. డి. సత్యనారాయణ అనేవారు కాంటాక్టు చేయడం వల్ల—వారికి యివ్వడం జరిగింది: కొద్ది రోజుల తరువాత నోటీసు చేయడం వల్ల సత్యనారాయణ తొలగించి—డీడ్ ఎక్జిక్యూట్ చేశారు.

శ్రీ పి. సన్యాసిరావు :—ఆ డి. సత్యనారాయణ ఏ వూరి మనిషి? అతని ఎడ్రసు తెలుసా?

శ్రీ బి. సుబ్బారావు :—హైదరాబాదు.

శ్రీ పి. సన్యాసిరావు :—హైదరాబాదులో ఎక్కడ వున్నాడు? అతనికి వున్న ఆస్తి ఎంత?

శ్రీ బి. సుబ్బారావు :—ఆ వివరాలు లేవు.

శ్రీ పి. సన్యాసిరావు :—కల్పలత దొంగతనాలకు కల్పలత అయిపోయింది. అక్కడ ఒక ఉద్యోగి మొత్తం సంతకాలు పెట్టి షాపు రన్ చేస్తూ సూపర్ బజారుకు నష్టాలు కలిగిస్తున్నాడు కదా ?

శ్రీ బి. సుబ్బారావు :—అతనికి షాపు యివ్వడం నిజమే. కానీ, 250 రు.లు అద్దె నెలకు నిర్ణయించడం, అతని నుంచి రెండు నెలల అద్దె అడ్వాన్సుగా తీసుకోవడం జరిగింది. అతనే 7 వేల రూపాయల విమ్మత్తుగల స్టాల్ కట్టాడు. అతను రెగ్యులరుగా పే చేస్తున్నారు. ఓం ప్రకాష్ ఉద్యోగి కుమారుడు అనేది వాస్తవమే, పొరపాటు చేయడం జరిగింది, దానిమీద నేను ఎంక్వయిరీ చేసి యాక్షను తీసుకుంటానని మనవి చేస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఓం ప్రకాష్ తన కుమారుడు—తాను ఎంప్లాయి అయివుండి కమిషను బేసిస్ మీద కాకుండా—అతనికి రెంటల్ బేసిస్ మీద షాపు యిచ్చారు. టాయస్ కమిషను బేసిస్ మీద అమ్మినప్పుడు సూపర్ బజారుకు నెలకు కనీసం 1500 రు.లు లాభం వస్తోంది. ఇప్పుడు రెంటల్ బేసిస్ మీద అతను లాభాలు తెచ్చుకొంటున్నాడు. ఇదికూడా ఫిక్టిషస్ ట్రాన్సాక్షన్. దీనివల్ల ఆ మేరకు సూపర్ బజారుకు నష్టం వస్తున్నది. అందువల్ల ఎంక్వయిరీ చేసి చర్య తీసుకుంటారా ?

శ్రీ బి. సుబ్బారావు :— తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాము. రుజువయితే యాక్షను తీసుకుంటాము ఆ టాయస్ అందరూ చూచి ముట్టుకోవడంవల్ల పాడైపోతున్నాయి, దానివల్ల టాయస్ మీద నష్టం వస్తోందని పర్చేజ్ కమిటీవారు చెప్పడం జరిగింది. ఆ స్టాల్ లాభంమీద వడుస్తోంది. ఏమైనప్పటికీ, ఎంక్వయిరీ చేయించి తప్పు చేసినవారిమీద చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

Sri Syed Hasan (Charminar): —It is a fact that these Vendors, for getting stalls, have to pay through their nose a share of the profit to the authorities; and when the stalls are opened they have to make supplies to these authorities "privately" ?

శ్రీ బి సుబ్బారావు :— వివరాలు లేవు. తెలుసుకొని చెబుతాను.

శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ :— ఉద్యోగి సత్యనారాయణ పేరుపెట్టి ఫోర్జరీ చేసినవారికి స్టాల్ ఎలాటుమెంటు యివ్వడం జరిగింది. అది నిజమైతే వారిపైన యాక్షన్ తీసుకుంటారా?

శ్రీ బి. సుబ్బారావు :— ఓం ప్రకాష్, సత్యనారాయణ యిద్దరూ అప్లికేషన్సు పెట్టారు. ఓం ప్రకాష్ మైనరు అయినమాట నిజమే. అది తెలిసినతరువాత సత్యనారాయణ పేరుతో డీడ్ ఎక్జిక్యూట్ చేయడం జరిగింది. మైనరు పేరుతో ఎందుకు యిచ్చారో కనుక్కొని, ఎంక్వయిరీ చేసి యాక్షను తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు (కంభంపాడు) :— 7 వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. కొంత కమిషను వచ్చింది అని చెప్పారు. సూపర్ బజారు మేనేజిమెంటు ఆ పెతనుమీద 7 వేల రూపాయల పెట్టుబడి పెట్టలేకపోయిందా? [illegible] కాని

ఏమిటి? సూపర్ బజారు లో శేషములో వారు ప్రయివేటు వారికి లైసెన్సులిచ్చి వ్యాపారం చేయించడం జరిగితే సూపర్ బజారులు పెట్టిన దానివల్ల వచ్చే ప్రయోజనం నిరర్థకమవుతుంది కదా?

శ్రీ బి. సుబ్బారావు :—అన్నీ యివ్వలేదు. సూపరుబజారుకు లాభదాయకంగా లేని పరిస్థితులలో బోర్డు నిర్ణయిస్తుంది. ప్రయివేటు పర్సన్సు ముందుకు వస్తే హైయ్యెస్టు ఎవరు పే చేస్తే వారికి యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. వెంకటేశం :— ఈ స్టాల్ ప్రయివేటు పార్టీకి ఎప్పుడు యివ్వబడింది? ఓం ప్రకాష్‌కు యిచ్చి ఎంతకాలమైంది? అతను మైనరు అని ప్రభుత్వ దృష్టికి ఎప్పుడు వచ్చింది? అది ఎంతకాలం ఓం ప్రకాష్ చేతిలో వున్నది? ఈ ప్రశ్న వచ్చిన తరువాతనైనా ఎంక్వయిరీ చేయించారా?

శ్రీ బి. సుబ్బారావు :—జనవరి 5, 1975 న ప్రభుత్వ దృష్టికి వచ్చింది.

### Introduction of Electricity tariff on the Basis of Engines used for Agricultural purposes.

228—

* 5891 Q.–Sri P. Janardhan Reddy (Kamalapur):—Will the Minister for Power be pleased to state:

(a) whether the Government propose to introduce Electricity tariff on the basis of the engines used for Agricultural purpose as is done in Punjab; and

(b) whether in the alternative the Government will consider to introduce the acreage tariff instead of metre tariff and the minimum guarantee?

The Minister for Power (Sri G. Rajaram):—(a) & (b): No, Sir.

శ్రీ పి. జనార్ధన రెడ్డి .— రైతులకు పవర్ సప్లయి చేయడం జరగడం లేదు. స్టిప్యులేషను ప్రకారం మంత్రిగారు యీ పది సంవత్సరాలనుంచి యివ్వనే లేదు. రేట్సు మాత్రం వసూలు చేస్తున్నారు. పంజాబు సిస్టం యిక్కడ పెట్టే విషయం పునరాలోచన చేస్తారా?

శ్రీ జి. రాజారాం :— ఎప్పుడెప్పుడు సరిగా పవర్ సప్లయి చేయడం లేదో అప్పుడప్పుడు రెమిషను యివ్వడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలుసు. అది న్యాయమైనది కాదని పంజాబులోనే పునరాలోచన చేయడం జరుగుతున్నది. ఎవరు ఎంత కన్జూమ్ చేస్తారో దానిమీద టారిఫ్ ఆధారపడి ఉండాలి కానీ ఫ్లాట్ రేటు పెట్టి యివ్వాలంటే చిన్న రైతులకు కష్టం అవుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ :— క్రిందటి సంవత్సరం యీ సమస్య చర్చకు వచ్చినప్పుడు రైతుకు ఎంత అవసరం వుంటుందో ఆ మోతాదులోనే హెచ్. పి. శాంక్షను చేయడానికి అంగీకరిస్తాము, యిప్పటి మాదిరిగా 8 హెచ్. పి. ఉండాలనేది తీసివేసే విషయం ఆలోచిస్తాము అని చెప్పారు. రైతులకు గవర్నమెంటు రెగ్యులరుగా సప్లయి చేయలేని స్థితిలో వున్నప్పుడు రైతులకు కూడా యిబ్బంది లేకుండా తగ్గిస్తామని హామీ యిచ్చారు. ఈ రెండింటిని యిప్పటికైనా పునరాలోచిస్తారా?

9-20 a.m. శ్రీ జి. రాజారాం:—ఎప్పుడెప్పుడు పవర్ షార్టేజ్ ఉంటుందో మినిమం గారంటీ కంటె తక్కువ ఉంటే దానిని ఎత్తివేస్తున్నాం. హెచ్. పి. పెడితే ఇంజన్ ను ఎవరైనా ఎప్పుడైనా మార్చవచ్చును. 10 హెచ్.పి. నుంచి 8 హెచ్.పి చేయవచ్చును లేబిల్ ను కన్వీనియంట్ గా మార్చవచ్చును. ఎప్పుడెప్పుడు రాష్ట్ర విద్యుత్ సంస్థ తరపున పవర్ ఇవ్వడం లేదో అప్పుడు రిమిషన్ ఇస్తున్నాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—సూర్యనారాయణరాజు గారు గురక పెట్టి నిద్రపోతున్నారు.—ఇప్పుడు లేచారు లెండి.

Sri D. Venkatesam:—May I know from the Hon'ble Minister the system that is being adopted in Punjab?

Sri G. Rajaram:—Rs. 10 per H.P. per month plus Rs 1-50 towards demand charges per H. P. that means Rs. 11.50 per H. P. per month.

Sri M. Narayan Reddy.—We know there are different tariffs for different consumers in the industrial sector, whoever consumes more pays less in the industrial sector with respect to certain industries Similarly whether the Government would propose to introduce a different tariff structure as well as minimum guarantee with respect to small cultivator who irrigates less than 2 1/2 acres with the aid of an electric pump set, i.e., reduction in the minimum charges as well as reduction in the tariff charges so that the small peasants owning less than 2 1/2 acres may be benefited.

Sri G. Rajaram.—There is no such proposal.

Sri M. Narayan Reddy:—Will it be considered?

Sri G. Rajaram.—It is not feasible.

**Delinking of Gannavaram from Madras-Hyderabad Flight.**

229—

* 5480 Q.-Sri A. Sreeramulu:—Will the Minister for Public Works Department be pleased to state:

(a) whether the Government are aware that Gannavaram is proposed to be delinked from the Madras-Hyderabad via Tirupathi flight from November, 1974:

of the steep increase in the price of Aviation Fuel and shortage of turboprop capacity, Indian Air lines has no proposal to resume air services to Vijayawada. However they have promised to review the position when the Corporation receives seven (7) additional Avro air craft on order with Hindustan Aeronautics Limitted. The matter is being pursued by the StateGo vernment with the Government of India.

Sri A. Sriramulu:—The Minister states that this air service has been discontinued on account of poor traffic. I feel it is not correct be cause if you take the gross returns either from Vijayawada or Tirupathi Vjayawada is doing better than Tirupathi. The mistake committed by the Airlines is to link Vijayawada with the flight from Madras-to Hyderabad via Tirupathi. At least now, because our State has only one air link with Vijayawada, while Tamilnadu has got two or three places, whatever be the returns of the Indian Airlines. viewing it as a public utility service, will the Government pursuade the Civil Aviation Department and the Indian Airlines to connect Vijayawada with an Avro flight from Hyderabad to Visakhapatnam via Vijayawada.

శ్రీ సి హెచ్. వెంకట్రావు:-అదే మనవి చేస్తాను. అవ్రో విమానాలు తక్కువగా ఉన్నాయి. 7 విమానాలకు ఆర్డరు చేసారు అవి వచ్చిన తరువాత ఆలోచిస్తాంఅన్నారు. Meanwhile the State Government is pursuing with the Civil Aviation authorities to connect at least the fight to Visakhapatnam with stop-over at Vijayawada.

Sri A. Sriramulu:—When is the Airlines expecting additional air craft?

Sri Ch. Venkata Rao:—Shortly.

DEVELOPMENT OF FISHING IN KOLLAIR LAKE REGION

230—

* 5274 Q.— Sri M. Nagi Reddy (Gurajala) — Will the Minister for Fisheries be pleased to state

(a) whether the Fisheries Department is conducting a survey of the Kollair Lake Region in Krishna and West Godavari District for the preparation of a Master Plan for the development of fishing and allied activities in the surrounding villages,

(b) if so, when it will be completed;

(c) the total area of the lake;

(d) the total number of villages that will be covered in the Master Plan;

(e) whether this survey and preparation of Master Plan covers duck rearing also; and

(f) if not, the reasons therefor?

The Minister for Fisheries (Sri D. Munuswamy) :— (a)& (b) : The Joint Team constituted by the Government in November 1974 for drawing up an integrated plan for development of Kollair area in regard to Agriculture and Fisheries has submitted its report to Government. t is under consideration of the Government.

(c) The minimum water spread is 135 Sq. miles. At the time of floods the area of the lake will be 285 Sq. miles.

(d) 62 villages.

(e) Yes Sir.

(f) Does not arise.

శ్రీ వంకా సత్యనారాయణ :— ఇటీవల ముఖ్యమంత్రిగారు కొల్లేరు ప్రాంతానికి వెళ్లినప్పుడు ఆ ప్రాంతాన్ని డెవలప్ చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఆ రిపోర్టును ప్రభుత్వం ఎప్పుడు ఆమోదిస్తారు? అమలులో ఎప్పుడు పెడతారో వివరంగా చెబుతారా?

శ్రీ జె. వెంగళరావు :— కొల్లేరుకు సంబంధించి ఫిషరీస్ విషయంలోను ఇరిగేషన్ విషయంలోను పక్షుల సాంక్చ్యుయరీ, బాతుల పెంపకం విషయంలోను కాంప్రెహెన్సివ్ స్కీము అమలు చేయడానికి కార్పొరేషన్ పెట్టాలని నిర్ణయం ఉంది. త్వరలోనే వచ్చే ఏప్రిల్‌లో నిర్ణయం తీసుకుంటాము.

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### Closing of Tanuku Main Irrigation Canal near Andhra Sugars Ltd.

230.A.—

S N.Q. No. 6200—C. Sarvasri Vanka Satyanarayana, V. Srikrishna (Mangalagiri) and M. Nagi Reddy:— Will the Chief Minister be pleased to state :

(a) Whether there is any proposal with the Government to close and fill up the Tanuku main irrigation canal near Andhra Sugars Limited, Tanuku upto a length of 2 furlongs at the cost of the Government and divert the canal other way;

(b) if so, the reasons therefor; and

(c) the expenditure involved in the said work?

Sri V. Krishnamurthy Naidu :— (a) (b) & (c): In October, 1972, Messrs. Andhra Sugars Limited Tanuku approached Roads and Buildings Department for constructing a second bridge across Gostanadi Velpur Canal at a suitable place so as to get sugarcane supply to their factory at Tanuku directly from Peravalli and thus avoid the congested traffic along the Main road in Tanuku from Peravalli. This

proposal involves an alternative alignment of the Gostanadi and Velpur Canal for a distance of 600 meters. The Company has offered to share half the cost involved and proposed that the other half be met from Sugarcane Purchase Tax Collections.

The firm has deposited Rs. 8000/- for the preliminary investigation of the proposed work. Government have not taken any decision in the matter as the report of the Board of Revenue is awaited.

శ్రీ వంకా సత్యనారాయణ :—ఇప్పుడే అక్కడ ఒక వంతెన ఉంది. రెండవ వంతెన ప్రపోజల్ కోసం ఆంధ్ర షుగర్స్ మేనేజింగ్ డైరెక్టరు హరిశ్చంద్రప్రసాద్ గారు, రాష్ట్రంలో రిచెస్ట్ మాన్, ఆంధ్ర బిర్లా అంటారు, ఆయన లక్ష ఏభై వేల ఎకరాలకు పనికివచ్చే కాలువను పూడ్చివేసి 250 మందికి పనికి వచ్చే కాలువను త్రవ్వించి ఈ ప్రపోజల్‌ను పెట్టితే ప్రభుత్వం కన్సిడరేషన్ లోనికి తీసుకుని త్రవ్వడానికి పూనుకుంటున్నారు. రెవిన్యూ బోర్డు ముందు ఉంది అంటున్నారు ఒక వంతెన ఉండగా రెండవ వంతెన ఎందుకు ? దీనికి ఖర్చు ఎంత అవుతుంది ? ఎన్ని వందల ఎకరాలు ఎక్విజిషన్ చేయబోతున్నారు ? దీని వాల్యూ ఎంత ? గోదావరి డెల్టా పుట్టకపూర్వమే ఉన్న కాలువ ఎలైన్‌మెంటు ఎందుకు మార్చుతున్నారు ? ఆ కోటీశ్వరుడు కోరగానే ఎందుకు రాకెట్ స్పీడ్‌లో డిపార్టుమెంటు మొత్తం ప్రపోజల్‌ను తయారు చేసారు ?

శ్రీ వి కృష్ణమూర్తినాయుడు :—ఇన్వెస్టిగేషన్‌లో ఉంది. ఆ ఖర్చు వారే భరించుకుంటాం అన్నారు. It is a request to the Road and Buildings Department. ఆర్ అండ్ బి నుంచి ఇరిగేషన్‌కు వచ్చినప్పుడు మేము చెప్పింది ఏమిటంటే—The entire cost including cost of that diversion channel and also land acquisition and all those things—షుగర్ ఫ్యాక్టరీ వారు భరించుకుంటే మాకు అభ్యంతరం ఉండకపోవచ్చును. So far as the canal is concerned, the benefits are the same లాండ్ ఎక్విజిషన్ ఖర్చు, ఎక్స్‌కవేషన్ ఖర్చు భరించుకుంటే ఇరిగేషన్ డిపార్టుమెంటుకు నష్టం ఉండదని చెప్పడం జరిగింది. ఇంకా నిర్ణయం తీసుకోలేదు ఇన్వెస్టిగేషన్ స్టేజిలో ఉంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఇరిగేషను డిపార్టుమెంటునుంచి దానిలో కొన్ని క్వెరీస్ పంపించారు.

The necessity and desirability for shifting the existing alignment of the main canal which is functioning very well is to be clearly explained and justified. చీఫ్ ఇంజనీరుగారు పంపించారు. ఆర్ అండ్ బి నుంచి ప్రొపోజల్ వచ్చినప్పుడు "whether the work is required in the interests of Irrigation Department or R and B Department or the sugar Factory, the agency that will bear the cost of the proposed diversion of the main canal and the implications involved in the proposal. t appears from the plan furnished by the S.E. that the realignment nvolves less length whereas the S.E had preferred realignment

No. 1 which involves more length and apparently more cost, the reasons for recommending realignment No. 1 may be furnished with financial implications involved in each proposal [illegible] ఉంటే వారు భరించుకుంటే కట్టదలచుకున్నట్లు చెబితే ఖర్చు [illegible] ఎంతవరకు జారారో అర్థం కొతున్నది.

9-30 a. m. శ్రీ కె. వెంగళరావు :—ప్రభుత్వం ఏమీ నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మంత్రిగారు కాస్త యిబ్బందులు [illegible]...

శ్రీ కె. వెంగళరావు :—ఇంతవరకు నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—మంత్రిగారు సమాధానం యిస్తూ [illegible] ఎవరైనా సిద్ధముగా ఉంటే కట్టిస్తామనే విధముగా చెప్పారు [illegible] అలాంటి అభిప్రాయం కలిగింది?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు :—అది నా ఉద్దేశం [illegible]

శ్రీ వి. శ్రీకృష్ణ :- ఇప్పుడు చెప్పమనండి [illegible] అక్కడ ఉన్న 250 మంది చిన్న రైతులకు యిరిగేషను [illegible] పెద్దమనిషి కోరినట్లు చేయడం సాధ్యం కొతుందా? ప్రైవేట్లు [illegible]

శ్రీ కె. వెంగళరావు :—ఎవరికీ నష్టంలేకుండా ఉంటే [illegible] వచ్చును కాని ఎవరికీ లోబడవలసిన అవసరం లేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అవన్నీ తెలుసుకునే పనులు జరుగుతున్నాయా?

శ్రీ కె. వెంగళరావు :—కాంక్షను లేకుండా ఎట్లా జరుగుతుంది?

శ్రీ ఎ. శ్రీరాములు :—నా ప్రశ్నకు జవాబు రాలేదు

I want to know from the Goveanment whether the interests of the sugar factory and of big money are more important than the interests of the small farmers who are going to be affected by land acquisition.

శ్రీ కె. వెంగళరావు :—చిన్న వారిమీదనే ఎక్కువ యింటరెస్టు.

Sri A. Sriramulu:—Then the praposal should be immediately dropped.

శ్రీ కె. వెంగళరావు :—మేము అప్రూవ్ చేయాలి.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఎవరు ప్రెషర్ చేసినా లొంగిపోవడమేనా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :—ఎవరైనా ప్రతిపాదించేవరకు యిచ్చి [illegible] ప్రత్యేకించి ఏ నిర్ణయమూ [illegible] లేదు.

శ్రీ ఎం.కా. సత్యనారాయణ :—అక్కడ నష్టపరిహారం యిచ్చి తప్పించు కుంటానని అంటున్నట్లు తెలుస్తున్నది. విషయం నష్టపరిహారానికి సంబంధించినది కాదు. రైతులకు వ్యతిరేకమౌతున్నది. అందుచేత అది చెక్ చేయకుండా ఉంటారా?

శ్రీ జె. వెంగళరావు :—అన్నీ పరిశీలిస్తామని చిన్న రైతులకు నష్టం కలగ కుండా చూస్తామని ఎవరి వత్తిడులకు లొంగమని కేటగారికల్‌గా అష్యూరెన్సు యిస్తుంటే ఆందోళన పడటానికెందుచేత ?

DROPPING OF CHARGES AGAINST DR RAGHAVENDRA RAO DIRECTOR OF PUBLIC HEALTH

230.B –

S. N. Q. No. 6202-A.—SarvaSri N. Srinivasul Reddy, and A. Sreeramulu :—Will the Honourable Minister for Health and Medical be pleased to state:

(a) whether it is a fact that the Government has dropped charges against Dr. Raghavendra Rao, Director of Public Health (Family Planning) & Drugs Control in G. O. Ms. No. 66, Health dated 28-1-1975 ;

(b) if so, whether service matters and establishment which were formerly his subjects will be handed over to him ;

(c) whether the Government have directed in G. O. Ms. No. 11 dated 3-1-1975 that the service matters pertaining to Public Health should be sent to the Director of Medical Services through the Director of Public Health even though the Director of Public Health is senior to Director of Medical Services; and

(d) if so the reasons therefor?

* Sri K. Rajamallu :—(a) Yes, Sir.

(b) As the reorganisation of the Directorate is under consideration, all these factors will be kept in mind at the final stage.

(c) Yes Sir.

(d) This was done with a view to facilitate proper implementation of Health Schemes. The orders were passed, on the request of the Director of Public Health that he should have some control over the health staff. In view of the integrated nature of Health and Medical Services, orders were issued to associate the Director of Public Health with service matters of Health Staff. At the time of issue of orders on 3-1-1975, the charges had not been dropped against Dr. Rao.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :—అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు పోయిన సమావేశంలో చెబుతూ రాఘవేంద్రరావుగారి మీద చార్జెస్ ఉన్నాయి కాబట్టి సర్వీసు మేటర్సు అప్పచెప్పలేదు, స్వామిగారికి అప్పచెప్పారు అన్నారు. 28-1-75 వ తేదీన చార్జెస్ డ్రాప్ చేసినారు చేసిన తరువాత వారికి సంబం ధించిన సర్వీసు మేటర్సు యిచ్చివేయడం న్యాయమైన విషయం. అది కన్సిడ రేషనులో ఉంది రీ-ఆర్గనైజు చేయబోతున్నామన్నారు. అది అయ్యే లోపల రాఘవేంద్రరావుగారు, స్వామిగారు రిటైరు అవుతారు. రిటైరయ్యేవరకు

కన్నిరరేపను చేస్తూనే ఉంటారా ? సీనియర్ అయిన రాఘవేంద్ర రావు గారు పైన ఇనిషియల్ వేసి ఫైలును జూనియర్ అయిన స్వామి గారికి పంపించడం ఎంతవరకు సమంజసముగా ఉంటుంది ?

శ్రీ కె. రాజమల్లు :— వారు చెప్పిన మాటలలో వేరే భావం లేదు, నేను వ్యతిరేకించడం లేదు నాదగ్గరకు 28-1-75 వ తేదీ వచ్చింది. In a month we are going to make all these changes.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— అష్యూరెన్స్ ఇస్తున్నారా ?

Sri K. Rajamallu :—This is more than assurance.

Sri A. Sriramulu :—This is a very important question relating to Madical Administration. The Minister should excuse me if I say that the Directorate is in a veritable confusion -3000 files are pending with this Director It is now established there are no charges against Dr. Raghavendra Rao; he is the senior most person Why should he be a subordinate to his junior Mr. Swamy who has been very badly neglecting his work and piling up files in the office. I want a categorical answer to this question. When charges were cleared on 28-1-75 why should the Government sleep over the matter for such a long time.

*Sri K. Rajamulu :—There is no question of sleeping over it, I received the file on 28 1-75 — it is not even one month now· I have promised even then I am going to do everthing. As far as the piling of the files is concerned, those will be cleared.

Sri A. Sriramulu:-Is the Minister aware that 3000 files are pending, that even a transfer of a Health Visitor has to be done by the Director ? What type of administration should the people think is being run by the Directorate office? Is the Minister aware of these 3000 files pending ?

*Sri K. Rajamallu :-It is not like that. Every day I used to be in contact with the office because I dispose of the files the same day. I asked them also to do the same thing. I received certain complaints that files are piling up ; when I enquired the files are not there. As far as appointments and transfers are concerned—I am looking into every thing.

Sri A. Sriramulu :— 3000 files are pending — I am asserting. Will the Hon'ble Minister make a visit this afternoon or send his Secretary and ascertain ?

*Sri K. Rajamallu :—I will certainly do that.

* Sri Syed Hasan :—It remains a fact that the Minister himself had issued directions that Director of Medical Services should not go out for any tour or anywhere unless he clears the files—more than 3000 in number. He had even asked the subordinates of the D.M.S. whether he is doing it or not. Now in addition to the fact that Mr. Raghavendra Rao is senior, this Director of Medical Services is a patient of epilepsy ; he is a mentally retarded person. (Laughter)

Sri A. Sriramulu :—This is another point. The Minister has to clarify whether the Director is suffering from epilepsy.

*Sri K. Rajamallu:-Without my permission, the D.M.S. is not allowed to go out; during these days the post-graduate examinations and the entrance examination have taken place, then, only with my permission he has gone out; otherwise there is no question of his going out. As far as the files are concerned I have already checked the matter. Again, since Mr. Sriramulu has told me, I will check up.

Sri C.V.K.Rao:—Sri Raghavender Rao was cleared of all charges. He was innocent and all that has been time and again brought before the House. I put it to the Minister that in order to favour Sri Swamy, he has suppressed this particular official and there is no question of efficiency in the State, no official can work properly. As such will he be able to put Mr. Swamy in a separate place away from him instead of favouring a particular official and then bring the entire Medical department into discredit? That is the question I am putting. 9-40 a. m.

*Sri K. Rajamallu ;—I do not believe in favouring anybody at all. I know only extracting work from my officials. And as far as the other charge is concerned, I do not believe in all these things.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, గత కొన్ని మాసాలలో ఈ ఆఫీసరు హ్యూమిలియేట్ చేయబడినాడు, ఇప్పుడు ఛార్జెస్ విత్ డ్రా చేసుకోబడినవి. ఆయనకు అపకారం జరిగింది. ఆయనకు వున్న పబ్లిక్ హెల్త్ పైన ఇండిపెండెంటు ఛార్జి లేకుండా సర్వీసెస్ పైన కంట్రోల్ అంతా డి.యమ్.యస్.కి యిచ్చారు. ఇంత కాలము జరిగిన నష్టానికి కాంపెన్సేషన్ ఏ విధంగా చే చేస్తుంది !

Sri K Rajamallu:—There is no compensation at all.

Sri V. Sri Krishna :—He was unnecessarily humiliated for no reason and who is responsible for that.

Sri D. Venkatesham.—The entire establishment is being looked after by the Hon Minister. May I know the workload of the D.M.S? The entire establishment is being looked after by the Minister. Even a transfer of a nurse goes to the Minister, and so also of Doctors. The Director personally told me that "my hands are tied up. For everything we must go the Minister. The Hon Minister is looking after the establishment"

*Sri K. Rajamallu:—That is a fact. Time and again I have been receiving complaints that there is lot of corruption in the Department. even for transfer of Nurses and Doctors. In order to check and arrest all these things, for atleast one year, I want to take it upon my self and do everything.

Sri C.V.K. Rao:—If that is the job....

Mr. Speaker:—Mr. Rao, I have not called you.

Sri C.V.K. Rao.—Why don't you get rid of the D.M.S.

Mr. Speaker.—You are requested not to speak,

Now, next question.

PROMOTIONS TO TEMPORARY EMPLOYEES WORKING IN DISTRICT GAZETTEERS DEPT.

230 C.—

S. N. Q. No. 6201-V—Smt. J. Eshwari Bai, Sri P. Janardhana Reddy and Sri A. Sreeramulu :—Will the Minister for Revenue be pleased to State:

(a) Whether it is a fact that temporary employees appointed purely under emergency provisions are being given promotions in preference to the regularly appointed candidates in the District Gazetteers Department, Hyderabad,

(b) If so, what is the rule position and what are the reasons for over-looking the regular employees,

(c) whether there are any representations during April, 1973 against such favouritism and nepotism in the department and

(d) if so what are their contents and the action taken thereon?

The Minister for Revenue (Sri P. Narasa Reddy):— Clause (a) —One L.D.C. was appointed on 5-12-67 and promoted as U.D.C. on 14-5-1969 in the office of the State Editor, District Gazetteers. Another temporary L.D.C. appointed on 13-[illegible]-69, was promoted as U.D.C. by the State Editor on 15-12-1972

Clause (b): The promotions were made under rule 10 (a) of the State & Subordinate Service Rules. The cases of the regular typists were not considered for promotion on administrative reasons.

Classe (c) and (d) : Two representations were received from the regular typists in April, 1973 for promotion as U.D.Cs. No action was taken by the State Editor on the representations pending receipt of Governmet orders on his proposals for ratification of his action in regard to promotion made in 1972. The Government have issued instructions on 25-1-1975 to replace the temporary promotees immediately by giving promotions to the suitable qualified candidates.

శ్రీ పి. జనార్ధన రెడ్డి:—రీప్లేస్ చేయాలని చెప్పామని చెబుతున్నారు. అన్ని రోజులు జరిగినదానికి గవర్నమెంటు ఆఫీసర్ బాధ్యులు కారా? ఇట్లా జరిగితే అప్రిసియేషన్ నష్టపోతుంది కదా. వారిమీద యాక్షను అయినా ప్రపోజ్ చేయాలి. లేకపోతే కాంపెన్సేషన్ అయినా యివ్వాలి.

Sri P. Narasa Reddy:—No, compensation Sir. The typist were not at the headquarters. Some people were on strike when the promotions were made and one or two were posted to Warangal. Subsequently they put in appeals in 1973 and the matter is now being rectified.

Sri A. Sriramulu:—I would request the Minister not to take it in a very, very, formal basis. The matters are very bad in the District Gazeteers officer. There is one Gazetted Assistant who is manipulating the whole affair. Some months back the Government took the stand that the promotions were irregular and issued orders. But the State Gazetters Editor is not implementing the order issued by the Government. The Minister may kindly look into the file. The order issued by the Revenue Department states that the State Editor

of Gazeteers should immediately cancel the promotions and consider the claims of regular candidates who have put in five years of service There is also the latest order of 25-1-1975. Even this order was not implemented. They are writing back raising numerous doubts. If this is the way how subordinate officers can be circumventing the decisions of the Government, how can the administration run. The Government should see that atleast the policy decision taken is implemented The Editor is a big man, he is the Secretary to Government There is a chota Gazetted Assistaot who has been simply manipulating matters bringing discredit also to the Government. Will the Minister kindly look into the file and see whether the orders issued have not been circumvented by the office ?

Sri P. Narasa Reddy —Orders from the Government were issue firstly on 25th January. 1975 only not earlier. I have now got the latest information before coming here. It is true that the State Gazeteer has written for certain clarifications-- whether show cause notice should be issued to those promoted tempararily and whether the typists who are eligible should be converted as L.D. Cs and all that. We have rejected all this and directed them once again to it. I will see that is implemented.

శ్రీ యమ్. ఓంకార్ — 3 లక్షల రూపాయలు ఖర్చుపెట్టినప్పటికి 3000 రూ.ల పని యిందులో జరగడలేదు అసలు డిస్ట్రిక్ట్ గెజిటీర్స్ డిపార్టుమెంటు ప్రత్యేకముగా వుండవలసిన అవసరము ఏమి వుంది. గవర్నమెంటు ప్రింటింగ్ డిపార్టుమెంటులో ఈ పని చేయించ కూడదా. దీని అవసరము వున్నదీ లేనిదీ చూడడానికి విచారణ ఏర్పాటు చేస్తారా?

Sri P Narsa Reddy .-The District Gazeteers they prepare historical documents It is small ofiice under the Education Secretary.

Sri Syed Hassan , – what all the special reasons for keeping Secratary, Education to be the state Editor. Wherever he is and which ever capacity he works he remains the state Gazettee.

Sri P, Narsa Reddy:—This is a very dificult subject, and therefore we thought the Secretary, Education now has got sufficient experience in formulating the District Gazeteers. 9-50 a.m.

*Sri Syed Hasan — In which ever eapacity he remains, he is found inevitable for the job. why it is so ?

Sri P. Narasa Reddy :— He is experienced . These are the documents prepared on historical documents. The present Editor is well conversant with this and Government thought it fit to entrust the work to him.

## MATTERS UNDER RULE 341

re , Refusal of Police permission to hold public meeting near Charminar (withdrawn)

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, సి.వి.కె. రావుగారు దీనిన్ విత్‌డ్రా చేసుకొన్నానని చెప్పారు.

శ్రీ సి. వి. కె. రావు :—హౌస్‌లో వచ్చింది కదా. నేను మాట్లాడతాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ముఖ్యమంత్రిగారికి, సి వి. కె. రావు గారికి మధ్య బయట ఏదైనా జరిగివుండవచ్చు. వారు ఎసంబ్లీలో మీలో విత్‌డ్రా చేసుకుంటున్నట్లు చెప్పాలి.

శ్రీ కె. వెంగళరావు :—సి. వి. కె. రావుగారు, ఇక్కడ నాతో చెప్పారు, నేను ప్రెస్ చేయడంలేదు అని.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నేను, శ్రీరాములుగారు ఇక్కడ ఏదైనా మాట్లాడుకుంటాము దానికి, హౌస్‌కు ఏమి సంబంధం వుంటుంది ?

Sri C. V. K. Rao :—There is no question of withdrawal. The matter is, yesterday, the Chief Minister called for the Commissioner of Police and also the Asst. Commissioner of Police. He told them..

Mr. Speaker:—You need not explain all this. You say whether you are withdrawing or not and talk about the subject matter.

Sri C. V. K. Rao ;—The point is whether the permission to hold meeting by Legislators can be with-held by the Police or not. They cannot with-hold the permission. The officers were called. They said they can with-hold the permission I said they cannot. The meeting went on yesterday. On the previous occasion also i- happened like that. I said they cannot stop the meetings to be adressed by the Legislators and the Chief Minisier went away. Just he handed over me to the police and went away. Now, he says that I have withdrawn. I told the Chief Minister to give them instruction not to interfere in connection with Legislators' meetings.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—సి. వి. కె. రావుగారు నేను 'లా' ను ధిక్కరించి, పర్మిషను లేకుండా మీటింగు పెట్టానని అంటున్నారు. ముఖ్యమంత్రి గారు సి వి. కె రావుగారిని భయపడి అరెస్టు చేయలేదా ? లేకపోతే ఆయన జైలులో వుండి వుండాలి కదా లా ను ధిక్కరిస్తే నోరు గలవాడు అయినంత మాత్రాన ఎలా ప్రభుత్వం మన్నిస్తుంది ?

శ్రీ కె. వెంగళరావు :—ఆయన లా ను ధిక్కరించలేదు. ఆయనను అనవసరంగా జైలులో పెట్టి గవర్నమెంట్ డబ్బు ఎందుకు ఖర్చు చేయాలి ?

Mr. Speaker :—There is another 341 notice given by Mr. A. Hanumantha Rao.

## re; Grading of Virginea Tobacco

శ్రీ ఎ. హనుమంతరావు :—అధ్యక్షా, వర్జీనియా పొగాకు ఉత్పత్తి వల్ల మన దేశానికి మన రాష్ట్రానికి ఎంత విదేశీమారకం, ఎంత ఆదాయం వస్తున్నదో తెలుసు. రైతులు ఎన్నో కష్టనష్టాలకు తలఒగ్గి పండిస్తున్నారు. గత సంవత్సరం పండించిన పొగాకు అమ్మకములో రైతులకు మిగులు రానీయకుండా ట్రేడర్స్ అంతా కలసి మూకుమ్మడిగా ఒక గ్రూపుగా తయారై ఒకరు కొంటుంటే మరొక కంపెనీని కొననివ్వకుండా రైతులకు నష్టం కల్గించిన విషయం గత సంవత్సరం

ముఖ్య మంత్రిగారి దృష్టికి తీసుకువస్తే వారు ఐ. ఎల్. జి. డి వారిని పిలిపించి రైతులను పిలిపించి పొగాకు రేటు క్వింటాలుకు 1125 రూపాయలకు తగ్గకుండా వుండేట్లు హామీ ఇప్పించారు. కాని అది గత సంవత్సరం అమలు జరగలేదు. ఇప్పటికీ అనేక కంపెనీలు ఓపెన్ చేయలెదు. ఒక్క ఐ. ఎల్. టి డి మాత్రం ప్రారంభించి 1125 అనే గ్రేడు లేదని చెబుతున్నారు వర్షాలు లేక, ఎలక్ట్రిసిటి లేక రైతులు ఎంతో కష్టపడి అయిల్ ఇంజన్స్‌కు ఎంతో ఖర్చు పెట్టి పొగాకు పండించి ఆ కంపెనీకి తీసుకువస్తే వారు గ్రేడ్ నిర్ణయించడంలో చాలా అన్యాయం చేస్తున్నారు. 1 వి తీసుకువస్తే 3 వి క్రింద డిక్లేర్ చేసి 1125 రూపాయలకు బదులు 500 రూపాయలకుకొంటున్నారు. కనుక గ్రేడును నిర్ణయించటానికి ఒక ఆఫీసర్‌ను నియమించకపోతే రైతులకు జరుగుతున్న అన్యాయాలు పోవు ఒకవేళ ప్రైవేటు కంపెనీలు తీసుకోకపోతే స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా అయినా కొనిపించే ఏర్పాటు చేయకపోతే వచ్చే సంవత్సరం గోదావరి, గుంటూరు జిల్లాలలో పొగాకు ఉత్పత్తి పడిపోతుంది కనుక వ్యవసాయశాఖామంత్రిగారు పొగాకు గ్రేడు నిర్ణయించటానికి ఒక ఆఫీసరును నియమించి రైతులు పండించిన పొగాకు కొనుగోలు అయ్యేట్ల చూడాలని, వారికి సరైన ధర వచ్చేట్లు చూడాలని కోరుతున్నాను,

శ్రీ జె. చొక్కా రావు:—అధ్యక్షా, ఈ సంవత్సరం పొగాకు ఉత్పత్తిలో రైతులకు ఖర్చు పెరిగిన మాట వాస్తవమే రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వటానికి ఫిబ్రవరి 7 వతేదీన అటు ట్రేడర్స్‌తో ఇటు రైతులతో సంప్రదింపులు జరిగి ఒక అంగీకారానికి రావడం జరిగింది ట్రేడు వారు ఈ సారి బయటకు ఎగుమతి చేయటానికి అవకాశాలు లేవు. అందువల్ల ఎక్కువ ధర పెట్టలేము అని చెప్పటం. రైతు ప్రతినిధులు తమ ఇబ్బందులు చెప్పడం జరిగింది 1 వి, గ్రేడుకు గత సంవత్సరం కన్నా ఈ సారి 22 పర్సెంటు ఎక్కువ ఇవ్వాలని 1125 రూపాయలు ఇవ్వాలని చెప్పడం జరిగింది అంతకన్న తక్కువ గ్రేడు విషయంలో ఆ రోజు నిర్ణయం జరగలేదు. తక్కువ రకాలకు అవకాశాలు వున్నాయి. దాని రేటు కూడా పెంచాలని నేను ఆ సమావేశంలో సూచించినప్పుడు రైతు ప్రతినిధులు, ట్రేడు ప్రతినిధులు ఆది మేము మాట్లాడుకుంటాము అని చెప్పారు. గత సంవత్సరం కంటే ఎక్కువకు మాత్రం ఆ రోజు అంగీకారానికి రావడం జరిగింది గ్రేడు నిర్ణయించడంలో సరిగా నిర్ణయించకుండా తక్కవ వురని చేప్పే అలవాటు మొదటినుండి వస్తున్నది. నాణ్యత విషయంలో ట్రేడ్‌కు, రైతుకు అభిప్రాయబేధం వచ్చినప్పుడు ఒక టెక్నిషియన్‌ను పెట్టాలని నేను సూచించినప్పుడు వారు అంగీకారానికి రాలేదు. కాని ప్రభుత్వం జిల్లా కలెక్టరుకు వ్రాసి అటువంటి పొరబాటు జరుగకుండా రైతులకు అన్యాయం జరుగకుండా ట్రేడ్ వారితో మాట్లాడి రైతులకు సహాయపడేట్లు చూడాలని చెప్పడం జరిగింది. 14 వరకు ఐ. ఎల్. టి డి. కొన్నది. 15 నుండి కొనకపోవడమువల్ల యితర ట్రేడ్‌వారు చాలా తక్కువ ధర యిస్తామని వార్త రావడం గుంటూరు కలక్టరుకు చెప్పడం మరి నిన్న సాయత్రం అయిదున్నర గంటలకు సమావేశం జరుగవలసి వుండెను. సివిల్ సప్లయిస్ కమీషనరుతో కలక్టరు వేరే సమావేశములో వుండడమువల్ల జరుగ లేదు. ఈ ఉదయం 10 00 a. m

తొమ్మిదిన్నర గంటలకు అక్కడ ట్రేడ్ ప్రతినిధులతో జిల్లా [illegible] చర్చిస్తున్నారు. ఆ చర్చలలో వచ్చే ఫలితం తరువాత తెలుస్తుంది. ఐ ఎల్. టి. డి [illegible] పోవడంవల్ల యితరులు తక్కువ ధరకు కొంటాఎని [illegible] బాధ పడుతున్నారు కలక్టరుతో మాట్లాడాను ఈ రోజు వుదయం తొమ్మిది [illegible] ట్రేడ్ వారితో మాట్లాండి రైతులకు సహాయం చేయడానికి జిల్లా [illegible] చేస్తున్నాడు

శ్రీ ఎ. హనుమంత రావు — రెకగ్నిషియన్‌ను [illegible] వారు అభిప్రాయపడినట్లు చెప్పారు. ఇప్పుడు రెకగ్నిషియన్‌ను చేసే [illegible] గ్రేడ్ నిర్ణయం చేయడానికి

శ్రీ జె చొక్కారావు :— నా సూచనను వారు [illegible] రోజుల క్రితం యిక్కడ మనవి చేశాను [illegible] పార్లమెంటులో [illegible] డ్యూస్ అయింది ఇదే సెషన్‌లో ఆమోదించడానికి [illegible] ప్రయత్నం చేస్తున్నాము. నిన్న రఘురామయ్యగారికి [illegible] పార్లమెంటు సభ్యులకు యీ పార్లమెటు సెషన్‌లోనే [illegible] ప్రయత్నం చేయాలని దానిలో మన రాష్ట్రానికి [illegible] చర్చించడానికి, మార్పులు చేసే విషయములో కూడా [illegible] పంపించడం జరిగింది, పార్లమెంటులో శాసనం అయ్యే [illegible] కొనసాగించవలసి వుంటుంది

re: CONSTRUCTION OF AN INCINERATOR IN THE COMPOUND OF DENTAL WING.

Sri Syed Hasan:-In compound of the Dental wing of the Osmania General Hospital, an incinerator is being constructed. The same construction had to take place on some other spot. That being a temple, People objected to that. They realised the mistake They had given up the idea of constructing it there Then they tried to construct it at some other place. That being a residential area. people objected to that. Then they changed their mind again Finally they decided to construct it just adjacent to a mosque. As you know, the incinerators are used for putting all the refuse, bandages blood, puss and also cut limbs and even the dead parts of the body would be thrown. No doubt it will create unhygenic atmosphere. It will also create nuisance in the minds of those who go to the mosque for off ring prayer, since the chimni is almost to the level of the mosque, which is very high. So, it is high time for the Government to change the site and see this sort of complaint is removed. It would be said that incinerators also exist in Niloufer Hospital and E.S I Hospital. It is in a jungle and no residential areas are there. So there is no question of objection. Similarly near the incinerator of Niloufer hospital, no mosque or temple exist and 1/10 of this refuse is not being thrown into that. So, I hope that without any orgument, the Minister would agree and see that it is changed.

*Sri K. Rajamallu :— The Osmania General Hospital ha undertaken the construction of an incinerator in the premises of d

Hospital. Certain representations ware made to me in regard to the location yesterday. I along with Hon. Dy Speaker, Sri Syed Rahmat-Ali, visited the place yesterday evening. As the matter requires a detailed study as also the sentiments of certain sections of people residing nearby have to be taken into account, I have asked the Secretary, Health & Medical Department to instruct Superintendent, Osmania General Hospital to stop the work forthwith. The Secretary has reported that has been done The whole matter will be considered taking into account all the objections and a decision will be taken in due course with regard to the location of the incinerator.

سری سلطان صلاح الدین اویسی - جب آپ کل اس کو دیکھ چکے ہیں اور اسکو روکنے کا آرڈر بھی لے چکے ہیں یہ آرڈر بھی کیوں نہیں دے دیتے اس بھٹی کو کسی اور جگہ تعمیر کرلیا جائے - یہاں سے منتقل کردیا جائے -

سری کے راجملو - اسکا مطلب ھی یہیں ہیں کہ اسکو دوسری جگہ بنایا جائے -

re Exemption from payment of registration fees and stamp duty to co-operative societies.

Sri A. Sreeramulu — The Chief Minister while inaugurating the State Conference of Class IV Employees on 17-1-1975, made an observation that the Government would take a decision by the end of January to exempt co operative societies from the payment of registration fees and stamp duty.

శ్రీ జె. వెంగళ రావు — అయిపోయింది, నేను చెప్పిన తెల్లవారే ఆర్డర్సు యిచ్చాను.

శ్రీ ఎ. శ్రీరాములు:- స్పీడిగా యాక్షన్ తీసుకున్నారు, సంతోషం ఆ జి ఓ కాపీను టేబుల్ మీద పెట్టిస్తే బాగుంటుంది.

Sri P Narasa Reddy — I will quote the G.O. for the information on the hon. members,

re: Penalty on the excess consumption of electricity by small flourmills.

Sri Syed Hasan — I hope, along with the Minister, the Chief Minister also would heed to this.

The small petty flour mills grind wheat, jawar and other things which the people bring to them They find it difficult because of the restriction imposed on power. 22 Paise is the usual rate If they exceed the quota they are fined at Rs, 0-25 to Re.1/- or even something more. These petty people are finding it difficult to Pay such huge penalties. One point is to be realised. They grind these grains. Without it none could eat. Petty workers live on that. If hey have to pay such heavy penalties, it will not be possible to run

their flour mills and they would be forced to close them. This being essential for human consumption, Government should agree that and see that no restrictions are imposed on these petty mills

Sri C.V K Rao — It is a very simple matter. I hope the Minister will give good assurance.

Sri G. Rajaram — Sir, flour mills are under general category of industries with 53 % cut on the base-period consumption with effect from 1-8-1974, The base periods are average of monthly consumption during the period from 8/72, 3/73, and 11/73. There are three base figures The most advantageous of the above three base periods is taken for fixing the quota. Whichever was most advantageous to the flour mills, the period was taken For instance, November, 1973, when there were no restrictions at all, the total consumption in that month has been taken as base period, because they would have consumed without any restriction The most advantageous base period was taken while fixing quota. Out of 30,000 industrial services under L T supplies in the State, it is estimated about 5,000 flour mills are in 50 % cut. The quota is fixed on the basis of the consumption during the base periods referred to above during which period there were no power restrictions and so the consumers are expected to have utilised maximum power required without any restriction. Penal rates are levied on the excess and over and above quota and this is done to see that the consumers discipline themselves and the overall system of load does not exceed beyond the capacity. It was considersd necessary by the Andhra Pradesh State Electricity Board to give certain concessions in fixing the quotas to rice mills as against various other industries including flour mills and to get available paddy milled for Government purpose and also for availablity of rice for poor people in general.

Accordingly 10% cut was imposed on rice mills and they were given 100% quota with effect from 1-11-1974 to 31-1-1975. Composte mills means rice mills having the facility of flour grinding also, Till then there was 50% cut on other plain rice mills from 11 1 1974 to 31-1-1975 Plain flour mills however were not given this concession. From 1-2-1975 the plain rice mills were reverted back to 10% while composite rice-mills and flour mills have been reverted back to 50% cut. Sir, in view of acute shortage of power, now it is not possible to give any further concession to the flour mills.

Sri Syed Hasan :— I would like the Minister to say what is the way out for consumer to get their food grains grinded. There is no other way out. He was simply reading the office-note prepared by his officers, We are representatives of the people. We must know how wheat, without grinding, can be consumed? This is very prac-

tical point is to be considered and I hope the Chief Minister can come torescue the Minister

Sri G. Rajaram:—Every thing is a very very essential for human life. But it all depends upon the capacity and capability to meet them.

Sri Syed Hasan :—I want a specific answer. You are earning Rs. 100 by charging Rs 0-20 per unit. Therefore, if you are not able to run these petty flour mills, the result will be the poor people will suffer I would like the Chief Minister to come to his rescue because it is a matter regarding public interest. 10-10 a m.

Sri C. V. K. Rao :— My point is this, The Minister is extremely indifferent on this thing. He says that there are 5,000 flour mills in the State. He knew pretty well that the poor people go to these Mills to get their 1 KG or 2KGs of wheat or Jawar grinded. If he imposes cut like this, the mills cannot run and the consumers cannot have the facility. You cannot say "I dont't have power, so I will ask the pecple to starve and make them suffer." Here you must away out.

Sri G. Rajaram :— I do not know whether the Hon'ble Member is sympathysing the owners of the flour mills or the poor people If it is the question of the general people, they grind for themselves for their own use. It is all for the well-to-do people who cannot grind themselves hence they suffer.

Sri Syed Hasan :— I wanted a remedy.

Mr. Speaker.— He does not agree with you.

## re: INCREASE IN RAILWAY FREIGHT RATES FOR IRON AND MANGANESE ORE.

శ్రీ యం ఓంకార్ :-అధ్యక్షా, కేంద్రప్రభుత్వంవారు రయిల్వే బడ్జెటును ప్రవేశపెడుతూ పన్నులు పెంచారు. విశాఖపట్టణం ఉక్కు-ఫ్యాక్టరీకి పురిట్లోనే పుట్టెడు సంధులు అన్నట్లుగా ఇప్పుడు ఒక కొత్తసంధి వచ్చిపడింది. వారు ప్రకటించిన ప్రకారంగా చూస్తే ఆ రిలెవెంటు పోర్షను చదువుతాను.

In regard to proposed rates for Iron ore and Manganese ore meant for export in Wagon load the increase would be Rs 6 10per tonne for Iron ore from Baladila to Vizag 765 k.m. For export of Iron from areas other than Baladila the increase varies from 75 paise per tonne for a distance of 100 k.m is Rs. 320 per tonne for a distance of 800 k.m. యీ విధంగా వుంది. దానినిబట్టి కాలిక్యులేట్ చేస్తే మన కెపాసిటి మూడు మిలియన్ టన్నులు మన విశాఖపట్టణముకుఉండవచ్చు. ఇప్పుడు దానికి మన రేటుకంటె అదనంగా రూ. 8 కోట్ల 55 లక్షలు అదనంగా రావలసి వుంటుంది. ఇంతవరకూ దానికి ఒక రూపం లేదు. ఇప్పుడు రెండే రెండు మార్గాలున్నాయి. అయితే...

శ్రీ జె. వెంగళరావు :—ఆయన సరిగా చదవలేదు అది విశాఖపట్నంనుంచి జపానుకు ఎక్స్‌పోర్ట్ చేసే ఓర్ గురించి. మనకు నష్టం ఏమీ లేదు. మన స్టీలు ప్లాంటుకు సంబంధం లేదు

శ్రీ యం. ఓంకార్ —మన స్టీలుప్లాంటుకు సంబంధం లేదంటారా?

శ్రీ జె. వెంగళరావు .—ఫారెన్‌కు ఎక్స్‌పోర్టు చేసే ఓర్ గురించి అది మనకు ఏమి నష్టము ?

శ్రీ యం ఓంకార్ :—మన స్టీలు ప్లాంటుకు నష్టం లేకపోతే ఏమీ అభ్యంతరం లేదు అధ్యక్షా, రూలు 341 క్రింద నేను యింతకుముందు ఇచ్చినప్పుడు ముఖ్యమంత్రిగారు తరువాత ఇస్తామన్నారు. ఇది చాలా సీరియస్ మేటర్. వారు యింతవరకు యిక్కడ వుండి ఇప్పుడే బయటకు వెళ్ళిపోయారు. నేను పేపరులో వున్న వార్త చదివాను. గౌ. ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వం పంపిన యీ రేట్లు విశాఖపట్నంలో దిగుమతి చేసుకొనే ఐరన్ ఓర్‌కు వర్తించదు. కేవలం జపాన్‌కు ఎగుమతి చేసేదానికి వర్తిస్తుందని చెప్పారు. వారిమాటలు నిజమే అనుకొన్నాను నేను కాని పత్రిక చదివినప్పటికి యిందులో క్లియర్‌గా వున్నది.

"The other proposals in freight adjustment seeks to treat alike Iron Ore and Manganece Ore intended for domestic consumption and for export by placing them in the same classification. రెండింటికి ఒకే రకంగా ఉన్నది. ఇది చాలా సీరియస్ మాటర్. వారు నాకు తప్పు సమాధానం చెప్పారు. నేను గీని మీద ప్రివిలేజ్ మోషన్ కూడా యిస్తాను. వారు తప్పుడు సమాచారం యిచ్చియీ సభను తప్పుత్రోవను పెట్టడమే కాకుండా నన్ను అవమానపరచారు. నేను దీనిని ప్రివిలేజ్ యిస్యూగా మూవ్ చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు యిప్పటివరకు యిక్కడ ఉండి యిప్పుడే లేచి వెళ్లిపోయారు.

Mr. Speaker :—We can refer it tomorrow.

శ్రీ సి. హెచ్. వెంకట్రావు :—ముఖ్యమంత్రిగారు గౌ. సభ్యులను అవమాన పరచాలని నేను చెప్పలేదు. ఎక్స్‌పోర్ట్ ఓరియెంటేడ్‌కు ఎఫెక్ట్ అవుతుందేమో, స్టీల్ ప్లాంట్‌కు ఎఫెక్ట్ కావడానికి అవకాశం ఉందేమో అనుకుంటాను. అయినా మనకు సంబంధం లేని విషయం అని చెప్పడం జరిగింది. కాని ఓంకార్ గారు చెప్పినది అబద్ధమని కాని వారిని అగౌరవపరచాలని కాని ముఖ్యమంత్రిగారు చెప్పలేదు.

శ్రీ ఎం. ఓంకార్ :—నేను ప్రివిలేజ్ మోషన్‌కు పంపిందాము తమకు....

Mr. Speakr :—Tomorrow, I shall call you and you can speak abo it.

## ANNOUNCEMENT

re ELECTION OF MEMBERS TO THE COMMITTEE ON SUBORDINATE LEGISLATION

Mr. Speaker :—I am to state to the House the following candidates were elected to the Comittee on Subordinate Legislation for the year 1975-76.

Sri Ananta Venkata Reddy,
Sri Dr Fathemunnisa Begum,
Sri J Damodar Rao,
Smt N Vijayalakshmi,
Sri B. Rama Sarma,
Sri K. Jitendra Reddy,
Sri p. Sriramamurthy,
Sri H. Satyanarayana,
Sri M. Tulasidas,
Sri M Nanadas,
Sri Palla Venkata Rao,
Sri K Shantaiah

Under Rule 223 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I hereby nominate Sri H Satyanarayana to be the Chairman of the above Committee.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re: Installation of Hanuman Idol in the land belonging to Muslim Wakf in Nalgonda Town

శ్రీ బి. రామశర్మ —అధ్యక్షా, 8–12–1974 వ తేదీ రాత్రి 12 గంటల సమయంలో నల్లగొండ పట్టణంలో ముస్లిం వక్ఫ్ బోర్డు స్థలంలో కొంతమంది మత తత్వ వాదులు-సూర్యనారాయణ, మాతంగి పెద్దులు, చింతా బయన్న వగైరా ఆంజనేయ విగ్రహాన్ని తీసుకొనివచ్చి పెట్టారు. దానిలో మరుసటి రోజు నుంచి తీవ్రమైన అలజడి ప్రారంభమైంది. ముస్లింలు అంతా కలసి కలెక్టరుగారికి, ఎస్. పి. గారికి చెప్పారు. దానిపైన వారు యాక్షను తీసుకుంటామని చెప్పారు కాని ఎటువంటి యాక్షను తీసుకోలేదు. అక్కడ పోలీసు కాపలా పెట్టారు. నేను కూడా ఈ సందర్భంలో 13 వ తేదీన వెళ్ళి ఆంజనేయ విగ్రహాన్ని పెట్టిన స్థలాన్ని చూసి కలెక్టరు గారికి చెప్పాను. ఈ ముస్లిం వక్ఫ్ బోర్డు స్థలానికి ప్రక్కన ప్రభుత్వం స్థలం ఉన్నది. అక్కడ ఒక బావి ఉన్నది. ఆ బావి దగ్గర పెట్టుకుంటే అభ్యంతరం ఉండేది కాదు ఆ స్థలానికి ఈ స్థలానికి 100 గజాలు లోపు దూరం ఉంటుంది. ఇది మత తత్వాన్ని రెచ్చగొట్టడానికి చేసిన కుట్ర.

దాదాపు 2 నెలలు అయినా అధికారులు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఇటువంటి పట్టణాలలో మత తత్వ తగాదాలు రాకుండా చూడడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. అక్కడ హనుమాన్ నగర్ అని పెట్టి గుడిసెలు కూడా వేయించాలని ప్లాను వేసుకున్నారు. కాని అక్కడ పోలీసు కాపలా ఉండటంవల్ల అది సాధ్యం కాలేదు అక్కడ శాంతిభద్రతలు కాపాడడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆ విగ్రహాన్ని పబ్లిక్ స్థలం నుంచి తొలగించి ప్రభుత్వ స్థలంలో పెట్టించడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటున్నదో ఒక స్టేటుమెంటు చేయాలని కోరుతున్నాను

శ్రీ జె. వెంగళరావు :— ఈ విషయం నా దృష్టికి కూడా వచ్చింది నేను జిల్లా కలెక్టరుతో స్వయంగా మాట్లాడాను. వారు ఇప్పటికి 2 సార్లు ఆ పట్టణములో ఉన్న ప్రముఖులను పిలిచి మాట్లాడారు. దానికి ఒక సామరస్య పరిష్కారము సెటిల్ చేయబోతున్నారు. ఇప్పుడు ఆ ఇబ్బందిలేదు ఈ రకమైనటువంటి
10-20 a. m. ద్వేషాలు రాకుండా మనం కాపాడవలసిన అవసరం ఉంది. దానిలో ప్రభుత్వం
ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇబ్బంది లేకుండా చేస్తుంది

re POLICE ATROCITIES ON HARIJAN WOMEN OF RAGHUNATHAPALEM

Sri A Sreeramulu —Mr. Speaker, Sir. There must be an unwritten law or unlimited power to the Police of our State to beat people and harras them. There must be a special power which has been conferred, not directly but indirectly,through encouragement given by the Chief Minister to Police Force. I am bringing to your notice a specific instance.

The Sub-Inspector of Police, Khammam, visited a village Raghunathapalem on 29th January, 1975. In the evening this Sub-Inspector of Police along with Constables entered the house of Harijans by breaking open the doors and when males were not present, the ladies were taken out and mercilessly beaten by the Police. Then these 16-17 women were hunddled in a van and taken to Khammam The whole day of 29th they were given neither food nor water.

On 30th morning some landlords and other big people went to the Police Station. What matters were discussed and what transpired between these people and the Sub-Inspector and the Circle-Inspector of Police is not known, but at 11O'clock again the beating re-commenced. The ladies were again mercilessly beaten, and even the small children and these women were not given water.

Then the Police made a sort of show of all these things; when the Court was closed, they took these women to the Magistrate at about 6 O'clock in the evening. What transpired between the

Sub-Inspector and Circle-Inspector and the Magistrate, but again these people were brought and locked up on 30th night and kept till 31st The Sub-Inspector and Circle-Inspector had warned that they would again beat if anything was told to the Magistrate or injuries shown. But the women when produced before the Magistrate showed their injuries. Later, the Magistrate sent them to Hospital

The Harijan women were mercilessly beaten, they were sent by the Magistrate to the Hospital, and there the photos of these injured women were taken, and medical certificate obtained. I am in a position to produce the photos.

I do not know, whether we are living in a Democratic Society, or a Terrorist and Fascist Society The Chief Minister will have to take this very seriously If there is a crime that may be investigated, there are civilised ways of doing things. But the women cannot be taken out from their houses, and beaten up mercilessly in this way There are atrocities committed, there are injuries to these women, and unless the Chief Minister takes steps to stop such things, it will be discreditable, as far as a Civilised State is concerned

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :—అధ్యక్షా, రఘునాథపాలెంలో హరిజనుల ఇళ్లలో పోలీసులు ప్రవేశించి స్త్రీలను, పిల్లలను చిత్రహింస చేసినట్లుగా ఫోటోలతో సహా అక్కడ నుంచి రావడం జరిగింది. వారిని అన్‌లాఫుల్ కస్టడీలో 2, 3 రోజులు పెట్టారు. ఆ అధికారం పోలీసులకు ఎవరు ఇచ్చారో అర్థం కావడము లేదు. ప్రభుత్వం నుంచి ఓరల్ ఇన్‌స్ట్రక్సన్సు ఏమైనా ఉన్నాయేమో అర్థం కావటం లేదు. వారిని ఒంటేలుకు కూడా పోకుండా చేశారు. అక్కడ విచారణ జరిపితే స్పష్టంగా తెలుస్తుంది. మలమూత్రంకూడా వాళ్లు ఉన్నచోటనే వెళ్లవలసిందే. బయటకు వెళ్లకుండా చేశారు. తీవ్రంగా కొట్టారు మెజిస్ట్రేటు ఆదేశించిన తరువాత డాక్టరు దగ్గరకు పంపించడం జరిగింద సర్టిఫికేట్సు తీసుకొనడం జరిగింది ఆ పోలీసు వారిమీద ఇప్పటికి ఏమి యాక్షను తీసుకున్నారు ? వారిని ఎందుకు సస్పెండు చేయలేదు. ఈ విధంగా పోలీసులు ఇళ్లలో దూరి కొట్టడం జరిగితే ప్రజాస్వామ్యం మీద నమ్మకం పోయే పరిస్థితి వస్తుందని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ (ఖమ్మం) :—అధ్యక్షా, ఇప్పుడు మిత్రులు చెప్పినట్లుగా హరిజన స్త్రీల మీద పోలీసులు దారుణమైన హత్యాకాండ చేసారు. ఈ విషయం నేను విజయవాడ నుంచి ఖమ్మం వచ్చిన తరువాత నాకు తెలిపారు, 28, 29 తేదీలలో వారిని కస్టడీలో ఉంచారు. అక్కడ ఆడ పోలీసులు లేరు. అందులో కొంతమంది స్త్రీలకు పిల్లలు ఉన్నారు. వారు చిన్నకంతులు ఎత్తుకొని పోయారనే నేరం మోపారు. నేను ఈ విషయం ఎస్. పి. గారి దృష్టికి, కలెక్టరు గారి దృష్టికి తెచ్చాను. అన్ని రోజులు వారిని కస్టడీలో పెట్టడం [illegible]

మైన సంఘటన అని వారితో చెప్పాను. డిశంబరు 30 వ తేదీన దేశం అంతటా అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న రోజు. హరిజనులను ఇంత నికృష్టమైన దమనకాండకు గురిచేసి వారి ఓపికను మీరు పరీక్ష చేయకండి వారిపిల్లలు ఏడుస్తున్నారు అని వారితో చెప్పాను. ఈ విషయం గురించి ముఖ్యమంత్రి గారికి అదే రోజున టెలిగ్రాం కూడా ఇచ్చాను. తమకు కూడా ఒక కాపీ పంపించాము. మచ్చా పిచ్చమ్మ అనే ఆమె ముడ్డి వాచిపోయింది. గంజి ముత్తెమ్మ వయసు 60 సంవత్సరాలు. మానవ మర్యాదలు లేకుండా ఆమె గుడ్డలు లేపి కొట్టడం జరిగింది. చప్పిడి సుశీల అను ఆమె వయసు 50 సంవత్సరాలు ఆమె చెయ్యి విరిగింది అంతోటి అలిగినమ్మకు ఒళ్లంతా దెబ్బలు. వీళ్లకు జెయిలు దొరికినతరువాత తీసుకొని వెళ్ళి ఎస్. పి గారికి చూపించాము. కస్టడీలో ఉండగా నన్ను [illegible] మన్నారు. నేను చూస్తే ఇంకొక రకంగా కలర్ వస్తుందని నేను చూడలేదు. ఇదివరకెప్పుడూ జరగనటువంటి సంఘటన జరిగింది ఖమ్మంలో. అది నా నియోజక వర్గం. ఏదైనా అపరాధం చేస్తే ఇంత టెర్రర్ చేయవలసిన అవసరం లేదు. నిజంగా ఇది ఎవరూ భరించరానటువంటిది. ఇటువంటి దారుణాలు జరుగుతుంటే ఇవి ముఖ్యమంత్రిగారి దృష్టికి వచ్చినపుడు-వారు వీటిని సహిస్తారని నేను అనుకోవటంలేదు. వారు బందిపోటు దొంగలుగా సంచరించిన వారిపైన, పైశాచిక చర్యలు జరిపినవారిపైన వారు ఇదివరకు శ్రద్ధ తీసుకొన్నారు. ఇది ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో జరిగింది. ఈ దారుణ ఉదంతాలు గురించి నేను ముఖ్యమంత్రిగారికి టెలిగ్రామ్ ఇచ్చాను. ఎస్. పి. గారికి చెప్పాను. ఐ. జి. గారికి చెప్పాను. తమరికి చెప్పాను. డి. ఎస్. పి. కి చెప్పాము. అక్కడ సబ్ ఇన్స్‌పెక్టరు రాఘవరెడ్డిగారు-సర్కిల్ ఇన్స్‌పెక్టరు సిద్దికి. వీరిద్దరూ కాంబినేషన్ చాలా గొప్పగా ఉంది. అది చెప్పటానికి వీలులేని కాంబినేషన్. వారికి కాలజ్ఞానంగాని, దేశజ్ఞానంగాని, పరిజ్ఞానంగాని ఉన్నదని నేను అనుకోవటంలేదు. నేను చాలామందిని చూశాను. నాకు 52 సం లు వచ్చింది నేను ఐదేండ్లు పైగా జైలులో ఉన్నాను జైలులో ఉన్నప్పుడు మా హక్కులను మేము సాధించుకొన్నాము. ఇంత దారుణమైన నికృష్ట విధానం నేను ఎక్కడా చూడలేదు. వీరు భూస్వాములకు ఊడిగం చేసే ఉద్యోగం ఎందుకు పుచ్చుకున్నారో తెలియదు. ఇంకా వారిని అక్కడే ఉంచినట్లయితే - అది అక్కడి ప్రజల యొక్క సహనాన్ని పరీక్ష చేయడానికి ఇది తోడ్పడుతుందని మనవి చేస్తున్నాను. మిగిలిన ఏడెనిమిది గ్రామాలలో వీరు జరిపిన విషయాలు తర్వాత చెబుతాను. ముందు ముఖ్యమంత్రిగారు దీనికి సమాధానం యిస్తే - మిగిలిన విషయాలు గురించి తర్వాత చెబుతాను.

శ్రీ జె. వెంగళరావు :—అధ్యక్షా, ఇదంతా ఒకటే గాథ. అక్కడ జరిగిన కథ అంతటిలో ఇది ఒక భాగము. కాబట్టి నేను అన్నింటికి కలిపి చెబితే బాగుంటుంది. ఆ గ్రామాల సంగతి రజబలిగారికి తెలుసు, నాకు తెలుసు, అక్కడ జిల్లాలో వున్నవారికి తెలుసు. అక్కడ నాలుగైదు గ్రామాలలో కొందరు ముఠాల మధ్య తగాదాలలో - యీ కార్యక్రమమంతా జరుగుతున్నది.

నేను పర్సనల్‌గా కలెక్టరును స్వయంగా ఎంక్వయిరీ చేయమన్నాను. నిజంగా పోలీసు అట్లా హైహేండెడ్‌గా బిహేవ్ చేస్తే వారిపైన స్ట్రాంగు యాక్షను తీసుకుంటాము. నేను ఎప్పుడూ స్పేర్ చేయను నేను కలెక్టరును పర్సనల్‌గా దీనిపైన ఎంక్వయిరీ చేయమన్నాను. రఘునాధపాలెంలో రాజకీయ పార్టీలు పెట్టుకుని అక్కడ పెద్ద వ్యవహారం జరుగుతున్నది. నేను కలెక్టరుకు చెప్పాను- స్వయంగా వెళ్ళి రెండు పార్టీలను కంట్రోలు చేయాలి, అక్కడ పీస్ మెయిన్‌టెయిన్ చేయాలి – అని చెప్పాను. ఇపుడు పరిస్థితులు బాగానే ఉన్నవి. అక్కడ పోలీసును పెట్టారు. కలెక్టరు పర్సనల్‌గా చూస్తున్నారు. నేను నిన్నకూడ మాట్లాడాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :— అక్కడ రెండు పార్టీలు ఉండ వచ్చును. అది వేరే సంగతి పోలీసులు కొట్టారా? లేదా? పోలీసులు అన్‌లాఫుల్‌గా కొట్టారా? లేదా?

శ్రీ జె. వెంగళరావు :— మీరు చెప్పిన విషయాలు నేను పర్సనల్‌గా కలెక్టరును ఎంక్వయిర్ చేయమన్నాను. నిజంగా హైహేండెడ్ ఉంటే—నేను తప్పకుండా వారిపైన సీరియస్ యాక్షన్ తీసుకొంటాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—నెల రోజులు అయింది, ఇంకా రిపోర్టు ఎందుకు రాలేదు. మీకు టెలిగ్రామ్స్ ఇచ్చారు కదా.

శ్రీ జె. వెంగళరావు :—నేను పర్సనల్‌గా కలెక్టర్‌తో మాట్లాడాను. ఆయన ఎంక్వయిరీ చేస్తున్నారు. నిజంగా మీరు చెప్పిన చార్జెస్ ప్రూవు అయితే సివియర్ యాక్షన్ తీసుకొంటాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :—ఈ మంత్ ఎండ్ లోపల రిపోర్టు తెప్పించి యాక్షన్ తీసుకుంటారా?

శ్రీ జె. వెంగళరావు .—డెఫినిట్‌గా. నేను స్థూలంగా చెప్పాను. అక్కడి రెండు ముఠాలతో ఆ గ్రామాలలో పెద్ద అరాజకపరిస్థితులు వచ్చినవి. పోలీసుకు నేను స్ట్రిక్ట్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాను. ఇప్పుడు వారు కంట్రోలు చేశారు

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :—అధ్యక్షా, నేను మంగళగూడెం, మొత్త గూడెం, ఏదులాపురం, బలెపల్లి, బాలంపేట, రఘునాధపాలెంకు చెందిన విషయా లన్నీ వ్రాశాము. అక్కడ కమ్యూనిస్టుపార్టీ, యీ కాంగ్రెస్‌పార్టీ ఇవాళ కొత్తగా వచ్చినవికావు. ఇవాళ మేము ఏదో కొత్తగా యూనిట్స్ పెట్టి ఏదో చేదామనే విషయం కాదు. కాంగ్రెస్ దేశంఅంతటా ఒక పెద్ద పార్టీగా ఉంది మాకు నాలుగైదు గ్రామాలు ఉన్నంతమాత్రంచేత దీనిపైన ఒక పాటికమైన దృక్పథం ప్రభుత్వం అనుసరించవలసిన పని లేదు. ఎందుకంటె అనేక అనుభవాలు మనం చూస్తూవచ్చాము. ఎప్పుడైనా దుందుడుకు పద్ధతులలో భూస్వాముల మెడకాయలు హతంచేయాలని, ఖతం చేయాలి అనేటటువంటి ధోరణి మాలో

10-30 a.m. ఉన్నదా? అక్కడ ఉన్న పీస్‌ఫుల్ వాతావరణాన్ని కలుషితం చేయటానికి మూలము ఎవరు, ఈ సమానాన్ని ఉద్భవను సృష్టించినట్టుకొనేది ఎవరు?-అన్నది నిష్పక్షపాతంగా ఆలోచించాలని ఏమిద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. మంగళగూడెంలో 700, 800 ఎకరాల బంజరు భూమి ఉంది. మన ఎం. ఎల్. ఎ. కత్తుల శాంతయ్య ఆ గ్రామ వాస్తవ్యులు. ఆ గ్రామంలో 700 ఎకరాలు సర్‌ప్లస్ బంజరాయి ఉంది. అది అంతా పంపకం జరిగిపోయింది కొంత పట్టాలు కాకుండా మిగిలి ఉన్న భూమి ఉంది. దానికోసం ఆయన అక్కడ అధికారులను మిస్‌గైడ్ చేసి అధికారులచేత అసైన్‌మెంట్ పట్టాలు ఇప్పించారు ఓల్డ్ అక్యుపెయర్స్‌ను తొలగించకుండా కొత్తగా కాగితాలు ఇచ్చిన వారిని సమర్థించ పూనుకొంటున్నారు; అక్కడ ఉన్న పోలీసు, అక్కడ ఉన్న స్థానిక రెవెన్యూ అధికారులు. నేను యీ విషయంలో తొలకరిలోనే కలెక్టరుగారికి రిప్రజెంటేషన్ ఇచ్చాను. మీరు డిమార్కేట్ చేయండి, కొలవండి, ఆ భూమి నుంచి వారిని మొట్టమొదట తొలగించండి, వారు ఎలిజిబులా, కాదా-నిర్ణయం చేయండి, తర్వాత మీరు ఏదైనా ఆలోచన చేయండి, అంతేగాని. మేము కాగితాలు ఇచ్చాము, పట్టా ఇచ్చాము కాబట్టి—నీవు ఎవరు, వాడు ఎవరు—అన్న మాటలు సమర్థించుకోకండి, అది తప్పు అవుతుంది అని నేను రిప్రజెంటేషన్ ఇచ్చాము. ఓల్డ్ అక్యుపయర్స్ దానిలో విత్తనాలు వేశారు, పంట పండించుకొన్నారు వారు ఎలిజిబుల్ కల్టివేటర్స్. మొన్న డిశంబరులో ఆ భూములలో వేసిన కంది వగైరా పంటలను బలవంతంగా పైఫోర్సు పోలీసు టీమ్ వెళ్ళి—యీ సబ్ ఇన్స్‌పెక్టర్, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెళ్ళి—పాడుచేసి—పిచ్చిపిచ్చిగా కొట్టి. సంబంధం లేని వారిని 19 మందిని అరెస్టు చేశారు. దానిలో ఫ్రీడమ్ ఫైటర్స్ కూడ ఉన్నారు, అది సిగ్గు చేటు ఒక ఓల్డ్ అక్యుపయర్‌ను భద్రయ్య ఇంట్లో పెట్టుకొంటే-ఆయనను కొట్టి, ఆయనమీద ఫాల్స్ కేసులు పెట్టి ఆయనను మూడు రోజులు నిర్బంధంలో ఉంచారు. ఏదులాపురంలో కొంతమంది గూండాలు ఇంటిమీద పడి దాడిచేశారు. దాడిచేసి రెండు బస్తాల సజ్జలు-లోక్యానాయకుని ఇంట్లో ఎత్తుకుపోయారు. సజ్జ రికవరీ కోసం ఒచూకితీసి, యీ గుండాల పేర్లు పెట్టి పిటీషన్స్ ఇస్తే లోక్యా నాయకుడిని ఇదే సబ్ ఇన్స్‌పెక్టర్, సర్కిల్ సబ్ ఇన్స్‌పెక్టర్ లోపలికి పిల్చి చావచితకగొట్టారు, వారిమీద మెజిస్ట్రేట్ కోర్టుముందు కేసు పెట్టటం జరిగింది. ఇంత దారుణమైన ఘటనలు జరిగిపోతున్నాయి. బల్లేపల్లి, బాలంపేట—ఇవి నిజానికి ముఖ్యమంత్రి గారికి తెలుసు. అక్కడ ఉన్నటువంటి మీ కాంగ్రెసు కార్యకర్తలు ఎట్లాంటివారో నాకు తెలుసు. ఇక్కడ బందిపోటుల్లాగా ఎంత పంట ధ్వంసం చేయబడిందో, ఏ రైతుకు ఎంత పంట పోయిందో, వీరిమీద ఏమి కేసులు పెట్టారో, ఎవరి మోటార్స్ ఎత్తుకుపోయారో అవన్నీ చెప్పగలను. వారి దగ్గర ఉన్నటువంటి వెపన్స్ రివాల్వర్స్, తుపాకులు [illegible]గే ఉంచి మిగిలినవారి తుపాకులు సీజ్ చేశారు. వారికి తిరిగి [illegible] కోర్టుంలేదు, అసలు వారికి ఇట్లాంటి ప్రోత్సాహం ఇచ్చి వీరి దగ్గర ఉన్న వెపన్స్ [illegible] ఏమిటి? బందిపోటు దొంగలు

లాగా గ్రామాల మీదపడి దాడి చేయటానికా? లేక మీ ప్రాపకాన్ని సంపాదించటానికా? అనేది నేను మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ లేదని నేను అనడం లేదు కమ్యూనిస్ట్ పార్టీ అన్ని గ్రామాలలో ఉన్నాయి. సి.పి.ఐ. యొక్క ఉద్దేశ్యం, దాని యొక్క పాలసీలు మీకు తెలియనిది కాదు. ఇక్కడ ఉన్నటువంటి ప్రభుత్వానికి తెలియనిది కాదు. మేము నేషనల్ యింటరెస్ట్ ఉన్న పని చేస్తున్నామని మా పాలసి బహిర్గతం అయి ఉన్నది. పెద్ద ప్రమాదం వచ్చింది. గ్రామాల మీద పడి బందిపోటు దాడులుగా రేయింబవళ్లు వాన్స్ పెట్టి జనాన్ని చావచితక కొట్టే కార్యక్రమం చేస్తున్నారు. దానిని అరికట్టమని మనవి చేస్తున్నాను. లో లెవెల్ ఉన్న మీ లోకల్ కాడర్ తో మేము తంపులు తెచ్చుకొనే వాళ్లం కానేకాము. అక్కడ ఉన్న గలాటాలు, అక్కడ జరుగుతున్న విధ్వంసక కర్మకాండ, హింసారాజకీయాలు చేపట్టిన సంఘాలు కార్యకర్తలు ఆ లీడర్ షిప్ అనుసరించిన వారు వేరే ఉన్నారు. అది మాకు ఆపాదించడానికి మీరు కూడ ఎంతమాత్రం సాహసించలేరని మనవి చేస్తున్నాను ఈ విషయాలన్నీ సావధానచిత్తంతో ముఖ్యమంత్రిగారు ఆలోచించాలి. ఖమ్మం సమీపంలో ఉన్న గ్రామాలపై దాడి చేయకుండా, పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించేటట్లు చూడాలి. ఇప్పుడు తప్పు చేసిన వారిని వెంటనే డిస్ మిస్ చేయాలి. అక్కడ నుంచి ట్రాన్స్ ఫర్ చేస్తే పనిష్ మెంట్ కానేరదు. అట్లాంటి కృత్యాలను కొనసాగించినట్లయితే ప్రయోజనం లేదని మనవి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. హెచ్. కాశయ్య (పాల్వంచ) :—నేను కూడ కాల్ అటెన్షన్ యిచ్చాను జాలంపేట, రఘునాధపాలెం, ముత్తగూడెం, సాతానిగూడెంలో కమ్యూనిస్ట్ నాయకత్వంలో జరుగుతున్న దౌర్జన్యాలు ఎక్కువ సమయం లేదు కనుక ఆ విషయాలు చెప్పడం లేదు. ముఖ్యంగా రఘునాధపాలెంలో కోటయ్య అనే కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు ఈ రెండు సంవత్సరాలలో దొంగసారా వ్యాపారం చేసి రు. 2 లక్షలు సంపాదించుకొన్న తరువాత అక్కడ ఉండే పేద జనం అతని మీద రియాక్షన్ యిచ్చిన తరువాత అక్కడ ఈసంఘటనలు ప్రారంభం అయినాయి. అతను దొంగసారా వ్యాపారం చేస్తూ ఉంటే ఆర్. డి. ఒ., ఎక్సైజ్ సూపరింటెండెంట్, పోలీసు రెండు సార్లు అతని మీద దాడి చేయడం. ఆతని మీద యాక్షన్ తీసుకోవడం జరిగింది. ఒకసారి యితను చేస్తున్న దౌర్జన్యాలకు ఫలితంగా 151 సెక్షన్ క్రింద వరంగల్ జైలులో పెట్టడం జరిగింది. జాలంపేట, రఘునాధ పాలెంలో షుమారు 120 ఎకరాలు, మిర్చి తోటలు, జొన్న చేలలో నుంచి షుమారు లక్షా 80 వేల రూపాయిల విలువ అయిన ఆస్థిని అక్కడ కోటయ్య నాయకత్వంలో పాడు చేయడం జరిగింది. ఆయన కమ్యూనిస్టు పార్టీ తాలూకా కమిటీకి ఎక్జిక్యూటివ్ మెంబరు. అతనిని కాపాడడానికి కమ్యూనిస్ట్ పార్టీ ప్రియత్నం చేస్తున్నది. అతను భూస్వామి వర్గానికి సంబంధించిన వాడు. పోలీసు యాక్షన్ చేయడం లేదు. పోలీసు ఇన్ యాక్షన్ గా ఉంది. పోలీసు కమ్యూనిస్ట్ పార్టీకి భయపడుతున్నదని మనవి చేస్తున్నాను. సాతానిగూడెంలో ఈ రోజు పేపరులో వచ్చినది 40 హారిజన యిండ్లను కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు

పికివేయడం జరిగింది. జిల్లాలలో కమ్యూనిస్టు పార్టీ కొన్ని దళాలను ఏర్పాటు చేసి కత్తులతో, కట్టెలతో ట్రెయినింగ్ యిచ్చి భీభత్సకాండను తయారు చేసినది. వెంగళరావుగారు తాను రాష్ట్రానికి ముఖ్యమంత్రి. ఖమ్మం జిల్లా సంగతి పట్టించుకోను అనే వైఖరి కనిపిస్తున్నది. వారు ఈ జిల్లాను పట్టించుకోవాలి. ఈ జిల్లాలో శాంతిభద్రతలకు తీవ్రమైన ప్రమాదం యున్నది. కాంగ్రెస్ కార్యకర్తలకు ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది. విచారణ చేసి తక్షణమే చర్య తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :— చార్జెస్, కౌంటర్ చార్జెస్ విన్నారు. కొంతమంది పోలీసు ఎక్సెస్‌గా చేసినది అన్నారు. కొంతమంది పోలీసు యాక్టు చేయలేదు అన్నారు. ఇందాకే చెప్పాను. శ్రీ రాములుగారు, శ్రీనివాసులురెడ్డిగారు ఒక కాల్ అటెన్షన్ యిస్తే చెప్పాను. ఇందులో ఒక భాగంగా నాలుగైదు గ్రామాలలో జరుగుతున్నది. అది కాంగ్రెస్ పార్టీ అయినా, కమ్యూనిస్ట్ పార్టీ అయినా ఎవరు లాలెస్‌గా బిహేవ్ చేసినా కఠినమైన చర్య తీసుకుంటాము, కంట్రోల్ చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ :— కాశయ్యగారు ఎవరి ప్రక్క చేరాలో వారి ప్రక్క చేరారు. దీనిమీద చీఫ్ మినిష్టర్‌గారిని అడుగుతున్నాను. చార్జెస్ కౌంటర్ చార్జెస్ అన్నారు. ఎవరెవరిని పోలీసువారు అన్‌లాఫుల్ కస్టడీలో పెట్టారు, దెబ్బలు కొట్టారు, సర్టిఫికెట్స్ యివన్నీ కాంక్రీట్ యిన్సిడెంట్స్ చెప్పారు. అట్లాంటి వారి మీద పోలీసు ఎక్సెస్ చేసి ఉంటే వారిని చెప్పమనండి. కాశయ్యగారు చెప్పినది యదార్థమో, వీరు చెప్పినది యదార్థమో పూర్ పీపుల్ ఎటు ఉన్నారో ఎవరిది న్యాయమో విచారించడానికి యింపార్షియల్‌గా కమిటి వేయడానికి వారు సిద్ధం అవుతారా ?

శ్రీ జె. వెంగళరావు :— రెండు వైపుల తప్పు లేదని ఆర్గ్యుమెంట్ చెప్పవచ్చును. ఎవరు తప్పు చేసినా వారి యిద్దరిమీద చర్య తీసుకుంటానని అన్నాను. కాశయ్యగారు ఒకరే చెప్పారు గనుక వీరిది తప్పులేదంటే ఒప్పుకుంటారా? ఇద్దరిది తప్పు ఉన్నది. ప్రభుత్వం దానిమీద యాక్షన్ తీసుకుంటుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :— దేనిని అయినా జాగ్రత్తగా విచారించాలి గదా? సాధారణంగా పోలీసు ఎప్పుడూ భూస్వాముల డబ్బుకు లొంగుతూ ఉంటారు, అది దృష్టిలో పెట్టుకుంటే ఎటు ఉన్నారో పరిశీలించవచ్చు.

### re: URGENT NEED TO START CLASSES FOR SANITARY INSPECTORS COURSE.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— అధ్యక్షా, శానిటరి యిన్స్పెక్టర్స
10 40 a.m. కోర్సుకు శిక్షణ యివ్వడానికి చాలమంది అభ్యర్థులను ఎన్నిక చేయడం జరిగింది. ఆరు నెలలకు పైగా అయిపోయింది. ఇంతవరకు క్లాసెస్ ప్రారంభం కాలేదు. ఆ క్లాసెస్ ఎప్పుడు ప్రారంభం అవుతాయి? చాల యిబ్బందులలో ఉన్నారు,

వేరే ఎక్కడా కాలేజీలలో చేరకుండా మానుకున్నారు. ఇక్కడ సీట్స్ వచ్చినాయి. శానిటరి యిన్స్పెక్టర్ కోర్స్ చదవాలనే ఉద్దేశ్యంతో వారు యితర కాలేజెస్‌కు గాని, స్కూల్స్‌కు గాని పోకుండా దీనికొరకే ఎదురు చూస్తున్నారు. ఆరు నెలలు అయినా క్లాసెస్ ప్రారంభించలేదు. వెంటనే దాని ఏర్పాటు గురించి ప్రకటన చేయమని కోరుతున్నాను.

*Sri K. Rajamallu :—The selection of candidates for admission to the Sanitary Inspectors Training Course is made in the month of July every year. As usual in this year also a notification calling for applications for admissions was issued by the Director of Medical Services in the month of the March ,1974. The selection of 51 fresh candidates for Andhra Medical College, Visakhapatnam and Guntur Medical College, was finalised on 4-7-74 But the selection of the Departmental candidates was not made and the classes were not started.

2. In the meantime the Andhra Pradesh Educational Institutions (Regulation of admissions) order, 1974 was issued on 3-7-74. As the Sanitary Inspectors Training Course is not completely an in-service course, the Presidential order would be attracted. 85% of the available seats shall be reserved in favour of local candidates in relation to the local Area in respect of Educational Institutions Instructions have, therefore, been issued to the Director of Medical Services to submit revised rules of admission for approval of Government. The Director of Medical Services has since submitted revised draft rules and they are under scrutiny in the Law Department. These rules will be issued shortly.

3 The admissions of 51 fresh candidates in the Guntur Medical College and Andhra Medical College Visakhapatnam have been cancelled as they were not in accordance with the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission) order, 1974. However they would not be required to apply again in response to a fresh advertisement going to be called for after the issue of the revised rules of admission under the Presidential Order. But they have produce the certificates of Local candidature to consider their selection to the training course.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 7 వ నెలలో వచ్చినది. ఇది ఫిబ్రవరి నెల. దాదాపు 7, 8 నెలలు అయింది సెలక్టు అయిన కాండిడేట్స్‌కు ప్రెసిడెన్షియల్ ఆర్డరు వల్ల లోకల్‌కు డెఫినిషన్ వచ్చినది. 85 పర్సంట్ లోకల్ వారికి యివ్వాలి అనే యింటిమేషన్ కూడ యిప్పటికి లేదు. వారు కాలేజెస్‌లో చేరకుండా చదువు ముగించుకొని ఇండ్ల దగ్గర కూర్చుని ఉన్నారు. 7 నెలలు అయినా వారి దగ్గర మళ్లీ అప్లికేషన్స్ కాల్ ఫర్ చేసి సెలక్టు చేయవలెనా లేక ఉన్న అప్లికేషన్స్‌లోనే సెలక్టు చేయవలెనా

ఏ విధంగా చేయాలి ? ఎప్పుడు క్లాసెస్ ప్రారంభించాలని అర్థం కాక అయోమయ పరిస్థితిలో ఉన్నారు. ఏడు నెలలు ఆలస్యం చేసినది ఏ అధికారులో తెలుసుకొని వారి మీద ఎందుకు చర్య తీసుకోరు ?

శ్రీ కె. రాజమల్లు :—చర్య తీసుకోవడం అవసరం లేదు దీనిలో రెండు భాగాలు ఉన్నాయి. కొంత మంది ఓపెన్‌గా ప్రైవేట్ కాండిడేట్స్‌ను పిలిచారు. కాని డిపార్టుమెంటల్ కాండిడేట్స్‌ను పిలవలేదు. దానిని గురించి రిప్రజంటేషన్ చేసినందువల్ల ఆలస్యం అయింది గాని ప్రత్యేకంగా డిపార్టుమెంట్ నుంచి ఆలస్యం కాలేదు. As far as these 51 candidates are concerned, they will be taken into consideration. వన్ ఆర్ టు వారు విత్‌డ్రా చేసుకొన్నారు. మిగతా వారందరికి తప్పని సరిగా కన్‌సిడర్ చేస్తాము.

## Damage to Castor Crop due to Hailstrom in Nalgonda District.

10.50 a. m. శ్రీ బి. రామశర్మ :—అధ్యక్షా, ఈ నెల 6 వ తేదీ సాయంత్రం [illegible] సమయంలో దేవరకొండ తాలూకాలో చాలా తీవ్రతరంగా తుఫానుతో కూడిన రాళ్ళవర్షం పడి సుమారు 36 గ్రామాలకు నష్టం జరిగింది ప్రధానంగా, పాల్వాయి, చిలకమర్రి, మారేపల్లి, రోళ్ళకల్లు, పెదఅడిసెర్లపల్లి, దుగ్యాల, వద్దిపట్ల, చినఅడిసెర్లపల్లి, గుముడవెల్లి, వగిడిపల్లి, ముష్టిపల్లి, దేవతపల్లి, పస్నూరు, నెలవలపల్లి, తిర్మలగిరి, మేళవాయి, రేపల్లి, సుంకిశాల, తుంగపాడు, గవరవరం, మర్రిగూడెం, పులికుంట్ల, మొదలైన గ్రామాలలో చాలా తీవ్రతరంగా రాళ్ళవర్షం పడింది ఆ రాళ్ళవర్షంవలన ఆముదపు పంట సుమారు 20 వేల ఎకరాలలో ధ్వంసం అయిపోయింది. దానితోపాటుగా 850 గొర్రెలు చనిపోయినవి, 700 ఇళ్ళు—పూరిపాకలు గాలికి కొట్టుకుపోయినవి. దీనితోపాటు 256 పశువులు చనిపోయినవి. వగిడిపల్లి గ్రామంలో 60 సంవత్సరాల వయస్సుగల ఒక వృద్ధురాలు చనిపోయింది. 150 పుట్ల శనగపంట నష్టం జరిగింది. [illegible]ంది పంటకు నష్టం జరిగింది. ఈ సందర్భంలో, మొన్న 19 వ తేదీన ఆబ్కారీ మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డిగారు ఆ గ్రామాలలో పర్యటించారు. నేను గౌరవ సభ్యులు గోవర్ధనరెడ్డిగారు వారితోపాటుగా వున్నాము. మేము ఆ గ్రామాలు చూశాము. కలెక్టరు, తహసిల్దారు, ఆర్. డి. ఓ. కూడా వున్నారు. సుమారు 25-30 గ్రామాలకు నష్టం జరిగినట్లు అంగీకరించారు. ఇటువంటి సమయంలో, రైతులు నానా బాధలకూ గురి అవుతున్న సమయంలో రెవిన్యూ అధికారులు శిస్తు బకాయిలు, తక్కావీ వసూళ్ళకు గ్రామాలపైబడి విపరీతంగా దాడులు చేస్తున్నారు. విపరీతంగా ప్రవర్తిస్తున్నారు. రైతులను చాలా బాధపెడుతున్నారు. ఈ శిస్తు బకాయిలు, తక్కావీ వసూళ్ళు ఆపవలసిన అవసరం ఎంతయినా వున్నది. దీనితోపాటుగా నష్టపోయిన రైతాంగం—ఇళ్లు పోయిన వారు, పశువులు పోగొట్టుకున్నవారు, గొర్రెలు మొదలైన వారు చాలా మంది వున్నారు. వారికి ప్రభుత్వం ఉదారంగా సహాయం చేయవలసిన అవసరం కూడా వున్నది. ముఖ్యమంత్రిగారి నిధినుంచి కొంత సహాయం చేయమని కోరుతాండం.

యిచ్చాము. శిస్తు, తక్కావీ వసూళ్ళు ఆపుదల చేయాలని, ఆ రైతాంగానికి ప్రత్యేకంగా సహాయం చేయాలని కోరుతున్నాను. ఈ విషయమై ప్రకటన చేయవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి(మునుగోండ):— అధ్యక్షా, దరిద్రుడిపై వడగళ్లవాన అన్నట్లుగా నల్గొండ జిల్లా మొత్తం దేవరకొండ తాలుకా దీనివలన చాల నష్టపడడం జరిగింది. మాకు ఆగస్టువరకు వర్షం లేదు అక్కడ పంటలు కూడా సజ్జ, జొన్న కూడా లేదు. మంచి పంట మాకు యీ కాస్టర్, అంతకుముందు నాలుగణాలు, ఆరణాలకంటే పంటలేదు, అందుకని, కాస్టర్, పండ్లచెట్లు ఎక్కువగా వేసుకోవడం జరిగింది, పంట చేనుపై వుండగానే, యీ రాళ్లవానవలన మొత్తం అంతా కొట్టుకుపోవడం, మిగిలినది ఎండిపోవడం ఎప్పుడూలేనంత తీవ్రస్థాయిలో దారుణం జరిగిపోయింది, మొన్న పురుషోత్తమరెడ్డిగారు వచ్చారు, మా సమితి అధ్యక్షులు రామిరెడ్డిగారు, రామశర్మగారు అంతా చూడడం జరిగింది మర్రిగూడెంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ కూలిపోయింది ఆ విషయాలన్ని వారు చూడడం, వారికి చెప్పడం కూడా జరిగింది ఆ బిల్డింగు వెంటనే రెస్టోర్ చేయాలి. అలాగే 20 గ్రామాలకుపైగా ఎలక్ట్రిసిటీ సంబంధించి డామేజ్ అయింది దానివల్ల అయిదారు రోజులు ఎలక్ట్రిసిటి ఫెయిల్ అయింది. ఇప్పటికి రెస్టోరేషన్ జరుగుతున్నది బావులక్రింద వున్న పంట కూడా రాళ్లవర్షానికి విపరీతంగా దెబ్బ తిన్నది. ఎలక్ట్రిసిటి ఫెయిల్యూర్ వలన మొత్తం ఎండిపోయింది. ఈ తరుణంలో ప్రభుత్వం నష్టపరిహారం యివ్వడమేగాక, వెంటనే ప్రజలకు పని కల్పించడానికి కొంత కార్యక్రమాన్ని చేపట్టవలసిన అవసరమున్నది పెద్ద ఎత్తున యీ 40 గ్రామాలలో సహాయ కార్యక్రమాలు చేపట్టాలి, ఫెయిర్ ప్రైస్ షాప్స్ ద్వారా బియ్యం, జొన్నలు అందజేయాలి, అవి అందజేయడమేగాక, ఆ అందజేసే ధాన్యాన్ని కొనడానికి శక్తి కలగజేయడానికి వెంటనే పనులు మంజూరు చేయవలసినదిగా నేను కోరుతున్నాను.

కుమారి ఎం. కమలమ్మ (నక్రేకల్):— అధ్యక్షా, నల్గొండ తాలుకా నక్రేకల్ బ్లాకులో మొన్న పన్నెండవ తేదిన రాళ్లవర్షంపడి - గురజాల, తుడిమిడి, చిత్తూరు వంగమర్తి గ్రామాలలో పొగాకు ప్రత్తి, వరి పూర్తిగా నాశనం అయిపోయినవి, దేవరకొండలో జరిగినట్లుగానే నక్రేకల్ బ్లాకులో జరిగినది, అందువలన, అక్కడ కూడా నష్టపడిన వారికి కాంపెన్సేషన్ యివ్వాలని. వారికి పన్నులవసూళ్ల వత్తిడి తొలగించాలని, వారికి పనులు కల్పించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను,

Sri P Narasareddy :—Sir, there was a hailstorm in Devarakonda Taluk on the evening of 6-2-1975. The villages affected were visited by the Collector of Nalgonda, the District Revenue Officer etc. The Minister for Excise also paid a visit to about 12 villages out of the 46 villages reported to have been affected along with the Collector District Revenue Officer, Chairman, Zilla Parishad and the local

M. L As. on 18-2-1975. According to the report of the Collector, 46 villages have been affected due to hailstorm and the loss is estimated at Rs. 17, 19, 135/-. In addition an oldwoman aged about 80 years, died due to the fall of an uprotted tree in Pagadipalle village Public Health Centre at Marriguda village has been damaged. The number of houses and huts damaged in all is 1264, number of sheep died 348 cows and bullocks died is 21 besides damage to the standing crops. The Collector has reported that so far as paddy crop is concerned the estimated loss could not be arrived at since it was only less than a month old

The Collector has reported that the Agricultural Department had been instructed to assess the situatiou and render necessary assistance by supplying additional fertilisers and seeds wherever necessary. Thousand quintals of rice have been rushed to the taluk for distribution in the affected villages. Private dealers have been asked to procure bajra also from outside the district. The Collector has issued instructions to postpone the loans and land Revenue arrear collections from the effected persons Remission of commercial crops assessment and wet assessment will be granted at the time of jamabandi in all deserving cases.

Ex-gratia payment to all eligible persons whose huts or dwelling houses have been destroyed or damaged has been sanctioned The Government also propose to sanction loans in all deserving cases for loss of cattle, sheep, goats and purchase of fodder and revival of agricultural operations.

కమలమ్మగారు చెప్పినట్లుగా నల్గొండ తాలుకా గురించి కూడా కలెక్టరు గారికి ఉత్తర్వులు జారీ చేస్తారు.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి:— ఫుడ్ గ్రెయిన్స్ డామేజ్‌కు నష్టపరిహారం యిస్తాము నన్నారు, అక్కడ క్రాప్స్ నాశనమయినవి, ఎలక్ట్రిసిటి ఫెయిల్యూర్ అయింది. దానివలన కూడా పంట ఎండిపోవడం, నాశనం అయిపోవడం జరిగింది, అది మంత్రిగారి దృష్టికి రాలేదనుకుంటాను. అక్కడ వెంటనే సహాయకార్యక్రమాలు చేపట్టకపోతే ప్రజలకు పనిలేక, మీరు సప్లయి చేసే ఫుడ్‌గ్రెయిన్స్ కూడా కొనుగోలుచేయలేక అన్నమో రామచంద్రా అని చనిపోవడం జరుగుతుంది. అక్కడ ఫామిలిరిలీఫ్ వర్క్స్ వెంటనే స్టార్ట్ చెయ్యాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. నరసారెడ్డి:— ఎవరయితే ఎఫెక్ట్ అయినారో వారందరికి ఎక్స్ గ్రేషియా గ్రాంట్స్ ఇవ్వాలని నిశ్చయించాము. నేను ఇంతకుముందు చెప్పినట్లుగా రిలీఫ్ వర్క్స్ అందరికి అన్నివిధాలా సహాయం చేయడం జరుగుతుంది.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి:— రిలీఫ్ వర్క్స్ స్టార్టుచెయ్యాలి. అక్కడ క్రాప్స్ లేవు.

శ్రీ పి. నరసారెడ్డి:— దానివలన లాభంలేదు. అగ్రికల్చర్‌కు సంబంధించి మేము వారికి కావలసిన లోన్స్ యిస్తున్నాము. ఎఫెక్టెడ్ వారికి ఎక్స్‌గ్రేషియా యిస్తున్నాము. గొర్రెలు మొదలయినవి చనిపోయినవారికి లోన్స్ యిస్తున్నాం.

re : Misappropriation of Funds in the Superbazar, Secunderbad.

శ్రీ ఎం. ఓంకార్ :—అధ్యక్షా, సికిందరాబాదు సూపరు బజారులో చాలా మిస్‌ప్రోప్రియేషను జరిగినట్లుగా అనేక రకాల కంప్లయింట్సు వున్నాయి అవన్నీ మంత్రిగారికి అందాయి. అందులో జరుగుతున్న కుంభకోణం, దానిని అరికట్టడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు వివరంగా తెలపాలని కోరుతున్నాను. 11-00 a m

Sri B. Subba Rao:-There was no misapropriation of rupees two lakhs noticed in Secunderabad Branch of the Supperbazar during the last two months. However stock deficits to the value of Rs. 1,99, 731.14 caused in this branch during the period from July 1973 to November, 1974 were brought to notice. The employees reponsible. for these deficits were kept under suspension and enquiries started. The enquiries against them are in progress The matter was also reported to the police and investigation is in progress.

As regards the other branches of the Super Bazar, similar cases of deficits in stocks have been brought to notice of the authorities of the Super Bazar

The Board of Directors of the Supper Bazar which met on 28-1-1975 took this matter seriously and decided that immediate action should be taken against the persons responsible and to take preventive measures in all these cases

శ్రీ ఎం. ఓంకార్ — మిస్‌ప్రోప్రియేషను జరగలేదన్నారు. ఏదో యాక్షను తీసుకున్నాము అన్నారు ఆ నేరాలు చేసింది ఎప్పుడు? యాక్షను తీసుకున్నది ఏ తేదీన?

శ్రీ బి. సుబ్బారావు :— ఇందులో డేట్సు అన్నీ చెప్పడం జరిగింది. ఇది వరకు యీ సభలో శ్రీనివాసులు రెడ్డిగారు రెయిజ్ చేసినప్పుడు పూర్తి వివరాలు చెప్పడం జరిగింది కొంతమందిని సస్పెన్షనులో పెట్టడం జరిగింది, వారిమీద సివిలు, క్రిమినలు చర్యలకు కూడా ఫైలు చేయడం జరిగింది. బోర్డు కూడా మీటయి, సివియరుగా యాక్షన్ తీసుకోడానికి నిర్ణయం చేయడం జరిగింది. దీనికి సంబంధించిన వారందరి మీదా తగిన చర్యలు తీసుకోబడతాయి. 11-00 a m

## VOTING OF DEMANDS FOR GRANTS FOR 1975-76

### Demand No. XLIV—Multipurpose River Projects

### Demand No. XLV–Irrigation

### Demand No. XLVI—Power Development

### Demand No. XXXV—Minor Irrigation

Sri V. Krishnamurthy Naidu:— Sir, on behalf of the Chief Minister, on the recommendation of the Governor, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 31,79,61,500 under Demand No. XLIV Multipurpose River Projects".*

"That the Government be granted a sum not exceeding Rs. 70,92,09,100 under Demand No. XLV – Irrigation." *

Mr. Speaker:—'motions moved.

Sri C.V K. Rao –I raise a point of order under Rule 163. Here are Demand for Grants. One is for Multi purpose River Projects and another is for Irrigation. It is not a single Demand. There are two demands. There may be number of grants under a particular Demand but there can not be 2 Damands clubbed together and made a single Demand. This point was raised during your precedecessor's time. Under each demand, there is Statement of Objects and reasons separately. They can not put these two Demands together and rush through The minister who is in charge of a particular Department has to discharge his duty properly. I do not understand as to what was the actual reason for clubbing these two demands. You have got to ask the concerned Minister to explain the position. No Minister should take things easy and move demands like this. I request you to look into this specific matter and give your ruling.

Mr Speaker.—Rule 163 reads like this. " 163. Demands for grants · (1) A separate demand shall ordinarily be made in respect of the grant proposed for each department of the Government:

Provided that the Government may include in one demand grants proposed for two or more departments or make one demand in respect of expenditure which make readily be classified under any particular demand...

It is under this provision the Government is choosing to make one demand.

Sri C.V.K. Rao:— You cannot convenently say. I wil explain, Sir.

There are two demands. Each demand shall contain firstly, the statement of total grant proposed and detailed estimates, divided into items. Under this provision, his policy statement must be very clear-cut. Some of the Ministers delegate as well. They can as well come with a blank cheque and ask the House to discuss. Last time your predecessor has given a clear decision.

శ్రీ వి. శ్రీకృష్ణ:—డిమాండ్ల మీద మంత్రులు వుపన్యాసాలు చేయకుండా నోట్ మాదిరి ఇవ్వాలంటే యీ పద్ధతిని ఎడాప్టు చేసారు. డిమాండ్లను రెంటిని సపరేట్‌గానే మువ్ చేసారు. సపరేట్‌గా ఇవ్వాలనేది నోట్‌కు సంబంధించినది కాదు. డిమాండ్లు సపరేట్‌గానే మువ్ ఐనాయి.

Mr. Speaker:— He has already moved two, demends, separately.

Sri C.V.K. Rao:— I am surprised. Is the Leader of a party to speak for the Minister. Who has to answer? Have you permitted him on behalf of the Minister? Should a leader of the group will answer?

Mr. Speaker.— On the point of order, nobody can help.

---

*See appendix for Explanatory Notes on Demands furnished to the House by the Minister.

Sri C.V.K Rao·— On a point of order, whether there will be any discussion, you have got to give a ruling. Everything cannot be made to suit the purpose. Either you give a ruling in my favour or give a ruling in favour of the Minister concerred You cannot put one to give a ruling and help the Minister. I would also request you to go through the previous observation.

శ్రీ వి శ్రీకృష్ణ:—మాకూ కొంత బాధ్యత వుంది. రోజంతా ప్రొసీజరల్ విషయాలపై గడిపితే బిజినెస్‌కు టైం మిగలదు నాన్ అఫిషియల్ రోజున టైమ్ అంతా పోయింది. ఆ పద్ధతి ఉండకూడదని మా ఉద్దేశం

Sri C.V·K Rao:— You have to intervene Sir. When a point of order is raised the Speaker has got to give a ruling.

Sri V. Satyanarayana:— Is he monopolising the House ?

Sri C.V K. Rao:— You can exercise your discretion. Rule 389 reads like this.

"339. (1) A point of order shall relate to the interpretation or enforcement of these rules or such Articles of the Constitution as regulate the business of the Hous and shall raise a question which is within the cognizance of the Speaker.

(2) A point of order may be raised in relation to the business before the House at the moment:

Provided that the Speaker may permit a member to raise a point of order during the interval between the termination of one item of business and the commencement of another if it relates to maintenance of order, in or arrangement of business before, the House·

(3) Subject to conditions referred to in sub-rules (1) and (2), a member may formulate a point of order and the Speaker shall decide whether the point raised is a point of order and if so give his decision thereon, which shall be final.

(4) No debate shall be allowed on a point of order, but the Speaker may, if he thinks fit, hear members before giving his decision.

So you cannot allow a debate on this and I am seeking your advice. You have got to give a ruling on this particular thing. If you want to allow debate, that is a separate thing. In order to avoid somebody's saying "time is wasted", give a ruling. There the matter ends.

Sri V. Krishnamurthy Naidu :—As Mr. Sreekrishna said I have moved the two demands separately. మల్టి పర్పస్ ప్రాజెక్టులు, మీడియం, మేజరు ప్రాజెక్టులకు సంబంధించి స్టేటుమెంటు ఇచ్చేటప్పుడు కలిసే ఉంటాయి. విడదీస్తే రిపిటీషన్ వస్తుంది. కనుక కలిపి ఇచ్చాం. డిమాండ్లు సపరేట్ గానే మువ్ అనాయి.

Mr· Speaker .—No debate, please. I am not aware of the prior ruling given by the Chair. A separate Demand shall ordinarily be moved. Therefore, as far as the present is concerned, I will permit, and future is concerned, the Government normally make a separate demand in respect of each grant proposed under each Department.

Sri G. Rajaram :—Sir, on the recommendation of the Governor, I beg to move :—

"That the Government be granted a sum not exceeding Rs. 42 37, 20, 000 under Demand No. XLVI-Power Development."*

Mr Speaker :—Motion moved.

Sri A Venkata Reddy :—On the recommendation of the Governor I beg to move :—

"That the Government be granted a sum not exceeding Rs. 12,30,54,000 under Demand No. XXXV- Minor Irrigation."*

Mr. Speaker : —Motion moved. Now Members will move their cut motions.

DEMAND NO. XXXV - MINOR IRRIGATION - Rs. 12,30,54,000

Sri Vanka Satyanarayana :—I beg to move:

To reduce the allotment of Rs. 12,30,54,000 for Minor Irrigation by Rs. 100

మైనర్ ఇరిగేషన్‌కు తగిన నిధులు కేటాయించనందున కొద్ది వ్యవధిలో నిర్మాణము పూర్తి అయ్యి అధికోత్పత్తికి తోడ్పడే పథకాలు నిర్మాణము చేయుటలో జరుగుచున్న జాప్యానికి నిరసనగా

Mr. Speaker :—Cut motion moved

Smt. J. Eshwari Bai :—I beg to move.

To reduce the allotment of Rs. 12,30,54,000 for Minor Irrigation by Rs. 100

Since the Government have not taken up the scheme of diversion of Pandipampula vagu into Pakhal lake in Warangal district.

To reduce the allotment of Rs. 12,30,54,000 for Minor Irrigation by Rs. 100

Since the Government have not sanctioned and provided money for lift irrigation scheme at Mogdumpur in Narsampet taluk in Warangal district which is pending since 10 years.

Mr. Speaker :—Cut motions moved.

* See Appendix for Explanatory Notes furnished to the House by the Minister.

Sri P. Sanyasi Rao: --I beg to move:

To reduce the allotment of Rs. 12,30.54,000 for Minor Irrigation by Rs. 100

విశాఖపట్నం తాలూకా మధురవాడ దగ్గర మద్దిగడ్డ స్కీమును ప్లాను చేసి వ్యవసాయ అభివృద్ధి సాయపడనందున

To reduce the allotment of Rs. 12,30,54000 for Minor Irrigation by Rs. 100

విశాఖపట్నం తాలూకా చిక్కని పాలెం దగ్గర తమురుగడ్డ స్కీము గవర్నమెంటు ప్లాను చేసినా ఇంతవరకు నిర్మాణం చేయనందున

Mr. Speaker:—Cut motions moved.

## DEMAND NO. XLIV-MULTIPURPOSE RIVER PROJECTS Rs. 31,79,61,5000

Sri V. Srikrishna:—I beg to move:

To reduce the allotment of Rs. 31,79,61,5000 for Multi-purpose river projects by Rs. 100

For not alloting sufficient amount for the construction of Nagarjunasagar, Pochampadu, Srisailam, Vamsadhara, Nizamsagar Projects to complete them within the 5th Five Year Plan.

Mr Speaker —Cut motion moved.

Sri A Sreeramulu —I beg to move

To reduce the allotment of Rs 31,79 61,500 for Multi-purpose River Projects by Rs. 100

To deplore the luke warm attitude of the Government in regard to the great injustice done to the State in the allocation of Krishna waters.

Mr. Speaker:—Cut motion moved.

## DEMAND NO. XLV - Irrigation - Rs. 70,92,09 100

Sri M. Nagi Reddy:—I beg to move:

To reduce the allotment of Rs. 70,92 09,100 for Irrigation by Rs. 100

నాగార్జునసాగర్ ఎడమ కాలువ నిర్మాణానికి తగిన నిధులు కేటాయించి సత్వరమే పూర్తిచేసి నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు నీరు అందించలేని ప్రభుత్వ చర్యకు నిరసనగా

To reduce the allotment of Rs. 70,92,09,100 for Irrigation by Rs. 100

ఖోస్లా కమిటి రిపోర్టు ననుసరించి నాగార్జునసాగరు [illegible] [illegible] ప్రత్యేకం కొరకు మంజూరు చేయుటలో ప్రభుత్వమును [illegible] జాప్యాని నిరసనగా

Mr. Speaker:—Cut motions moved.

Sri M. Omkar: I beg to move.

To reduce the allotment of Rs. 70,?2,09,100 for Irrigation by Rs. 100

Since the Government have failed to complete Nagarjuna Sagar, Pochampad and Srisailam Projects in stipulated time.

Mr. Speaker:—Cut motion moved.

DEMAND NO. XLVI- Power Development Rs. 4?,37,20,000

Sri M. Nagi Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 42,37,20,000 for Power Development by Rs. 100

గ్రామీణ ప్రాంతాలనన్నింటిని విద్యుద్దీకరించలేని ప్రభుత్వ విధానానికి నిరసనగా

To reduce the allotment of Rs. 42,37,20,000 for Power Development by Rs. 100

విద్యుత్ ఉత్పాదక శక్తిని పెంచటానికి మన రాష్ట్రంలో అవకాశము ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్పాదక శక్తిని పెంచడములో విఫలమవుతున్నందున

To reduce the allotment of Rs. 42 37,20,000 for Power Development by Rs. 100

సాంకేతిక పొరపాటుతో మీటర్లు కాలిపోతే వాటిస్థానే ప్రభుత్వ ఖర్చుతో కొత్త మీటర్లు ఇవ్వని ప్రభుత్వ విధానానికి నిరసనగా

To reduce the allotment of Rs. 42,37,20,000 for Power Development by Rs. 100

వ్యవసాయ కనీసపు గ్యారంటి ఎ. యం. జి. ని రద్దు చేయని ప్రభుత్వ చర్యకు నిరసనగా

Mr. Speaker:—Cut motions moved.

Sri V. Srikrishna:—I beg to move:

To reduce the allotment of Rs. 42,37,20,000 for Power Development by Rs. 100

For the failure of the Government in supplying power for the Agriculture purposes to save the standing crops and to save the crops from constant threat of power cut.

Mr. Speaker:—Cut motion moved.

Sri A. Sreeramulu: —I beg to move:

To reduce the allotment of Rs. 42,37,20,000 for Power Development by Rs. 100

To protest against the unreasonable levy of penalties on commercial service and small industries.

Mr. Speaker :—Cut motion moved.

Sri P Sanyasi Rao :—I beg to move :

To reduce the allotment of Rs. 42,37,20,000 for Power Development by Rs. 100

విశాఖపట్నం తాలూకా, నాతయ్యపాలెం, తుంగలాం, అక్కిరెడ్డిపాలెం, దేవాడా, దిబ్బపాలెం గ్రామాల్లో కరెంటు సప్లయి చేయనందున

Mr. Speaker :—Cut motion moved.

శ్రీ వి. శ్రీకృష్ణ :—అధ్యక్షా, మనం ఇరిగేషను డిమాండ్సుపై చర్చ జరిపేటప్పుడు ఒక విషయం చెప్పవలసి ఉంది. నదీ జలాల వివాదం కారణంగా జలాల వినియోగానికి సంబంధించి మనం రాష్ట్రి మొత్తానికి ఒక మాస్టర్ ప్లాన్ తయారుచేయకపోవడం ఒక ఆటంకంగా తయారైనది ఇప్పటికి కృష్ణా జలాలగురించి తీర్పు వచ్చింది దానిపై క్లారిఫికేషన్సకూడ త్వరలో బైట పడతాయి. గోదావరి జలాల తగాదా కూడా తేలితే మనకు వచ్చే నీరు ఎంతో తెలుస్తుంది. ఆ నీటిని ఏఏ ప్రాంతాలకు ఏవిధంగా వినియోగించుకోవాలనేది నిర్ణయించుకో డానికి అప్పుడు అవకాశం కలుగుతుంది. ఐతే ఆ తీర్పు బైట పడగానే దాని ప్రకారంగా మనం ముందుకు పోవడానికి వీలుగా ముందుగానే స్కీములు తయారు చేసుకుని మనం సిద్ధంగా ఉండాలి. తీర్పు రాగానే తక్షణం చర్య తీసుకునే పద్ధతిలో మనం ఉండాలి ఈ డిపార్టుమెంటు గురించి కొంచెం చెప్పవలసి ఉంది. ఇదివరకు మనకున్న అనుభవం బట్టి ప్లాన్ ఫేజింగ్ డిఫెక్టివ్‌గా ఉందని స్పష్టం అవుతుంది వివరాలలోనికి నేను పోను కాని ఒక్కొక్క ప్రాజెక్టు గురించి మొదట ఎన్ని సంవత్సరాలు పడుతుంది అనుకుని బయలుదేరుతున్నారు? పూర్తి అవడానికి ఎన్ని సంవత్సరాలు పడుతున్నదో ఆలోచించండి దీనివల్ల ఎంతో ఇన్వెస్టుమెంటు జరగడం, రిటర్న్సు మాత్రం రాకపోవడం మనం చూస్తున్నాం. దేశం మొత్తంమీద పరిస్థితి అది. మన రాష్ట్రింలోని పరిస్థితికూడా అదే. ఖర్చులు పెరుగుతున్నాయి, రిటర్న్సు లేవు. దానిని దృష్టిలో పెట్టుకుంటే భవిష్యత్తులో ఫేజింగ్ విషయంలో పెర్‌స్పెక్టివ్‌తో ఆలోచించవలసి ఉంటుంది. రెండవది మన ప్రాజెక్టు కనస్ట్రక్షనులో కాస్ట్సు పెరుగుతున్నాయంటే అవాయిడ్ చేయడానికి అవకాశాలున్నాయి మన డిపార్ట్‌మెంటు స్టేట్స్‌కు సంబంధించిన చర్చలలో వచ్చిన రిపోర్ట్సునుంచి కొన్ని లెసన్సు తీసుకోవాలి. ఎక్కువ కాస్ట్సు పెరగడానికి ప్రధాన కారణం కాంట్రాక్టర్సు అక్కడ ఉన్నటువంటి ఇంజనీరింగ్ స్టాఫ్ అధికారంలో ఉన్న మంత్రుల దగ్గరనుంచి పొలిటికల్ లీడర్సు ఈ ముగ్గురి కుంభకోణంవల్ల కాస్ట్సు పెరిగినవి చాలా ఉన్నాయని [illegible] 11.20 a. m

ఇకముందుకూడా వస్తాయి. పబ్లిక్ ఎక్కౌంట్స్ కమిటీ రిపోర్ట్సు ఉన్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని ప్రధానంగా ఆలోచించి దాని విషయంలో ప్రభుత్వం భవిష్యత్తులో శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. అది ఒకటి. రెండవది ప్రతి సారి రివైజ్డు ఎస్టిమేట్సు వస్తున్నాయి. కాంట్రాక్టర్లకు టెండర్సు యిచ్చి పని చేయమన్న తరువాత ఫండ్సు యివ్వలేకనో కాంట్రాక్టర్సు లోపమో గవర్నమెంటు లోపమో యిన్ టైము ఫండ్సు అందక రివైజ్డు ఎస్టిమేట్స్ తయారు చేయవలసివచ్చి అసలు ఎస్టిమేట్స్ రెట్టింపు రేట్లు కట్టబెట్టిన సొమ్ము చాలా ఉంది. ఇలాంటివి రాకుండా ఎవాయిడ్ వేయాలి. ప్రతి ప్రాజెక్టులో ఒక ఫీవరుగా వస్తున్నది. అది దృష్టిలో పెట్టుకుని దానిని సరిచేసుకోవాలి మూడవది కాంట్రాక్టర్లను మోనాపలీ ఉంది. ఒక్కొక్క ఫ్యామిలీ మొత్తం యిరిగేషను కాంట్రాక్టును పవరు ప్రాజెక్టు కాంట్రాక్టులలో డబ్బు దిగమింగే కార్యక్రమం ఉంది. కాంపెటిషను లేదు. కాంపెటిటివ్ రేట్సు లేవు. కాంపెటిటివ్‌గా టెండర్సు వచ్చే పరిస్థితి లేదు. నాగార్జునసాగరంలో పరిశీలించే మొత్తం కాంట్రాక్టర్లను లిస్టు తీస్తే దానిలో ఉండే పార్టనర్స్‌ను పరిశీలిస్తే దాదాపు 7-8 కంపెనీలు 80 పర్సెంట్ ఆఫ్ ది కాంట్రాక్ట్సు మొత్తం ఒకే కుటుంబానికి చెందినవని స్పష్టపడు తున్నది. ఇటువంటి కొల్యూషన్ ఉంటే వాటిని జాగ్రత్తగా పరిశీలించకపోతే కాస్టు పెరిగి నష్టం జరుగుతున్నది. మన ప్రాజెక్టు పూర్తి చేయడంలో మైనరు మీడియం ప్రాజెక్టులలో కోఆర్డినేషన్ బిట్వీన్ డిపార్టుమెంట్సు చాలా లేకింగ్, ఈ హారిబుల్ స్టేట్ ఆఫ్ ఎఫైయిర్స్‌లో ఒక ప్రాజెక్టు టేకప్ చేస్తే రెవిన్యూ డిపార్టుమెంటు లాండ్ అక్విజిషను చేయాలంటే లాండ్ అక్విజిషనులో డిలేవల్ల ఆ డబ్బు ఖర్చుకాకుండా వినియోగపడకుండా డిలే అయిన కారణాలున్నాయి. డిపార్టు మెంటుకి డిపార్టుమెంటుకి మధ్య కో-ఆర్డినేషను లేదు. డిపార్టుమెంటుకి అక్కడ ఉన్నవారికి కోఆర్డినేషను లేదు. తరువాత లాండ్ డెవలప్‌మెంటు సైమల్టేనియస్‌గా చేయవలసినది. వాటరు ఎవెయిలెబిలిటీని బట్టి లాండ్ డెవలప్‌మెంటు చేయవలసిందంటే ఆ ప్రయత్నం లేదు. ఇప్పుడు మాత్రం లాండ్ డెవలప్‌మెంటు కోసం బోర్డ్సు పెడతామని చెబుతున్నారు. కొంతవరకు రిలీఫ్ యిస్తుందేమో చాలా జాగ్రతగా పని చేయించాలి. కో ఆర్డినేషను లేని విషయంకూడ దృష్టిలో పెట్టుకోవాలి. చెకప్ గాని ఫాలోఅప్ గాని లేనటువంటిది ఒకచిన్న ఉదాహరణ చెబుతాను. గుంటూరు చానలు 1967లో ప్రారంభోత్సవం చేసారు. ఆరు సంవత్సరాలవరకు ఆ చిన్న ప్రాజెక్టు. రూ. 1,20,00,000 ల కిమ్మతు చేసే ప్రాజెక్టు గుంటూరుజిల్లాలో 27 వేల ఎకరాలు సేద్యం చేయగలిగిన ప్రాజెక్టు, ఆ ప్రాజెక్టుకి 26 మైళ్లు కాలువ త్రవ్వటూ చీరాల మధ్యలో 18 మైళ్ల దగ్గర రెండు మైళ్లు కాలువ త్రవ్వకుండా రెండు సంవత్సరాలు పడి ఉంది. టెండర్సు 14 సార్లు పిలచినప్పటికి రాలేదు. షెడ్యూల్ ఆఫ్ రేట్సు పురాతన కాలంనాటివి. వాటి ప్రకారంగా టెండర్సు రావు. కనీసం రివైజు చేయించి డిపార్టుమెంటు ద్వారానైనా చేయించడమో లేక టెండర్సుమీద ఎక్సెస్ రేట్సు యిచ్చి చేస్తే 28 వేల ఎకరాలు సేద్యం అవుతుందంటే చేయకుండా ఉన్నారు. అట్లా జాగ్రతగా ఏ ప్రాజెక్టు ఎట్లా ఉందనేది దృష్టిలో పెట్టుకోవాలి. [illegible]

చెప్పారు. కనుపూరు కాలువ 11 మైళ్లు 11 సంవత్సరాలు త్రవ్వారు. ఇట్ గోస్ టు ది క్రెడిట్ ఆఫ్ అవర్ డిపార్టుమెంట్ అండ్ ది గవర్నమెంట్. కావలి కాలువకు ఫౌండేషన్ స్టోను వేశారు 1959 లో అనుకుంటాను. దానికి ఫాలో అప్ యాక్షను లేదు. ఇదొక డిఫెక్ట్. దీనిని ప్రభుత్వం పరిశీలించాలి. అది ఒకటి. తరువాత సిస్టమాటిక్ అండ్ సైంటిఫిక్ డేటా ఆఫ్ రెయిన్ ఫాల్. మనం చేస్తున్నామా ? మనకు మెకానిజం ఉంది అది సక్రమంగా జరగకపోతే ఎక్కడెక్కడ రెయిన్స్ పడుతున్నాయో, మైనరు యిరిగేషనుకు నీళ్ళు కాచ్‌మెంటు ఏరియాకు ఎంతవరకు వస్తుందో తెలియదు. రెయిన్‌ఫాల్ గేజింగ్ సరిగా లేకపోతే సైంటిఫిక్‌గా లేకపోతే ప్రాజెక్టుగాని గ్రౌండ్‌వాటర్ యుటిలైజేషనులో గాని మైనరుయిరిగేషనులోని డిఫెక్ట్సును సరిచేసుకొనడానికి యిబ్బంది ఉంటుంది. ఇవి మాత్రం డిఫెక్ట్సు జనరలుగా ఉన్నాయి, ఇవి సరిచేసుకోకుండా ఉంటే మాత్రం ఏ రకంగాను మన డిపార్టుమెంట్ సక్రమంగా పనులు చేస్తాయనే ఆశ లేదు. ఇచ్చిన ప్రొవిజను యాన్యువల్ ప్లాను బడ్జెటులో 75-76 సంవత్సరానికి మేజర్ అండ్ మీడియం యిరిగేషన్ ప్రాజెక్ట్సుకి మోర్ ఆర్ లెస్ ది సేం యాజ్ ఇట్ వాజ్ ఇన్ 1974-75 అంటే 38 కోట్స్. కాని కాస్ట్సు గతం కంటె పెరిగినవి. ఫిజికల్ టార్గెట్స్ పెర్‌ఫార్మెన్సు గత సంవత్సరం కంటె తగ్గుతుందనేటటువటింది స్పష్టంగా తెలిపోతుంది. సేం అమౌంట్ చేశాము కాబట్టి, ఎక్కడికి వెళుతున్నాం స్పీడప్ చేశామా టైము అంటే అది కూడా లేదు. నాగార్జునసాగర్ లో రు. 102 కోట్లు కావాలి. 10 కోట్లు ఇస్తున్నారు 10 కోట్లతో మనమే అంటే 10 సంవత్సరాలు పడుతుంది. సెంట్రలు గవర్నమెంటుని అడిగినది 102 కోట్లు. మనకు 148 కోట్లు కావాలి. 10 కోట్లు యిస్తుంటే 15 సంవత్సరాలు పడుతుంది సెంట్రలు గవర్నమెంటు ఆదుకుంటే బయటపడతాం. సెంట్రల్ గవర్నమెంటుమీద ఆధారపడాలి. పోచంపాడు 57 కోట్ల రూపాయలు కావలసి ఉంటే 14 ఇస్తున్నాం. వంశధార రు. 18 కోట్లు కావలసిఉంటే 1 కోటి కంటే తక్కువ ఇస్తున్నాం. గోదావరి బ్యారేజికి 29 కోట్లు ఉంటే 8 కోట్లు యిస్తున్నాం. వరల్డ్ బ్యాంక్ కోసం ఎదురుచూస్తున్నాం. కనుపూరు కాలువకు 284 లక్షలు అయితే అందులో ప్రొవిజను 10 లక్షలు. గండిపాలెం 218 లక్షలు రివైజ్డ్ ఎస్టిమేటు అయితే 5 లక్షలు ప్రొవిజను. తుంగభద్ర హై లెవెలు కెనాలు స్టేజి టూ కి 12 కోట్ల 85 లక్షలు కావలసి వస్తే 2 కోట్ల 4 లక్షలు యిస్తున్నాం గాజులదిన్నె ప్రాజెక్టుకి 815 లక్షలు కావలసివస్తే 74 లక్షలు ప్రొవిజను. పులివెందలకు 845 లక్షలతో పూర్తి కావలసినది ఉంటే 15 లక్షలు ఇస్తున్నాం. రిపెయిర్స్ అండ్ రీ-మోడలింగ్ ఆఫ్ నిజాంసాగర్ ప్రాజెక్టు 6 కోట్లు కావాలస్తే ఒక కోటి ప్రొవిజను పెట్టారు క్రొత్తదానికి కాదు. ఎగ్జిస్టింగ్ ఆయకట్టుని ప్రిజర్వు చేసుకుని రక్షించుకొనడానికి అని దృష్టిలో పెట్టుకుంటే రెండు లక్షల 75 వేలు పెట్టుకుని 6 సంవత్సరాల వరకు ప్రిజర్వు చేయడానికి చేతకాదని అర్థం ఔతుంది. ఏ రకంగానూ ఎగ్జిస్టింగ్ ఆయకట్టుని రక్షించుకోలేని అసమర్థులమని బయట పడతాము. తరువాత కృష్ణా గోదావరి డెల్టా డ్రెయినేజి స్కీమ్సు ఉన్నాయి. గోర్లూడగొట్టి ఒక కోటి 50 లక్షల రూపాయలు డ్రెయినేజి సెస్సు వసూలు చేశారు. రైతుల నుంచి రావలసినది రాబట్టారు. కాని, మన స్టేటు గవర్నమెంటు సెంట్రలు గవర్నమెంటు కాని [illegible]

నిర్వహించుకుంటా దివాళా ఎత్తి డబ్బు లేని 17 కోట్లు [illegible] రైతులు యిస్తే 15 కోట్లు డ్రాట్ రిలీఫ్ నుంచి తోడు చేస్తే [illegible] చేసి కేంద్రం నుంచి 8 కోట్లు యిచ్చి 28 కోట్లు ఖర్చు [illegible] చేసులు [illegible] కూర్చున్నారు రెండు స్టేజస్ పూర్తిచేయాలంటే [illegible] కోట్లు [illegible] ప్రాజెక్టును చూపించినది 8.45 కోట్లు కొంచెం మంత్రిగారు [illegible] ప్లానులో [illegible] జరిగితే ఎప్పటికి పూర్తి అవుతాయి అని లెక్కవేస్తే 14 సంవత్సరాలు 15 సంవత్సరాలు ఇంకా అవాంతరాలు వస్తే ఎప్పటికో [illegible], మా [illegible] చూస్తామా అనిపిస్తుంది [illegible] కాకుండా [illegible] అర్థం కొతుంది. స్పిల్ ఓవర్ ప్రాజెక్టు పూర్తి చేయడానికి [illegible] ప్లానులో [illegible]8.45 కోట్లు కావాలి అన్నారు ఎక్కడనుంచి వస్తుంది డబ్బు? ఎవరు ఇస్తారు? దీని కోసం చేస్తున్న కృషి ఏమిటి? [illegible] కాన్ఫిడెన్స్‌లోకి [illegible] చర్యలు తీసుకోండి. ఆంధ్ర పీపుల్ గట్టి ఆందోళన చేసి సాధించుకోవాలి [illegible] దానికి బాధ్యత వహించి ముందుకువచ్చి చెప్పాలి. ఆంధ్ర రాష్ట్రం సాధించుకున్నాం, నందికొండ సాధించుకున్నాం స్టీలు ప్లాంట్ సాధించుకున్నాం, ఇది కూడా సాధించుకొనడానికి అవకాశం వుంది. దేశం మొత్తానికి ధాన్యాగారం [illegible] ఇచ్చి ఫారిన్ ఎక్స్‌చేంజ్ నష్టపడకుండా దిగుమతులు [illegible] లేకుండా నాగార్జున సాగర్ తయారై ధాన్యం సప్లయి చేయడానికి వీలవుతుంది అని [illegible] గవర్నమెంటు మీద ఆందోళనచేసి డబ్బు తెచ్చుకొనడాని[illegible] పూనుకోకపోతే మనం చేయగలిగింది ఏమీ లేదనే అసమర్థులుగా [illegible] మన టార్గెట్స్ రీచ్ కావడానికి కార్యక్రమం వేసుకోకుండా మేము ఏమీ చేయలేమని కాళ్ళు అరచాపారు. స్టేట్ రిజర్వ్స్ ఆర్ స్ట్రెచ్డ్ టు ది లిమిట్ అని కాళ్లు చాపారు. ఎప్పుడూ వరల్డ్ బ్యాంకు, సెంటరు ఎన్ని సంవత్సరాల నుంచి ప్రయత్నంచేసి సాధ్యం కానప్పుడు మన ఎం.పి లను బ్రీఫ్ చేసి ఆందోళన చేయించడం పీపుల్‌ను మొబిలైజ్ చేసి కాస్త రాబట్టుకోడానికి ప్రయత్నం చేయకపోతే మనం చివరకు తిరగా మరగా ఇదే చెప్పుకుంటూ చేతకానితనాన్ని ప్రదర్శించుకునే కార్యక్రమం కొతుందనేది దృష్టిలో పెట్టుకోవాలి.

11.30 a.m. కావలసిన సేద్యానికి నీరు ఖర్చు అయిన తరువాత ప్రకాశం జిల్లాలోని దర్శి, పొదిలి తాలూకాలకు వెడుతుంది. రైట్ కెనాలుకు కావలసిన మొత్తము సొమ్ము ఖర్చు పెడితే 124 వ మైలు, చారిత్రాత్మకమైన చెరుకొట్లపాలెం డీప్ కట్ దాటి వెడితే అప్పుడు దర్శి, పొదిలి తాలూకాలలో సేద్యము అవుతుంది. అంతవరకు వారు నీరు అందుకునే అవకాశమే లేదు, నీరు లేక ఎవరు అవస్థ పడుతున్నారో వారికి చేరడము లేదు. దానిని దృష్టిలో పెట్టుకొని కొందరగా పని చేయాలి. ఎక్కువ డబ్బు తెచ్చి దిగువ ప్రాంతానికి నీరు తీసుకుపోయే దానికి ప్రయత్నము చేయాలి. కరువు ప్రాంతాలు కనుక అక్కడకు నీరు వెళ్ళే ప్రయత్నములు చేయాలి. ప్రస్తుతం పెట్టే 10 కోట్లు, నాగార్జునసాగరు ప్రాజెక్టు క్రింద 2 లక్షల 50 వేల ఎకరాలవరకు నీరు ఇస్తున్నారు. 20.54 లక్షల ఎకరాలకు [illegible] లేక కెనాలు సిస్టమ్ పూర్తిగా [illegible] 10.7 లక్షల ఎకరాల [illegible] మాత్రమే క్రియేట్ అయినది. [illegible] లక్షల ఎకరాల

కంటె ఎక్కువ సాగు క్రింధకు రాదు అంటున్నారు. కేంద్రం నుంచి సహాయము వస్తే గాని లేకపోతే ఈ ప్రాజెక్టు యొక్క పూర్తి ప్రయోజనమును పొందలేము. 1975-76 నుంచి 1979-80 వరకు రాష్ట్ర ప్రభుత్వము ప్రతి సంవత్సరం ప్రొవైడ్ చేసే 10 కోట్లు కాకుండా కేంద్ర ప్రభుత్వము 100 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేస్తే ఆరవ ప్రణాళిక ప్రారంభం నాటికి మరొక పది లక్షల ఎకరాల భూమిని సాగులోకి తీసుకు రావడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. సంవత్సరానికి 10 కోట్లు 20 కోట్లు మొత్తం రు 80 కోట్లు ఖర్చు పెట్టడానికి కావలసిన మెషినరీ, స్టాఫ్, ఎక్విప్‌మెంటు తయారుగా ఉన్నదా? వారు సహాయము చేసే 20 కోట్లలో 3, 4 కోట్లు ఎస్టాబ్లిష్‌మెంటు చార్జెస్ క్రింద పోయినా మిగతా 15 కోట్లు ఖర్చు పెట్టడానికి అవకాశం వస్తుంది. ఒక సంవత్సరం ఇచ్చి తరువాత రాష్ట్ర ప్రభుత్వాన్ని మీరే పెంచుకోవాలి అని కేంద్రము ఇచ్చే సహాయాన్ని తగ్గిస్తే దివాళా తీసే వ్యవహారమవుతుంది. అందువల్ల కేంద్రముతో మనము ఖచ్చితంగా తేల్చుకొని చేయవలసి ఉంటుంది. పోచంపాడు ప్రాజెక్టుకు గత సంవత్సరము మాదిరే ఈ సంవత్సరము కూడ రు 14.50 కోట్లు ప్రొవిజను ఇచ్చారు. క్వాంటమ్ ఆఫ్ వర్క్ తగ్గుతున్నదని చెప్పాను. ఇక వంశధార ప్రాజెక్టు 1971 లో ప్రారంభించబడినదని, ఫుల్ స్వింగ్‌లో ఉందని వ్రాశారు. మాటలు తూచి తూచి వేయాలి. వాస్తవాన్ని చెబుతున్నామా తప్పు చెబుతున్నామా అనేది చూసుకోవాలి. రు. 13.29 కోట్ల ఎస్టిమేట్ అయితే ఇప్పటికి 3.9 కోట్లు ఖర్చు పెట్టాము. 1975 లో ఒక కోటి రూపాయల కంటె తక్కువ ప్రొవిజన్ ఇచ్చాము. ఖర్చు పెట్టవలసినది 13 కోట్లకు పైగా ఉన్నది. కాని ఫుల్ స్వింగ్‌లో ఉందని అన్నారు. అట్లా అయితే 13, 15 సంవత్సరాలకు గాని తయారు కాదు. ఫుల్ స్వింగ్ అంటే తప్పు అని చెబుతున్నాను. తప్పు ఉంటే సరిచేసుకోవాలి. ఉన్న పరిస్థితులను చెప్పాలి. ఇలాంటి మాటలను వాడవద్దని మనవిచేస్తున్నాను. గార్లదిన్నె ప్రాజెక్టు పని నత్తనడకన పోతున్నది. దీని స్టేజి ఎక్కడ ఉన్నదీ ఆలోచించాలి. మైలవరం ప్రాజెక్టు కట్టాలి. హైలెవెల్ స్కీమ్ ఎప్పటికి పూర్తి అవుతుంది. పులివెందల ప్రాజెక్టుకు ఎంత ఇచ్చారో యిందాక చెప్పాను. ఇట్లా ఇస్తే ఎప్పటికి ఈ ప్రాజెక్టులు పూర్తి అవుతాయి? అనేది పరిశీలన చేయాలని కోరుతున్నాను. రాజోలిబండ రైట్ కెనాలు విషయము ఖర్చు లేకుండా ఉన్న ఆయకట్టు నుంచి కెనాల్ త్రవ్వడానికి ప్రయత్నం చేయాలి. శ్రీశైలం దగ్గర నుంచి రాయలసీమకు కృష్ణ నీరు తీసుకువెడితే కరువు కాటకాల నుంచి రాయలసీమను బయటపడవేయవచ్చు. దీనిని పరిశీలన చేసి ఫండ్స్ ఏ విధముగా సేకరించడమనేది ప్రభుత్వం ఆలోచన చేయాలి. ప్రభుత్వం, ఆఫీసర్స్, ప్రతిపక్షాల నాయకులు అంతా కలిసి కూర్చొని ఆలోచించి ఫండ్స్ కేంద్రమునుంచి ఎంత తేవాలి, మనము ఏమి చేయాలనేది పరిశీలన చేయడము అవసరము. ఈ ప్రాజెక్టుకు అవసరమైతే యల్. ఐ. సి. నుంచి లోన్ తీసుకోవాలి. మద్రాసులో రాజగోపాలాచారి ప్రభుత్వములో ఒక కెనాల్ త్రవ్వడానికి బ్యాంక్ నుంచి లోన్ తీసుకొన్నారు. అట్లాగే ఇక్కడ కూడ లోన్ తీసుకొని కట్టవచ్చు. ప్రభుత్వం లోను రెయిజ్ చేయవచ్చు. కేంద్రము నుండి సహాయమును తీసుకోవచ్చును.

రిసోర్సెస్ మొబిలైజేషన్ తీసుకొని వెనుకబడిన ప్రాంతాలకు సహాయం కలిగించే పని చేయాలి. ఆరకంగా చేయడానికి ప్రభుత్వము పూనుకోవాలని మనవి చేస్తున్నాను. ఇక సోమశిల ప్రాజెక్టుకు ప్రొవిజనే లేదు. గత సంవత్సరం లేదు. ఈ సంవత్సరం లేదు. రాపూరు, ఆత్మకూరు, ప్రాంతాలకు నీరు వెళుతుంది. ఇక్కడ ప్రశ్నల సందర్భంలో మురిపించే మాటలు చెబుతారు. ప్రొవిజన్ ఎందుకు కలుగ చేయలేదు? 6 వ ప్లాను నాటికి పూర్తి అవుతుందని వ్రాశారు తుంగభద్ర ప్రాజెక్టు, హైలెవెల్ కెనాల్ స్టేజ్ 2 కి 1975-76 లో రు 240 లక్షలు కేటాయించారు అడిషనల్ ఇర్రిగేషన్ పొటెన్షియల్ 2200 ఎకరాలకు క్రియేట్ చేయుడానికి ప్రపోజ్ చేయబడినట్లు వ్రాశారు. మనము ఏ స్థితిలో ఉన్నామో ఆలోచించాలి గంభీరమైన మాటలు చెప్పడము కాకుండా ఉన్న వాస్తవ పరిస్థితిని చూడాలని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వ సహాయము మీద, వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్ మీద ఆధారపడినాము. Resources are stretched out అని చెప్పిన తరువాత efforts will be made to allot substantial additional amount to push through and make efforts to secure funds. అని 8 ప్రాజెక్టుల విషయములో చెప్పారు. 14 స్కీములకు ఈ నిర్ణయము ఉపయోగపడుతుంది. రిసోర్సెస్ మొబిలైజేషన్‌కి ఒక ఆలోచన ఉన్నదా? పుష్ త్రూ అని ఎట్లా చెబుతున్నారు? నిర్దిష్టముగా చర్చించుకోకుండా చెప్పవద్దు అని చెబుతున్నాము. స్టేటు కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ పెట్టారు. 40 లక్షల రూపాయల గ్రాస్ వర్క్ చేస్తే 85,000 రూపాయల నికర లాభము వచ్చినట్లు చెప్పారు. కంట్రాక్టర్ల పోటీని వదిలించుకోడానికి సక్రమంగా పని చేయించుకోవాలి. స్ట్రీమ్‌లైన్డ్ చేసి ఎఫెక్టివ్‌గా పని చేయించి దిగ్రమింగే కంట్రాక్టర్ల పోటీని వదిలించుకొంటే బాగుంటుంది. మైనరు ఇర్రిగేషనుకు సంబంధించి ఆబ్జెక్టివ్‌గా అసెస్ చేశారని నా ఉద్దేశ్యము. జాగ్రత్తగా పరిశీలించి రిపోర్టు ఇచ్చారు. ఉన్న వాస్తవాన్ని చెప్పారు. Many a schemes launched long ago has been stalled due to paucity of funds. అన్నారు. 1, 2 చోట్ల జాగ్రత్తగా చెప్పారు. ఎఫెక్టివ్‌గా ఉంచమని కోరుతున్నాను.

"In the matter of execution, we have to face many bottlenecks beyond the control of the executing agency, like land acquisition hurdles, scarcity of construction material and delay in procurement of equipment and spares. Measures are being worked out to minimise the time-lag cause by these. As for proverbial administrative delays and unimaginativeness many are guilty and none is entirely blameless. A close review of financial and administrative procedures governing sanction of estimates and the implementation phases has been made, and all possible steps are being taken to see that the shadow of red tape does not fall between "the conception and the creation."

రిపోర్టులో వున్న బలహీనతలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో డిపార్టుమెంట్ యాక్టు చేస్తే మైనర్ ఇర్రిగేషన్ డిపార్టుమెంటును చాలవరకు సరిచేయుడానికి అవకాశము వుంటుంది. పి. ఎ. సి. లో పరిశీలన చేసినపుడు యివే మా ముందుకు వచ్చే విషయాలు. వాటిని దృష్టిలో పెట్టుకొని మైనరు ఇర్రిగేషను విషయములో జాగ్రత్తగా పరిశీలన చేస్తే ఉపయోగపడుతుంది.

ఇన్వెస్టిగేషన్ మీద ఎక్కువగా ఖర్చు కన్పిస్తున్నది. పేజి 23లో కొన్ని ఫిగర్స్ ఇచ్చారు. నార్మల్ ప్లాన్ స్కీమ్స్‌లో మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్ రు. 131 లక్షలు అయితే అందులో ఇన్వెస్టిగేషనుకు 54 లక్షలు. మూడవ పేజీలో నాన్ ప్లాన్ పొజిషన్ క్రింద 1011 కోట్లు మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్‌కు వుంటే అందులో 81.8 లక్షలు ఇన్వెస్టిగేషన్‌కు ఖర్చు అయింది. ఇన్వెస్టిగేషన్‌కు ఖర్చు చేయకూడదని నేను అనను కాని మన కన్‌స్ట్రక్షన్, ప్లానింగ్, వాటి ఎగ్జిక్యూషన్ వెనుక బెడుతూ ఇన్వెస్టిగేషన్‌ను ముందుకు తీసుకు పోకూడదు. దానిలో బాలెన్సింగ్ లేదేమో దానిని పరిశీలించాలని కోరుతున్నాను. ట్యూబ్‌వెల్స్ ప్రోగ్రామ్ తీసుకున్నారు మంచిదే. వాటర్ ఎక్కడకు పడితే అక్కడకు తీసుకువెళ్ళాలి అనుకోవడం కంటే గ్రౌండ్ వాటర్ సర్వేను పూర్తిచేసి ట్యూబ్‌వెల్స్ ద్వారా సేద్యం జరిగేటట్లు చూడాలి నాగార్జునసాగర్ కట్టిన తరువాత కృష్ణకు వరదలు తగ్గాయి. అంతకుముందు కృష్ణకు వరదలు వచ్చినప్పుడు క్రింద వున్న లంక భూములకు ఒండ్రు పట్టి సారవంతంగా వుండేవి వాటర్ లెవల్ పైకి వుండి సేద్యానికి వీలుగా వుండేది. ఇప్పుడు కృష్ణకు వరదలు తగ్గి గ్రౌండ్ వాటర్ లెవల్ క్రిందకు వెళ్ళి ఒండ్రు లేకుండా భూములు నిస్సారం అవుతున్నవి. నీరు చవిటి నీరుగా మారుతున్నది దీని గురించి ఇన్వెస్టిగేషన్ జరిపించాలి. గ్రౌండ్ వాటర్ బయటకు తెప్పించి ట్యూబ్‌వెల్స్ ద్వారా నీరు ఇప్పించడం లోకల్‌గా అయ్యే పని కాదు అది గవర్నమెంటు జరిపి చేయవలసిన కార్యక్రమం. వీటిగురించి గవర్నమెంటు ఆలోచించాలి. లాండ్ ఎక్విజిషన్ హర్డిల్స్ వున్నాయి స్కేర్సిటి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ వుంది. ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌లో చాలా డిలేస్ వున్నాయి వీటినన్నింటిని సరి చేసుకోవాలి.

ఎలక్ట్రిసిటి గురించి ఒకటి రెండు విషయాలు చెప్పాలి ఎంఫసిస్ ఆన్ హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమ్స్ చీప్ అనుకున్నాము. అటు డైవర్టుచేసి ఒకటి మాత్రం నెగ్లెక్టు చేశాము. మనకు కోల్ చాలా వుందని, రైళ్ళు తీసుకోటానికి అవకాశం వున్న కోల్ కాని, పవర్ ప్రాజెక్టు పెట్టుకోటానికి పనికి వచ్చే కోల్ అని పిట్ హెడ్ థర్మల్ స్టేషన్స్ పెట్టుకుంటే ప్రమాదం నుండి బయట పడతాము. పవర్ జనరేషన్‌కు ఎక్కువ రేట్ అని పది, పదిహేను సంవత్సరాల నుండి ఇక్కడ పదే పదే చెబుతూవుండటం జరుగుతున్నది మేము చెప్పింది ఇంతవరకూ నెగ్లెక్టు చేసినా ఇప్పుడయినా అంగీకరించినందుకు సంతోషం. Andhra Pradesh is very fortunately situated in resp ct of coal but unfortunately neglected so far విద్యుత్ శాఖా మంత్రిగారు మొదట అబ్జెక్టివ్‌గా వున్నా చివరకు అప్టిమిస్టిక్‌గా వున్నారు. Needless to say that the effort involved in terms of financial resources organistional build-up and co-ordination of action is stupendous, particularly in a period of spiralling inflation......దానివల్ల వచ్చే నష్టం ఏమిటో చెప్పారు. The shortage now being felt is likely to become more acute as years pass, despite the ambitious programme planned. It is only in 1978 79 that substantial improvement in the supply position can be expected if the target dates are kept up... టార్గెట్స్ డేట్స్ కనుక కీపప్ చేస్తే 78-79 మాత్రమే రిలీఫ్ వస్తుంది అంతవరకూ రాదని అంగీకరించారు, 11-40 a.m.

No survey of the power scheme can be completed without mentioning the rising costs of capital equipment, wages and fuel. The latter two make deep inroads into available resources for putting up fresh plant and the increase in capital cost calls for greater and greater input at the same time. ఆఖరుకు ఒక మాట చెప్పారు, మా మనస్సుకు సంతృప్తి పరచటానికి. Taking, however, an overall view, encouraged by past performance, and with a will to put in sustained unstinted efforts at the present we have every hope for a bright and prosperous future.

ఇది మాత్రం కోట్ చేసి, అంతకుముందు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుని అబ్జెక్టివిటీతో మనం కాంక్రీట్‌గా ప్లాన్ వేసుకోవాలి. మొదటి నుంచి ముందు ముఖారి రాగం పాడి చివరకు ఆనంద భైరవి పాడితే మాకు ఏమి సంతోషం?

శ్రీ జి. రాజారాం :— యథార్థం చెప్పాము, ఆశాభావం ప్రకటించాము.

శ్రీ వి. శ్రీకృష్ణ :— పనికిరాని ఆశలు ఎందుకండి? శ్రీశైలంకు గాను 11 కోట్లు మాత్రమే ప్రొవైడ్ చేశారు. క్రిందటి సంవత్సరం 11 కోట్లు చేస్తే పదున్నర కోట్లు ఖర్చు అయినట్లు దానిలో వుంది. మిగిలింది ఎందుకు ఖర్చు కాలేదో చెప్పాలి. బలిమెల బ్రైడ్జ్ ఎస్టిమేట్ రు 1225 లక్షలు పెట్టారు. ప్రొవిజన్ మాత్రం 25 లక్షలు పెట్టారు. నాగార్జునసాగర్ హైడ్రో ఎలక్ట్రిక్ సీకు వాటర్ ఎవైలబిలిటి వున్నా, 400 మెగావాట్స్ తీసుకోటానికి అవకాశం వున్నా దూరదృష్టి లేకపోవడం వల్ల దానిని నిర్లక్ష్యం చేశాము, ఇటువంటి లోపాలను సవరించుకోవాలి. ఇరిగేషన్ విషయంలో ఎగ్జిస్టింగ్ ఆయకట్టు వుంది. మన ఇంజనీర్లు విజయవాడలో ఒక సమావేశం జరిపి కుణ్ణంగా చర్చించి కొన్ని రికమెండేషన్స్ చేశారు. గవర్నమెంటు వాటిని దీనిలో ఎందుకు మెన్షన్ చేయలేదు? Modernisation of the century-old irrigation system, economic and optimum use of waters in the canals అని వారు రికమెండ్ చేశారు. 60 లక్షలు ఇన్వెస్టు చేస్తే మిలియన్ టన్స్ పాడీ అదనంగా పండిస్తామని వారు ప్రపోజ్ చేస్తే గవర్నమెంటు ఏమి రెస్పాన్స్ ఇచ్చింది? వాటిని దృష్టిలో పెట్టుకొని ఏమి చేస్తారో చెప్పాలి. క్రాపింగ్ పాట్రన్ మారుతున్నది. ఐ. డి. కేస్‌లో చాలా క్రాప్స్ పెడుతున్నారు. ఐ. డి. క్రాప్‌కు సరిపోయే కెనాల్ సిస్టమ్ మార్చి పనిచేయాలి. కోఆర్డినేషన్ బిట్వీన్ పబ్లిక్ వర్క్స్, ఇరిగేషన్, రెవెన్యూ అండ్ కోపరేటివ్ డిపార్టుమెంట్స్ కలుగచేయాలి. సాయిల్ సర్వే వెంటనే చేయించాలి. ఏ వాటర్ ఏ పంటకు ఎంత ఉపయోగించాలి అనేది పరిశోధించచేయాలి. అన్నిటికంటె ముఖ్యం డ్రయినేజ్ సిస్టం అభివృద్ధి చేయకపోతే పండిన పంట చేతికి రాక పాడయిపోయే ప్రమాదం వుంది కనుక అది కూడా చేయించాలి. వీటన్నిటికి రిసోర్సెస్ కావాలంటే borrow money from the Centre, from nationalised banks, from L. I. C. and public institutions also. ఇవన్నీ ఆలోచించి చేస్తే ఫుల్‌ఫిల్ కావటానికి అవకాశం వుంది కనుక వీటిని ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ సుస్తూరి సుబ్బారెడ్డి (నందికొట్కూరు) :—అధ్యక్షా, 20 ఏండ్ల నుండి ఆశించిన పరసురాం స్వామి ప్రాజక్టును బడ్జెట్ లో చేర్చినందుకు మంత్రిగారిని కంగ్రాచ్యులేట్ చేస్తున్నాను. ఎలాట్ మెంటు లేదుగాబట్టి చింతిస్తున్నాను. సరిదిద్దుతారని ఆశిసున్నాను. బచావత్ కమీషన్ రిపోర్టు ప్రకారము కె.సి. కెనాల్ కు 40 టి. యం. సి. ఎలాట్ చేసినట్లు దానిపైన 30 టి. యం. సి. మేకప్ చేయడానికి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కట్టి చేయాలనే వుద్దేశం చూపించారు. ఇవి రెండు [illegible] ముఖ్యమైన విషయాలు, నా నియోజక వర్గానికి సంబంధించినవి, అందుకని ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాను. పోతే శ్రీశైలం ప్రాజెక్టు గురించి కొంత చెప్పకతప్పదు మిత్రుడు శ్రీకృష్ణ చెప్పాడు. రు.11 కోట్లు ఎలాట్ చేస్తే 7 కోట్లు మాత్రం ఖర్చు పెట్టారని, ఇంజనీరు, ఎడ్మినిస్ట్రేటివ్ తగాదాకూడా శ్రీశైలం ప్రాజెక్టుపైన పడుతున్నది. ఏ తగాదా వచ్చినా అక్కడనే వస్తున్నది అడ్మినిస్ట్రేటివ్ ఎఫెర్స్ మీద రోజుకు పది లక్షలు మాత్రం ఖర్చు పెడుతున్నారు ఇలాగైతే యీ ప్రాజెకు పూర్తి అవడానికి ఎన్ని రోజులు కావాలి? ఎంత డబ్బు దీని మీద ఖర్చు పెట్టాలి. దయచేసి ఎలక్ట్రిసిటి మంత్రిగారు నెలకు ఒకసారి ఆ ప్రాజెక్టును దర్శిస్తే అక్కడ జరిగే వర్కు ఏమిటో అర్థం అవుతుంది. నిన్న గవర్నరుగారు అక్కడికి వెళ్ళారు. నేను కూడా వెళ్ళాను. వారు కూడా చాలా అసంతృప్తి వెలిబుచ్చినట్లు ప్రాంతీయ వార్తలలో వినే వుంటారు. ఈ సంవత్సరం రెండవ పంటకు నాగార్జునసాగరు క్రింద యివ్వడం లేదు. ప్రధానంగా 4, 5 బ్లాకులు సెంటరులో వున్నవాటిమీద 20 అడుగుల నీరు వుంది, యీ రెండు నెలలు తగ్గుతుంది. ఏదైనా వర్షం వస్తే మళ్లీ ఫ్లడ్స్ వస్తాయి. టెండర్సు సిస్టం డిశంబరులో ఫైనలైజ్ చేయవలసిన పద్ధతి వుంది, యీ నాటివరకు ఫైనలైజ్ చేయకుండా, కంట్రాక్టరును ఫిక్సప్ చేయకుండా మెటీరియల్ కలెక్టు గాకుండా వుంటే అది ఫైనలైజ్ అయ్యేసరికి మార్చి అవుతుంది. కాంట్రాక్టరు వచ్చి మెటీరియల్ కలెక్టు చేసుకునేదానికి నెల పడుతుంది. మేలో ఫ్లడ్ వస్తుంది. ఇచ్చినటువంటి రు 11 కోట్లు అవసరంగా ఖర్చు పెట్టడానికి స్టాఫ్ సిద్ధంగా వుంటారేమో. ఎప్పుడో ఎబాండన్ చేసేదానికి సబ్ స్టిట్యూట్ రోడ్డును వేశారు. యిప్పటికే వాష్ అయిపోయింది. ఈ ప్రాజెక్టులో వున్నటువంటి లోపాలు మరి ఏ ప్రాజక్టులో అయినా వున్నవో లేవో కాని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. కనీసం వారు నెలకు ఒకసారి యిటువంటి లోపాలు గుర్తించడానికి వస్తే బాగుంటుంది నాలుగు బ్లాక్సులో వుండే డిఫికల్టీ ఏమంటే పైన సిల్ట్ వస్తుంది, అది తీయడానికి డబ్బు ఖర్చు పెట్టాలి దానికి కొంత వ్యవధి కావలసి వస్తుంది. ఏమైనా యీ అత్యవసరమైనటువంటి 4 బ్లాక్సును కంప్లీట్ చేయకపోతే ప్రాజెక్టు నిలిచిపోతుంది. ప్రజలు మన తరములో దీనిని చూస్తామా అనుకుంటున్నారు, యిది ఒక లాఫింగ్ స్టాక్ అయిపోయింది. శ్రీశైలం ప్రాజెక్టు గురించి ప్రత్యేకించి శ్రద్ధ తీసుకొని చూచే బాధ్యత లేకుండా పోయింది. చైర్మన్, ఎలక్ట్రిసిటి బోర్డుక్రింద పెట్టి చూడమని చెప్పినా బాగుంటుందేమో. ఛీఫ్ యింజనీరు ఆఫీసు హైదరాబాద్ లో ఎందుకు వుందో అర్థం కావడంలేదు. ఆయన ఎప్పుడో ఫ్లయింగ్ విజిట్, వి. ఐ. పి. చేసినట్లు చేయడం అక్కడజరుగుతున్నటువంటి పనిని గమనించకుండా వుండడంజరుగుతున్నది.

11-50 a. m.

గవర్నరు ఆ స్పాట్‌లో చాలా ఫీల్ అయినారు వారు యిచ్చినటు వంటి స్టేటుమెంటు చాలా తక్కువగా వుంది. వందమంది పని చేస్తున్నారు, రేషన్ బియ్యం కావాలన్నప్పుడు ఎంతమంది కూలీలు వున్నారని కలక్టరు అడిగితే రెండువేల కూలీలు పనిచేస్తున్నారని ఛీఫ్ యింజనీరుగారు చెప్పారు. ఆ ప్రాజెక్టు ఎంత కాలానికి అవుంది ? ఈ రేషియో ప్రకారము రు.11 కోట్లు ఎన్ని ఏండ్లు ఖర్చు పెడతారు ? ల్యాప్స్ అయిపోతే మళ్ళీ సంపాదించడానికి సాధ్యం అవుతుందా ? సిక్స్ పాయింటు ఫార్ములా క్రింద వచ్చిన డబ్బును దీనికొరకు ఖర్చుపెట్టడానికి పుషఫ్ చేయకపోతే ఎట్లా ? ఎ. పి. కనస్ట్రక్షన్ కార్పొరేషన్ వారు తీసుకుంటున్నారన్నారు, వారిమీద నమ్మకం లేదు, తక్కువ టెండర్స్ పెట్టినారని ముఖ్య మంత్రిగారి సెక్రటరీగారు సెలవిచ్చారు. తక్కువ ఖరీదుతో చేసినట్లయితే మన మంతా కంగ్రాచ్యులేట్ చేయవచ్చు. కాని మీనమేషాలు లెక్కపెడుతున్నందులో ప్రాజెక్టు వెనుకబడిపోతుంది. ఈ సీజను పోయింది అంటే రెండు నెలల్లో వర్షాలు పడితే మళ్ళీ నీరు వస్తుంది, రెండు సీజన్స్ వేస్టు అయిపోయినవి, డబ్బు వున్న నెలల్లో—ఎప్పుడో ఆలోచించే కాంపెన్సేషన్ గురించి యిప్పుడు ఆలోచించకుండా ఆనకట్టకొరకు ఎందుకు ఖర్చుపెట్టకూడదు. డాం అయిన తరువాత యితర కాంపెన్సేషన్ వగైరాలు చూడవచ్చు. ఆ లెవెల్‌కు వచ్చేవరకు డామ్‌కు ఖర్చు పెట్టడం సమంజసమైన విషయం. చాలా ఆలస్యం అవుతున్నది. దానివల్ల ఎంత నష్టం వస్తుందో ఆలోచించండి. 450 మె. వా. ఎలక్ట్రిసిటి యిచ్చేది, సంవత్సరానికి 80 కోట్లు లాస్ అవుతుంది. ఇది రెమ్యునరేటివ్ ప్రాజక్టు. మిగతా ప్రాజెక్టులను కొంచెం స్లోడౌన్ చేసినా దీనిని స్పీడప్ చేస్తే సంవత్సరానికి 80 కోట్లు ఆదాయం వస్తుంది, దీనిని దూరం చేసుకొని చిన్న చిన్న వాటికి డబ్బు ఖర్చుపెట్టి దీనిని వాయిదా వేయడం బాగుండదు. పోతే ఎలక్ట్రిసిటి విషయం. గ్రామాలలో ఒక గంట యిస్తున్నారు, అగ్రికల్చర్ పర్పస్‌కు రెండు గంటలు యిస్తున్నారు. మినిమం చార్జెస్ మాత్రం వసూలు చేస్తున్నారు ఫిల్ఫరేజ్‌ను చెకప్ చేయడానికి పోలీసు డిపార్టుమెంటువారినో లేక వేరే వారినో వేస్తే బాగుంటుంది. నా నియోజకవర్గములో నా సమితములోనే జరుగుతున్నది. లాస్టు యియర్ ఒక గ్రామములో ఎలక్ట్రిసిటీ యిచ్చారు, మీటర్లు పెట్టుకుంటే తీగకట్టి వాడుకుంటున్నారు, ఎంతో ఫిల్ఫరేజ్ జరుగుతున్నది. దానిని అపు చేస్తే ఎంతో రెవిన్యూ రావడానికి వీలువుంది. బీదవారిని పట్టుకొని మినిమం చార్జెస్ అని బాధపెడుతున్నారు. ఒక యిన్సిడెంటు చెబుతాను, మా గ్రామములో వాటరు వర్క్సు చార్జెస్ ప్రతినెలా 120 రూపాయలు అయ్యేది, ఎక్కువ అయితే అంతకో పది రూపాయలు కావాలి. 750 రూపాయిల బిల్లు యిచ్చి [illegible] లోకల్ ఫెలో. పంచాయతి బోర్డు గుమాస్తా 750 రూపాయలు [illegible] వెళితే చైర్మన్ లెటర్ వ్రాస్తే మీటరు పనిచేయలేదని చెప్పినట్లు [illegible]. రాజారావుగారు వచ్చిన తరువాత శ్రద్ధతో చేస్తున్నారని తెలుస్తున్నది. ఫిల్ఫరేజ్ ఏ లెవెల్‌లో జరుగుతుందో చూచి దానిని అరికట్టాలి.

రైస్‌మిల్స్ మీటర్స్‌లేకుండా పనిచేస్తున్నవి అగ్రికల్చర్‌కు వినియోగిస్తే మాత్రం మినిమం చార్జెస్ వసూలు చేస్తున్నారు. యూనిట్‌కు రెండు అణాలు ఎక్కువ 12-00 noon వేయండిగాని యీ మినిమం చార్జెస్ బిజినెస్ తీసివేస్తే ప్రజలు సంతోషిస్తారు. రెండుగంటలు మాత్రం ఎలక్ట్రిసిటి సప్లయిచేసి మినిమం చార్జెస్ వసూలు చేస్తున్నారు. అవసరం అయితే రెండణాలు మూడణాలు పెంచాలి అంతే కాని లేక వారు కన్‌సుము చేసిన ఎలక్ట్రిసిటి పైన పన్ను వేయాలికాని మినిమం చార్జస్ వసూలుచేయడం బాగుగా లేదు. యీ మినిమం చార్జెస్ వసూలుచేసే పద్ధతి రద్దు చేయాలని కోరుతున్నాను. బావులలో నీరు లేనప్పటికి యీ మినిమం చార్జెస్ వసూలుచేస్తున్నారు. ఇది బాగుండలేదు. యీ సిస్టము మార్చాలి. తరువాత కె.సి. కెనాలు వాటరు తగ్గింది అని ప్రజలు ఆందోళనగా ఉన్నారు. ఇక్కడకు 200 మంది ప్రజలు వచ్చారు. ఛీఫ్ ఇంజనీరుగారు ఇప్పుడు నీరు విడిచి పెడతారని చెప్పారు. అసలు యీ తగాదా మార్చినెలలో రావలసింది ఫిబ్రవరిలోనే వచ్చింది. రెండు మాసములలో స్టాండింగ్ క్రాప్ వస్తుంది. ఛీఫ్ ఇంజనీరుగారు వెళ్ళి తుంగభద్ర బోర్డువారితో మాట్లాడి ఇంటరెస్టు తీసుకుని నీరు వదిలే పరిస్థితి కల్పించాలి కాని కెలిగ్రాములవలన ఉపయోగం లేదు. యీ ట్రబుల్ ఎప్పుడూ ఉంటోంది. యీ ట్రబుల్ సాల్వ్ చేయడానికి ఛీఫ్ ఇంజనీరు గారు ప్రయత్నం చేయాలని ప్రభుత్వంవారు కూడా ఛీఫ్ ఇంజనీరుగారిని పంపించి నీరు విడిచేట్లుగా చూడాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ వై. వెంకట్రావు (వేమూరు):—అధ్యక్షా, యీ ఎలక్ట్రిసిటి డిమాండును, నీటి పారుదలశాఖ డిమాండును బలపరుస్తూ ప్రభుత్వముకు కొన్ని సూచనలు చేస్తాను. అధ్యక్షా, తమకు తెలుసు. ఎనర్జీ మనకు ఎంత ఉంటె మన రాష్ట్రం అంతగా పురోభివృద్ధి చెందుతుంది వ్యవసాయంలో అధికోత్పత్తి జరగాలంటె పారిశ్రామికంగా పురోభివృద్ధి జరగాలంటే యీ రెండు రంగాలకు పవరు అవసరం ఎంతైనా ఉంది యీ నాడు నీటిపారుదల శాఖకు 38 కోట్లు రూ.లు పవరుకు 58 కోట్లు రూ లు కేటాయించారు. చాలా భారీగా కేటా యించినట్లుగా ప్రభుత్వం అంటున్నారు కాని ఇది భారి అలాట్‌మెంటు కాదు, మోడరేట్‌గా చేసిన అలాట్‌మెంటు. ఇంకా భారి ఎత్తున అలాట్‌చేయవలసి ఉంది. యీ రోజున పర్ కాపిటా కన్సప్షను చూస్తే 60 యూనిట్స్ ఉంటే ఆల్ ఇండియా లెవెలులో 100 యూనిట్స్ ఉంది. వ్యవసాయానికి ఇండస్ట్రీస్‌కు ఈ ఎనర్జి ఎంతయినా అవసరం. ఇప్పుడు పర్ కాపిటా కన్సప్షన్ పెరగవచ్చు. ఈ నాడు డీసెల్ ఆయిల్ కొరతగాఉంది. పెట్రోలు డీసిల్ ఆయిల్ కొరతగాఉన్నాయి. కాబట్టి మన పవరు జనరేటర్సు పెంచే అవసరం ఉంది. జనరేటర్సు విషయంలో 1967-68 కి నోటు ఇచ్చారు. 1967-68కి ఇప్పటికి చూస్తే 84 మెగావాట్స్ ఇన్‌స్టలేషన్ కెపాసిటీ పెరిగింది అన్నారు. గత ఏడు సంవత్సరాలలో 84 మెగావాట్స్ పెరగడం చూస్తే మనం ముందుకు పోలేము. ఇందులో మూడు విషయాలున్నాయి. జనరేషను, ట్రాన్స్‌మిషను, డిస్ట్రిబ్యూషను అని మూడు ఉన్నాయి. జనరేటరువయిన థర్మల్ ప్రాజెక్టు ఏర్పాటు చేయాలంటే అయిదారు సంవత్సరాలు పట్టవచ్చు. ట్రాన్స్‌మిషన్ పూర్తి కావాలంటే రెండు మూడు

సంవత్సరాలు కావలసి ఉంటుంది. డిస్ట్రిబ్యూషను ఎప్పుడయినా చేయవచ్చు, ఈ పరిస్థితులలో మనకు ప్రాపర్ ప్లాను లేనందువలన జనరేషన్సు పయిన తక్కువగా ఖర్చు చేశారు ఎక్కడయితే ఉత్పత్తి ఎక్కువగాఉందో అక్కడ జనరేటర్సు పయిన తక్కువ పెట్టి ట్రాన్సుమిషను పయిన ఎక్కువ పెట్టారు అందుచేత మనం విద్యుచ్ఛక్తి పెంచలేని పరిస్థితి ఉంది ఇప్పుడు లోయరు శీలేరు ప్రాజక్టు ఉంది, శ్రీశైలం ప్రాజక్టు ఉంది యీ రెండింటివిషయంలో పని నత్తనడక నడుస్తోందని చెప్పడానికి విచారిస్తున్నాను. వారికి ఫండ్సు ఎక్కువగా ఇస్తే త్వరగా పూర్తి చేయగలుగుతారు. కొత్తగూడెం థర్మల్ స్టేషన్ ఏర్పాటు చేశారు. మంత్రిగారు ఎలక్ట్రిసిటీ బోర్డు చైర్మనుగారు శ్రద్ధ తీసుకున్నారు ఈ మధ్య అక్కడ కొన్ని ట్రబుల్సు వచ్చాయి. ఇంపోర్టెడ్ యూనిట్సు లేవు. కర్ణాటక వారు ఇంపోర్టెడ్ యూనిట్సు తెచ్చుకున్నారు మనం కూడా అలాగేచేసి యీ ట్రబుల్స్‌ను అవాయిడ్ చేయాలి. తరువాత నాగార్జున సాగరు ప్రాజక్టు ఉంది. సాగరు నీరు అయిదారు సంవత్సరాలయి నీరు వదలారు. అక్కడ హైడల్ ప్రాజక్టు కట్టి యూనిట్ పెట్టి ఉత్పత్తి ఎక్కువ చేయవచ్చు. అయిదారు కోట్ల రూపాయలు ఇప్పటికి ఎక్కువగా అయింది మన ఎలక్ట్రిసిటీ సెల్ఫ సఫిషియంట్‌గా ఉండాలంటే ఆ ప్రాజెక్టుక్రింద 15 కోట్ల రూపాయలు కావాలి. 10, 15 కోట్ల రూపాయలు రైట్ కెనాల్ క్రింద ఖర్చు పెట్టాలి అలాగ అయితే 150 మెగావాట్స మనం జనరేట్ చేయడానికి అవకాశం ఉంది కాబట్టి అది త్వరగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం పయిన ప్రెషర్ తెచ్చి వారిని ఇంప్రెస్ చేయాలని కోరుతున్నాను తరువాత విజయవాడ థర్మల్ స్టేషన్ [illegible] మంత్రిగారు శంకుస్థాపన చేశారు కొంతవరకూ డబ్బు కేటాయించారు పని చురుకుగా జరగడం లేదు. అది పూర్తి చేసి లాస్‌ను అవాయిడ్ చేయాలి వృధాగా లాస్ అవుతుంది. ఆ లాస్‌ను అవాయిడ్ చేయాలి. యీ ప్రాజెక్టు పూర్తి అయితే ఒక ఆంధ్ర రాష్ట్రానికి కాకుండా మొత్తం సదరన్ రీజియన్‌కు కొరత తీరుతుంది. కొత్తగూడెం సూపర్ థర్మల్ స్టేషన్సు గురించి రిపోర్టు కూడా పంపించారు. మన కేంద్ర మంత్రి సుబ్రహ్మణ్యంగారు ఆర్థిక వనరులు సమకూర్చేట్లుగా కూడా ఉన్నారు. కాబట్టి అన్ని రంగాలకు ఆ ప్రాజక్టు అవసరం కాబట్టి ఎగ్జిస్టింగు పవరు జనరేటర్సును స్టెబిలైజ్ చేయాలని కోరుతున్నాను. మన మంత్రిగారు బోర్డు చైర్మనుగారు సమర్థులు ఫండ్సు ఎక్కువగా ప్రొవైడు చేయాలి. యీ ఫండ్సు కేంద్ర ప్రభుత్వంనుంచికాని, ఇతర వనరులద్వారాగాని, పిల్ ఫరేజ్‌ని ప్లగ్ చేసిగాని టాక్సు ఎవేషను అరికట్టికాని చేయాలి తరువాత మా ప్రాంతంలో వ్యవసాయానికి పవరు సప్లయి విషయంలో స్టాండర్డు క్రాప్‌కు షార్టు స్పెల్‌లో బాగా చేశారు. షార్టు స్పెల్ కంటె ట్రాన్సుఫార్మర్సు రెండు ఫీడర్సుగా ఏర్పాటుచేసి ఒక ఫీడరు పది గంటల తరువాత రెండవ ఫీడరుద్వారా సప్లయి చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని ముందుకూడా అలాగే

12-10 p.m. చేయాలని కోరుతున్నాను. రూరల్ ఎలక్ట్రిఫికేషన్ చూస్తే 27 వేల గ్రామాలు ఉంటే 10 వేల గ్రామాలకు మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా అవుతున్నది. 38% కూడా లేదు. ప్రజలలో నూటికి 85, 90 మంది గ్రామాలలోనే ఉంటున్నారు. వారు అభివృద్ధి కావాలని

[illegible]

అంటున్నాము. ఆ ప్రోగ్రాం పెద్ద లాభదాయం కాదని ఎక్కువగా చేపట్టడంలేదు, లాభదాయకం కాకపోయినా చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. కాబట్టి గ్రామాలన్నింటిని ఎలక్ట్రిఫై చేయాలని మనవిచేస్తున్నాను. ముందు హరిజన బస్తీలకు యిస్తామని చెప్పారు. ఈ హరిజన బస్తీలలో పోల్సు ఎరక్టు చేసి మెటీరియల్సు లేక ఆలస్యం అయిందని అనకుండా వెంటనే పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను ఈ పవరు గురించి చాలా సూచనలు ఉన్నాయి యాన్యువల్ మినిమం గ్యారంటీ మొదలైనవి ఉన్నాయి వాటి వివరాలలోనికి పోను. కమర్షియల్ క్రాప్సుకు ఎసెస్‌మెంటు వేసుకున్నాము. సంతోషమే. మేము పే చేయడానికి సిద్ధంగా ఉన్నాము. రైతులకు కావలసిన సదుపాయాలు చేయాలని మనవిచేస్తున్నాను. ఖండసారి యూనిట్సు ఉన్నాయి. వాటికి కొంత లోడు రిస్ట్రిక్షను పెట్టారు. కోటా ఫిక్సు చేశారు అది ఎక్సెస్ అయితే పీనల్ ఇంట్రస్టు వేస్తున్నారు. చిన్న చిన్న రైతులు ఖండసారి యూనిట్సుకు కేన్ కట్ చేసి తీసుకొనివెళ్ళి కొన్నిరోజులు అక్కడ పెట్టవలసివస్తున్నది. కొన్ని రోజులు అలాగ ఉండడంవల్ల వెయిట్ తక్కువ వస్తున్నది. ఈ విధంగా రైతు నష్టపడుతున్నాడు పవరు సరిగా అందనందువల్ల ఆ రైతులు బాధలు పడుతున్నారు కాబట్టి ఖండసారి యూనిట్సుకు కోటాను రివైజు చేయాలని కోరుతున్నాను. ఇరిగేషను సంగతి చూస్తే- 86 లక్షల టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేశామని అంటున్నారు. ఇది ఆర్థర్ కాటన్ పుణ్యమా అంటూ పండిస్తున్నామని మనవిచేస్తున్నాను. అవి పురాతనమైనటువంటి సూయస్. మోడరనైజేషన్ ఆఫ్ డెల్టా చేయాలి. అది చేస్తే 8 వారాలలో ట్రాన్స్‌ప్లాన్‌టేషను జరుగుతుంది కాబట్టి అది చేయాలని మనవిచేస్తున్నాను. ఎక్కడైతే డ్రైనేజ్ వర్క్సు చేశారో అక్కడ రిలీఫ్ వచ్చిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. ఇంకా ఎఫెక్టివ్‌గా చేస్తే ఇంకా రిలీఫ్ జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఒక డ్రెయినేజి డెక్ అప్ చేస్తే ఆ బేసిన్‌లో ఉన్న చిన్న చిన్న మైనర్ డ్రెయిన్సు ఎఫెక్టివ్‌గా చేస్తే తప్పకుండా కొంత రిలీఫ్ జరుగుతుంది. 100 ఎకరాలపైన ఉంటే ప్రభుత్వమే దానిని డెక్ అప్ చేయవలసిఉంది కాని ప్రభుత్వం డెక్ అప్ చేయడంలేదు. అది కూడా డెక్ అప్ చేయాలని కోరుతున్నాను. తరువాత మాసనరీ స్ట్రక్చర్సు ఉన్నాయి. సరైన డిస్‌ఛార్జి లేకుండా పోతున్నది. దానివల్ల మురుగు నివారణ కలుగకుండా పోతున్నాయి. మెయిన్‌టెనెన్సు గ్రాంటు ఇస్తున్నారు. అది 4 రూ.ల నుంచి 6 రూ.లకు పెంచారు. అనంతరామన్ కమిటీవారు 10 రూ.లు ఇవ్వమని అన్నారు. వారు ఇచ్చే 6 రూ. లలో 3, 4 రూ.లు ఎస్టాబ్లిష్‌మెంటుకే పోతుంది కాబట్టి అది పెంచాలని కోరుతున్నాను ప్రతి సంవత్సరం రిపెయిర్సు చేస్తేనేకాని నీరు అందని భాగాల్సు ఉన్నాయి కాబట్టి ఆ మెయిన్‌టెనెన్సు గ్రాంటు ఎకరానికి 10 రూపాయలు చేయాలని మనవిచేస్తూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు :—అధ్యక్షా, చాలామంది మిత్రులు ఇరిగేషను ప్రాజెక్టుల ఎగ్జిక్యూషనులో ఉండే పొరపాట్లను తెలియజేశారు. చిన్న స్కీములన్నింటిని బట్టి వేసి ఉన్నటువంటి డబ్బును అన్నింటికి ఎంతో కొంత పంచడమనేది ఎప్పటినుంచో వస్తున్నటువంటి జబ్బు. అది ఎక్కడకి వెళుతుందో చెప్పలేము.

12.20 p.m. ఒక్కటి కూడా పూర్తి కాదు ఇన్వెస్టిగేషను అనుసరించి డామ్ కడుతున్న సమయంలోనే కాలువలను త్రవ్వేటటువంటి వ్యవహారం నడుస్తుండాలి. డీప్ కట్సు, స్ట్రెయిట్ కట్సు ఉన్నాయి. వీటిలో ఎగ్జిక్యూషను లోపభూయిష్టంగా ఉంటున్నది. రాజకీయ బలహీనత, పరిపాలనా బలహీనత - ఈ రెండూ దీనికి కారణములుఅని నేను మనవిచేస్తున్నాను నాగార్జునసాగర్ 80 కోట్ల రు.ల ఎస్టిమేటుతో ప్రారంభమై ఈవేళ 400 కోట్లకు వెళ్లింది. అది మన పొరపాటును తెలియ చేస్తుంది జరిగిన వేవో జరిగిపోయాయి. ఈ సంవత్సరం కూడా ఇన్ని స్కీములకు డబ్బును పంచారు. ఉదహారణకు శ్రీకాకుళం జిల్లా, పార్వతీపురం తాలూకాలో పట్టిగడ్డ అనేది ఒకటి ఎగ్జిక్యూట్ చేస్తున్నారు దానికి 15 లక్షలు ఇచ్చారు. ఇంకో 36 లక్షలతో పని పూర్తి అవుతుందన్న దానికి 15 లక్షలు మాత్రమే ఇచ్చారు. ఆ 36 లక్షలు వెనుకకు పెట్టారు. ఇది పాలిసి పొరపాటని చెప్పడానికి సంశయమేమీ లేదు. ఈ మధ్య పి.ఎ.సి. తో నేను సీలేరు వెళ్లాను. అక్కడికి సి.ఇ. వచ్చారు. ఆయన జాగ్రత్త అయిన మనిషి. వారు అక్కడ పరిస్థితిని గురించి వివరించారు. దిగువ సీలేరు ప్రాజక్టును పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. అసలు వేగం ఫలితాన్ని ఇచ్చి మన ఆహార సమస్యను తగ్గించడానికి అనువైన స్కీములపైన కాన్‌సెంట్రేట్ చేసి, డబ్బు అంతా వాటి మీద పెట్టి, మనకున్నటువంటి లేబరును వినియోగించుకొని వాటిని పూర్తి చేసుకొని దేశంయొక్క సౌభాగ్యాన్ని పెంచుకోవాలి. ఈ విషయం మంత్రులకూ తెలుసు. వారికి తెలిసి ఉండి పొరపాటు చేస్తున్నారంటే ఎక్కడ బలహీనతఉందో వారుగ్రహించుకోవలసి ఉన్నఎని మనవిచేస్తున్నాను. ఒత్తిడులు ఎన్నో వస్తున్నా ఒత్తిడులు వచ్చినా వాటిని నిగ్రహించుకొని కావలసినటువంటి ఫలితాలను ఇచ్చేటటువంటివాటిని తొందరగా నిర్వహించాలని మనవిచేస్తున్నాను బడ్జెటు పాస్ అవుతుంది. బడ్జెటు మార్చిలో పాస్ చేస్తాము. నవంబరు, డిశంబరులలో కాని రిలీజెస్ జరగడం లేదు. ఫైనాన్సు డిపార్టుమెంటులో ఎందుకు ఇంత ఆలస్యం అవుతున్నది. అసెంబ్లీలో అవి పెట్టినప్పుడే కొంచెము ఇంచుమించుగా దేనికి ఎంత ఇవ్వాలని విభజించి ఉన్నారు. పాస్ కాదని ఎక్కడా లేదు కదా. 25 సంవత్సరాలనుంచి మెజారిటి లేని ప్రభుత్వం లేరు. అటువంటి పరిస్థితులలో డిశంబరువరకు ఎందుకు రిలీజు చేయడం లేదు. ఇది మంత్రిగారు చెప్పాలి. డిశంబరులో టెండర్సు పిలివడం ప్రారంభిస్తారు. మార్చి అయిపోతున్నది కాబట్టి వెంటనే చేయాలని అంటారు ఇదే కరప్షనుకు ఆలవాలమైనది. ఇదే తప్పుడు ఎగ్జిక్యూషనుకు మూలమైనటువంటిది. కాబట్టి ఈ గ్రాంట్సును తక్షణమే ఎనలైజు చేసి జూన్ లోపుగా ఇవ్వవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాము. వర్షాకాలంలో పనులుకావనే ఆటంకం ఉండవచ్చు. జరుగవలసిన పనులు కొన్ని ఉంటాయి. వర్షాకాలమైనా—అప్పుడు చేయవలసిన పనులు కొన్ని ఉంటాయి. వాటి కొరకు డబ్బు వినియోగించవచ్చును వర్షాకాలం అంతం అయ్యేసరికి మొత్తం ఆ స్కీముపై కాన్‌సెన్‌ట్రేషన్ చేసి ఆ పని జరిపించటానికి ప్రయత్నము చేయవచ్చును. అక్టోబరు నుండి గట్టిగా పని చేయవచ్చును. ఇపుడుమార్చిదాకా ఊరుకొని ఉండి

అప్పుడు కళ్ళు మూసుకొని సంతకాలు పెట్టడమే ఒనిగా పెట్టుకోవటం జరుగుతున్నది దానివల్ల బడ్జెట్ అంతా కళ్ళుమూసుకుపోతున్నది మీడియమ్ ఇరిగేషన్ మంత్రిగారే అన్ని సబ్ జక్టు్స డీల్ చేస్తున్నట్లు ఉంది. మా జిల్లా గురించి అందులో ఎక్కడా కనబడటం లేదు జంఝావతి స్కీము ఎక్కడ ఉన్నదో నాకు కనబడటం లేదు

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— అది న్యూ స్కీమ్సులో ఉన్నది.

శ్రీ సి హెచ్. పరశురామునాయుడు .— వసుపులేరు స్కీము, జంఝావతి స్కీము ఎక్కడ ఉన్నవి? జంఝావతి స్కీముకు హైలెవెల్ చానెల్ కట్టండి-అని మేము ఎల్లప్పుడూ కోరుతున్నాము అది చేస్తారని ఆశిస్తున్నాను మాపార్టీలో— ఎ పి. పి డి. లో ఉన్న ఏడుగురు సభ్యులు మా జిల్లా వారే. మా జిల్లాకు ప్రధానమైనది మైనర్ ఇరిగేషన్, అండర్ గ్రౌండ్ వాటర్. మైనర్ ఇరిగేషన్ కు 12 కోట్ల రూపాయలు ఇచ్చారు. నెల్లూరు, చిత్తూరు జిల్లాల వారు మైనర్ ఇరిగేషన్ మంత్రులుగా ఉండినారు. వారికి మా జిల్లా కనపడటం లేదు, మేము దూరంగా ఉన్నాము మైనర్ ఇరిగేషన్ పోర్టుఫోలియో మా జిల్లా వారికి అప్పగిస్తే, వారు మా జిల్లాకు కొంత శ్రద్ధతో బాధ్యతతో చేస్తారేమో. అటువంటి పక్షపాత బుద్ధి మంత్రులకు కూడదు గాని-ఏ జిల్లాకు చెందిన మంత్రిగారు ఆజిల్లానే ఎక్కువగా టూరు చస్తున్నారు. ఈ 25 ఏండ్ల కాలంలో శ్రీకాకుళం జిల్లాలో ఇరిగేషన్ నిమిత్తం ఎంత ఖర్చు పెట్టారు? వంశధార స్కీము—50 ఏండ్లనాటి స్కీము దానికి ఎస్టిమేట్సు 18 కోట్లు—అయితే—ఇపుడు పునాదిరాయి వేశారు ఇదివరకు సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు—దీనికి పునాదిరాయి వేశారు తర్వాత సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత వారు వేశారు. తరువాత బ్రహ్మానందరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారు కూడా పునాదిరాయివేశారు ఆ వేసిన పునాదిరాళ్ళుకూడ కొట్టుకుపోయాయి. 3 కోట్ల 90 లక్షల రూపాయలు ఇప్పటికి ఖర్చు అయినది. ఈ సంవత్సరం కోటి రూపాయలు ఇస్తాము అంటున్నారు మీదగ్గర డబ్బు లేకపోతే యీ సంవత్సరం ఆ పని ఆపివేసి—తర్వాత ఒకేసారి దానికి 10 కోట్ల రూపాయలు ఇవ్వండి. ఎదో ఎంగిలి మెతుకులు వేసినట్లు కొద్ది కొద్దిగా ఇచ్చినంత మాత్రమున లాభం లేదు. వట్టిగడ్డ స్కీము చాలావరకు అయింది ఇంకా కొంత కొసరు పెట్టారు. శ్రీకాకుళం జిల్లాలో చిన్న చిన్న నీటి వనరులు చాలా ఉన్నవి. మేము వాటిని గెడ్డలు అంటాము. ఈ గెడ్డలు లక్షలాది రూపాయలతో కట్ట అవుతుంది. కొన్నివందల స్కీములు ఇన్ వెస్టిగేషన్స్ అయినవి. వాటిని రెమ్యూనరేషన్ .98 వచ్చిందని, అవి పనికిరాదని కండెం చేసి మూల పడేశారు. ఆ ఇన్ వెస్టిగేషన్ చేసిన స్కీమ్సు అట్లాగే పడి ఉన్నవి. ఆ ఇన్ వెస్టిగేషన్ అయిన స్కీమ్సు అన్నీ—బాక్ వర్డ్ ఏరియాస్ స్కీమ్సు క్రిందనో, మరి ఏ స్కీమ్సు క్రిందనో తీసుకొని, వాటికి ఒకరూపం ఇచ్చి, వాటిని ఫలవంతం చేసే ప్రయత్నం మంత్రి గారు చేయాలి ఇపుడు మైనరు ఇరిగేషన్ కు కొత్తగా నెల్లూరు జిల్లా వారు మంత్రి అయినారు. వారు మా జిల్లాకు వచ్చి చూడాలి. మా జిల్లాలో ఉన్న మైనరు ఇరిగేషన్ వర్క్సు చేస్తే ఎంత ఫలితం వస్తుందో వారికి తెలుస్తుంది. మొత్తం మా జిల్లాలో మైనరు ఇరిగేషన్ వర్క్సుకు యీ పదేండ్లలో 15 కోట్లు ఇచ్చి ఖర్చు-పెడితే మా జిల్లా

తూర్పుగోదావరి జిల్లాకంటె ఎక్కువగా ధాన్యం పండించి ఇచ్చే అవకాశం ఉన్నదని మనవిచేస్తున్నాను. వేగావతి మంత్రిగారి ఊరు నుండే పారుతుంది. ఆ నీరంతా వృధాగా సముద్రంలోకి పోతున్నది ఆ ప్రక్కన సీతానగరంలో నీళ్ళుకావాలని కోరుతుంటే—వారు మంత్రిగా ఉన్నప్పుడు అక్కడి ప్రజలకు నీరు ఇప్పించలేకపోతే ఇక ఎప్పుడు కావాలి? మైనరు ఇరిగేషన్ విషయమై ఏమాత్రం శ్రద్ధ లేదు. శ్రీకాకుళం జిల్లాలో ఉన్న చెరువుల విషయం ఎవరూ పట్టించుకోవటంలేదు. ఒక్క పార్వతీపురం బ్లాకులో 1800 చెరువులు ఉన్నవి. మాజిల్లాలో మొత్తం 12 వేల చెరువులు ఉన్నవి. ఇవి జమిందారీ హయాము నుండి పూర్తిగా ఇసు తో నిండి పోయాయి. చెరువుగట్లుతో ఇసుక కలిసిపోయి ఉన్నది వాటి రెస్టోరేషన్ కావాలి. రెస్టోరేషన్ కార్యక్రమం ఎంత టేకప్ చేశారో చెబుతాను మనకు స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరములు అయినది. ఈ 25 సంవత్సరముల కాలములో—యీ జిల్లాలో ఉన్న 12 వేల చెరువులలో 12 చెరువులు మాత్రమే రెస్టోరు చేశారు 25 ఏండ్లకు 15 చెరువుల చొప్పున-పార్వతీపురం బ్లాకులో ఉన్న ఆ 18 వందల చెరువులు రెస్టోరు చేయాలంటే—కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది అన్నమాట ఒక యుగం అంతం అయితే గాని ఒక్క పార్వతీపురం బ్లాకులో ఉన్న చెరువులు రెస్టోరు కావు మనకు ఆ చెరువులు రెస్టోరు చేయటానికి వేరే టెక్నికల్ ఇబ్బందులు ఏమీ లేవు. మనకు బుల్ డోజర్సు ఉన్నవి, ట్రాక్టర్సు ఉన్నవి కాబట్టి మనం వార్ ఫుటింగ్ మీద ట్రాక్టర్సుతో, బుల్ డోజర్సుతో యీ చెరువులు బాగుచేయించాలి; రెస్టోరు చేయాలి. ఈ చెరువుల కొరకు లక్ష రూపాయలు అవసరం ఉంటే, వెయ్యి రూపాయలు మాత్రమే స్పెషల్ మెయిన్ టెనెన్స్ రిపేర్సు క్రింద ఇస్తారు, ఆ సమితి ఆ వెయ్యి రూపాయలు అందుకు ఒక కంట్రాక్టరుకు ఇస్తారు. ఆ కంట్రాక్టరు 250 రూపాయల వర్కు జరిపి, మిగతా 750 రూపాయలు ఇతరత్రా సర్దుబాటు చేసే పరిస్థితి ఉన్నది. కాబట్టి ఆ డబ్బు వృధా అవుతున్నది గాని అక్కడ పని జరగటం లేదు. శ్రీకాకుళం జిల్లాను బాక్ వర్డ్ ఏరియాగా ముఖ్యమంత్రిగారు డిక్లేరు చేయించారు. సంతోషము ఆ విధముగా మాజిల్లాను గుర్తించి ప్రభుత్వం అక్కడ మైనరు ఇరిగేషన్ మీద హెచ్చుగా కాన్సన్ట్రేట్ చేయాలి. మా ప్రాంతంలో అండర్ గ్రౌండ్ వాటర్ సమస్య ఉంది. అక్కడ 50 అడుగుల దిగువన రాక్ పడుతుందని ఎపుడో జియలాజికల్ సర్వే వారు చెప్పారు. వారు ఎప్పుడో బి సి. నాడు చేసిన సర్వే ప్రకారం చెప్పారు, కాని ఇప్పుడు అక్కడ బోర్ వెల్స్ తీస్తుంటే నీరు పడుతున్నది. కాబట్టి ప్రభుత్వం వెంటనే అక్కడ మా జిల్లాలో అండర్ గ్రౌండ్ వాటర్ సర్వే చేయవలసినదిగా కోరుతున్నాను.

ఎం. భాస్కరరావు:—అధ్యక్షా, ప్రజాభ్యుదయానికి, నాగరికతా అభివృద్ధికి యీ విద్యుత్ డిమాండ్స్ చాలా ముఖ్యమైనవి. దీని నిర్వహణ మీద రాష్ట్ర భవిష్యత్ అంతా ఆధారపడి ఉంది అని నేను చెప్పదలచుకొన్నాను. ఈ సంవత్సరం యీ రెండు పద్దతులకు గణనీయమైన కేటాయింపులు జరిగాయి. ఈ మాత్రమైనా శ్రద్ధ చూపినందుకు యీ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అయితే

మన పురోగతిలో యీ మొత్తం చాలా స్వల్పమే మన ఇబ్బడి, ముబ్బడి కార్యక్రమాలకు యీ మొత్తం ఏమాత్రం చాలదు. మేజరు ప్రాజెక్టుల మీద రాష్ట్రం అంతా సమన్వయం చేసి చెప్పాలంటే కొంచెం కష్టము.

నేను ఒక అంశం తీసుకొని క్లుప్తంగా వివరించదలిచాను. మొట్టమొదట 12-30 p. m.
నాగార్జునసాగర్ ప్రాజెక్టు తీసుకుంటాము. అది 1978-79 నాటికి రు. 100 సెంటర్ యిస్తే మనం గోల్ చేరగలము అని చెప్పడం జరిగింది. దీనికి కావలసిన ప్రయత్నం జరుగుతున్నా మరి యింకా దయ చూపించాల్సి ఎందుకు ప్రసరించ లేదో ? ఈ సందర్భంగా యింకా ఎక్కువ ఎఫర్ట్సు వినియోగించాలనే దానిలో సందేహంలేదు ఈ నాగార్జునసాగర్ ఎడమకాలవ విషయంలో ఒక మాట చెప్పాలి. మొదట అంచనా వేయబడిన ప్రకారం ఎడమ కాలవ కృష్ణా జిల్లా దాటి వెస్టు గోదావరి జిల్లా తమ్మిలేరు, చింతలపూడి తాలూకాలకు నీరు సరఫరా చేయవలసి యున్నది. ఇప్పటివరకు ఖమ్మం జిల్లా కట్టలేరువరకు పరిమితం అయినట్లు అపోహ యున్నది మొదటి అంచనాలలో ఏదైతే నిర్దేశించబడి ఉన్నదో దానికి ఏ మాత్రం కొరత లేకుండా ఈ కార్యక్రమాన్ని ఈ ఖర్చులో భాగంగా తీసుకొని పొడిగించాలి అని మనవిచేస్తున్నాను కృష్ణాజిల్లాలో తిరువూరు తాలూకా, నూజివీడు తాలూకా, మైలవరం ప్రాంతం, గన్నవరం ఎగువ ప్రాంతం వర్షం మీద ఆధారపడిన ప్రాంతం. ఈ నాటికి కూడ కొన్ని చోట్ల త్రాగడానికి మంచినీళ్లు లేవు అంటే ఆశ్చర్యం, ఒరిజినల్ ప్లాన్‌లో ఉన్న దానిని మినహాయించినట్లయితే ఈ వెనుకబడిన తనాన్ని తీసివేయడానికి ఏ మాత్రం నిర్ణయించనట్లే అర్థం వస్తుంది కనుక ఈ కార్యక్రమాన్ని ఏ పరిస్థితులలో మినహాయించడానికి వీలు లేదని మనవి చేస్తున్నాను ఈ ఫ్లోర్ నుంచి ఎస్యూరెన్స్ కావాలని మనవిచేస్తున్నాను అక్కడక్కడ కొంత మాటలు వినబడుతున్నాయి గాని మొదటి అంచనాప్రకారం ఈ ప్రాంతాలు పరిగణనలోకి తీసుకోబడతాయని ఈ హౌస్ నుంచి ఎస్యూరెన్స్ యివ్వాలని కోరుతున్నాను.

ఈ ప్రాంతంలో భూగర్భ జలాల యొక్క సర్వే చేయబడలేదు. మాకు యిచ్చిన నోట్‌లో చూశాను, బుడమేరు ప్రాంతంలో భూగర్భ జల సంపద ఏమైనా ఉన్నదేమో పరిశీలన చేస్తామని చెప్పడం జరిగింది. కాని అంత మొత్తం విస్తృతంగా ఉన్నట్లు కనబడడం లేదు ఒక ఏరియా నుంచి మాత్రమే బుడమేరు ప్రవహిస్తున్నది. మిగతా ప్రాంతానికి బుడమేరు లేదు. మొత్తం వెనుకబడిన ఏరియా పరిగణనలోకి తీసుకొని భూగర్భ సర్వే జరపడం ద్వారా అక్కడ అవసరమైన కార్యక్రమం చేపట్టాలని మనవిచేస్తున్నాను. వరద నిరోధక పథకాలుగా ఉన్న కాలవలు త్రవ్వడమే కాకుండా బుడమేరు లాంటి ముఖ్యమైన వాటి మీద ప్రాజెక్టులు కట్టి నీరు నిలవచేసి యిరిగేషన్‌ను అవసరంగా ఎచ్చే వాటికి కంట్రోల్ చేయడానికి ఏర్పాటు యున్నది. మిత్రా కమిటి సిఫార్సులలో. కాని రు. 17 కోట్ల చిల్లర ప్రజలు విరాళం యిచ్చినప్పటికీ-బుడమేరు మీద తలపెట్టిన ప్రాజెక్టుకు పునాది రాయి వేశారని, యిన్‌వెస్టిగేషన్ జరిగిందని డిపార్టుమెంట్ ద్వారా వింటున్నాము గాని ఎక్కడెక్కడ యిన్‌వెస్టిగేషన్ జరిగిందో, ఎక్కడెక్కడ కార్యక్రమం ప్రారంభించబడిందో నిర్దుష్టంగా తెల్పలేదు ఇక్కడ వరద నిరోధం జరగాలి.

అక్కడ కార్యక్రమాలు [illegible] చబగాలి. ఎక్కడెక్కడ వరద నిరోధకానికై ఆనకట్టలు కట్టేది ఉన్నదో దానిని ప్రారంభించాలని మనవిచేస్తున్నాను. ఈ నీరు సాగు పొలాలకు అందినప్పుడే ఆహారాభివృద్ధి గాని, సాంఘికాభివృద్ధిగాని, నాగరికతాభివృద్ధిగాని జరగడానికి అవకాశం ఉన్నదని మనవిచేస్తున్నాను.

విద్యుచ్ఛక్తి విషయంలో ఒక మాట చెప్పాలి. ఇటీవల ఈ కార్యక్రమాలు చాల సంతోషదాయకంగా ఉన్నాయి. యిన్వెస్టిగేషన్ జరుగుతున్నది కొంత మొత్తం కూడ కేటాయించబడింది అదనంగా. కాని ఈ కార్యక్రమం పూర్తిగా నెరవేరాలి అంటే ఈ నిధులు చాల తక్కువ. అన్ని విషయాలు చెప్పాలంటే కష్టం. కనుక విజయవాడ థర్మల్ స్టేషన్ విషయం మనవిచేస్తాను ఈ సంవత్సరం కోటి 50 లక్షల రూపాయలు కేటాయించబడినవి. కొన్ని సివిల్ కార్యక్రమాలు ప్రారంభించబడినాయని చెప్పారు. కాని పూర్తి కాలేదు. 1976-77 లో కోటి 50 లక్షల రూపాయలు ఏర్పాటు చేస్తే, ఈ ప్రాజెక్టుకు మొత్తం రు. 70 కోట్లు చిల్లర ఖర్చు కావలసి ఉంటే ఎన్ని సంవత్సరాలు పడుతుంది పూర్తి కావడానికి ఆశతో చూడవలసిందే కాని ఆచరణలో పూర్తి అయి సాధ్యమైనంత త్వరలో ఫలితాలను అందుకోబోతున్నామా లేదా అనేది చూడాలి. దీనిని కొంచెం వార్ ఫుటింగ్‌గా తీసుకొని పూర్తి చేయాలని మనవిచేస్తున్నాను. దీనితో పాటు కొత్త ప్రాజెక్టులు పరిశీలించాలి. పులిచింతల ప్రాజెక్టు కూడ పరిశీలనలో ఉన్నట్లు, అది పూర్తికానున్నట్లు ఈ జాబితాలో చూసి సంతోషించాను అయితే పులిచింతల ప్రాజెక్టు కేవలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు కాకుండా జల ప్రాజెక్టు కూడ. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి పూర్వం మొట్టమొదట చేపట్టుకొన్నది పులిచింతల ప్రాజెక్టు దాని క్రింద 10 లక్షల ఎకరాలు సాగు అవుతుందని అంచనా వేయబడింది. దానికంటె హెచ్చు మొత్తంలో నాగార్జునసాగర్ కట్టినట్లయితే ఎక్కువ ఉపయోగపడుతుందని అది తీసుకోబడింది. దీని కొరకు పులిచింతల వెనకబడినది. దానివల్ల కృష్ణా జిల్లాలో ఆయకట్టు భూములు 12 లక్షల ఎకరాలు లేట్ ప్లాంటేషన్ జరుగుతున్నది. 15 సంవత్సరాలకు పూర్వం జూన్ 15 నాటికి నాట్లు ప్రారంభిస్తే యిప్పుడు జూలై ఒకటికి, 15 నాటికి గాని ప్రారంభించలేక పోతున్నాము. అదనంగా వచ్చిన నీరంతా సముద్రంలోకి వదలిపెట్టే పరిస్థితిలో దానిని రిజర్వాయరుగా మార్చినట్లయితే ఎక్కువ నీటిని రిజర్వ్ చేస్తుంది. లేట్ ప్లాంటేషన్ కాకుండా ఉంటుంది. ఈల్డ్ పెరగడానికి అవకాశం ఉంటుంది. ఎప్పుడైనా పైనుంచి యిబ్బందులు ఏర్పడినప్పుడు, రాష్ట్రాల మధ్య తగాదాలు తీరనప్పుడు ఈ రిజర్వాయర్ ఉపయోగపడుతుంది కనుక దీనిని జల విద్యుత్ ప్రాజెక్టు యొక్క కాంప్రెహెన్సివ్ స్కీమ్ చేయాలని కోరుతున్నాను. జలప్రాజెక్టులకు సంబంధించిన సూచనలు యిందులో లేవు. ఇది చాల విచారకరమైన విషయం ప్రతి బడ్జెట్ డిమాండ్ మీద ఈ విషయం మనవిచేస్తున్నాను. ప్రభుత్వం నిధులు లేనందువల్ల గాని మరే కారణంవల్లగాని తాత్సారం చేస్తున్నది. ఈ తాత్సారం వల్ల ఈ రాష్ట్ర అభ్యుదయమునకు ఏమి అవకాశం లేదు. పెద్ద ఆయకట్టును సంరక్షించుకొనే దానికి సరైన ప్లాన్ లేదని అభిప్రాయపడుతున్నది దానిని మాత్రం సాగనీయవద్దని మనవిచేస్తున్నాను. పులిచింతల ప్రాజెక్టు

సత్వరంగా కావలసిన ప్రయత్నం చేయకపోతే ప్రయోజనం లేదని మనవి 12-40 p.m. చేస్తున్నాను ఈతి బాధలకు సంబంధించి కృష్ణాజిల్లాలో తోట్లవల్లూరు, పల్లూరు పాలెంలో లంక భూములు ఉన్నాయి అక్కడ విద్యుచ్ఛక్తి సరఫరాకు పథకం ప్రారంభించబడింది. సుమారు మూడు నాలుగు లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు 250 కనెక్షన్స్ యివ్వవలసి యున్నది. 18 ట్రాన్స్‌ఫారమ్స్ పూర్తి చేయాలి. యిప్పటికి నాలుగు మాత్రమే చేయబడినాయి. 30 కనెక్షన్స్ యిచ్చారు మిగిలిన 228 విషయంలో నీరు ఎల్లా తీసుకోవాలి అని బాధ పడు తున్నారు ఒకసారి విద్యుచ్ఛక్తి మంత్రిగారికి మనవి చేయడం జరిగింది. చైర్మన్ గారికి మనవి చేయడం జరిగింది లోన్ యిప్పించండి, పూర్తి చేస్తాము అన్నారు అది ప్రొడక్టివ్ వన్. లోన్ యివ్వడానికి రైతుల దగ్గర లేదు లీడింగ్ బ్యాంక్స్ ఉన్నట్లయితే వాటిని కాంటాక్ట్ చేయండి అని చైర్మన్‌గారు ఎస్. ఇ. గారికి ఆర్డర్స్ యిష్యూ చేశారు. చాలా సంతోషం. కాని, ఏ లీడింగ్ బాంక్ ముందుకు రావడం లేదు. రైతులు అందులో వచ్చే డిఫరెన్స్ ఎంత వుందో అది మేము కట్టుకుంటాము; మమ్మల్ని లాండ్ యివ్వమంటే యివ్వలేము, 200-300 రూ.లు యివ్వమంటే మేము యిచ్చుకుంటాము, మేము ఎక్కడయినా తాకట్టు పెట్టుకునో, ఏదయినా చేసి కడతాము మీ సగం భర్తీ చేయమని కోరారు ఏ లీడింగు బాంకు ముందుకు రాలేదు. మీరు గనుక ఎస్యూరెన్స్ యిస్తే రైతులు కంట్రిబ్యూషన్ చెల్లిస్తారు. మీరే ఆ భాగానికి నూవద్ది డబ్బు లేదంటే మరి వారి గతి ఏమి కావాలి? అందు వలన, యిది చేయకపోతే ప్రొడక్షన్‌కు ఎంత దెబ్బ తగులుతుందో, రాష్ట్ర ఆదాయానికి ఎంత దెబ్బ తగులుతుందో, రైతులకు మనం ఏమి చేస్తున్నామో దృష్టిలో పెట్టుకుని ఆలోచించాలని మనవిజేస్తున్నాను పూజ్యులు మద్దూరి సుబ్బారెడ్డిగారు మనవిజేసినట్లుగా అగ్రికల్చర్ లోన్‌కు ఒకటి రెండు పైసలు పెంచితే పెంచారుగాని, మినిమమ్ గ్యారంటీ తగ్గించాలి. రైతు ఎంత యిచ్చినప్పటికి వాటర్ భూమిలోకి రాక, యితరత్రా చాలా అవస్థపడుతున్నాడు తను ఉపయోగించుకున్నదానికంటే అదనంగా చెల్లించ వలసిన బాధ్యత రైతుపై పడింది. మీరు ఇవాళ 8-10 గంటలు యిస్తున్నా మన్నప్పటికీ, అక్కడ మధ్యలో బ్రేకేజస్ వస్తున్నవని, కంటిన్యువస్‌గా యివ్వడం లేదు. పొలంకి ఒకసారి నీరు పెడితే ఆ మట్టి అంతా తడిస్తే తప్ప లాభం లేదు. సగం తడిసిన తరువాత, ఆగిపోయి, మళ్ళీ ఎప్పుడో తక్కినసగం తడుస్తుందనుకోవడం సరికాదు. దానివలన మొత్తం వృథా అయిపోతుంది. ఇచ్చేది—పది, పన్నెండు గంటలు వరసగా యివ్వండి, మినిమమ్ గ్యారంటీ తీసి వెయ్యండి. అధికారులు పెట్టే బాధలు అన్ని యిన్నీ కావు. మెటల్ పెడ్స్ ఉంటాయి: రైతుల పంప్ సెట్స్‌కు పెడ్ ఉంటుంది. వారు స్వయంగా తాళం వేసుకుంటారు. కానీ, యీ పాల్కర్స్ యీ మోటర్ పెడ్‌కు బయట తగిలిస్తారు. వారు ఎప్పుడు ఎక్కడ రీడింగ్ తీస్తారో తెలియదు. ఈ లోపల ఎవరయినా అలవాటు పడినవారు, దొంగచాటుగా మీటర్సు ఎత్తుకుపోతున్నారు, కిష్టమంటే పగలగొడుతున్నారు. ఒక మీటర్ పగలగొట్టినా, దొంగిలించినా ఎంత నష్టమో ఆలోచించండి. దానివలన అడిషనల్‌గా అయ్యేది రైతులపై వేస్తున్నారు. రైతు ఎంత వుపయోగిస్తున్నాడో విద్యుచ్ఛక్తి సరిగా రీడింగు తీసుకోమనండి.

ఎస్. ఎం ఆర్స్‌గానే వున్నారు. వారిని వర్క్ ఛార్జిడ్ [illegible] తీసుకోలేదు. దానికి రుజువు ఏమంటే యీనాడు శ్రీశైలం [illegible] రుగుతున్నదికూడా నిరహారదీక్ష. 63 వ సంవత్సరంనుంచి పనిచేస్తున్న [illegible] ఎస్. ఎం. ఆర్స్‌గానే ఉంచారు. ఇప్పటికైనా 240 రోజులు పనిచేసిన [illegible] వారిని కూడా వర్క్ ఛార్జిడుగా తీసుకొని వారికి [illegible] యివ్వాలని కోరుతున్నాను నల్లగొండ డివిజను [illegible] చెప్పారు. ఆ డివిజనులో వున్న ఆఫీసు సిబ్బందికి [illegible] లేదు, చాపల మీద కూర్చొని వ్రాసుకొంటున్నారు ఫైళ్ళు [illegible] కూడా సేఫిటీ లేదు, అక్కడ పనిచేసేవారికి [illegible] లేవు. ఆపరేషను సైడు నుంచి వుండే సప్లయి లేదు. [illegible] జిల్లాలో అదే పరిస్థితి, నల్లగొండ జిల్లాలో అదే పరిస్థితి మంత్రిగారు, [illegible] చేసుకోగలిగిన నియోజకవర్గాలకు వాటిని [illegible] జిల్లాలోని ఘనాపురంకు వున్నంత కరెంటు కేటాయింపు [illegible] లేదు. ఈ డిపార్టుమెంటు వారు ఈ విధంగా మినిస్టర్ల ప్రభావాని, ఎం. ఎల్. ఏ. ప్రభావానికి డబ్బుల ప్రభావానికి లోనై పనిచేస్తుంటే [illegible] వెనుకగానే వుండిపోతాడు వీనిని వారు సవరించుకోవాలి

మైనరు యిరిగేషను [illegible] అమలుపెట్టినప్పటినుంచీ మొత్తుకుంటున్నాను, [illegible] స్కీములు [illegible] చేపట్టలేదు. అదిమచ్చుతునకగా వుండిపోయింది నేను [illegible] నానోటి నుండి ఆ పేరు రావాడమే అది [illegible] కారణమేమో. కాంగ్రెసు సభ్యుని నోటిమీదుగా వస్తే జరిగేదేమో [illegible] అడ్డం వస్తున్నది మాది ఏజన్సీ ఏరియా. అక్కడ కాకతీయుల [illegible] వేసిన చేరువులు, కుంటలు ఉన్నాయి. ఇప్పుడు అక్కడ తక్కువ ఖర్చుతో [illegible] స్కీములు చాలా వున్నాయి గండి పోసి, తూము పెట్టితే చాలు కానీ, దానికి ఎం. ఐ. వి. రూల్సు, రెగ్యులర్ యిరిగేషను, బ్రాంచి రూల్సు అడ్డం వస్తున్నాయి. కొంతమంది పోగానే నిమిషాలమీద పనులు అయిపోతాయి. ఏమీ అడ్డం రావు. రాజకీయపక్షపాతంతో కావాలని యిరిగేషను వర్కు తీసుకొంటున్నారు. వేరు చేసి పాలిస్తున్నట్లున్నది. కోయలు, యితర పేదలు వున్నచోట 100—200 ఎకరాలు సాగు కావడానికి వీలయ్యే రెమ్యూనరేటివ్ స్కీములను కూడా ఆపేస్తున్నారు. డబ్బుయిచ్చి, యిన్‌ఫ్లుయన్సు చేసినచోట పనులు చేస్తున్నారు తక్షణ ఫలితాలిచ్చే స్కీములను ఏలాంటి విచక్షణ కూడా లేకుండా తీసుకొనే కార్యక్రమం చేపట్టకపోతే మన రాష్ట్రం, దేశం కూడా నష్టపడిపోతుందని మనవి చేస్తున్నాను. పాకాల చేరువు వున్నది. ఈ గవర్నమెంటు చేసినదేమీలేదు, కాకతీయుల కాలంలో వచ్చిన చెరువు అది. ఆ తరువాత నైజాము నవాబు దానిని కొంత మరమ్మతు చేయడం జరిగింది. పండికొంపల వాగు డైవర్షను క్రింద తీసుకొని చేయండి అంటే అన్‌రెమ్యూనరేటివ్ అని 10 ఏండ్లనుంచీ ఆపేస్తున్నారు. దానిని యిప్పటికైనా తీసుకుంటారా? గ్యారంటీ లేదు. 6 వేల ఎకరాలు సాగయ్యే నంది కాలవ వున్నది.

భూగర్భ జలాన్ని ఉపయోగించుకోడానికి ముక్తుంపురం దగ్గర లిఫ్టు యిరిగేషను స్కీము లేదు. ప్రభుత్వం చేయడం లేదు. ప్రయివేటుగా అక్కడి రైతులే ఖర్చు భరించి చేసుకోడానికి అయినా మంజూరు యిస్తారా? అమ్మ పెట్టదు, అడుక్కు తిననివ్వదు అన్నట్లుగా వున్నదీ వ్యవహారం. ఇట్లా రాజకీయ పక్షపాతంతో చేయడం మంచిది కాదు. నిత్యణమే ఉత్పత్తిని అందించడానికి వీలైన స్కీములు మైనరు యిరిగేషను స్కీములు. వరంగల్లు జిల్లాలో ట్రైబల్ ఏరియాలలో యిటువంటి స్కీములు కోకొల్లలుగా వున్నాయి. ఆఫీసులో రికార్డు వున్నది. ఎస్టిమెట్సు తయారై వున్నాయి చాలా తక్కువ డబ్బుతో ఎక్కువ ఫలితాలిచ్చే కార్యక్రమాలు యివి. రాజకీయ ప్రమేయం లేకుండా వాటిని వెంటనే చేపట్టాలని మనవి చేస్తు నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. పుల్లారెడ్డి (గద్వాల్) :— అధ్యక్షా, నేను యీ ఇరిగేషను పవర్ డిమాండ్లను బలపరుస్తున్నాను. బచావత్ ట్రిబ్యునల్ నాలుగు సంవత్సరాలు విచారణ చేసి చెప్పిన రెండు వాక్యాలు నేను చదివి వినిపిస్తాను. దాని మంచి చెడ్డలు ఏలా వున్నా-చిట్ట చివరలో వారు యిలా అన్నారు.

"From the point of view of irrigable area, population or contribution to the total flow, the State of Andhra Pradesh for historical reasons is enjoying the benifit of River Krishna to the extent it may appear to be disproportionate. But it has entered into the field much earlier than the other States and it has been able to develope its economy by bringing large tracts of land under cultivation in its territory by the hard labour and valient efforts of its people and at the great cost It is undertaken to build up economy of the state much earlier than other S ates. Now also favoured it as example water was availabe to-day Nevrtheless various factors which have been mentioned in the statements filed by the seates of Maharasntra and Mysore go to show that these the States sn respect of their need for water could not or did not utilise the waters of Krishna in the past to the extent they would have been held entitled to do so, had an equitable distribution taken place at an early date"

దీనిని గురించి పదినోళ్ళతో చెప్పవలసిన అవసరం లేదు మనం వ్యవసాయకంగా చాలా అభివృద్ధి చెంది వున్నాము. కృష్ణా గోదావరి నదులు రెండూ వున్నాయి. గోదావరి పైన బ్రహ్మాండమైన ప్రాజెక్టు కట్టుకున్నాము ఇచ్ఛంపల్లి ప్రాజెక్టు జూరాల ప్రాజెక్టు, శ్రీశైలం యిరిగేషను ప్రాజెక్టు-ఇటువంటి రెండు మూడు ప్రాజెక్టులు తప్ప పెద్దవి యింకేమీ లేవు చిన్నచిన్న వాగులమీద, వంకల మీద, ట్రిబ్యూటరీలమీద మైనరు, మీడియం ప్రాజెక్టులు కట్టుకునేవి మాత్రం చాలా వున్నాయి. ఇంతగా మనం డెవలప్ చేసుకున్న తరువాత మనం ఆలోచించవలసింది ఇంకా నీరు కావాలని కాదు. ఉన్న నీటినిసద్వినియోగం చేయడం లేదని ప్రభుత్వంపై 1.00 p.m. నేనుభార్జి పెడుతున్నాను. నీటిని వృధా చేస్తున్నాము. ఈ మధ్యనే ప్రభుత్వం కూడా ఈ విషయమై కొంత కళ్లు తెరిచారు. ఇప్పుడు సక్రమమైన పద్ధతిలో వ్యవహరిస్తున్నదని చెప్పడానికి సంతోషిస్తున్నాను. తెలంగాణాలో కాని రాయలసీమలో

కాని ఉన్నటువంటి డ్రాట్ ప్రోన్ ఏరియాలలో నీళ్ళు లేని చోట్ల [illegible] ఉన్నచోట వర్షాధారం నీటిని వృథా [illegible] చేయడానికి [illegible] ఉందని మహబూబ్‌నగర్ జిల్లాలో ఇటీవల జరిగిన ప్రాజెక్టు [illegible] వల్ల తెలిసినది. రంగదాసు గారి నియోజక వర్గంలోని [illegible] ప్రాజెక్టు ఒకటి ఇన్వెస్టిగేట్ చేసారు. అది నిజానికి [illegible] పల్ ఇన్‌వాల్వ్ అయి ఉంది. అదే [illegible] గట్లు ఉన్నాయి నల్లమలైకు చెందిన గుట్టలు. వర్షం కురిసినప్పుడు [illegible] నుంచి నీళ్ళు [illegible]. ఆ నీళ్ళు వృథా కాకుండా అడ్డంగా [illegible] చేయాలి. దానివల్ల నీటిని రిగ్యులర్ ప్రాజెక్టులో ఇచ్చినట్లుగా ఇవ్వడం ఉండదు. గాని క్రింద 150 ఎకరాలు ఐ. డి. క్రింద ఇరిగేట్ అవుతుంటే వర్షాలు [illegible] రెండు మూడు వెటింగ్స్ ఇస్తామని ఎష్యూర్ [illegible] ఉంది. ఐ.డి. ఇరిగేషన్ [illegible] 500 ఎకరాలు సాగు జరగడానికి అవకాశం ఉందని [illegible] ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేసారు [illegible] ఉంది. రాయలసీమలోను తెలంగాణాలోను [illegible] టాయి. అక్కడికక్కడే ఒక [illegible] నిర్మాణం చేస్తే [illegible] ఐ. డి. ని ఏర్పాటు చేసినట్లయితే అవసరమైనప్పుడు నీళ్ళు ఇస్తే బాగుంటుంది. తెలంగాణాలోని చెరువులు ఏ సంవత్సరం నిండుతాయో ఏ సంవత్సరం నిండవో ఏ సంవత్సరం పంట వస్తుందో ఏ సంవత్సరం పంట పండుతుందో తెలియదు. తెలంగాణాలోని చెరువుల క్రింద ఆయకట్టును రీలోకలైజ్ చేయాలి కేవలం ఐ.డి. పంటలు వేయండి. ఈ రోజులలో వరి అయినా వేరుశెనగ అయినా మరే పంట అయినా బజారు ధరల ప్రకారం తక్కువ డబ్బు వస్తుందనేది లేదు. ఒక పంటలో ఎక్కువ ఎట్రాక్షన్ ఉంది. మరొక దానిలో లేదని కాదు. చెరువుల క్రింద ఉన్న ఆయకట్టును రీలోకలైజ్ చేసి ఐ.డి. గా చేసి అవసరమైనప్పుడు నీళ్ళు ఇస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. మనం చేయవలసింది చాలా వుంది. నదీ జలాలు గురించి నిన్న చర్చించాము, ఈ రోజున కూడా చర్చిస్తున్నాము ఎంతో ప్రయోజనకరమైన జూరాల ప్రాజెక్టు ఇన్వెస్టిగేషన్ ప్రారంభమైనది. అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు. శ్రీశైలం ఇరిగేషన్ ప్రాజెక్టుకు ట్రిబ్యునల్ శాంక్షన్ యివ్వక పోయినప్పటికి, ట్రిబ్యునల్ ఎవార్డు వల్ల వచ్చే వుపయోగం చూసుకుని ఉన్న నీటిని సర్దుబాటు చేసుకుని శ్రీశైలం ఇరిగేషన్ ప్రాజెక్టుకు ప్రయత్నం చేయవలసి వుంది. సంగమేశ్వరం వద్ద నుంచి కాలువ తీసి రెండు లక్షల ఎకరాలకు అవకాశం కల్పించాలని ఆలోచిస్తున్నారు. అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు. తెలంగాణాలోని వెనుకబడిన జిల్లాలలో బావుల క్రింద సేద్యం ఉంది. బావుల క్రింద వుండే నీళ్ళు తక్కువ. దానితో స్ప్రింకిల్ యిరిగేషన్ అని ఇంట్రడ్యూస్ చేస్తున్నారు. అది ఒకటి రెండు చోట్ల విజయవంతంగా జరగడం చూసాను. ఐతే యిందులో కొంత మెషినరీ ఇన్‌వాల్వ్ అవడంవల్ల రైతుకు కొంత టెక్నికల్ జ్ఞానం అవసరం రైతు కూడా దినదినం అభివృద్ధి అవుతున్నాడు. క్రొత్త పద్ధతులను అర్థం చేసు

కుంటున్నాడు. ఖమ్మం జిల్లాలో ఐదారు వందల అడుగుల లోతున రిగ్ బావులుతీసి ఆ నీటితో వ్యవసాయం చేస్తున్నారు. ఈ విధంగా అండర్ గ్రౌండ్ వాటరును ఉపయోగంలోనికి తేవడానికి ప్రత్యేకమైన శాఖను ఏర్పాటుచేసి ఐదు కోట్లు అడిగితే నాలుగు కోట్లు అందుకు కేటాయించి ఈ కార్యక్రమం చేస్తున్నందుకు సంతోషం. ఇంతేకాకుండా ప్రాజెక్టు ఏరియాలలో కూడా కొంత భాగం కవర్ అవుతుంది, కొంత భాగం ఎత్తు ప్రదేశంలో వుండడం వల్ల కవర్ కాకపోయినా వాటరు టేబిల్ రైజ్ అవుతుంది. రాజోలిబండ డైవర్షన్ స్కీము క్రింద తరి కాని భూములు ఎన్నో వున్నాయి కాని వాటి క్రింద 20 అడుగుల లోతున బ్రహ్మాండమైన నీరు పోతూంటుంది. అందువల్ల అటువంటి సబ్‌సాయిల్ నీటిని కూడా మనం ఉపయోగంలోనికి తీసుకురావాలి. అవసరమైనచోట్ల బావులు, రిగ్ బావులు త్రవ్వి సంపూర్ణంగా ఉపయోగంలోనికి తేవాలని మనవి చేస్తున్నాను. ఇది యీ విధంగా వుండగా, మేజరు మైనరు ప్రాజెక్టులు చాలా వున్నాయి. గోదావరి, కృష్ణా ప్రాజెక్టులు, కె. సి. కెనాలు అనేవి వంద సంవత్సరాల క్రితం లోకలైజు ఐనవి. ఇప్పుడు కల్టివేషన్ మెథడు మారిపోయింది. ఐదు మాసాలలో పండే పంట నాలుగు మాసాలలోనే వస్తున్నది నీరు తక్కువ అవసరం అయ్యే పంటలుకి వేస్తున్నాము. ఐ. డి. పంటలలో లాభం వుందని చెబుతున్నాము కృష్ణా వాలీ సంబంధించి వుండే నీరు తక్కువ, భూమి ఎక్కువ. గోదావరి వాలీకి

సంబంధించి ఉండే నీరు ఎక్కువ, భూమి తక్కువ కృష్ణా వాలీలో నీరు తక్కువ 1.10 p. m.
భూమి ఎక్కువ ఉన్న చోట్ల తరి ఉన్నచోట ఐ డిగా మార్చడం. చెలకా భూములున్న చోట్ల సమయానికి ఐదారు తడులు ఇచ్చి డెవలప్ చేసే అవకాశం ఉంది ఈ విషయంలో రిసెర్చి అవసరం. జూరాల ప్రాజెక్టు గురించి రాజోలిబండ డైవర్షన్ స్కీము గురించి మాత్రమే కాకుండా ఇటువంటిదే మరొకటి మనవిచేస్తాను. జూన్ నుంచి తొమ్మిది మాసాలలో రెండు పంటలు వేయవచ్చును ఈ కాలంలో నదుల నుంచి వచ్చిన కాలువలు అన్నింటిలోను సమృద్ధిగా నీరు ఉంటుంది. హైబ్రిడ్ వెరైటీ ఈ కాలంలో వేయవచ్చును. దానికి సీజన్ ఉండదు. వేసిన నాటి నుంచి నాలుగు మాసాలలో పంట వస్తుంది. సింగిల్ వెట్ తీసివేసి డబుల్ ఐ.డి చేసినట్లయితే జూన్ నుంచి ఫిబ్రవరి లోపల హంస వంటివి, వేరుశెనగ వంటివి రెండు పంటలు తీసుకోవచ్చును. రాజోలిబండ డైవర్షన్ స్కీము క్రింద రీలోకలైజ్ చేయడానికి చారిత్రక కారణాలున్నాయి. ఆ స్కీము క్రింద ఒక చక్కెర ఫాక్టరీ తేవాలని ఇదివరకే 8500 ఎకరాలు పెరిసియల్ క్రింద చేసారు. మరొక ఐదు వేల ఎకరాలు కూడా లోకలైజ్ చేస్తే చక్కెర ఫాక్టరీ వస్తుంది అన్నారు. దానికి ప్రభుత్వం ఒప్పుకున్నారు దానితో మొత్తం సెటప్ డిస్టర్బ్ చేయవలసి వస్తుంది. ట్రిబ్యునల్ ఎవార్డు ఫలితంగా జూరాల ప్రాజెక్టు వస్తుంది అనుకుంటున్నాం. వల్లూరు పాయంటు నుంచి రాజోలిబండ డైవర్షన్ స్కీమును ఇంటర్‌సెప్ చేసి కృష్ణా నీరు, తుంగభద్ర సర్‌ప్లస్ నీరు పైభాగంలో కలవడంవల్ల 80 వేల ఎకరాలను లోకలైజ్ చేసే అవకాశం ఉంది. ఈ కారణాలవల్ల రీలోకలైజ్ చేసేటప్పుడు ఇటువంటి క్రొత్త ఫాక్టర్స్‌ను ఆలోచనచేయాలి. రాజోలిబండ డైవర్షన్ స్కీము క్రొత్తగా ఇన్వెస్టిగేషన్ ప్రారంభం అవుతుంది. అక్కడి

ఇంజనీర్లు క్రొత్త పాటరన్‌లో ఏ విధంగా ఫిక్స్ చేయగలమో చెలక భూములలో తక్కువ నీటితో ఎక్కువ పంటలు ఏ విధంగా పండేట్లు చేయవచ్చునో చూడాలని ఆ విధంగా సూచనలుచేస్తారని మనవి చేస్తున్నాను. ప్రత్యేకంగా మహబూబ్ నగర్ జిల్లాకి సిక్స్‌పాయింట్ ఫార్ములా క్రింద 1.85 క్రోర్సు ప్రతి సంవత్సరం అలాట్ అయినది అదే విధముగా డ్రాట్-ప్రోన్ ఏరియాస్‌కి 1.20 క్రోర్సు అలాట్ అయినది, ఈ విధముగా 2.55 క్రోర్సు ప్రతి సంవత్సరం మహబూబ్‌నగర్ జిల్లాలో ఏవిధమైన ప్రాజెక్టు అయినా చేయడానికి అవకాశం ఉంది. గబ్బు ఉంది కనుక ప్రత్యేకమైన శ్రద్ధ మహబూబ్‌నగర్ మీద తీసుకుని స్టాఫ్ తక్కువ ఉంటే సర్దుబాటు చేసి చేయాలని నేను మనవిచేస్తున్నాను. ఎలక్ట్రిసిటి విషయంలో రాజారాం గారికి నమస్కారం చేసి చెప్పేది ఏమిటంటే గద్వాల అలంపూర్ తాలుకాలకు క్లస్టరు స్కీము మంజూరైనది. ఒకటిన్నర సంవత్సరాలైనది. ఇంతవరకు డబ్బు తీసుకోలేదు. సెంటరు నుంచి వచ్చేది. మనం పెట్టేడబ్బు కాదు టాక్సు వసూలు చేసిన డబ్బు. క్లస్టరు స్కీము మంజూరు అయింది. అక్కడనుంచి 44 లక్షలు సెంటరునుంచి రావలసినది ఇంతవరకు పని ఎగ్జిక్యూటు చేయించలేదు అనేది వారి శ్రద్ధకు తెస్తున్నాను. గద్వాలమీద వారికి కూడా అభిమానం ఉంది. తొందరగా చేస్తారని భావిస్తూ శలవుతీసుకుంటున్నాను

శ్రీ ఎం. నాగాదాస్ (సర్వేపల్లి):— ఉపఅధ్యక్షా, ఇరిగేషను పవరు డిమాండులను బలపరుస్తూ కొన్ని సూచనలను చేయాలనుకున్నాను. ముఖ్యంగా అనేక ప్రాజెక్టులను ఒకేసారి ప్రారంభించి కొన్ని దశాబ్దాలు ప్రాజెక్ట్సును ఆలస్యం అయ్యేటట్లు చేసినందువల్ల మనీ లాకప్ అయిపోయి ఫలితాలు కూడా రాకుండా ఉంటున్నాయి ఈ విధానాన్ని మార్చవలసిన అవసరం ఉంది. మార్చి ఏ ప్రాజెక్టులైతే రెండు మూడు సంవత్సరాలలో పూర్తి చేయగలమో వాటిని మాత్రమే తీసుకుని వాటిని పూర్తి చేసిన తరువాత యితర ప్రాజెక్టులను టేకప్ చేయడం మంచిదని నా అభిప్రాయం. అటువంటి విధానం ప్రభుత్వం అవలంబించాలి అని నేను సలహా యిస్తున్నాను. మైనరు యిరిగేషను అనేది చాలా ప్రధానమైనటువంటిది దేశం యొక్క అభివృద్ధికి ప్రజల యొక్క అభివృద్ధికి ప్రధానం అనేవిషయాన్ని ఎవరు కూడా కాదనలేరు. పెద్ద పెద్ద రివరు ప్రాజెక్ట్సు కొన్ని ఏరియాస్‌కు పరిమితం అవుతున్నాయి. కాని మైనరు యిరిగేషను అన్ని జిల్లాలకు అన్ని ప్రాంతాలలో ఉండే ప్రజలకు సహాయం చేయడానికి వీలైనటువంటి, సబ్జక్టు అది కాని ఇంతవరకు కూడా దానిని మనం చాలా విస్మరించినాము. స్వతంత్రం వచ్చిన తరువాత మనం పెద్ద పెద్ద ప్రాజెక్ట్సు, యిండస్ట్రీస్, రివరు ప్రాజెక్ట్సు, పవరు ప్రాజెక్ట్సు మీద కాన్సెంట్రేటు చేసిన ఫలితంగా మైనరు యిరిగేషను నెగ్లెక్టు చేస్తున్నాము. అది మంత్రిగారు సమర్పించిన డిమాండులో కూడా వారు చెప్పినారు ప్రత్యేకమైనటువంటి ప్రాజెక్టుగా వీకరు సెక్షను డిమాండుగా కన్సిడరు చేయబడినవి. అది నిజమే. నేను కూడా మనవిచేస్తున్నాను. అట్లా కాకుండా మైనరు యిరిగేషనుకి ప్రాముఖ్యత యిచ్చి ఎక్కువ డబ్బు కేటాయించి చెరువులు చిన్న చిన్న కాలువలు

యివన్నీ తొందరగా చేయాలి మీడియం యిరిగేషను ప్రాజెక్ట్సు దాదాపు 10 ప్రాజెక్ట్సు పూర్తి కావలసినవి ఉన్నాయి. వాటికి కావలసిన డబ్బు యిప్పుడు ప్రభుత్వం యిచ్చిన లెక్కల ప్రకారం 14 కోట్ల రూపాయలు అయితే 10 మీడియం ప్రాజెక్ట్సు పూర్తిఅవుతాయి కాని మనం కొద్ది కొద్దిగా 40 లక్షలు 5 లక్షలు, 10 లక్షలు యిట్లా యిచ్చి మీడియం ప్రాజెక్ట్సు పూర్తికావాలంటే యింకా పది సంవత్సరాలు పట్టేటట్లుగా చేస్తున్నాం. కాని ఒకేసారి మీడియం ప్రాజెక్ట్సు రెండు సంవత్సరాలలో పూర్తి చేయవచ్చున కదా. 14 కోట్లు కావాలన్నారు. ఈ సంవత్సరానికి 7 కోట్లు ప్రత్యేకించి వచ్చే సంవత్సరం 7 కోట్లు ప్రత్యేకిస్తే అవన్నీ పూర్తి చేయగలం. ఈ రకంగా మనం ప్లాను వేసుకుని ఉంటే బాగా ఉండేదని నేను మనవిచేస్తున్నాను. ఇప్పుడు మనం ఏమి చేసినాము? ఈ సంవత్సరం ధాన్యం గింజల ఖరీదు హెచ్చు అయినదని ఆఫీసర్సుకి అలవెన్సులు పెంచినాము. 24 కోట్లు ఖర్చు అయినది. ఈ డబ్బు ప్రాజెక్ట్సు మీద ఖర్చుపెట్టి ఉంటే మీడియం ప్రాజెక్ట్సు అన్నీ పూర్తవుతాయి. మైనరు యిరిగేషను స్పిల్-ఓవర్ స్కీమ్సు పూర్తిఅవుతాయనుకుంటాను. స్పిల్-ఓవర్ స్కీమ్సు పూర్తి కావడానికి 11 కోట్ల 25 లక్షలు సరిపోతాయి. మీడియం ప్రాజెక్ట్సు పూర్తి కావాలంటే 14 కోట్లు సరిపోతాయన్నారు. ఒక సంవత్సరం మనం ఆఫీసర్సుకు యిచ్చిన అలవెన్సుకు ఖర్చుపెట్టి ఉంటే మైనరు యిరిగేషను ప్రాజెక్ట్సు మీడియం యిరిగేషను ప్రాజెక్ట్సు పనులన్నీ పూర్తి అయిపోను. ఆ పని పూర్తి చేయడానికి డబ్బు లేదనడం, ఆఫీసర్సుకి 24 కోట్లు యివ్వడానికి డబ్బు ఎక్కడ నుంచి వచ్చింది. అది మనకు 1.20 p m
యిష్టం అయినది కాబట్టి యిచ్చినామంటే ఆఫీసర్సుకి డబ్బు యివ్వకం తప్పని చెప్పను. వారికి యివ్వాలి. ఇచ్చి ఏమి లాభం అయినది? 100 పర్సంటు ఫుడ్ గ్రేయిన్సు ఖరీదులు పెరిగిపోయేటట్లు చేసినాము అలవెన్సు యిచ్చినామనే టువంటి సంతృప్తి మనకు ఉంది కాని వారికి ఏమీ రియల్ యిన్కం ఏమాత్రం పెరుగుదలలేదు. ఎకనామిక్ ఓరియంటేషన్ ఏమాత్రం లేకుండా మన పరిపాలన సాగిస్తూ నిర్ణయాలు చేస్తున్నాం. ఈ పద్ధతి మార్చుకుని సరియైన నిర్ణయాలు చేస్తే బాగుంటుంది ఇంకా మనం ఏమి చేస్తున్నాం? లక్జూరియస్ బిల్డింగ్సు కావాలని లక్షలు ఖర్చుపెట్టి కట్టించినాము. బిల్డింగ్సు లేకపోతే ప్రజలు చని పోతారనా? ఇల్లు లేకుంటే చనిపోయిన మనుష్యులు లేరు. బిల్డింగ్సు కెన్ వెయిట్ ఫర్ సం టైమ్‌వాటికి ప్రాధాన్యత యిస్తున్నాం. ఎందుకంటే మంత్రులు ఆఫీసర్సు వాటిమీద యింటరెస్టు చూపిస్తున్నారు కాబట్టి ఈ రకంగా ఆ డబ్బును యితర ఛానల్సుకి పంపించి దుర్వినియోగం చేస్తున్నాం. అటువంటి Luxurious and prestigious buildings whether they are private or public should be stopped అని బాన్ పెట్టి 5 సంవత్సరాలు ఈ బిల్డింగు ప్రోగ్రాముని తగ్గించేసి తద్వారానువచ్చే డబ్బునుకూడా యిటువంటి స్కీమ్సుకి ఉపయోగించాలని మనవి చేస్తున్నాను. బిల్డింగ్సు తగ్గించాలనడానికి యింకొక కారణం ఏమిటంటే లంచగొండి విధానానికి అలవాటుపడిన వారందరు అఫిషియల్సు నాన్‌అఫిషియల్సు కామన్ ప్రెషరైజు చేసి లంచాలు తీసుకున్న డబ్బు పెట్టి లక్షలు పెట్టి బిల్డింగ్సు కట్టిస్తున్నారు. ఎందుకు? వారు ఉండడానికి కాదు. అన్-ఎరన్డ యిన్కం సంపాదించడానికి అధిక లాభాలు సంపాదించడానికి, 4 లక్షలతో కట్టించి మూల

కాపురం ఉంటారు తక్కినది ఫ్యాక్టరీ వ్యాపారస్తులకు వేయి రూపాయలకు రెండువేల రూపాయలకు బాడుగలకు యిస్తున్నారు. అన్-ఎరన్డు యిన్కం సంపాదించడానికి బిల్డింగు ప్రోగ్రాము తోడ్పడుతుంది. కనుక 5 సంవత్సరాలకు ప్లాన్ పెట్టాలి. డ్రాట్-ప్రోన్ ఏరియాస్‌లో గ్రౌండ్ వాటర్‌ని తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తున్నారు అది చాలా సంతోషించతగిన విషయం. ఇదే మాదిరిగా రెయిన్ వాటర్ అంతా కూడా ప్రిజర్వు చేసి దీనిని కల్టివేషనుకు ఏవరుకు ఉపయోగించడానికి ఏ విధముగా చేయాలనేటటు వంటిది ఎంక్వయిరీకూడాచేయాలని నేను మనవి చేస్తున్నాను

శ్రీ సి. వి. కె. రావు :— పేరుభొట్లపాలెం ఎంక్వయిరీ రిపోర్టు చూశాము కదా ఎన్ని ఎంక్వయిరీలు చేస్తే బాగుంటుందంటారు? మంచి ఫలితాలు వస్తాయంటారా?

శ్రీ ఎం. నానాదాస్ :— వస్తుందనే నా నమ్మకం. నెల్లూరు జిల్లాకు ప్రముఖమైనది సోమశిల ప్రాజెక్టు. ఎప్పుడో చిన్నప్పటినుంచి బ్రిటిషుకాలం నుంచి శాంతను అయినదన్నారు. కాని రెండుసంవత్సరాలు 74-75కి గాని 75-76కి గాని ఏ మాత్రం కేటాయింపు జరగలేదు నెల్లూరు జిల్లాలో కనిగిరి రిజర్వాయరు, పెన్నా డెల్టా క్రింద ఉండే భూములు స్టెబిలైజు కావడానికి నీరు కావాలంటే ఖచ్చితంగా సోమశిల ప్రాజెక్టు పూర్తి చేయాలి. అంతేకాకుండా కావలి కనుపూరు కాలువ సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగారు ఉన్నప్పుడు శంకుస్థాపన చేసినారు. కాని ఈ రోజుకు కూడా పూర్తి కాలేదు. ఈ రోజు కనుపూరు కాలువకు 284 లక్షలు కావలసి ఉంటే 10 లక్షలు కేటాయించినారు. ఈ రకంగా పని చేయాలంటే 12 సంవత్సరాలైనా కానీ కనుపూరు కాలువ పూర్తి కాదు. కనుపూరు కాలువ సగం పూర్తయినది. దానికి వెంటనే ఈ సంవత్సరం ఒక కోటి రూపాయలైనా యిచ్చి పని పూర్తి చేయించడానికి తగు శ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను. అదే విధముగా కావలి కాలువ మెట్ట ప్రాంతమైన కావలి తాలూకాకు చాలా ప్రాముఖ్యమైనది. సోమశిల చాలా ముఖ్యం. ఆత్మకూరు ఉదయగిరి కావలి రాపూరు వెంకటగిరి తాలూకాలు రాయలసీమకంటే తెలంగాణా లో వెనుకబడిన ప్రాంతాలకంటె ఎంతో వెనుకబడిన తాలూకాలు. వాటికి ప్రయోజనం కలిగించే సోమశిల ప్రాజెక్టును వెంటనే టేకప్ చేయాల్సినదని దానికి తగినంత డబ్బు కేటాయించాలని మనవిచేస్తున్నాను.

మైనరు ఇర్రిగేషను స్కీములకు ప్రత్యేకమైన కేటాయింపు ఏమీ లేదు. లిఫ్ట్ సెక్షన్నును పైకి తీసుకురావాలని చెబుతున్నాము కాని ఎంతవరకు జరుగుతున్నది ఆలోచించాలి. 3 సం.ల క్రితము నెల్లూరు జిల్లాలో శ్రీకాంత కావలి లిఫ్ట్ ఇర్రిగేషన్ స్కీమును పెట్టాలని ప్రభుత్వమును కోరాము. అప్పుడు అక్కడున్న కలక్టరు పార్థసారధిగారు వెంటనే చేయాలని 20,000 రూపాయలు శాంక్షను చేశారు, [illegible] సం.లు అయినది. 75,000 రూపాయల లిఫ్ట్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్

200 ఎకరాలకు పనికి వస్తుంది. ఈ రోజుకు శాంక్షను కాలేదు. ఆఫీసులలో తిరుగుతున్నది రెడ్ టేపిజమ్ ఎంత అడ్డు పడుతున్నదనేదానికి ఉదహారణ చెబుతున్నాను. హరిజనులకు యిచ్చిన భూములను సాగుచేసుకోడానికి చిన్న చెరువులు లిఫ్ట్ ఇర్రిగేషను స్కీములు, కమ్యూనిటీ వెల్స్ అని వరంగల్లులోను, నల్గొండలోను అప్పుడున్న కలెక్టర్లు ఓబయ్యగారు, మాధవరావుగారు ప్రవేశపెట్టి సక్సెస్‌ఫుల్‌గా నడిపించారు, అదే విధముగా పార్థసారధిగారు కలెక్టరుగా మా జిల్లాలో వున్నప్పుడు కమ్యూనిటి ఇర్రిగేషన్ వెల్స్ 150 శాంక్షను చేశారు. 45 మాత్రమే పూర్తి అయినవి తక్కిన డబ్బు అంతా వేరే పంచాయతీ రాజ్ పనులకు రోడ్స్ వేయడానికి, ఇతర త్రాను ఉపయోగించుకొన్నారు. వీకర్ సెక్షన్స అభివృద్ధిని ఎంతో నిర్లక్ష్యము చేస్తున్నారు. ప్రభుత్వముకూడా నిర్లక్ష్యము చేస్తున్నది. ఇర్రిగేషను డిపార్టుమెంటు నిర్లక్ష్యము చేస్తున్నది ఏ గ్రామాలలో ఎలక్ట్రిసిటీ యిస్తారో వాటి హరిజనవాడలకు కూడా ఎలక్ట్రిసిటీ యివ్వాలని ఒక పాలసీగా మంత్రి రాజారాంగారు పెట్టుకొన్నందుకు వారిని అభినందిస్తున్నాను. తొందరగా మేలు జరిగే విధంగా చూడాలని కోరుతున్నాను. దాదాపు 10,000 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యమును కలుగచేశాము అన్నారు. ఈ 10,000 గ్రామాలలో ఎన్ని హరిజన వాడలకు విద్యుచ్ఛ సౌకర్యమును యిచ్చారు మిగిలిన వాటికి ఎంత కాలములోపల చేయడానికి అవకాశము వుందనే విషయమును వారు తెలియచేసి వుంటే ఇంత కాలములో ఈ హరిజన వాడలకు విద్యుచ్ఛక్తి వస్తుందనే ఆశ కలిగి వుండేది. అగ్రికల్చర్ పరపస్‌కి ప్రయారిటి యిచ్చి వీకర్ సెక్షన్సుకు ఉపయోగపడే విధంగా చేస్తే వారి ఆర్థిక పరిస్థితి బాగుపడే అవకాశము వుంటుంది. సమసమాజమును కోరే రాజారాంగారు విద్యుచ్ఛక్తి మంత్రిగా వున్నారు వారి కాలములో హరిజనులకు ప్రయారిటీ బేసిస్ మీద వ్యవసాయానికి కనెక్షన్సు యిచ్చి తోడ్పడానికి మనవిచేస్తూ నాకు ఈ అవకాశము యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెబుతూ విరమిస్తున్నాను

శ్రీ పి. జనార్థనరెడ్డి — అధ్యక్షా, పెర్‌ఫార్మెన్స్ బడ్జెటుగా దీనిని మనము చేసుకొంటున్నపుడు ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీలకు ప్రాధాన్యత ఉంటుందని మనవి చేస్తున్నాను. పెర్‌ఫార్మెన్స్ బడ్జెటు నిజమేకాని మనం కొంత డబ్బు కేటాయించి ఇంతపని జరగాలనుకొంటే అంతపని జరగడంలేదు. మనము కేటాయించిన డబ్బు అంతా వర్క్‌మీదకు పోతున్నదా లేదా అనేది చూసినపుడు డీప్ కట్స్‌కి, స్ట్రెయిట్ కట్స్‌కి కొంత భాగము పోతున్నది. వర్క్‌మీద ఖర్చు చేస్తే దేశము అభివృద్ధి అవుతుంది. ఓట్లకొరకు, వారి సీట్లకొరకు ఖర్చు అవుతున్నది అని చాల మంది అనుకొంటున్నారు డీప్ కట్ విషయము చూశాము. స్ట్రెయిట్ కట్ విషయము చూశాము. సీలేరు ప్రాజక్టు వర్క్‌కి సంబంధించి టెండర్స్ పిలిచారు. దానిలో 20 లక్షలు ఎక్కువ పెడితే సెక్రటేరియట్‌లో ఆపి ఆ డబ్బు వృధా కాకుండా, ఇన్‌ఫ్లేట్ కాకుండా మంత్రిగారు ఆపడము జరిగిందని నాకు తెలిసింది. జేబులలోకి పోతే ఎవరికీ సంతోషం కాదు. గంగానదిని కావేరీనదితో కలపాలని అనుకొంటున్నారు. నిజామ్‌సాగర్ కేసు తీసుకొందాము. సిల్టింగ్ వేస్తున్నది. ఈ సిల్టింగ్‌వల్ల ఎంత పడుతున్నదో ఆలోచించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలి.

10 కోట్ల రూపాయలు ఖర్చు పెడితేగాని బాగుపడే అవకాశము కన్పించడంలేదు. వేరే మరమ్మత్తులు చేస్తున్నారు. ఆయకట్టు ఏరియాలో ఎఫారెస్టేషను చేయాలి. మీద ప్రాంతాలలో శాయిల్ కన్సర్వేషన్ చేయాలి. పోచంపాడు ప్రాజక్టు ఏరియాలో నిజామ్‌సాగర్ కన్న తొందరగా సిల్టింగ్ అవుతుందని ఇంజనీర్లు చెబుతున్నారు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రాజక్టులు కడుతున్నపుడు సిల్టింగ్ కాకుండా జాగ్రత్త తీసుకోవాలి శాయిల్ కన్సర్వేషన్, ఎఫారెస్టేషన్ చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. గ్రామాలలో వున్న చెరువులకు నీరు రాక ఎండిపోతున్నాయి. ఆ చెరువులకు నీరు సప్లయిచేసే ఛానెల్స్‌లో మట్టి పేరుకు పోవడంవల్ల నీరు రావడంలేదు. చెరువులు నిండకపోవడంవల్ల వాటి పూర్తి ప్రయోజనం వుండడంలేదు. భూగర్భ జలానికి సంబంధించి రిగ్స్ వేస్తాము, సర్వే చేస్తాము అన్నారు. మన స్టేటులో భూగర్భ జలమునకు సంబంధించి ఏమి పరిశోధనలు జరిగినది రిపోర్టు లేదు తెలంగాణా ప్రాంతంలో నీటిని బయటకు తీసి వాడుకోగలుగుతామా? అనే లెక్కలు లేవు. ఎలక్ట్రిసిటీ కొరత వున్నదని చెబుతున్నారు. వర్షాలు లేనందువల్ల హైడ్రో ఎలక్ట్రిక్ పవరు లేదని వ్రాశారు. కట్టిన థర్మల్ స్టేషన్స్ ఫెయిల్ అవుతున్నవి. ఇన్‌స్టలేషనులో పొరపాట్లు వున్నవని ఇంజనీర్స్ చెబుతున్నారు. గోబర్ గ్యాస్ ప్లాంట్లను ఎక్కువ చేయాలని ప్లానింగ్ కమీషన్ చెబుతున్నది. మహారాష్ట్ర ప్రభుత్వము దానిని డెవలప్ చేస్తున్నది. మద్రాసు గవర్నమెంటు డెవలప్ చేస్తున్నది. కాని మన ప్రభుత్వం దాన్నిగురించి పట్టించుకొనడంలేదు. ఆ పవరు వంటలకు, లైటుకి పనికివస్తుంది. రాజారాంగారు ఇంటి వ్యవహారాలకు పవరును సప్లయిచేస్తే అవసరం తగ్గుతుంది. దానినికూడ మంత్రిగారు దృష్టిలో పెట్టుకోవాలని అగ్రికల్చర్ డిపార్టుమెంటు, పవరు డిపార్టుమెంటు రెండూ కలిసి కృషిచేస్తే ఈ స్కీము బాగా అవుతుందని మనవిచేస్తున్నాను. ఫిల్‌ఫరేజి గురించి చాలమంది గౌరవసభ్యులు చెప్పారు. పెద్ద గిర్నిలలోను, పరిశ్రమలలోను ఫిల్‌ఫరేజ్ అవుతుందని చెబుతున్నారు. కొంతమంది శాస్త్రజ్ఞులు వ్రాసిన రిపోర్టును చదివాను. వ్యవసాయానికి సప్లయి చేసే పవరకు 16 పైసలు ఛార్జి చేస్తే పరిశ్రమలకు వేరే రకముగా చేయడం జరుగుతున్నది. కొన్ని ట్రాక్టర్స్ వచ్చినవి. ఇప్పుడు పవరు షార్టేజి వుందికనుక చెబుతున్నాను. ఆ ట్రాక్టర్లను ఉపయోగిస్తే యూనిట్‌కి 12 పైసలకంటే పడదని మనవిచేస్తున్నాను. మంత్రిగారు పవరును సప్లయి చేయలేకపోతే ఆ ట్రాక్టర్లను ప్రొవైడ్ చేయాలని మనవి చేస్తున్నాను. కొంతమంది పారిశ్రామికవేత్తలదగ్గర జనరేటర్స్ వున్నాయి, వాటిని వాడుకోడానికి పెర్మిషన్ యిస్తే పవరు చాల మిగులుతుంది. మాదగ్గర శేశవపట్నం ప్రాజెక్టు వుంది. దానికి కాలువలు లేవు. ఇంజనీర్స్ డబ్బు తిని వర్క్ అయినట్లు వ్రాశారుట. ఆ పని కావాలని మనవి చేస్తున్నాను.

10-30 p.m. గుండెడువాగు ఆనకట్ట వుంది, దానిని త్వరగా చేయించాలి. విశాఖపట్టణంలో కాండెంకతమరుగడ్డ కట్ట నిర్మాణము కొరకు 1971 లో ఒక జి. ఓ. ఇష్యూ చేశారు, నిర్మాణం చేయాలని, అది ఇప్పటికి సర్వే కాలేదు, బడ్జెటు రిలీజ్ కాలేదు. ముఖ్యమంత్రిగారు అన్ని ప్రాజెక్టులపై శ్రద్ధ తీసుకుంటున్నారు, పోచంపాడు విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకుని పూర్తి చేయించాలి. [illegible]

ఆరు జిల్లాలు బాగు పడతాయి. వీరి హాయాములో దానిని పూర్తి చేయించాలి. లోయర్ మానేరు ప్రాజెకును పది సంవత్సరాలనుండి నిర్లక్ష్యం చేస్తున్నారు. వరంగల్లులో మంచినీటి కొరకు కోటి రూపాయలు ఇచ్చారు. దానివల్ల మాకు లాభం లేదు. ఇప్పుడు చెప్పవలసిన విషయాలు చాలా వున్నప్పటికి సమయం లేదు కనుక నేను చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. దామోదరరావు :—అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ప్రపంచ బ్యాంకు పుణ్యమా అని పోచంపాడు పని బాగానే జరుగుతున్నది. కెనాల్స్ నీరు తెస్తున్నా కొన్ని భూములు సేద్యానికి అనుకూలంగా లేవు. కమాండబుల్ ఏరియాను డెవలప్ చేయవలసివుంది. ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని ఎగ్రికల్చరల్ రిఫైనాన్స్ కార్పొరేషన్‌ను కదిలించి లోన్స్ వచ్చే ఏర్పాటు చేయించాలి. 2 వేల ఎకరాలను డిమాన్‌స్ట్రేషన్‌గా డెవలప్ చేయడం జరుగుతున్నది. దానిని ముఖ్యమంత్రిగారు చూసి భూములను ఆ విధంగా డెవలప్ చేయిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. పోరమల్లలో జరుగుతున్నది వారు చూస్తే బాగుంటుంది.

శ్రీ జె వెంగళరావు :—నేను చూశాను

శ్రీ జె. దామోదరరావు :—మీరు పోరమల్లలో చూశారు కాని వరంగల్లు దగ్గర జరుగుతున్నది చూడలేరు. పోరల్లులో రెండు వేల ఎకరాలలో జరుగుతున్నది చూస్తే లోన్స్ ఇప్పించటానికి ఏర్పాటు చేస్తారనే ధైర్యంతో చెబుతున్నాను. రాజస్థాన్‌లో 5 వేల ఎకరాలకు నీరు ఇవ్వకపోవడంవల్ల సాల్ట్ ల్యాండ్‌గా తయారైనదని విన్నాము అలా కాకుండా శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. పోచంపాడు చీఫ్ ఇంజనీర్‌గారిని దయచేసి సెలవుపెట్టమనండి. వారు ఉత్తములు, వారిని శంకించవలసిన పనిలేదు. వారికి ఉబ్బసం వ్యాధి వుంది. వారికి కాస్త శ్రమ తప్పించండి. అక్కడ క్యాంప్ ఎత్తివేస్తున్నా, టెంపొరరీ కన్‌స్ట్రక్షన్ అయినా హాస్పిటల్‌కు, పాఠశాలకు ఆ బిల్డింగ్స్ ఇవ్వాలి. మా దగ్గర ఒక డీప్‌కట్ వుంది. పెరుబొల్లి పాలెం డీప్‌కట్ వ్యవహారం జరిగిన తరువాత మా డీప్‌కట్ పని జరగడం లేదు. కంట్రాక్టరుకు మెటీరియల్ అందించలేదు. మేము చేయలేమని కంట్రాక్టరు వదిలివెళ్ళాడు. ఇప్పుడు చేయాలంటే ఎస్టిమేట్స్ రివైజ్ చేయాలి. అది చేస్తే ఏ ప్రమాదం వస్తుందో అని ఇంజనీర్లు వూరుకుంటున్నారు. ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో నిర్ణయం తీసుకుని ఎస్టిమేట్స్ రివైజ్ చేయించి ఆ డీప్‌కట్ సత్వరం చేపట్టాలని కోరుతున్నాను లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టండి అవసరం అయితే మేము సెస్ కట్టటానికి కూడా సిద్ధంగా వున్నాము కమ్యూనిటీ ఇరిగేషన్ వెల్స్ త్రవ్వించి సేద్యానికి వీలు కల్గించండి రిగ్స్‌ద్వారా నీటిని పైకి తెప్పించి సేద్యానికి ఉపయోగించవచ్చును తాతారావుగారి పుణ్యమా అని రాజారాం గారికి చాలా బరువు తగ్గింది. పవర్ జనరేషన్‌కు అన్యాయం జరుగుతుందనే అనుమానం లేదు. తాతారావుగారు సమర్థులు. రాజారాం.

గారికి పని తగ్గింది కనక ప్రజా మధ్యకు వెళ్ళి మీకు డబ్బు ఇస్తే ఈ స్కీము వస్తుంది అని వారికి నచ్చచెప్పాలి కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్ళి సూపర్ థర్మల్ స్టేషన్స్ సాధించాలి. కావాలంటే మేము లోన్ ఇవ్వటానికి సిద్ధంగా వున్నాము. సక్రమంగా వినియోగపర్చటానికి మీరు సిద్ధంగా వుంటే ఇవ్వలేనంత దుస్థితిలో రైతులు లేరు. మా భూములు గిర్వి పెట్టైనా లోన్స్ ఇస్తాము [illegible] అటువంటి బ్యాంకులను మాకు చూపాలని కోరుతూ ఈ పనులలో ప్రత్యేకంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. బసప్ప :—అధ్యక్షా, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీకి సంబంధించిన డిమాండ్సును బలపరుస్తూ ప్రభుత్వం ఇన్ని కోట్లు వెచ్చిస్తూ మాటి మాటి నాగార్జునసాగరు పోచంపాడు అని చెబుతుంది. రాయలసీమకు తుంగభద్ర ప్రాజెక్టు అంటూ ప్రాజెక్టు వస్తే నీరు ఉపయోగించుకోలేని పరిస్థితులు ఉన్నవి. దీని విషయములో ప్రత్యేకమైన శ్రద్ధవహించి గ్రామాలకు నీరు ఇచ్చే సదుపాయం కలిపించాలని కోరుతున్నాను. ఉరవకొండలో డిపి కట్ ఉంది, 80 అడుగుల లోతున నీరుఉంది, చుట్టుప్రాంతాలలో 200, 300 బావులు 40 అడుగుల లోతునవున్నవి ఆ నీరు ఇందులోకి పోతుంది. అందుకని లిఫ్టు ఇరిగేషన్ గురించి ముఖ్యమంత్రిగారికి చెప్పుకున్నాను మల్లెం గ్రామం ఉంది, హెచ్. ఎల్. సి. క్రింద ఆ ప్రాంతంలో నీరు ఇవ్వాలని మనవి చేశాను. ఈ ప్రాంతాలన్నింటికి నీరు సదుపాయం కలుగ చేయాలని కోరుతున్నాను. సీపేజీ వచ్చి కొన్ని వందల ఎకరాల భూమి సారవంతమై పంట లేకుండా పోయింది, కొంత భాగం నీరు ఇస్తే పంట పండించడానికి వీలు ఉంటుంది, దాని గురించి సదుపాయం కలుగ చేయాలి. మా ఏరియా డ్రై ఏరియా, రేగడి భూమి ప్రదేశం, ఆ ప్రాంతములో చిన్న చిన్న మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకువస్తే కొద్దిగా వర్షపాతం ఉన్న ప్రాంతంలో నీరు నిలువ చేసి వాటరు లెవెలు పెంచే సదుపాయం కలుగచేస్తే కరువు తగ్గించడానికి వీలు ఉంటుంది. ప్రతి గ్రామములో మైనరు ఇరిగేషన్ సదుపాయాలు చేయాలని కోరుతున్నాను. ఇది ఫీజిబుల్ గాదు అది ఫీజిబుల్ గాదు అని ఉద్యోగస్తులు చెప్తారు, కరువు ప్రాంతాలు కాబట్టి ప్రత్యేకించి మైనరు ఇరిగేషన్ డెవలప్ చేయాలి పోతే ఎలక్ట్రిసిటీ గురించి చెప్పాలి, మా ప్రాంతములో గ్రౌండు వాటరు ఉండే ఏరియాలో హగ్రినది ఉంది, బావులు త్రవ్వకుంటే నీరు వస్తుంది, ఆ ప్రాంతములో క్లస్టరు స్కీమ్సు కావాలని కోరాము, మినిష్టరు గారు, [illegible] గారు స్పాటు విజిట్ చేసి అలకించారు, అయినా కాలేదు. త్వరగా పవర్ సప్లై చేస్తే వెనుకబడిన రైతులకు లాభం కలుగుతుంది. విద్యుచ్ఛక్తికి సంబంధించి కొన్ని లోటుపాట్లుఉన్నవి, ఎప్పుడుఅంటేఅప్పుడే కరెంటు ఆగిపోతది, ఇటువంటివి ఉండకుండా చూడాలి. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో చిన్న చిన్న ఉద్యోగులతో అవినీతి చాలా ఉంది. అవినీతి, అక్రమాలు కొంతవరకు నివారిస్తే పరిస్థితులు మెరుగుపడవచ్చు. క్రమశిక్షణ లేదు. దండింపు లేదు. వారిని మందలించి [illegible] చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రి గారు రాయలసీమకు అందులో

1.40 a.m. [illegible] [illegible] దృష్టితో పెట్టుకొని ఆ ప్రాంతములో కరువు [illegible] నివారించడానికి [illegible] కార్యక్రమాలను [illegible] [illegible] [illegible]

పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రయత్నం చేయకుంటే మా ప్రాంతం ఎడారిమయం అయిపోతుంది. ప్రత్యేకంగా శ్రద్ధ వహించి ఎడారిమయం కాకుండా ఉండేట్లు చేసి మాకు మేలు చేకూర్చాలని మనవిచేస్తూ యింత మాత్రం అవకాశం యిచ్చినందుకు మీకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి రామశర్మ —అధ్యక్షా, విద్యుచ్ఛక్తి, మైనరు ఇరిగేషన్, భూగర్భ జలాల డిమాండ్సు ప్రవేశ పెట్టారు. విద్యుచ్ఛక్తికి 42 కోట్లు పెట్టారు, 42 కోట్లకు మంజూరు యివ్వడానికి అభ్యంతరం లేదు ఇంకా ఇవ్వండి, కాని ఇచ్చినటువంటిది అధికారులు సక్రమంగా ఖర్చు పెడతారా అనేది అనుమానంగాఉంది విద్యుచ్ఛక్తి బోర్డులో ఎంతో దుబారా ఉంది. గర్విడి ఫెర్రో మాంగనీసు వారు 376 లక్షలు బకాయిపడి ఉంటే యిప్పటికి వసూలు చేయలేదు దానితోపాటు ఒక కోటి 10 లక్షలు వసూలు చేయడానికి వీలులేని పరిస్థితిలో మాఫీ చేశారని చెప్పారు. హౌస్ కమిటీని వేశారు, ఇది సరైనది గాదు, అగ్రిమెంటు సరైనది గాదు అని తీర్పు కూడా చెప్పింది. పెద్ద వారి నుండి కంపెనీల నుండి రావలసిన బకాయీలను రాబట్టడములో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు కాని విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులలో పని చేసే ఎన్. ఎం ఆర్. కార్మికులగురించి పట్టించుకోవడం లేదు. శ్రీశైలంలో 800 మంది కార్మికులు 12 నుండి నిరాహారదీక్ష జరుపుతున్నారు. అనేకసార్లు ముఖ్యమంత్రి గారికి పవరు మినిస్టరు గారికి చెప్పుకున్నారు, మొన్న గవర్నరు గారికి రిప్రజెంటు చేసుకున్నారు. జాయింటు మీటింగు పిలుస్తాము, సమస్య సెటిల్ చేస్తాము అని చెప్పడం జరుగుతున్నది గాని చేయడం లేదు, ఆలస్యం చేస్తూ కార్మికులలో అసంతృప్తి రేకెత్తించడానికి ప్రయత్నం చేస్తున్నారు. కార్మికుల సహకారం ఉంటేనే ఆ ప్రాజెక్టు పూర్తి కావడానికి వీలుంటుంది. పోతే రైతాంగానికి విద్యుచ్ఛక్తి అందించడంలో అనేక లోపాలు జరుగుతున్నాయి అనేక గ్రామాలలో పనులు ప్రారంభిస్తారు గాని పూర్తి చేయరు, కొన్ని గ్రామాలలో స్తంభాలు వేస్తే వైరు వేయరు, ఆ రెండు వేస్తే ట్రాన్సుఫార్మర్సు వేయరు, నా నియోజక వర్గములో 45 గ్రామాలకు కరంటు ఇచ్చారు, యింకా 45 గ్రామాలకు సాంక్షన్ కాలేదు, 20 మంజూరు అయిన గ్రామాలలో 'ని పూర్తి కాలేదు. కొన్ని గ్రామాలలో స్తంభాలు వేశారు, కొన్ని గ్రామాలలో వైరు వేశారు, కొన్ని చోట్ల ట్రాన్స్‌ఫార్మర్సు యివ్వలేదు, మా ప్రాంతం వెనుకబడిన కరువు ప్రాంతం బావుల మీద ఆధారపడిన ప్రాంతం, కరంటు యివ్వకపోతే ఆ ప్రాంతం దెబ్బతినే ప్రమాదం వుంది. పోతే పెద్ద ప్రాజెక్టులు లేనిచోట చిన్ననీటి వనరులు ఎంతో ప్రధానమైనవి. నల్లగొండ జిల్లాలో పెద్ద ప్రాజక్టు లేదు, నాగార్జునసాగరు వుంది అనవచ్చు, అది రెండు తాలూకాలకే పరిమితమైవుంది నాగార్జునసాగరు హైలెవల్ కెనాల్ గురించి కోస్లా కమిటీ రిపోర్టులో వుంది. అది మంజూరు చేస్తే నల్లగొండ, దేవరకొండ, సూర్యాపేట తాలూకాలలోని గ్రామాలలో సేద్యం అయ్యే అవకాశం వుంది. దాని గురించి ప్రభుత్వం ఆలోచించాలి చిన్నచిన్న ప్రాజక్టులు వున్నవి దేవరకొండలో దిండి ప్రాజక్టు వుంది. దాని క్రింద 15 వేల ఎకరాలు వున్నవి, 12 వేలు మాత్రం సేద్యం అవుతుంది 8 అడుగుల షెట్టర్సు వేయాలని విజ్ఞాపనలు

చేశాము. అవి వేస్తే యీ 15 వేలు గాక అదనంగా సాగు [illegible] అవకాశం వుంది. 8 అడుగులు పెంచితే శాశ్వతంగా 15 వేలు సేద్యం చేయుటానికి బాగా పంట పండించడానికి వీలుంటుంది. ఎండిపోతుందనే [illegible], ఇప్పటికి రెండు సార్లు ఎండిపోయింది. అలాంటి [illegible] [illegible] చేయాలంటే 8 అడుగులు పెంచాలి. పాలవాయి వాగు నుండి [illegible] చెరువులోకి కాలవలు తీయాలనే దాని గురించి ఎస్టిమేట్స్ [illegible] జె. వి నరసింగరావుగారు యిరిగేషను మినిస్టరుగా వున్నప్పుడు [illegible] చెరువుకు నీరు యిస్తామని హామీ యిచ్చారు. వారు పోయినారు [illegible] మారినాయి. ఇప్పటివరకు స్కీము పూర్తి కాలేదు [illegible] సుమారు 500 ఎకరాలు సేద్యం అయ్యే అవకాశం వుంది. [illegible] సరైన స్టోరేజి లేదంటూ, వరదలు వచ్చినప్పుడు [illegible] నీరు తీసుకువెళ్లితే రిజర్వు చేయడానికి అవకాశమవుంటుంది. [illegible] నీటి వనరుల వశకాలను పూర్తి చేయవలసిన అవసరముంది. భూగర్భ జలాల సర్వే నల్లగొండ జిల్లాలో, సూర్యాపేట, భువనగిరిలలో [illegible] చేస్తున్నారు. నల్లగొండ, దేవరకొండ, రామన్నపేట [illegible] మెట్ట ప్రాంతం. భూగర్భ జలాల గురించి సర్వే చేయిస్తే సుమారు 200 అడుగుల లోతుకు వెళ్లితే నీరు దొరికే అవకాశం వుంది మంచి నీళ్ల గురించి [illegible] చేయిస్తే 160 అడుగుల్లో బండ వున్నచోట కూడా పుష్కలంగా నీరు దొరికింది. అందుచేత భూగర్భ జలాల సర్వే చేయించి బోర్ వెల్స్ త్రవ్వడం ద్వారా శాశ్వత కరువు నివారణ చేయవచ్చు. సెంట్రల్ గవర్నమెంట్ డ్రాట్ ప్రోన్ ఏరియా క్రింద 60 లక్షలు యివ్వడానికి నిర్ణయించారు. దానిని తీసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం అదనంగా కేటాయింపులు చేసి భూగర్భ జలాలను సర్వే చేయించి వెంటనే గ్రామాలలో రైతాంగంకొరకు బావులు త్రవ్వించాలని మనవి చేస్తున్నాను.

1-50 p. m. పోతే దేవరకొండ తాలూకాలో ఉన్న అంజనపల్లి చెరువు గండిపడింది. యీ చెరువు వంద సంవత్సరముల నాటిది యీ చెరువు గండి పూడితే వంద ఎకరాలవరకూ సాగు అయ్యే అవకాశం ఉంది. సర్వే అవుతోందన్నారు. ఆ సర్వే రిపోర్టు వచ్చిందో లేదో తెలియదు యీ చెరువు మరమ్మత్తు చేస్తే రెండు గ్రామాలకు లాభం కలుగుతుంది. కాబట్టి యీ పని త్వరగా పూర్తి చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

**Mr. Speaker** :—The House is adjourned to meet again at 8-30 a. m. tomorrow the 26th February 1975.

1-55 p. m. (The House then adjourned till Half past Eight of the Clock on Wednesday the 26th February 1975.)

## APPENDIX

### NOTE ON MULTIPURPOSE RIVER PROJECTS AND IRRIGATION DEMANDS FOR 1975-76.

**Mr. Speaker Sir**:— I move that the house be pleased to grant a sum of not exceeding Rs.34,79,61,500 against the Demand No. XLIV multipurpose river projects; and Rs.70,92,09,100 against the Demand No. XLV Irrigation for 1975-76

2. In the Annual Plan for the year 1974-75 a provision of Rs. 38.12 crores was made for major and medium irrigation projects against the original outlay of Rs.32.7 crores This increase of about Rs.5.42 crores consists mainly of an additional provision of Rs.4 50 crores made for Nagarjunasagar project and Rs·50 lakhs for Vamsadhara Project and the balance for other major and medium Irrigation Projects. The provision made in the Annual Plan budget of 1975-76 for the major and medium irrigation projects is more or less of the same order of 1974-75 viz. Rs. 38 crores. An increased provision of Rs. 298 90 lakhs has been made for Godavari barrage as against 200 lakhs in 1974-75 and a provision of Rs.10 crores has been made for Nagarjunasagar, as against 9 5 crores in 1974-75 The I.D.A. Washington has agreed to give a loan of Rs.45 million dollars for construction of Godavari Barrage which would go a long way in completion of construction of the Barrage by June 1979, that is,much earlier than anticipated

3. Six major irrigation schemes were under execution during 1974-75. All of them are now in progress The amounts provided these schemes is expected to be spent in full by the end of march,1975. The hon'ble Members are aware that the drainage works in the Godavari and Krishna Deltas which were previously executed under non-Plan were brought under Plan in the year 1974-75 The scheme is being continued under plan during 1975-76 and will be executed as plan scheme during the fifth Five Year Plan as advised by the Planning Commission. The amount provided for the works has almost been spent.

4 The Hon'ble members are aware that under Six Point Formula, the Govt of India have alloted a sum of Rs.18 crores during 1974-75 for acclerated development of backward areas in the State. Under the programme, the Govt. allocated Rs,23 lakhs for the medium irrigation schemes as follows.—

| | | |
|---|---|---|
| Varaha reservoir | .. | Rs. 6 Lakhs |
| Lankasagar project | .. | 4 ,, |
| Balancing reservoirs of K.C. Canal and H.L.C. | .. | 9 ,, |
| Construction of check dams each in Anantapur, Kurnool, Cuddapah and Chittoor Districts | | 4 ,, |
| Total | .. | Rs. 23 Lakhs |

The same provisions are made for the schemes for 1975-76.

5. The following statement gives information on the total estimated cost of major and medium irrigation projects, irrigation potential to be created, amount spent upto 1974-75; provision made for 1975-76 and the balance amount required for their completion.

STATEMENT (RUPEES IN LAKHS)

| Sl. No. | Name of the Scheme | Estimated cost (Rs in lakhs) | Ultimate ayacut in 000 acres | Approximate amount spent or to be spent upto 1974-75 | Provision for 1975-76 (Rs. in lakhs) | Balance amount required to complete the scheme |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| 1. | Nagarjunasagar Project .. | 31,247.00 | 2,054.00 | 20,039.00 | 1,000.00 | 10,208.00 |
| 2. | Vamsadhara Project .. | 1,829.19 | 148.23 | 390.86 | 99.40 | 1,338.93 |
| 3. | Godavari Barrage .. | 3,732·00 | . | 530.54 | 298.90 | 2,902.56 |
| 4. | Krishna Godavari Delta Drainge Schemes .. | 4,630.00 (*) | .. | 2,338 00 | 345.00 | 1,947.00 |
| 5. | Vottigedda Reservoir .. | 237.55 | 16.67 | 186.24 | 15.00 | 36.31 |
| 6. | Thandava Reservoir .. | 515.00 | 45.90 | 350 17 | 49.60 | 115.23 |
| 7. | Guntur Channel .. | 217.70 | 27.00 | 198.31 | 15.00 | 4.39 |
| 8. | Kanpur Canal .. | 420.00 | 17.56 | 175.13 | 10,00 | 234,87 |
| 9. | Gandipalem project .. | 223.00 | 8.05 | .. | 5.00 | 218.00 |
| 10. | Pumpa Reservoir .. | 100.53 | 12 00 | 94.63 | 2.00 | 3,90 |
| 11. | T.B.P.H.L.C. Stage-I (Andhra) .. | 1,174.41 | 112·55 | 1,357.71 | 2.00 | . |
| 12. | ,, (Board) .. | 641.69 | .. | 649.11 | .. | .. |

(*) The amount indicated is for Stage-I. When Stage-II is included the cost goes upto Rs, 69 crores according to present estimates,

| | | | | | |
|---|---|---|---|---|---|
| 12. T. B. H. L. C. Stage-II (Andhra) (Board) | 2,469 61 | 122.96 | 993 82 | 240 00 | 1,235 79 |
| 13. Bahuda Reservoir. | 57.00 | 2.88 | 57 54 | 2.00 | . |
| 14. Gajuladinne Project. | 554.70 | 35.00 | 164.70 | 74 60 | 315 40 |
| 15. Pulivendla Canal Scheme. | 420.13 | 60 00 | 60 04 | 15 00 | 345.09 |
| 16. Lankasager Project | 80.15 | 5.10 | 77.54 | 1 00 | 1 61 |
| 17. Swarna Project. | 182.94 | 9 00 | 137.95 | 20 00 | 24 99 |
| 18. Musi Project | 380.00 | 41 80 | 346.49 | 1.00 | 32 51 |
| 19. Rajolibanda Diversion Scheme. | 383.00 | 87 50 | 391.54 | 1 00 | . |
| 20. Kotipallivagu Project. | 107.00 | 9 98 | 97 19 | 2 00 | 7 81 |
| 21. Ukachettivagu Project. | 130.00 | 6.70 | 79.36 | 20 00 | 30 64 |
| 22. Repairs and Remodelling of Nizamsager Project. | 900 00 | .. | 201.48 | 99 89 | 598 63 |
| 23. Pochampad Project. | 14,600.00 | 570 00 | 7,406 00 | 1,450.00 | 5.744 00 |
| Total : | 65,232.60 | 3,393 88 | 36,323.35 | 3,768 39 | 25,345 66 |

| | | Rs in lakhs |
|---|---|---|
| 1. | Investigation of Projects . . | 10.00 |
| 2. | Central Designs Organisation .. | 2.61 |
| 3. | Schemes completed in earlier plans | 4 00 |
| 4. | Flood Control | 5 00 |
| 5. | Engineering Research . | 8 00 |
| 6 | Metric System .. | 2 00 |

6. Government have proposed to complete all the spill-over schemes during Fifth Five Year Plan. However, since there is a substantial increase in the cost of works due to escalation of the cost of labour and material etc., after the preparation of the Fifth Five Year Plan, funds to the extent of Rs. 253.45 crores are estimated to be required to complete all the works.

MAJOR IRRIGATION SCHEMES

7 The following details of progress of works on each of the Major and Medium Irrigation Projects may be noted

8 Nagarjunasagar Project :

For the first time, water was stored in 1974-75 upto full reservoir level of plus 590 i. e upto the top of the Crest Gates which enabled supply of water for a large second crop area in Krishna Delta and Nagarjunasagar Project.

9. Progress of works during 1974-75 :

Right Canal .

Works on the Nagarjunasagar Dam have almost been completed. The works on the Right main canal upto M. 66/3 have been completed to the extent necessary and additional irrigation potential created in 1974-75 for 7892 acres in Vinukonda taluk in block Nos.11 (part) and 12 Water was released to the new ayacut by Sri D. P. Dhar, Honourable Minister for Planning on 2-8-1974. In addition to the work in progress, in several reaches of main canal, 14 structures including three major aqueducts on Duvvaleru, Tungaleru and Gundlakamma aqueducts are in progress. Three structures have almost been completed.

10. Works on branches and distributaries in block 11 (part), 12, and 13 are in progress, 63% of the total quantity of earthwork excavation having been done. A cumulative irrigation potential of 7.46 lakhs acres has been created against the ayacut of 11.74 lakh acres contemplated under the canal.

11. Left Canal :

The works on main canal upto M. 85/2 have been completed to the extent necessary and additional irrigation potential of 27,000 acres was created in blocks 13 (part) 14 and 15. Water was released to the new ayacut on 31-7-1974.

12. The work in several reaches of main canal upto M. 103 is in progress. Two masonry structures including Munneru aqueduct have been completed and two structures are in progress. The lining

of Munneru and Sripuram deep cuts is also in progress Works on branches and disrtibutaries in blocks 13 (part), 14, 15, 16 and down stream of Munneru Embankment on 21st main branch canal are in progress. About 23% of the total earthwork excavation has been done there The total irrigation potential created on this side so far is 3·08 lack acres under flow irrigation and 17,000 acres under lift irrigation.

13. During the Annual plan discussions for 1975-76, the planning Commission and the Government of India were informed that the Dam having been completed some years back, the Reservoir can supply water for the full extent of 20 54 lack acres contemplated under the scheme But the difficulty is that for want of funds the canal system for the entire ayacut area has not been excavated and half the potential viz,10.7 lack acres only has been created so far. The state Government asserted that it will not be in a position to allocate more funds for the project in the coming years, within its resources stretched to the limit. At the present rate of out lay of Rs. 10 00 crores per year it would be possible to bring in additional area of only 2 5 lakh acres unde irrigation by 1979 80. On the other hand if the Government of India invest Rs 100 00 crores from 1975-76 to 1979-80 by way of additional assistance besides Rs. 10 00 crores provided in the Annual plans by the state Government an additional 10 lakhs acres can be brought under irrigation early in the VI plan.

14. The allotment for the year 1974-75 is Rs.9 5 crores. The expenditure incurred from the commencement of the project to the end of March, 1975 will work out to Rs, 200 39 crores A provision of Rs. 10.00 crores has been made in the Annual Plan Budget for 1975-76.

15. Programme for 1975-76·

Nagarjunasagar Right Canal

The works on a right canal upto M. 86/0 including blocks 13 (part) and committee works beyond M. 86/0 will be kept up It is programmed to create an additional potential of 20, 211 acres in Vinukonda Taluk.

16. Nagarjunasagar Left Canal:

The balance works on main canal upto M 85/2 and block 15 will be taken up during the canal closure period and all the works upto M.103 on main canal and blocks upto 19 are proposed to be taken up during the year 1975-76. Efforts will be made to complete the works on main canal upto M.99/2 and branches and distributaries in blocks 17 and 18 to create an additional potential of 18,000 acres including 10,000 acres under lift irrigation.

17. Pochampad Project:

Work on the Pochampad Project which is being financed by the World Bank is making a steady progress.

Progress of Works during 1974-75 :

Crest level of the Masonry Dam has been raised to EL plus 1035' for the entire length while earth dam has been raised to EL plus 1086 by June, 1974. Distributaries and field channels upto KM. 82 to cover 1.16 lakh acres have been completed.

Rehabilitation of 24 villages has been completed by 1974-75.

18. Programme for 1975 76.

It has been programmed to raise crest level of masonry dam to EL plus 1045' for the entire length by the end of June, 1976 and earth dum to EL plus 5096 by end of June, 1976 Rehabilitation work, in another 22 villages is in progress Earth work excavation including structures on main canals will be completed upto KM 116. Lining of the canal for 68 KMs, will be completed by end of June 1976 and the entire length of KM 116 of the canals is expected to be completed by June, 1978. Distributaries and Field Channels beyond KM 82 and upto KM 116 will be partially completed by June, 1976. The entire work is expected to be completed by June, 1977. The provision for 1975-76 is Rs. 14.50 crores which is at the same level as during 1974-75. The expenditure incurred on the project from its commencement upto 1974-75 works out to Rs. 74.06 crores

19 A total irrigation potential of 1 16 lakh acres has been created by June, 1974 as programmed. Irrigation potential for 1 52 lakh acres (cumulative) is programmed to be created by July, 1972 and for 2 lakh acres (cumulative) by July, 1976.

20. Work on the Lower Manair Dam on either Flanks will be taken up and keep going.

Vamsadhara Project

This is a major scheme in Srikakulam District consisting of a barrage at Gotta with the left main canal of about 67 miles long to irrigate an ayacut of 148,228 acres (49734 acres new and 98494 acres existing). The project serves the needs of the backward district. It was stated in February, 1971 and is in full swing. Work on the barrage is in progress Flood banks on either side of the river upstream are coming up The work in Miles 6, 7 and 20 of the canals is being carried out departmentally. In the head-reach work has been let out for 3 miles upto mile five on contract. Tenders for a few masonry works also have been settled and work is being done.

22. Tungabhadra Project, High Level Canal Stage II.

The work in Tungabhadra Board area was already completed. As regards the works in the Andhra area the cumulative expenditure will be about Rs. 994 00 lakhs upto and 1974-75. An irrigation potential of about 23,100 acres was created, During the year 1975-76 an amount of Rs. 240 lakhs has been provided for the project and an additional irrigation potential of about 22,00 acreas is proposed to be created. The widening and lining work of the High Level Main Canal has been completed for over 63 K. Ms. against the total length of 70 K. Ms Further work is in progress.

The work on Guntakal Branch Can l including distributaries Nos. 1 to 23 has been completed. Excavation of the Alur branch

has been completed upto 14 20 K. Ms. including distributory Nos. 1 to 6. Further works from 14.20 to 39.68 K. Ms. are in progress.

Formation of concrete diaphragm works in river bed portion of Mylavaram dam has been completed. Formation of right side earth dam from 1600 Meters to 2850 Meters is nearing completion. Work on the Cuddapah south canal has been taken up from K. M. 0.95 to 8 K. Ms.

23. Godavari Barrage :

The new barrage is proposed to replace the century-old anicuts and serve the needs of existing Godavari Delta Irrigation which would otherwise suffer in the event of a failure of the existing anicuts. It is vital for Government to complete the Project very quickly on account of the precarious condition of the anicuts. The State Government posed the project for the World Bank assistance in consultation with the Government of India. Negotiations were held in December 1974 and the world Bank agreed to give a loan assistance of 45 million U S. Dollars for completion of the project by June, 1979. Even under these arrangements with the World Bank, it will be necessary to make suitable provision in the Five Year Plan and Annual Plans of the State and also obtain additional Central assistance. These matters are receiving attention and it is hoped that they could be finalised and agreement with I. D A could be entered into very shortly

Work on the Ralli branch is being pushed through. In addition, work on Dowlaishwaram Arm has also been recently taken up departmentally upto 12 spans Pending finalisation of financial arrangements with the Government of India in respect of world Bank assistance a provision of about Rs 3 00 crores has been made during 1975-76 for completion of the balance work on Ralli Arm of the Barrage and for going ahead with the work on the Dowlaishwaram Arm.

24 Repairs to Nizamsagar Project ·

Several measures suggested by the former Union Minister for Irrigation and Power have been taken up for carrying out repairs to Nizamsagar Project, to restore partially (about 6 TMC ft.) the capacity of the reservoir lost due to silting. The repairs will ensure protection of the ayacut so far developed The work relating to raising of the spillway gates of the Nizamsagar by 4½ was taken up by M/s Thungabhadra Steel Products Ltd., at an estimated cost of Rs. 51.20 lakhs and has been completed. Improvements to canal are in progress. Excavation of foundation for regulator and excavation of tail end channel is also being taken up.

25. Drainage Schemes :

Under the "Andhra Pradesh (Krishna and Godavari Deltas Areas) Drainage Cess Act 1968", the beneficiaries are liable to pay an annual drainage cess at rates varying from Rs 10/- to Rs 20/- per acre The Krishna Godavari Deltas Drainage Board was first constituted in November, 1969 under the Act for planning, execution and review of the progress of Drainage Schemes and administration of the Drainage Cess Fund The Board is being reconstituted from time to time

26 Progress could not be fast in the drainage cess collection in the initial stages owing to floods and cyclone which hit the Coastal Districts in 1969. Many of the ryots went to court challenging the constitutional validity of the Act. It was only towards the end of 1972, when the constitutional validity of the Act was upheld by the Supreme Court the Drainage Board could launch a special drive and some headway in the matter of collections The Drainage cess collected so far is Rs 17.35 crores as against Rs. 20.00 crores to be collected

27 The expenditure incurred from 1969, when the works were started with the special assistance of Rs. 300 lakhs made available by the Government of India, is indicated below

| YEAR | | AMOUNT SPENT (Rs. in lakhs) |
|---|---|---|
| 1969-70 | ... | 300 |
| 1970-71 | . | 575 |
| 1971-72 | ... | 390 |
| 1972-73 | . | 180 |
| 1973-74 | . | 445 (including Rs. 125 lakhs made available from drought relief funds) |
| 1974-75 | .. | 448 |
| | Total : | 2338 |

The Honourable members are aware that the Andhra Pradesh (Krishna and Godavari Delta Areas) Drainage Cess Act 1968 has been extended for five more years from 10-12-1974 The works will go on.

28. Physical Achievements :

About 65% of the total ayacut of 22 0 lakhs areas has been relieved of drainage congestion. An extent of one lakh acres covering low lying areas has already benefited. The provision made for the year 1975-76 is Rs. 345 lakhs under the Drainage schemes.

## MEDIUM IRRIGATION SCHEMES

29 Out of 16 medium schemes under execution, Varaha Reservoir is completed. The following 6 schemes are completed excepting for works such as excavation of distributaries, remodelling of field channels, payment of compensation for the lands acquired, etc :—

(1) Pumpa Reservoir,
(2) Rajolibanda Diversion Scheme,
(3) Musi Project;
(4) Bahuda Reservoir,
(5) Lankasagar Project;
(6) Kotipallivagu Project.

It has been programmed to complete the balance works in respect of the schemes during 1975–76.

30 PULIVENDLA PROJECT is in the initial stages of execution. The work on Chitravati anicut has been taken up for execution It is expected that the scheme would be completed and irrigation potential of 60,000 acres will be created by the end of Fifth Five Year Plan Gandipalem Project envisages construction of a Dam across the river Pillaperu in Udayagiri Taluk of Nellore District to irrigate an ayacut of 8053 acres. The work is programmed to be taken up during 1975–76 Apart from the allocations indicated, efforts will be made to allot substantial additional amount to push through this scheme

31 The remaining seven schemes are under various stages of execution as indicated below —

(i) VOTTIGADDA RESERVOIR (SRIKAKULAM DISTRICT)

Most of the head works are completed The right and left main head sluices are completed. Excavation of left main canal from 0/0 to 3/1 is completed. Excavation of right main canal for a length of M 6/0 plus 330 is nearing completion Partial potential of about 11,856 acres has been created so far

(ii) THANDAVA RESERVOIR (VISAKHAPATNAM DISTRICT)

The work on the earth dam is almost over, the head sluices are ready and water was let out for 8000 acres for Rabi cultivation during December, 1974 Other works are in progress Rehabilitation works have been taken up on priority. It has been programmed during 1975-76 to raise the dam, to complete canals, to pay land acquisition charges and to create full potential.

(iii) KANUPUR CANAL (NELLORE DISTRICT)

The main canal was completed up to M. 11/5 in all respects and a partial potential of 1004 acres has been created. The work

between Mile 12 to 20 is in progress. It is proposed to complete the entire work during the Fifth Plan The provision made during 1975-76 is Rs 10.00 lakhs. Apart from this allocation, efforts will be made to allot substantial additional amount push through this scheme

(iv) GUNTUR CHANNEL (GUNTUR DISTRICT)

The main canal is almost completed and water let out for irrigation The distributary system is completed for an area of 20,000 acrea and the balance work on the distributary system for the remaining 7000 acres is in progress.

(v) Gazuladinne Project (Kurnool District)

The formation of earthen dam on both flanks is in progress The expenditure on the scheme upto 1974-75 is expected to be Rs. 164.70 lakhs. Provision made during 1975-76 to tackle the river bed portion and to acquire the submergible land.

(vi) Ukachettivagu Project (Mahabubnagar District)

Major part of the work is completed. Partial potential for about 2,000 acres has been created as against 6,700 acres contemplated, The provision made for 1975-76 is to complete the second stage involving raising the F.R.L. of Koilsagar Project and to complete the canals.

(vii) Swarna Project (Adilabad District)

Partial potential for 3530 acres has been created. The works are in progress. Concurence of Maharashtra Government was received for fixing the F.R.L. at plus 1183. It is proposed to complete the work during 1975-76. The provision made during 1975-76 is for acquisition of land and spillway and canals which are programmed to be completed during the same year.

A total irrigation potential of about 12,300 acres expected to be created during 1975-76 under the medium irrigation schemes.

(32) New Schemes:

In the draft Fifth Plan there is a provision of Rs. 5 crores for new Medium Irrigation Schemes in Telangana and Rayalaseema and Rs. 2.5 crores for Medium Irrigation Schemes in Backward and tribal areas of Coastal Andhra. In the annual plan for 1975-76 the Planning Commission could not provide any amount for new schemes due to limited resources. However, a number of Medium Irrigation Projects and Zurrala project are being actively investigated. The following schemes are in advance stage of investigation:—

1. Forming an anicut across Peddankulam, Srikakulam District.

2. Forming an anicut across Zanjavati, Srikakulam District.

3. Forming a Reservoir across Peddavagu, Khammam District.

4. Forming an anicut across Varadaraja swamy gudi, Kurnool District.

5. Forming a reservoir across Taliperu, Khammam District.

6. Forming a reservoir at Satnala, Adilabad District.

7. Forming an anicut across Komalanchavagu, Medak District.

8. Forming a reservoir across Papagni at Pedaballi, Anantapur District.

9. Forming a reservoir across Sarada at Raiwada, Visakhapatnam District.

10. Forming a Reservoir across Bodderu near Konam. Visakhapatnam District.

11. Forming a reservoir across Swarnamukhi near Madduvalasa Srikakulam District.

12. Forming a reservoir at Vottigedda, Warangal District,

13. Forming a reservoir across Peddvagu near Asifabad Adilabad District.

14. Forming a reservoir across Swarnamukhi near Dandigam, Srikakulam District

The intention of the Government is to start these schemes as early as possible. As many of them as possible will be started during 1975-76 and Government will make all efforts to secure funds for this purpose.

33. The ayacutdars under Yeleru Reservoir promised to pay an advance betterment levy of Rs. 300/—per acre in instalments It is proposed to take up Yeleru Reservoir Project during 1975-76 after the realisation of betterment levy funds

34 Members are aware that Somasila Project has been included in the Vth Plan However, for lack of funds provision could not be made during the first year 1974-75 of the plan and this year also But efforts will be made to provide funds later on for taking up this work and completing it during this plan or early in the sixth five year plan

## ANDHRA PRADESH STATE CONSTRUCTION CORPORATION LTD

35. The Honourable Members are aware that the Government established Andhra Pradesh State Construction Corporation Ltd. Under Indian Companies Act, 1956 and it came into existence in July, 1973. The Corporation has taken up lining contract of Pochampad Canal work for Rs 670 83 lakhs At present the Company is also having the following works on hand —

| | | | Rs in lakhs |
|---|---|---|---|
| 1. | Lining Godavari South Main Canal | .. | 670.00 |
| 2. | Precast lining for 16 miles | .. | 50.00 |
| 3. | Srisalam Blocks | .. | 100.00 |
| 4. | Nagarjunasagar Canal Works | .. | 100.00 |
| 5. | Singareni Collieries. | .. | 500.00 |

During the first financial year, ending on 30th June 1974, the Corporation did a gross work of about 40 lakhs and made a net profit of about Rs, 35 000 after meeting the full cost of establishment, depreciation for equipment interest against loan taken against the contract, Development Rebate Reserve During its current financial year ending on 30-6-1975, the Corporation proposes to undertake Rs 5 3 crores work at various places and continue to do works costing about Rs 6.7 crores work every year for the next 4 to 5 years thereafter.

## ANDHRA PRADESH STATE IRRIGATION DEVELOPMENT CORPORATION

36 The Honourable Members were informed during the last session of the Assembly that the Government had under contemplation to establish "The Andhra Pradesh State Irrigation Development Corporation (P) Limited". Accordingly it was established in September, 1974 under the Indian Companies Act with an authorised capital of Rs. 10 00 crores and paid up capital of Rs. 20.00 lakhs. The aims and objects of the Corporation are to take up survey, investigation, construction or execution of scheme and works for exploitation of irrigation potential of the State and for maximum utilisation of available water resources of the State and also to carry out integrated schemes for the development of water resources for irrigation etc. However, for the present, the Corporation is restricting its activities to lift irrigation schemes and tubewells. It has already been mentioned earlier that under the supervision of Ground Water Division the Central Ground Water Board has taken up exploratory tubewells Programme in the State. It has been decided to transfer to the irrigation Development Corporation some of the 41 tubewells which were dug by the public Works Department and considered successful. The wells would be transferred and the cost of pipes used for each tubewell (but not centage charges) will be treated as States contribution to enquiry capital and loan to the Corporation.

37. The Ground water Division with headquarters at Eluru along with its staff and machinery will be transferred shortly to the Irrigation Development Corporation. This will enable the Corporation to cotinue further programme of construction of exploratory tubewells in the districts of Srikakulam. Visakapatnam, Khammam, Karimnagar Warangal and Hyderabad.

38. Detailed survey of of 3 tubewells in Khammam District, has been completed and these works are programmed to be energised soon. Survey work for about 12 tubewells in East and West Godavari and Nellore district is in progress and it is programmed to commission six tubewells in May, 1975.

39. The Government have proposed to place a further sum of Rs. 12,00 lakhs at the disposal of Irrigation Development Corporation for Ground Water Development in Rayalaseema districts under Special Central assistance programme for development of Backward areas, The Central and State ground Water Directorates have already been requested to identify the areas with ground water potential in Rayalaseema districts to enable the Corporation to establish production tubewells.

40. The Corporation has selected 19 Lift Irrigation Schemes for execution and the following are proposed to be taken up on priority basis :

(1) Vegeswarapuram Pumping Scheme on river Godavari in Kovvur taluk;

(2) Kumaradevam Pumping Scheme on river Godavari in Kovvur taluk;

(3) Lift Irrigation Schemes on Yeleru river in Peddapuram taluk of East Godavari district;

(4) Vaikuntapuram Pumping Scheme on river Krisha in Guntur taluk and district;

(5) Mothupally Pumping Scheme in Chirala taluk of Guntur District;

(6) Lift Irrigation scheme on Nagarjunasagar left Canal at Mile 31 (R5) in Miryalaguda taluk of Nalgonda district,

(7) Lift Irrigation Scheme on Suddavagu in Narsapuram Village of Adilabad District;

(8) Lift Irrigation Scheme on Godavari river near Uppatla village, Manthani taluk of Karimnagar District;

(9) Lift Irrigation Scheme on river Bhima near Tangadi village, Makthal taluk, Mahboobnagar District;

(10) Lift Irrigation Scheme on left bank of Godavari river Pragallapalli village, Bhadrachalam taluk, Khammam District

The Corporation has requested the Government to provide to the extent of 50% of the cost of the schemes amounting to Rs. 1 68 crores and also to increase its share capital by Rs. 1.00 crore. These proposals are under examination.

41. The Tribunal on Krishna Waters gave its report in December 1973 to Government of India and to all three States concerned with the sharing of Krishna waters viz, Andhra Pradesh, Maharashtra and Karnataka The Government of Andhra Pradesh has sought clarification on some issues. Till the issues are clarified and the final report is published by the Government of India it does not become binding on the States The Government have been trying to safeguard the interests of the State in respect to the allocation of the Krishna Waters to the State. The Godavari Waters Disputes Tribunal has commenced its preliminary hearings regarding the allocation of Godavari Waters to the States in the Godavari basin.

42 Andhra Pradesh is one of the leading States in the field of irrigation and Agriculture. It is known as one of the River States of India. Although a large number of major and medium irrigation

schemes have been completed, still many more are to be taken up In view of this the Government have under contemplation the integrated development of both surface flow and ground water resources. Given the required resources, irrigation potential could be used to the maximum extent, and agricultural production increased considerably

JAI HIND

J. Vengala Rao,
Chief Minister.

## 1975-1976 బహుళ ప్రయోజక నదీ పథకాలు, నీటి పారుదల డిమాండు

## 1975-76 సంవత్సరానికి నీటిపారుదల డిమాండు

### వివరణ

సభాపతి మహాశయా,

1975-76 సంవత్సరానికి, డిమాండు నెం. XLIV బహుళ ప్రయోజక నీటిలోయ ప్రాజెక్టుల క్రింద రూ. 31,79,61,500 డిమాండు నెం. XLV నీటి పారుదల క్రింద రూ. 70,92,09,100 లకు మించని మొత్తాన్ని మంజూరు చేయవలసిందిగా సభ వారిని కోరుతున్నాను

2 పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల ప్రాజెక్టుల కోసం 1974-75 తుది వార్షిక ప్రణాళికలో రూ. 38.12 కోట్లు కేటాయించబడింది, కాగా మొదట అనుకున్న వినియోగం రూ. 32 7 కోట్లు. సుమారు రూ. 5.42 కోట్ల పెంపుదల కనుపిస్తున్నది. దీనిలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు కోసం చేసిన రూ. 4 50 కోట్లు, వంశధార ప్రాజెక్టు నిమిత్తం చేసిన రూ. 50 లక్షలు, మిగిలినది ఇతర పెద్ద తరహా మరియు మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టుల కోసం అదనపు కేటాయింపు చేరి వున్నది. పెద్ద తరహా, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల కోసం 1975-76 వార్షిక ప్రణాళికలో చేసిన కేటాయింపు కొంచెం మించు మించు 1974-75 లో మాదిరిగానే, అంటే రూ. 38 కోట్లు ఉంది. 1974-75 లో గోదావరి బ్యారేజి నిమిత్తం రూ. 200 లక్షలు కేటాయించి ఉండగా, రు. 298.90 లక్షలు హెచ్చు కేటాయింపు నాగార్జున సాగర్ కోసం 1974-75 లో రు. 9.5 కోట్లు కేటాయించి ఉండగా, రూ 10 కోట్లు కేటాయింపు 1975-76నకు చేయబడింది. వాషింగ్టన్ లోని అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ రూ. 45 మిలియను డాలర్ల ఋణ సహాయం చేయడానికి అంగీకరించింది, దీనివల్ల 1979 జూన్ నాటికి, అంటే అనుకొన్న దానికంటె చాల ముందుగానే గోదావరి బ్యారేజి పూర్తి కాగలదు. 1974-75 లో ఆరు పెద్దతరహా నీటిపారుదల పథకాలు అమలు చేయబడుతున్నాయి. అవి ఇపుడు చురుకుగా అమలు జరుగుతున్నాయి. ఈ పథకాల కోసం కేటాయించబడిన మొత్తాలు 1975 మార్చి అంతానికి పూర్తిగా వినియోగించబడతాయని ఆశించడం జరిగింది. ప్రణాళికేతర పథకాల క్రింద లోగడ అమలు చేయబడుతున్న గోదావరి, కృష్ణా డెల్టాలలోని మురుగు పారుదల పనులు 1974-75 సంవత్సరంలో ప్రణాళిక పథకాల క్రిందకు తేబడ్డాయనే విషయం గౌరవనీయ సభ్యులకు విదితమే. ఈ పథకం 1975-76 లో ప్రణాళిక క్రింద

అమలు చేయబడుతున్నది ప్రణాళిక సంఘం సలహా ఇచ్చినట్లుగా అయిదవ పంచవర్ష ప్రణాళికలో ఇది ప్రణాళిక పథకంగా అమలు చేయబడుతుంది. ఈ పనులకు 1974-75 లో కేటాయించబడిన మొత్తం దాదాపు వినియోగించ బడింది.

4. ఆరు సూత్రాల పథకం క్రింద, రాష్ట్రంలోని వెనకబడిన ప్రాంతాల సత్వరాభివృద్ధి నిమిత్తం భారత ప్రభుత్వం 1974-75 లో రూ. 19 కోట్ల మొత్తం కేటాయించిన సంగతి గౌరవనీయ సభ్యులకు తెలిసినదే. ఈ కార్యక్రమం క్రింద, ప్రభుత్వం మధ్యతరహా నీటిపారుదల పథకాల కోసం ఈ దిగువ తెలియజేసిన విధంగా రూ. 23 లక్షలు కేటాయించింది

| | |
|---|---|
| వరహా రిజర్వాయరు | రూ. 6 లక్షలు |
| లంకసాగర్ ప్రాజెక్టు | రూ. 4 లక్షలు |
| కె.సి. కాల్వ, ఎగువకాల్వ బ్యాలన్సింగ్ రిజర్వాయర్లు | రూ. 9 లక్షలు |
| అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలు ఒక్కొక్కదానిలో చెక్-డాముల నిర్మాణం | రూ. 4 లక్షలు |
| మొత్తం | రూ 23 లక్షలు |

1975-76 లో ఈ పథకానికి ఏదేవిధమైన కేటాయింపు చేయబడింది.

5. పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం, నీటిపారుదల సదుపాయం కల్పించవలసిన ప్రాంతం 1974-75 వరకు ఖర్చుచేసిన మొత్తం, 1975-76 సంవత్సరానికి చేసిన కేటాయింపు, వాటిని పూర్తి చేయడానికి అవసరమైన మిగతా మొత్తం—వీటికి సంబంధించిన సమాచారాన్ని ఈ క్రింది వివరణ తెలియజేస్తుంది

| వరుస సంఖ్య | పథకం పేరు | అంచనా వ్యయం | తుది ఆయకట్టు (వేల ఎకరాలలో) | 1974-75 వరకు ఖర్చుపెట్టిన లేదా ఖర్చుచేసే రమారమి మొత్తం | 1975—76 కు చేసిన కేటాయింపు | పథకం పూర్తి చేయడంకోసం కావలసిన మిగతా మొత్తం |
|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| 1. | నాగార్జునసాగర్ ప్రాజెక్టు | 31,247.00 | 2,054.00 | 20,039.00 | 1,000.00 | 10,208 00 |
| 2. | వంశధార ప్రాజెక్టు | 1,829.19 | 148.28 | 390.86 | 99.40 | 1,338 93 |
| 3. | గోదావరి బ్యారేజి | 3,782.00 | ... | 580.54 | 288 90 | 2,902 56 |
| 4. | కృష్ణా, గోదావరి డెల్టా మురుగు పారుదల పథకాలు | 4,630.00* | ... | 2,388 00 | 845.00 | 1,947 00 |
| 5. | వొట్టిగడ్డ రిజర్వాయరు | 237.55 | 16.67 | 186.24 | 15 00 | 36.31 |
| 6. | తాండవ రిజర్వాయరు | 515 00 | 45.90 | 370.17 | 49.60 | 115 23 |
| 7. | గుంటూరు కాల్వ | 217.70 | 27.00 | 198.31 | 15.00 | 4.39 |
| 8. | కనుపూర్ కాల్వ | 420.00 | 17.56 | 175.18 | 10.00 | 234.87 |
| 9. | గండిపాలెం ప్రాజెక్టు | 228.00 | 8.05 | ... | 5.00 | 218.00 |
| 10. | పంపా రిజర్వాయరు | 100 58 | 12.00 | 94.68 | 2.00 | 3.90 |
| 11. | తుంగభద్ర ఎగువకాలువ I దశ | 1,174.41 | 172.55 | 1,857.71 | 2 00 | ... |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | 641.69 | ... | 649.11 | ... | ... |
| | (ఆంధ్ర) (బోర్డు) | | | | | |
| 12. | తుంగభద్ర ఎగువకాల్వ III దశ (ఆంధ్ర) (బోర్డు) | 2,469.61 | 122.96 | 993.82 | 240.00 | 1,285.79 |
| 13. | బహుదా రిజర్వాయరు | 57.00 | 2.88 | 575.48 | 572.00 | ... |
| 14. | గాజుల దిన్నె ప్రాజెక్టు | 554.70 | 85 00 | 164.70 | 74 60 | 315.40 |
| 15. | పులివెండ్ల కాల్వ పథకం | 420.13 | 60.00 | 60.04 | 15.00 | 345.09 |
| 16. | లంక సాగర్ ప్రాజెక్టు | 80.15 | 5.10 | 77 54 | 1.00 | 1.61 |
| 17. | స్వర్ణ ప్రాజెక్టు | 182.94 | 9.00 | 137 95 | 20 00 | 24 99 |
| 18. | మూసి ప్రాజెక్టు | 380.00 | 41 80 | 848.49 | 1 00 | 32 51 |
| 19. | రాజోలిబండ మళ్ళింపు పథకం | 383.00 | 87.50 | 391 54 | 1 00 | ... |
| 20. | కోటిపల్లి వాగు ప్రాజెక్టు | 107.26 | 9 98 | 97 19 | 2.00 | 8 71 |
| 21. | ఊకచెట్టివాగు ప్రాజెక్టు | 130 00 | 6.70 | 79 35 | 20.00 | 30 64 |
| 22. | నిజాంసాగరు ప్రాజెక్టు (మరమ్మత్తు, 8 మోడరింగు) | 900.00 | ... | 201.48 | 99 89 | 598.63 |
| 23. | పోచంపాడు ప్రాజెక్టు | 14,600.00 | 570.00 | 7,406.00 | 1,450.00 | 5,744.00 |
| | మొత్తం... | 65,232.60 | 3,393.83 | 36,323.35 | 3,768.39 | 25,345.66 |

*చేర్చబడిన మొత్తం 1 వ దశకు ఉద్దేశించబడింది. 2 వ దశను చేర్చినట్లయితే, ప్రస్తుత అంచనా ప్రకారం, వ్యయం రూ. 69.00 కోట్ల వరకు పెరుగుతుంది.

| | | | |
|---|---|---|---|
| 1 | ప్రాజెక్టుల దర్యాప్తు | ... | 10.00 |
| 2. | కేంద్ర డిజైన్ల సంస్థ | ... | 2.61 |
| 3. | లోగడ ప్రణాళికలో పూర్తిచేసిన పథకాలు | ... | 4.00 |
| 4. | వరద నియంత్రణ | ... | 5.00 |
| 5. | ఇంజనీరింగు పరిశోధన | ... | 8.00 |
| 6. | మెట్రిక్ పద్ధతి | ... | 2.00 |

6. బకాయి పథకాలన్నింటిని ఐదవ పంచవర్ష ప్రణాళికలో పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అయితే ఐదవ పంచవర్ష ప్రణాళిక తయారైన దరిమిలా శ్రామికులకు సామగ్రి మున్నగువాటికి అయ్యే ఖర్చు పెరగటం మూలంగా ఈ పనులన్నిటిని పూర్తిచేయుటాని, రూ. 253.45 కోట్ల మేరకు నిధులు కావలసి ఉన్నాయి.

7. పెద్దతరహా నీటిపారుదల పథకాలు :—ఒక్కొక్క ప్రాజెక్టు వివరాలు, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల ప్రగతి వివరాలు ఈ క్రింద పొందుపరచబడినాయి.

8. నాగార్జునసాగర్ ప్రాజెక్టు :—మొదటిసారిగా, 1974-75 లో పూర్తి రిజర్వాయరు మట్టం 590 అ., అంటే క్రెస్టు గేట్ల పై భాగం వరకు నీరు నిల్వ చేయబడింది. ఇందుమూలంగా కృష్ణా డెల్టా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద రెండవ పంటకు నీరు లభించింది.

9. 1974-75 లో కుడికాలువ పని :—నాగార్జునసాగర్ డాముకు సంబంధించి నిర్మాణం పని దాదాపు పూర్తి అయింది. కుడివైపు పెద్దకాల్వపని 66/3 మైలు వరకు అవసరమైన మేరకు పూర్తి అయింది. 1974-75 లో వినుకొండ తాలూకాలో 11 వ బ్లాకు (కొంతవరకు) క్రింద, 12వ బ్లాకు క్రింద క్రొత్తగా 7,892 ఎకరాలకు సాగు సౌకర్యం కలిగింది. 2-8-1974 తేదీన కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ డి. పి. ధార్ ఈ క్రొత్త ఆయకట్టుకు నీరు వదిలారు. పెద్ద కాల్వమీద పెక్కు పనులకు తోడుగా, 14 నిర్మాణాల పనికూడా కొనసాగుతున్నది. వీటిలో దువ్వలేరు, తీగలేరు, గుండ్లకమ్మలపై నిర్మాణమయ్యే పెద్ద అక్విడెక్టుల పని కూడా చేరి వున్నది. ఈ నిర్మాణాల పని దాదాపు పూర్తి కావస్తున్నది.

10. (కొంతవరకు), 12, 13 బ్లాకులలోని బ్రాంచి కాల్వల, పంపిణీ కాల్వల పని సాగుతూ వున్నది. వాటికి సంబంధించి 681 మట్టి త్రవ్వకం పూర్తి అయింది. ఈ కాల్వల క్రింద మొత్తం 11.74 లక్షల ఎకరాలు సాగు కావలసి వుండగా ఇంతవరకు 7.46 లక్షల ఎకరాలకు నీరు అందింది.

11. ఎడమ కాల్వ పని :—పెద్ద కాల్వ పని 85/2 మైలు వరకు అవసరమైన మేరకు పూర్తి అయింది. 13 (కొంతవరకు), 14, 15 బ్లాకులతో అదనంగా 27,000 ఎకరాలకు సాగు సౌకర్యం ఏర్పడింది. క్రొత్త ఆయకట్టుకు 1-7-74 తేదీన నీరు వదిలారు.

12. పెద్ద కాల్వపై పని 108 మైలు వరకు సాగుతున్నది. మున్నేరు అక్విడెక్టుతో సహా రెండు రాతి నిర్మాణాల పని పూర్తి అయింది మరి రెండు నిర్మాణాల పని సాగుతున్నది. మున్నేరు, శ్రీపురం. డీప్‌కట్ల లైనింగు పని కొనసాగుతున్నది. 13 (కొంతవరకు) 14, 15, 16 బ్లాకులలో బ్రాంచీల, పంపిణీ కాల్వ పని మున్నేరు కట్టకు దిగువ 21 వ నెంబరు ప్రధాన బ్రాంచి కాల్వ పని కొనసాగుతున్నది. అక్కడ మొత్తం మట్టి త్రవ్వకం పనిలో దాదాపు 23 పూర్తి అయింది. ఎడమ కాల్వ క్రింద ఇంతవరకు 3.08 లక్షల ఎకరాలకు పారుదల సౌకర్యం ఏర్పడింది. 17,000 ఎకరాలకు తోడిపోత సాగు సౌకర్యం కూడా చేకూరింది.

13. డాము పని కొన్నేండ్ల క్రితమే పూర్తి అయిందనీ, రిజర్వాయరు పథకం క్రింద వుద్దేశించిన 20.54 లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయగలదని 1975-76 వార్షిక ప్రణాళికకు సంబంధించి చర్చలు జరిగినపుడు, ప్రణాళికా సంఘానికి, కేంద్ర ప్రభుత్వానికి విశదపరచడం జరిగింది. నిధుల కొరత మూలంగా మొత్తం ఆయకట్టులో కాల్వలు తవ్వడం వీలుకాలేదు ఇంతవరకు సగం ఆయకట్టుకు మాత్రమే అంటే 10.7 లక్షల ఎకరాలకు మాత్రమే పారుదల సౌకర్యం చేకూరింది. రానున్న సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం తనకున్న పరిధిలో ప్రాజెక్టు కోసం ఎక్కువ నిధులు కేటాయించే స్థితిలో లేదని తెలియజేసింది. ఇప్పుడు చేస్తున్నట్లుగా ఏటా రూ 10 కోట్లు కేటాయించినట్లయితే, 1979-80 నాటికి 2.5 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందటానికి వీలున్నది. కాని రాష్ట్ర ప్రభుత్వం వార్షిక ప్రణాళికలో కేటాయిస్తున్న రూ. 10 కోట్లుకు తోడుగా కేంద్ర ప్రభుత్వం 1975-76 నుంచి 1979-80 వరకు రూ. 100 కోట్లు పెట్టుబడి పెట్టిన పక్షంలో ఆరవ ప్రణాళిక మొదటలోనే అదనంగా 10 లక్షల ఎకరాకుల నీరు అందించే అవకాశం వున్నది

14. 1974-75 లో రూ 9.5 కోట్లు కేటాయించబడింది. ప్రాజెక్టు పని మొదలైనప్పటినుంచి 1975 మార్చి చివరి వరకు రూ. 200.39 కోట్లు ఖర్చు అయింది. 1975-76 వార్షిక ప్రణాళిక బడ్జెటులో దీనికోసం రూ. 10 కోట్లు కేటాయింపు అయింది.

15. **1975-76** కార్యక్రమం :

నాగార్జున సాగర్ కుడి కాలవలు

కుడికాల్వమీద 13 (కొంతవరకు) బ్లాకుతో సహా 86 మైలు వరకు పని జరుగుతుంది. 86 తర్వాత చేయాలని నిర్ణయించిన పని కూడా జరుగుతుంది. వినుకొండ తాలూకా కొత్తగా 20,211 ఎకరాలకు సాగు కల్పించడానికి వుద్దేశించబడింది.

**16.** నాగార్జునసాగర్ ఎడమకాల్వలు:—1975-76లో పెద్దకాల్వమీద 85/2 మైలువరకు మిగిలివున్న పని, 15వ బ్లాకులోని పని కాల్వలు మూసిన కాలంలో జరుగుతుంది. అంతేకాకుండా పెద్ద కాల్వమీద 108 మైలువరకు [illegible]

నెంబరు వరకుగల బ్లాకుల పనిని చేపట్టటానికి వుద్దేశించబడింది. పెద్ద కాల్వమీద 99/2 మైలువరకు, 17, 18 బ్లాకులలోని బ్రాంచీలు, పంపిణీ కాల్వ పని పూర్తి చేయడానికి కృషి జరుగుతుంది. ఈ కృషి మూలంగా 10,000 ఎకరాలకు కొత్త పాత సాగుతోసహా 18,000 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం లభిస్తుంది.

17. పోచంపాడు ప్రాజక్టు:—ప్రపంచ బ్యాంకు అందచేస్తున్న సహాయంతో పోచంపాడు ప్రాజెక్టు పని సాగుతున్నది.

1974-75లో జరిగిన పని :— 1974-75 జూన్ నాటికి రాతి డాము శిఖరమట్టం ఇ. ఎల్ (+) 1035 వరకు పెంచబడింది. మట్టి డాము (+) 1086 వరకు పెంచబడింది. 82వ కి. మీ. వరకు పంపిణీ కాల్వల, పంటకాల్వల పని పూర్తి అయింది వీటి మూలంగా 1.16 లక్షల ఎకరాలకు నీరు లభిస్తుంది.

1974-75 నాటికి 24 గ్రామాలకు పునరావాసం కల్గించడం పూర్తయింది.

18. 1975-76 కార్యక్రమం :-1976 జూన్ చివరినాటికి రాతిడాము శిఖర మట్టం ఇ ఎల్ (+) 1045కు, ఇ ఎల్ (+) 1096కు పెంచేందుకు నిర్ణయించబడింది. ఇంకా 22 గ్రామాలకు పునరావాసం కలిగించే పని సాగుతున్నది, 116 కి. మీ. వరకు పెద్ద కాల్వలమీద నిర్మాణాలతో సహా మట్టి త్రవ్వకం పూర్తి చేయబడుతుంది. కాల్వ లైనింగు పని 1976 జూన్ ఆఖరుకు 88వ కి.మీ.వరకు 1978 జూన్ ఆఖరుకు 116వ కి. మీ. వరకు పూర్తి అవుతుందని ఆశించబడుచున్నది. 82వ కి. మీ. నుంచి 116వ కి మీ. వరకుగల పంపిణీ, పంటకాల్వ పనిలో కొంతభాగం 1977 జూను నాటికి పూర్తి అవుతుందని భావించబడుతున్నది. 1974-75లో కేటాయించిన మొత్తరుగానే 1975-76లో కూడా రూ. 14.50 కోట్లు కేటాయించబడింది. ప్రాజెక్టు మొదలుపెట్టినప్పటినుంచి 1974-75 వరకు రూ. 74.06 కోట్లు ఖర్చు అయింది.

19. నిర్ణయించినవిధంగా 1964 జూను నాటికి 1.16 లక్షల ఎకరాలకు నీటి సౌకర్యం కలిగింది. 1975 జూలై నాటికి 1.52 లక్షల ఎకరాలకు 1976 జూలై నాటికి (మొత్తం) 2.00 లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.

20. దిగువ మానేరుడాము ఇరువైపుల కట్టలపని చేపట్టబడి కొనసాగుతుంది.

21. వంశధార ప్రాజెక్టు :-శ్రీకాకుళంజిల్లా గొట్టవద్ద బ్యారేజి, దాని ఎడమ వైపు 67 మైళ్ళ కాల్వ నిర్మాణంతో క్రొత్త 49,784 ఎకరాలకు, ఇదివరకున్న 98,494 ఎకరాలకు మొత్తంమీద 148,228 ఎకరాలకు ఆయకట్టు నీరు అందుతుంది. వెనుకబడ్డ జిల్లా అవసరాలు తీర్చనున్న ఈ ప్రాజెక్టు పని 1971 ఫిబ్రవరిలో ప్రారంభమై చురుకుగా సాగుతున్నది. బ్యారేజిపని జరుగుతున్నది. నదికి ఎగువన ఇరువైపులా వరద కట్టలు నిర్మిస్తున్నారు. 6,7,20వ మైలువద్ద కాల్వల పనిని శాఖ చేయిస్తున్నది. ఐదవ మైలువరకు మూడు మైళ్ళ మేర హెడ్ రీచ్ పని కంట్రాక్టుకు ఇవ్వబడింది. కొన్ని రాతికట్టుడు పనులకు సంబంధించి పిలిచిన టెండర్లను ఆమోదించి [illegible] మొదలు పెట్టబడుతున్నది.

తుంగభద్ర ఎగువ కాల్వ-రెండవ దశ :

తుంగభద్ర బోర్డు ప్రాంతంలోని పని ఇదివరకే పూర్తి అయింది. ఆంధ్ర ప్రాంతములో పని మొదలు అయినప్పటి నుంచి 1974-75 చివర వరకు రు. 994 లక్షలు ఖర్చు అయింది. దాని మూలంగా 23,500 ఎకరాలకు నీరు లభిస్తుంది. 75-76లో కేటాయింపు చేయబడిన రు. 240 లక్షలతో, అదనంగా 22,000 ఎకరాలకు నీరు అందించటానికి సంకల్పించబడింది ప్రధాన ఎగువ కాల్వ మొత్తం నిడివి 70 కి మీ.లోను, 63 కి మీ వరకు వెడల్పు చేయటం, లైనింగు చేయటం పూర్తి అయింది. మిగతా పని కొనసాగుతూ వున్నది

1వ నెంబరు నుండి 23 వ నెంబరు వరకు గల పంపిణీ కాల్వలతోసహా గుంతకల్లు బ్రాంచి కాల్వ పని పూర్తి అయింది. 1వ నెంబరు నుండి 6 వ నెంబరు వరకు గల పంపిణీ కాల్వలతో సహా ఆలూరు బ్రాంచి కాల్వ పని 14 20 కి.మీ. వరకు పూర్తి అయింది. 14.20 నుండి 35.63 కి. మీ. వరకు పని సాగుతూ వున్నది

మైలవరం డాముకు సంబంధించి నదీగర్భంలో కాంక్రీటు డయాఫ్రం పనులు పూర్తి అయ్యాయి.

1600 మీటర్ల నుండి 2850 మీటర్ల వరకు కుడి ప్రక్క మట్టి డాము నిర్మాణం పూర్తి కావస్తున్నది. 0.95 కిలో మీటర్ల నుండి 8 కి మీ. వరకు కడప దక్షిణ కాల్వ పని చేపట్టడం జరిగింది.

23. గోదావరి బ్యారేజి :

క్రొత్త బ్యారేజిని నూరేళ్ళ నాటి ఆనకట్టల స్థానంలో నిర్మించాలని, ఇప్పుడున్న ఆనకట్టలకు ప్రమాదం వాటిల్లినట్లయితే నష్టపడే, ప్రస్తుతమున్న గోదావరి డెల్టా నీటి పారుదల అవసరాలు తీర్చాలని సంకల్పించడం జరిగింది. ఆనకట్టలు ప్రమాద భూయిష్టమైన పరిస్థితిలో ఉన్నందువల్ల, ప్రాజెక్టును ప్రభుత్వం అతిత్వరలో పూర్తి చేయవలసి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి, ఈ ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు సహాయం కోరింది 1974 డిసెంబరులో సంప్రదింపులు జరిగాయి. ఈ ప్రాజెక్టు 1979 జూన్ నాటికి పూర్తి కాగలందులకై 45 మిలియను అమెరికన్ డాలర్ల రుణ సహాయం చేయడానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించింది. ప్రపంచ బ్యాంకుతో ఈ ఏర్పాట్లు జరిగినప్పటికీ, పంచవర్ష ప్రణాళికలోను రాష్ట్ర వార్షిక ప్రణాళికలలోను తగిన కేటాయింపులు చేయడం, అదనపు కేంద్ర సహాయం పొందడం కూడ అవసరమవుతుంది. ఈ విషయాల పట్ల శ్రద్ధ తీసుకోవడం జరుగుతున్నది. వాటికి తుది రూపమిచ్చి, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థతో అతి త్వరలో ఒప్పందం కుదుర వచ్చునని ఆశించడం జరిగింది

ర్యాలి బ్రాంచి పై పని జరుగుతున్నది. దీనికి తోడు, ధవళేశ్వరం, పై పాయ పనిని కూడ శాఖీవరంగా 12 స్పానుల వరకు చేపట్టడం జరిగింది. ప్రపంచ బ్యాంకు సహాయానికి సంబంధించి భారత ప్రభుత్వంలో ఆర్థిక ఏర్పాట్లకు తుది రూపమీయడానికి ముందు బ్యారేజిలోని ర్యాలి పాయపై మిగిలిన పని పూర్తిచేయుడానికి, ధవళేశ్వరం పాయపై పనిని చేయడానికి 1975-76లో సుమారు రు. 3.00 కోట్లు కేటాయించబడ్డాయి.

**24. నిజాంసాగర్ ప్రాజెక్టుకు మరమ్మతులు .**

నిజాంసాగర్ ప్రాజెక్టుకు మరమ్మతులు చేయడానికి, పూడిక వల్ల తగ్గిపోయిన రిజర్వాయరు నిల్వ శక్తిని (సుమారు 6 శతకోటి ఘనపుటడుగులు) కొంత వరకు పునరుద్ధరించడానికి గాను మాజీ కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి గారు సూచించిన రీతిగా పెక్కు చర్యలను చేపట్టడం జరిగింది. మరమ్మతులు ఇంతవరకు అభివృద్ధి చేసిన ఆయకట్టుకు రక్షణ కల్పిస్తాయి. నిజామ్ సాగర్ జలదారి గేట్లను 4 1/2 అ. పెంచడానికి సంబంధించిన పనిని మెస్సర్స్ తుంగభద్ర స్టీల్ ప్రొడక్ట్సు లిమిటెడ్ రు. 51.20 లక్షల అంచనా ఖర్చుతో చేపట్టింది. ఆ పని పూర్తయింది. కాల్వకు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రెగ్యులేటరు నిమిత్తం పునాది త్రవ్వకం, చివర కాల్వల త్రవ్వకం కూడ చేపట్టబడుతున్నది.

**25. మురుగు పారుదల పథకాలు :**

"1968, ఆంధ్రప్రదేశ్ (కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలు) డ్రైనేజి సెస్సు చట్టం" క్రింద, ప్రయోజనం పొందేవారు ఎకరం ఒక్కింటికి రు. 10/- నుండి 20/- వరకు ఉండే రేట్ల ప్రకారం సాలీనా మురుగు పారుదల సెస్సు చెల్లించవలసి ఉంటుంది కృష్ణ, గోదావరి డెల్టాల మురుగు పారుదల పథకాల రచన, అమలు ప్రగతి సమీక్ష, డ్రైనేజి సెస్సు నిధి నిర్వహణ నిమిత్తం చట్టం క్రింద మొదట్లో 1969 నవంబరులో ఏర్పాటయింది. బోర్డును అప్పుడప్పుడు ఏర్పాటు చేయడం జరుగుతుంది.

26. 1969 లో కోస్తా జిల్లాలకు నష్టపరచిన వరదలు, తుఫాను మూలంగా ప్రారంభ దశలలో డ్రైనేజి సెస్సు వసూళ్ళలో ఎక్కువ ప్రగతి సాధించడం జరగలేదు. చాలామంది రైతులు చట్టం రాజ్యాంగపరమైన చెల్లుబడిని సవాలు చేస్తూ కోర్టుకు వెళ్ళారు. చట్టం రాజ్యాంగపరంగా చెల్లుతుందని సుప్రీంకోర్టు 1972 చివరలో తీర్పు చెప్పిన మీదట, డ్రైనేజి బోర్డు వసూళ్ళ విషయంలో ప్రత్యేక కృషి జరిపి, కొంత ప్రగతి సాధించగలిగింది ఇంతవరకు రు. 17.85 కోట్ల డ్రైనేజి సెస్సు వసూలు అయింది. కాగా రు. 20.00 కోట్లు వసూలు చేయవలసి ఉన్నది.

27. పనులను ప్రారంభించిన 1969 సంవత్సరం నుండి భారత ప్రభుత్వం లభ్యం చేసిన రు. 300 లక్షల ప్రత్యేక సహాయంతో జరిపిన వ్యయం దిగువ సూచించబడింది.

| సంవత్సరం | ఖర్చు చేసిన మొత్తం |
|---|---|
| | రూ.లక్షలలో |
| 1969-70 | 300 |
| 1970-71 | 575 |
| 1971-72 | 390 |
| 1972-73 | 180 |

| (1) | (2) |
|---|---|
| 1973-74 | 445 |
| (అనావృష్టి సహాయ నిధుల నుండి లభ్యం చేసిన రూ. 125 లక్షలతోసహా) | |
| 1974-75 | 448 |
| మొత్తం | 2 533 |

1968, ఆంధ్రప్రదేశ (కృష్ణా, గోదావరి డెల్టా ప్రాంతాలు) డ్రైనేజీ సెస్సు చట్టం 10-12-74 నుండి 5 సంవత్సరాలపాటు పొడిగించబడిందని గౌరవ నీయ సభ్యులకు తెలుసును పనులు కొనసాగుతాయి.

**28. సాధించిన ఫలితాలు ·**

మొత్తం 22.0 లక్షల ఎకరాల ఆయకట్టులో సుమారు 65 శాతానికి మురుగు పారుదల రద్దీ తగ్గి వుంది. పల్లపు ప్రాంతాలకు చెందిన లక్షల ఎకరాల విస్తీర్ణానికి ఇదివరకే ప్రయోజనం చేకూరింది మురుగు పారుదల పథకాల క్రింద 1975-76 సంవత్సరంలో రూ. 345 లక్షల కేటాయింపు చేయబడింది

**29. మధ్యతరహా నీటి పారుదల పథకాలు :**

అమలుచేయబడుతున్న 16 మధ్యతరహా పథకాలలో, వరహా రిజర్వాయరు పూర్తయింది. పంపిణీ కాల్వల త్రవ్వకం, పంట కాల్వలను తిరిగి రూపొందించ డము, సేకరించిన భూములకు నష్టపరిహారం చెల్లింపు మున్నగువంటివి తప్ప ఈ క్రింది 6 పథకాలు పూర్తయ్యాయి.

1. పంపా రిజర్వాయరు, 2. రాజోలిబండ మళ్ళింపు పథకం, 3. మూసి ప్రాజెక్టు, 4. బహుదా రిజర్వాయరు, 5 లంకసాగర్ ప్రాజెక్టు, 6. కోటిపల్లివాగు ప్రాజెక్టు.

ఈ పథకాలకు సంబంధించి ఇంకా జరగవలసిన పని 1975-76 లో పూర్తి చేయాలని సంకల్పించబడింది.

30. పులివెందల ప్రాజెక్టు అమలు ప్రారంభదశలలో ఉన్నది. చిత్రావతి ఆనకట్టపై పనిని అమలు నిమిత్తం చేపట్టడం జరిగింది. ఈ పథకాన్ని పూర్తిచేసి అయిదవ ప్రణాళిక అంతానికి 60,000 ఎకరాలకు నీటిపారుదల సౌకర్యం చేకూర గలదని ఆశించబడుతున్నది.

గండిపాలెం ప్రాజెక్టు:—ఈ ప్రాజెక్టు నెల్లూరుజిల్లా, ఉదయగిరి తాలూకా లోని పిల్లవేరు నదిపై డాము నిర్మాణానికి సంకల్పిస్తున్నది. దీనిద్వారా 8053 ఎకరాలకు ఆయకట్టకు నీటిపారుదల లభిస్తుంది. ఈపనిని 1975-76 లో చేపట్టాలని సంకల్పించబడింది. ఇదివరకటి కేటాయింపులే కాకుండా ఈ పథకం పూర్తిచేయ డానికి ఇతోధికమైన అదనపు మొత్తాన్ని కేటాయించడానికి కృషి చేయడం జరుగుతుంది.

31. మిగిలిన ఏడు పథకాల అమలు ఈక్రింది విధంగా ఉన్నాయి:—

(i) వొట్టిగడ్డ రిజర్వాయరు (శ్రీకాకుళంజిల్లా) :

పెక్కు ప్రధాన పనులు పూర్తయాయి. కుడి, ఎడమ ప్రధాన హెడ్ స్లూయిసులు పూర్తయాయి. 0/0 నుండి 8/1 వరకు ఎడమ పెద్ద కాల్వ త్రవ్వకం పూర్తయింది 8/0 3&0 మైళ్ళ పొడవుకు కుడి పెద్ద కాల్వ త్రవ్వకం పూర్తి కావస్తున్నది. సుమారు 11,856 ఎకరాలకు ఇంతవరకు పాక్షిక నీటిపారుదల వసతి కల్పించబడింది.

(ii) తాండవ రిజర్వాయరు (విశాఖపట్నం జిల్లా) :

మట్టి డాము పని దాదాపు పూర్తయింది హెడ్ స్లూయిసులు తయారయాయి. 1974 డిసెంబరులో 8,000 ఎకరాలలోని రాబిసాగుకు నీరు కదలడం జరిగింది. ఇతర పనులు జరుగుతున్నాయి పునరావాసం పనులకు ప్రాధాన్యం ఇచ్చి, వాటిని చేపట్టడం జరిగింది డాము ఎత్తు పెంచాలని, కాల్వలను పూర్తి చేయాలని, భూమిసేకరణ ఛార్జీలు చెల్లించాలని, పూర్తి పారుదల సదుపాయాలు కల్పించాలని 1975-76 లో కార్యక్రమం రూపొందించబడింది.

(iii) కనుపూరు కాల్వ (నెల్లూరు జిల్లా).

అన్ని విషయాలలోను పెద్ద కాల్వ 11/6 మైలు వరకు పూర్తయింది. 1004 ఎకరాలకు పాక్షిక నీటి పారుదల సౌకర్యం కల్పించబడింది. 12 మైలు నుండి 20 మైలు వరకు పని చురుకుగా సాగుతున్నది. పని అంతటినీ అయిదవ ప్రణాళికలో పూర్తిచేయాలని సంకల్పించడం జరిగింది.

1975-76 లో రూ. 10.00 లక్షలు కేటాయింపు చేయబడింది. ఈ కేటాయింపు తోడు, ఈ పథకం పూర్తి చేయడానికి ఇతోధికమైన అదనపు నిధులు కేటాయించడానికి కృషి చేయడం జరుగుతుంది.

(iv) గుంటూరు కాల్వ (గుంటూరు జిల్లా).

పెద్దకాల్వ దాదాపు పూర్తయి, నీరు వదలడం జరిగింది 20 000 ఎకరాలమేరకు వర్తించేటట్లు పంపిణీ కాల్వల పని పూర్తయింది. మిగిలిన 7,000 ఎకరాలకు వర్తించే పంపిణీకాల్వల పని కొనసాగుతున్నది.

(v) గాజులదిన్నె ప్రాజెక్టు (కర్నూలు జిల్లా) :

రెండు వేపుల మట్టిడాము నిర్మాణం కొనసాగుతున్నది. 1974-75 వరకు ఈ పథకాని కయ్యే ఖర్చు రూ. 164 70 లక్షలు ఉండగలదని ఆశించబడుతుంది. నదిగర్భభాగం పనికి ముంపుకు గురిఅయ్యే భూమిని సేకరించటానికి 1975-76 లో కేటాయింపు చేయబడింది.

(Vi) కోక చెట్టి వాగు ప్రాజెక్టు (మహబూబ్‌నగర్ జిల్లా) :

పనిలో చాలా భాగం పూర్తయింది అనుకున్నది. 6,700 ఎకరాలు కాగా 2,000 ఎకరాలకు మించి పాక్షిక పారుదల సౌకర్యం కల్పించబడింది. 1975-76 కు చేసిన కేటాయింపు 2 వ దశ పనిని, కాలువలను పూర్తిచేయటానికి ఉద్దేశించబడింది. 2 వ దశలో కోయిల సాగరు ప్రాజెక్టు పూర్తి రిజర్వాయరు మట్టం పెంచబడుతుంది.

(VII) స్వర్ణ ప్రాజెక్టు (అదిలాబాదు జిల్లా)

పాక్షిక నీటిపారుదల సౌకర్యం 3530 ఎకరాలకు కల్పించబడింది. పనులు కొనసాగుతున్నాయి. పూర్తి రిజర్వాయరు మట్టం 1183 గా నిర్ణయించటం కోసం మహారాష్ట్ర ప్రభుత్వం నుండి అంగీకారం అందింది. 1975-76 లో పని పూర్తిచేయడానికి ఉద్దేశించబడింది 1975-76 లో భూమి సేకరించేందుకు ఇదే సంవత్సరంలో జలధారి కాలువల పనులు పూర్తి చేసేందుకు కేటాయింపు జరిగింది.

మధ్యతరహా నీటిపారుదల పథకాల క్రింద 1975-76 లో మొత్తం 12,300 ఎకరాలు మించి నీటిపారుదల సౌకర్యం కల్పించాలని భావించబడింది.

**32. కొత్త పథకాలు :**

అయిదవ ప్రణాళిక ముసాయిదాలో తెలంగాణా, రాయలసీమలలో కొత్త మధ్యతరహా నీటిపారుదల పథకాల కొరకు రూ. 5 కోట్లు, కోస్తా ఆంధ్ర ప్రాంతంలో వెనుకబడిన, ఆదివాసీ ప్రాంతాలలో మధ్యతరహా నీటిపారుదల పథకాలకు రూ. 2.5 కోట్లు కేటాయింపు చేయబడింది. 1975-76 వార్షిక ప్రణాళికలో పరిమిత వనరుల మూలంగా ప్రణాళికా సంఘం కొత్త పథకాలకు ఎట్టి మొత్తాన్ని కేటాయింపు చేయలేదు. అయినప్పటికీ చాలా మధ్యతరహా ప్రాజెక్టులు జిల్లాల ప్రాజెక్టు త్వరితగతిని దర్యాప్తు చేయబడుతున్నాయి ఈ క్రింది పథకాలు దర్యాప్తు పూర్తి కావస్తున్నది :

1. శ్రీకాకుళం జిల్లా పెద్దం కుళంపై ఆనకట్ట నిర్మాణం
2. శ్రీకాకుళం జిల్లా జంజావతిపై ఆనకట్ట నిర్మాణం
3 ఖమ్మం జిల్లా పెద్ద వాగుపై రిజర్వాయరు నిర్మాణం
4 కర్నూలు జిల్లా, వరదరాజస్వామి గుడి ఆనకట్ట నిర్మాణం
5 ఖమ్మం జిల్లా తాళిపేరుపై రిజర్వాయరు నిర్మాణం
6. ఆదిలాబాదు నత్నాలవద్ద రిజర్వాయరు నిర్మాణం
7. మెదకు జిల్లా కోమలంచ వాగుపై ఆనకట్ట నిర్మాణం
8. అనంతపురం జిల్లా, పెదబల్లివద్ద పాపఘ్నిపై రిజర్వాయరు నిర్మాణం
9. విశాఖపట్నం జిల్లా రాయవాడవద్ద శారదపై రిజర్వాయరు నిర్మాణం
10 విశాఖపట్నం జిల్లా కోసం దగ్గర బొద్దేరుపై రిజర్వాయరు నిర్మాణం
11. శ్రీకాకుళం జిల్లా మద్దువలన దగ్గర స్వర్ణముఖిపై రిజర్వాయరు నిర్మాణం
12. వరంగల్లు జిల్లా, వట్టిగెడ్డ వద్ద రిజర్వాయరు నిర్మాణం
13. ఆదిలాబాదు జిల్లా, ఆసిఫాబాదువద్ద పెద్దవాగు రిజర్వాయరు నిర్మాణం
14 శ్రీకాకుళం జిల్లా దండిగాం దగ్గర స్వర్ణముఖిపై రిజర్వాయరు నిర్మాణం

ఈ పథకాలను సాధ్యమైనంత త్వరలో ప్రారంభించాలని ప్రభుత్వ ఉద్దేశం. 1975-76 లో వీటిలో వీలైనన్ని మొదలవుతాయి. ఇందుకోసం నిధులు సేకరించటానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేయగలదు.

33. ఏలేరు రిజర్వాయరు క్రింద ఆయకట్టుదార్లు ఎకరానికి రూ. 300 లు చొప్పున వాయిదాలలో బెటర్‌మెంటు లేవీ ముందుగా చెల్లించటానికి వాగ్దానం చేశారు. బెటర్‌మెంట్ లెవీ నిధులు అందిన తరువాత 1975-76 లో ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్టు చేపట్టాలని ఉద్దేశించబడింది.

34. సోమశిల ప్రాజెక్టు 5 వ ప్రణాళికలో చేర్చినట్లు గౌరవనీయ సభ్యులకు తెలుసు. అయినా ప్రణాళిక మొదటి సంవత్సరం (1974-75) ఈ సంవత్సరం కూడా నిధుల కొరత కారణంగా కేటాయింపు లేదు. ఈ ప్రణాళి లోగాని లేదా ఆరవ పంచవర్ష ప్రణాళిక మొదట్లోగాని ఈ పనిని చేపట్టి పూర్తి చేసేందుకై తరువాత నిధులు కేటాయించడం కోసం ప్రయత్నాలు కొనసాగుతాయి.

**35. ఆంధ్రప్రదేశ రాష్ట్ర నిర్మాణాల సంస్థ**

1956, భారత కంపెనీల చట్టము క్రింద ఆంధ్రప్రదేశ రాష్ట్ర నిర్మాణాల సంస్థ ప్రభుత్వం స్థాపించినట్లు గౌరవనీయ సభ్యులకు తెలుసు. 1973 జూలైలో ఇది ఏర్పాటయింది. ఈ సంస్థ రూ 570.88 లక్షలకు పోచంపాడు కాలువ లైనింగు పని కాంట్రాక్టుపై చేపట్టింది. ప్రస్తుతం ఈ సంస్థకు ఈ క్రింది పనులున్నాయి.

| | | |
|---|---|---|
| 1. | గోదావరి దక్షిణ పెద్ద కాలువ లైనింగు | 670.00 లక్షలు |
| 2. | 16 మైళ్ళ ప్రకాస్ట్ లైనింగు | 50.00 లక్షలు |
| 3. | శ్రీశైలం బ్లాకులు | 100.00 లక్షలు |
| 4. | నాగార్జునసాగర్ కాలువ పనులు | 100.00 లక్షలు |
| 5. | సింగరేణి గనులు | 500.00 లక్షలు |

1974 జూలై 30 తేదీతో అంతమయ్యే మొదటి ఆర్థిక సంవత్సరంలో సంస్థ రూ 40 లక్షల విలువ మేరకు పనిచేసింది. సిబ్బంది వ్యయం సామగ్రి వెల తరుగుదల, కాంట్రాక్టుకు సంబంధించి తీసుకున్న రుణంపై వడ్డీ, డెవలప్‌మెంటు రిబేటు రిజర్వు పోను రూ 35,000 లు మించి నికర లాభం గడిచింది. 30-6-75 తో అంతమయ్యే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంస్థ వివిధ ప్రాంతాలలో రూ. 5.3 కోట్ల విలువ మేరకు పని చేపట్టాలని, వచ్చే 4, 5 సంవత్సరాలలో దాదాపు రూ. 6.7 కోట్లు విలువ చేసే పనులు కొనసాగించాలని సంకల్పించింది.

**36 ఆంధ్రప్రదేశ రాష్ట్ర నీటి పారుదల సంస్థ:**

ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ప్రయివేటు లిమిటెడు ను స్థాపించాలనే ఉద్దేశంతో ఉన్నదని గౌరవనీయులైన సభ్యులకు గత శాసన సభ సమావేశంలో తెలియ చేయడం కలిగింది. ఆ విధంగానే 1974 సెప్టెంబరులో భారత కంపెనీల చట్టం క్రింద దీనిని స్థాపించడం జరిగింది. ఈ సంస్థ అధికృత మూల ధనం రూ. 10.00 కోట్లు చెల్లించిన మూల ధనం రూ. 20.00 లక్షలు. రాష్ట్రంలోని నీటిపారుదల సదుపాయాలను వినియోగంలోకి తెచ్చేందుకు ఇప్పుడు లభ్యమవుతున్న నీటి వనరులను గరిష్ఠంగా ఉపయోగించుకునేందుకు గాను ఈ సంస్థ పథకాల సర్వే పరిశీలన, నిర్మాణం పనులను నిర్వహిస్తుంది. నీటిపారుదల

మొదలైన వాటికై నీటి వనరుల అభివృద్ధికి సంబంధించి ఏకీకృత పథకాల నిర్వహణను కూడ ఈ సంస్థం చేపడుతుంది అయితే ప్రస్తుతం సంస్థం తన కార్య కలాపాలను లోడి పోత సాగు పథకాలు, గొట్టపు బావుల వరకే పరిమితం చేస్తున్నది. భూగర్భ జల విభాగం పర్యవేక్షణ క్రింద కేంద్ర భూగర్భ జల విషయాల మండలి పర్యవేక్షణ క్రింద రాష్ట్రంలో అన్వేషణాత్మక గొట్టపు బావుల కార్యక్రమాన్ని చేపట్టిన విషయం ఇంతకు ముందు వివరించడం జరిగింది. పబ్లికు వర్క్సు శాఖ 41 గొట్టపు బావులు త్రవ్వింది ఇవి విజయవంతమయ్యాయి. వీటిలో కొన్నింటిని నీటిపారుదల అభివృద్ధి సంస్థకు బదిలీ చేయాలని సంకల్పించబడింది. బావులు బదిలీ అవుతాయి ఒక్కొక్క గొట్టపు బావికి ఉపయోగించిన గొట్టాల ఖరీదును సెంటేజి ఛార్జీలు కాకుండా రాష్ట్రీ ఈక్విటి మూలధనం గాను, సంస్థకు రుణంగాను పరిగణించడం జరుగుతుంది.

37. ఏలూరులో ప్రధాన కార్యస్థానంగావున్న భూగర్భజల విభాగం దాని సిబ్బంది, యంత్రాలతో సహా త్వరలోనే నీటిపారుదల అభివృద్ధి సంస్థకు బదిలీచేయ బడుతుంది శ్రీకాకుళం, విశాఖపట్నం, కరీంనగరు, వరంగల్లు, హైదరాబాదు జిల్లాలలో అన్వేషణాత్మక గొట్టపు బావులు నిర్మించే కార్యక్రమాన్ని సంస్థ కొనసాగించడానికి దీనివల్ల వీలుకలుగుతుంది.

38. ఖమ్మం జిల్లాలో 8 గొట్టపు బావులకు సంబంధించి సవివరమైన సర్వే పని పూర్తి అయింది, వీటికి త్వరలోనే విద్యుచ్ఛక్తి, అందజేయ బడుతుంది. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు జిల్లాల్లో సుమారు 12 గొట్టపు బావుల సర్వే పని చురుకుగా సాగుతున్నది. 1975 మే లో 6 గొట్టపు బావుల పని ప్రారంభించే కార్యక్రమం నిర్ణయమైంది.

39 ప్రభుత్వం ఇంకా రూ. 12.00 లక్షల మొత్తాన్ని నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఆధీనంలో వుంచాలని సంకల్పించింది ఈ మొత్తం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిమిత్తం ప్రత్యేక కేంద్ర సహాయక కార్యక్రమం క్రింద రాయలసీమ జిల్లాలో భూగర్భ జల అభివృద్ధికి ఉపయోగించడం జరుగుతుంది సంస్థ గొట్టపు బావులు త్రవ్వడానికి వీలుగా కేంద్ర, రాష్ట్రీ భూగర్భ జల శాఖ డైరెక్టరు కార్యాలయాలను రాయలసీమ జిల్లాలలో భూగర్భ జల సంపద గల ప్రాంతాలు నిర్ణయించవలసిందిగా కూడ ఇదివరకే కోరడం జరిగింది.

40. సంస్థ చేపట్టేందుకు 19 తోడి పోత సాగు పథకాలను ఎంపిక చేసింది ప్రాధాన్యత క్రమంలో ఈ క్రింది వాటిని చేపట్టాలని సంకల్పించబడింది:

1. కొవ్వూరు తాలూకాలో గోదావరి నదిపైన వాగేశ్వరపురం పంపింగు పథకం.
2. కొవ్వూరు తాలూకాలో గోదావరి నదిపైన కుమారదేవం పంపింగు పథకం.
3. తూర్పుగోదావరి జిల్లా, పెద్దాపురం తాలూకాలో యేలేరునదిపైన తోడి పోత సాగు పథకాలు.
4. గుంటూరుజిల్లా, గుంటూరు తాలూకాలో కృష్ణానదిపైన వైకుంఠపురం పంపింగు పథకం.

5. ప్రకాశం జిల్లా, చీరాల తాలూకాలో మోతుపల్లి పంపింగు పథకం.

6. నల్లగొండ జిల్లా, మిర్యాలగూడలో 81 వ మైలు (ఆర్. 5) వద్ద నాగార్జునసాగరు ఎడమ కాలువపైన తోడి పోత పథకం.

7 అదిలాబాదు జిల్లా, నరసాపురం గ్రామంలో సుద్దవాగుపైన తోడి పోత సాగు పథకం.

8. కరీంనగరుజిల్లా, మంథని తాలూకాలోని ఉప్పట్ల గ్రామంవద్ద గోదావరి నదిపైన తోడి పోత సాగు పథకం.

9. మహబూబునగరు జిల్లా, మక్తాల తాలూకా, తంగడి గ్రామం వద్ద భీమా నదిపైన తోడి పోత సాగు పథకం

10. ఖమ్మం జిల్లా, భద్రాచలం తాలూకా, ప్రగళ్లపల్లి గ్రామం వద్ద గోదావరి నది ఎడమ గట్టు పైన తోడి పోత సాగు పథకం.

సంస్థ, రూ. 1.60 కోట్లు వుండగల పథకాల ఖర్చులో 50 శాతం మేరకు అందజేయవలసిందిగాను, రు. 1.00 కోటి మేరకు తన వాటా మూల ధనాన్ని పెంచవలసిందిగాను ప్రభుత్వాన్ని కోరింది. ఈ ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి

41. 1973 డిశెంబరులో కృష్ణా జలాల ట్రిబ్యునలు తన నివేదికను భారత ప్రభుత్వానికీ, నీటి పంపిణీతో సంబంధం వున్న ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు అందజేసింది. కొన్ని అంశాలపైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్పష్టీకరణలను కోరింది ఈ అంశాలపై స్పష్టీకరణలు అంది, భారత ప్రభుత్వం తుది నివేదికను ప్రచురించేవరకు ఈ నివేదికకు రాష్ట్రాలు కట్టుబడి వుండినవసరంలేదు. కృష్ణాజలాల కేటాయింపుకు సంబంధించి మన రాష్ట్ర శ్రేయస్సును కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. గోదావరి జలాల వివాదానికి సంబంధించిన ట్రిబ్యునలు గోదావరి బేసినులోని రాష్ట్రాలమధ్య గోదావరి జలాల పంపిణీ విషయంలో ప్రాథమిక విచారణ ప్రారంభించింది.

42. నీటిపారుదల, వ్యవసాయరంగాలందు అగ్రస్థానంవహిస్తున్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. భారతదేశంలోని నదీ రాష్ట్రాలల్లో ఒకటిగా ఇది పేరు పొందింది. అనేక పెద్ద తరహా, మధ్య తరహా నీటి పారుదల పథకాలు పూర్తి చేయబడినప్పటికీ, ఇంకా ఎన్నో చేపట్టాల్సివుంది. అందుచేత, ఉపరితల జలాలు, భూగర్భజల వనరులను ఏకీకృతంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నది అవసరమైన వనరులు సమకూరినట్లయితే, నీటిపారుదల సదుపాయాలను అత్యధికంగా వినియోగించికొని వ్యవసాయ ఉత్పత్తిని ఇనుమడింప చేయడానికి వీలున్నది.

ధన్యవాదములు.

జలగం వెంగళరావు,

ముఖ్యమంత్రి.

## NOTE ON DEMAND No. XLVI

## POWER DEVELOPMENT IN ANDHRA PRADESH

## BUDGET ESTIMATES 1975-76

Mr. Speaker Sir,

I move that the House be pleased to grant a sum not exceeding Rs. 42,37,20,000 under Demand 'XLVI-Power Development' representing working expenses on electricity schemes, which are under the control of the Government and the expenditure on the construction of electricity projects being executed by Government

2. I should, at the outset, like to highlight some of the salient features of the Power sector before outlining details of progress achieved, and projects planned.

3 As Hon'ble Members are aware the IV Plan period was marked by continuous shortage of Power and we had to impose consumption cuts ranging even upto 50% in the case of certain categories of consumers The recurrent drought conditions that inevitably lead to steep fall in hydro electric generation has clearly brought out the imperative need for balanced development in generation, exploiting in full possibilities of thermal generation. Endowed with abundant coal resources, Andhra Pradesh is very fortunately situated in this behalf. The importance the Government attach to Power as a crucial determinant of the development process is reflected by the financial outlay earmaked for Power generation and distribution As against the Third Plan outlay of Rs 93 6 crores, the IV Plan investment was about Rs 186.4 crores-nearly a two-fold increase During 1974-75, a little over 35% of the total Annual Plan resources of the State was earmarked for the Power sector and the same proportion is proposed to be maintained during the ensuing financial year as well

4 When I had the honour of presenting the Demand for Grants on Power to this august House during the last occasion, the installed capacity in the State was 667.9 M.W I am glad to announce that it has increased now to 870 4 M W. The details are

| HYDRO-ELECTRIC | M. W. |
|---|---|
| 1. Machkund Hydro Power Station : (Andhra Share) | 80 3 |
| 2. Tungabadra Dam and Hampi Stations· (Andhra share) | 57.6 |
| 3 Upper Sileru Hydro Station | 120 0 |
| 4. Nizamsagar Power House: | 10 0 |
| Total | 267 9 |

| THERMAL | M W |
|---|---|
| 1 Nellore Thermal Station . | 30 0 |
| 2 Ramagundam Thermal Station (A)+(B) . | 82.5 |
| 3 Kothagudem Thermal Station (A)+(B) . | 460 0 |
| 4. Hussainsagar 'A' and 'B' Stations | 10 0 |
| Total | 582 5 |
| **GAS TURBO** | |
| 1 Gas Turbo Sets at Erragadda . | 20 0 |
| Grand Total | 870 4 |

5 The maximum demand is expected to grow upto 1300 M W. by 1978-79, and over the decade upto 2100 M W by the close of the VI Plan period In order to meet this demand, the installed capacity should be increased to 2800 M W by 1985. It is thus clear that from the present base line the installed capacity will have to be roughly doubled every five years Needless to state that the effort involved in terms of financial resources, organisational build-up and co-ordination of action is stupendous, particularly in a period of spiralling inflation Another important aspect to be borne in mind is that given the money and materials, it takes nearly five years to construct a large sized thermal station and six years to complete a hydel station In order to meet the anticipated demand the following schemes are proposed to be taken on hand.

| Name of the scheme | Total capacity (MW) | Capacity Targetted to be commissioned during the V Plan | | | | |
|---|---|---|---|---|---|---|
| | | 1974-75 (Anticipated) | 1975-76 | 1976-77 | 1977-78 | 1978-79 |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| Kothagudem Stage III (Thermal) | 220 | 220 | — | — | — | — |
| Lower Sileru (Hydro) | 400 | — | 100 | 200 | 100 | — |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
|---|---|---|---|---|---|---|
| Kothagudam (Stage IV) (Thermal) | 220 | — | — | 220 | - | — |
| Nagarjunasagar (Hydro) | 110 | — | — | — | 110 | — |
| Srisailam (Hydro) | 440 | — | — | — | 110 | 220 |
| Vijayawada (Thermal) | 400 | — | — | — | — | 200 |
| Total | | 220 | 100 | 420 | 320 | 420 |

6. The shortage now being felt is likely to become more acute as years pass, despite the ambitious programme planned. It is only in 1978-79 that substantial improvement in the supply position can be expected if the target dates are kept up. The position is illustrated below:

Anticipated Power Supply position in Andhra Pradesh During the Fifth Plan (in M.W.S.)

| Year | Installed capacity | Capability | Peak lead | surplus | Deficit |
|---|---|---|---|---|---|
| 1974-75 | 858* | 600 | 835 | — | (—) 235 |
| 1975-76 | 958 | 670 | 955 | — | (—) 285 |
| 1976-77 | 1378 | 964 | 1045 | — | (—) 81 |
| 1977-78 | 1798 | 1188 | 1230 | — | (—) 42 |
| 1978-79 | 2118 | 1482 | 1300 | + 182 | — |

*Excluding 30 M W. of old and un economic plant.

In order to meet this situation efforts are being made to expedite the construction of Kothagudem Stage IV (2x 110 M W) and advance the target date for the completion of Nagarjunasagar Hydro Power Station. The State Government are also keenly aware of the need for providing commensurate funds for the Srisailam Project so that the target date can be adhered to. For this purpose the Government of India have been approached for speacial assistance.

7. This Government have already impressed on the Government of India, the need for the establisment of Nuclear Power Station and two Super Thermal Stations in the State. The Site Selection Committee appointed by the Government of India inspected various sites proposed for location of Nuclear Power Station and Super Thermal Stations in the State and collected the required data. Project reports for two Super Thermal Stations of a capacity of 1050 M.W each — one near Manguru called 'Bhadrachalam Thermal Power Station' and another at Ramagundam called 'Godavari Thermal Power Station' — were prepared and submitted to Government of India for being posed for world Bank loan. I am hopeful of these

projects materialising during the Fifth Plan period. This Government have also been pursuing with the Government of India the possibility of getting a share of energy from the Atomic station at Kalpakkam.

8. The capital outlay on the plan schemes of the Electricity Board in the Revised Estimate 1974-75 was Rs. 4303.87 lakhs. The total provision made in the annual Plan under Power sector in 1975-76 is Rs.5400 00 lakhs of which Rs 1225.00 lakhs will be spent on Government schemes and the balance Rs. 4175.00 lakhs on the schemes of Electricity Board.

9 I now proceed to give the progress achieved on the Power Projects and provisions made in Revised Estimate 1974-75 and Budged Estimate 1975-76.

## GENERATION

## GOVERNMENT SCHEMES

### Andhra Pradesh Power House at Balimela

The Project report on Andhra Pradesh Power House at Balimela Dam that was submitted to Planning Commission for approval envisages generation of 60 M.W. of power and 207 million K W. energy annually utilising 2100 cusecs of water let out from Balimela reservoir as Andhra Pradesh Government's share. The revised estimated cost is Rs 1225.00 lakhs. Some of the items for the civil works for Andhra Pradesh Power House at Balimela such as the Power Tunnel including intake structure and the diversion tunnel have been taken up for execution along with the main Balimela Dam Joint Project. Other civil works relating to Power House and electrical works, will be taken up after the scheme is sanctioned, An amount of Rs. 97.25 lakhs was spent on this scheme upto 1973-74 and Rs. 40 00 lakhs have been provided in the Budget Estimate for 1974-75 and Rs 25.00 lakhs for 1975-76.

10. Srisailam Project

Work on the project is making a steady progress commensurate with the funds that could be made available from year to year. The most difficult phase of construction of the dam under water in the deep river portion with the attendant river diversion arrangements has been completed and the dam is now steadily going up. For 1974-75 a provision of Rs. 11 crores was made for the project. The expenditure incurred upto the end of January, 1975 is Rs. 7.62 crores. The budget provision for 1975-76 for Srisailam project is proposed to be Rs. 12 crores (Rs. 7.4 crores for civil works, Rs. 4 crores for electrical works and Rs. 0.6 crores for land acquisition). Among the important targets for 1975-76 are the completion of the excavation of power house by June, 1975 and the completion of the power tunnel by September, 1975.

11. Andhra Pradesh State Electricity Board Works.

A. Continuing Schemes.

(i) Kothagudem Thermal Scheme, Stage III (B-Station)

The scheme envisages installation of two thermal sets of 110 M. W. in Kothagudem in continuation of I and II stages.

The scheme is under revision and is expected to cost more viz., Rs 5,166 lakhs. The first set was commissioned in August, 1974 and the second one in December, 1974. The expenditure incurred to the end of March, 1974 is Rs. 4588.95 lakhs. A provision of Rs. 325.00 lakhs has been made for the balance works in the Revised Estimate 1974-75 and Rs. 80.00 lakhs in Budget Estimate 1975-76.

(ii) Lower Sileru Hydro Electric Scheme

The scheme envisages the installation of four sets of 100 M W. The first and second units have been imported from U. S. S. R. while the third and fourth units have been ordered on Messrs. Bharath Heavy Electricals Limited. The scheme is being revised and is now expected to cost Rs. 9550.00 lakhs. The civil works i.e , dam, saddle dyke intake structure, power canal, forebay dam etc., are in progress Head race tunnel has almost been completed. All the equipment for the units 1 and 2 have been received. The erection of units 1 and 2 is taken up. The first unit is expected to be commissioned in August, 1975. The expenditure to the end of March, 1974 is Rs. 4126.20 lakhs. A provision of Rs 1590.00 lakhs has been made in the Revised Estimate 1974-75 and Rs. 1400 00 lakhs in the Budget Estimate 1975-76.

B. New Schemes

(i) Kothagudem Thermal Scheme IV Stage (B Station Extension)

The scheme envisages installation of 2 x 110 M. W. thermal units as an extension to the Kothagudem Stage III or 'B' Station commissioned recently. The latest estimated cost of the scheme is Rs. 5951.35 lakhs. In 1973-74 a 10 per cent advance payment was made for the supply of two numbers generator sets and instrumentation etc. The first unit is expected to be commissioned towards the end of 1976 and the second unit during early 1977. A provision of Rs. 400.00 lakhs has been made towards civil and electrical works for 1974-75 and Rs. 850 00 lakhs in Budget Estimate 1975-76.

(ii) Vijayawada Thermal Scheme

The scheme envisages installation of two 210 M. W. Thermal units at a site near Ibrahimpatnam on Hyderabad-Vijayawada road at about ten miles from Vijayawada. The barrage reservoir will be utilised for supply of feed and cooling water for the Power Station. The sanctioned estimated cost is Rs. 7,690.00 lakhs. An amount of Rs. 230·60 lakhs was spent in 1973-74 towards 10 per cent advance payment for supply of one set and instrumentation etc. as advance action and Rs. 260.00 lakhs have been paid as advance to Messrs. Bharath Heavy Electricals Limited in 1974-75 for the second set. Essential civil works have been taken up for execution. A provision of Rs. 3[illegible]0 00 lakhs has been made in Revised Estimate 1974-75 and Rs. 150.00 lakhs in the Budget Estimate for 1975-76.

(iii) Nagarjunasagar Dam Hydro Electric Scheme

The scheme envisages installation of one 110 M. W. set located at the toe of the Nagarjunasagar Dam to generate power by utilising the water releases to the down stream area for irrigation purposes.

The present estimated cost is Rs. 1552 lakhs. An amount of Rs. 160.00 lakhs has been provided in Revised Estimate 1974-75 towards civil works and payment of 10% advance payments for the supply of the equipment. The set is expected to be commissioned earlier than originally planned viz; 1978-79. A provision of Rs. 300.00 lakhs has been made in Budget estimate 1975-76.

(iv) Upper Sileru Extensions

The scheme contemplates installation of two 60 M. W. Hydel units as an extension to the existing Upper Sileru Power House located in Visakhapatnam district. The sanctioned estimated cost of the scheme is Rs. 1,197.87 lakhs. No provision has been made for this scheme in 1975-76. No provision was made in the Budget Estimate 1974-75 but additional assistance of Rs. 7. lakhs has been provided in Revised Estimate 1974-75 towards part payment of Advance for ordering equipment with Messrs. Bharath Heavy Electricals Limited Hardwar.

12. Investigation of New Projects

Investigations at a number of potential hydel sites are being carried out for selecting the most suitable and economical sites for hydel power generation. This investigation work, has since 1 November, 1974, has been entrusted to the Electricity Board. Field investigations are in final stages for the following schemes:

(1) Tungabhadra High Level Canal Hydro Electric Scheme (Anantapur District)

(2) Kuntala Hydro Electric Scheme (Adilabad District)

(3) Pochampad Hydro Electric Scheme (Nizamabad District)

(4) Upper Krishna Hydro Electric Scheme (Mahboobnagar District)

(5) Pranahita Hydro Electric Scheme (Adilabad District)

(6) Singareddy Hydro Electric Scheme (Khammam District)

(7) Pulichintala Hydro Electric Scheme (Krishna District)

(8) K.C. Canal Hydro Electric Scheme (Kurnool District)

For Inchampally Hydro Electric Scheme further investigations such as off shore surveys to ascertain the areas of submergence in Maharastra and Madhya Pradesh are going on. The investigation of Lower Godavari Hydro Electric Scheme has been taken up recently and is in progress. A provision of Rs. 15.00 lakhs has been made in the Revised Estimate 1974-75 and Rs. 10.00 lakhs in Budget Estimate 1975-76.

13. Transmission Schemes

I have already pointed out the need for a balanced development in generation. It may be appreciated that the consumer is vitally

interested not only in the availability of generating capacity, but also in the transmission of this Power with proper regulation and maintenance of proper voltage. The transmission system should be strengthened in order to enable a proper supply to the consumers, minimising the line losses. The development of a strong transmission system well connected with neighbouring States would also lead to over all greater efficiency and lower costs, apart from enabling bulk exchange of power in times of need. The development of transmission system should go hand in hand with increase in generating capacity for evacuating the Power generated and transmitting the same to the consuming centres Till 1976, the transmission system mainly consisting of a long 132 KV line from Machkund to Nellore. A 220 KV double circuit line was completed, connecting the generating stations Upper Sileru, Lower Sileru, Kothagudem Thermal Station, Nagarjunasagar and Srisailam. In the North this line is connected to Machkund system at Gazuvaka in Visakhapatnam district and in the south to Tamilnadu via Cuddapah. A number of new transmission lines have since been added eg, Kothagudem—Gunadala (Vijayawada), and Kothagudem-Hyderabad (both of 220 K.V,). It is proposed to establish a number of 132/33 K.V. sub-stations and 33/11 K.V Sub-stations in order to improve the supply to the consumers During the year 1973-74, an amount of Rs. 21.03 lakhs was spent. A provision of Rs 37 00 lakhs is made in Revised Estimate for 1974-75 and no provision is made for 1975-76 excepting for a minus provision of Rs. (—) 11.00 lakhs for credits by way of book adjustments on material and equipment transferred to other works.

14 Srisailam Transmission Scheme

Under the scheme, important 220 K V transmission lines, viz., Nagarjunasagar-Srisailam and Srisailam-Cuddapah are included. These two lines were already commissioned. A provision of Rs. 11.00 lakhs is made in Revised Estimate for 1974-75 and Rs. 30 00 lakhs in Budget Estimate 1975-76.

15. Fourth Plan Transmission Scheme and Railway Electrification

The Fourth Plan Transmission Scheme and the Railway Electrification are two separate schemes. The transmission scheme provides for a number of trunk transmission lines, major sub-stations and other connected works required for strengthening the grid commensurate with the increase in generating capacity and connected load.

The Kothagudem-Hyderabad 220 K. V. line has been charged and the works on Lower Sileru-Bommur and Vijayawada-Nellore lines are in progress.

The works on the Gooty-Adoni ; Kothagudem-Khammam ; Nellore-Gudur-Sullurpet, Ramchandrapuram-Sadasivapet Ramagundam-Karimnagar, Kanumolu-Pamarru ; Kurnool-Panyam, 132 K.V lines are under progress The Nellore-Sullurpet line is required to give power supply to Space Research Centre at Sriharikota. A provision of Rs. 572.00 lakhs is made in the revised estimate for 1974-75 and Rs. 711 00 lakhs in Budget Estimate 1975-76.

16 Railway Electrification

The Government of India have been approached for special funds for the electrification of Vijayawada-Madras track and Waltair-Kirandel line. Their decision is awaited. A token provision of Rs. 10.00 lakhs has been made in Budget Estimate 1975-76.

17. Centrally Sponsored Schemes

The construction of Nellore-Ennore 220 K.V. line estimated to cost Rs 254 lakhs has already been approved by the Planning Commission. The share of Andhra Pradesh in this estimate is Rs. 183 lakhs and the share of Tamil Nadu is Rs. 71 lakhs. When this line will have been completed, it will facilitate exchange of power between Andhra Pradesh and Tamil Nadu to mutual advantage.

The 220 K V. line between Hampi and Gooty now estimated to cost Rs. 148 5 lakhs is also programmed. This scheme has been cleared by the Planning Commisission and will facilitate exchange of power between Andhra Pradesh and Karnataka State.

18. FIFTH PLAN TRANSMISSION SCHEME

The Scheme is awaiting the approval of Planning Commission. A token provision of Rs. 10.00 lakhs has been made in Budget Estimate 1975-76 for advance action.

## DISTRIBUTION AND RURAL ELECTRIFICATION

19. Rural electrification has been given the fillip that is its dessert. The number of villages and towns electrified in the State upto the end of 31st March, 1974 was 10,485 out of a total of 27,307 towns and villages in the State. This works out to 38.4%.

20. The total number of agricultural services released upto 31-3-1974 is over 2.6 lakhs. More than 1.4 lakh of agricultural services have been released during the IV Plan which is almost equal to the number of agricultural pumpsets at the beginning of the quinquennial period.

21. Special efforts are being made to electrify harijanwadas in villages already electrified. Schemes costing Rs. [illegible] lakhs and covering [illegible] harijanwadas have been sanctioned and are under execution.

22. In the case of schemes in tribal areas, the Central Government have approved in the Fifth Plan the electrification of 480 tribal villages at a cost of Rs. 5 crores under the Minimum Needs Programme. The funds are channeled through Rural Electrification Corporation. Schemes in almost all the areas have been finalised and are under sanction. Two schemes is Rampachodavaram and Aswaraopet blocks have already been taken up.

23. Full advantage has been taken of the loan assistance of the Rural Electrification Corporation-especially their two new categories of loans viz., a thirty years loan exclusively for rural electrification projects in the minimum Needs Programme areas, and advance loan for potential projects which would cover areas with proximate potential for agricultural development. So far 71 schemes have been sanctioned at a cost of nearly Rs. 28 crores covering about 2500 villages, and a little over 300 hamlets Out of them 847 villages and 94 hamlets have already been electrified.

24. During 1974-75 it has been programmed to electrify 380 villages and release connections to 8000 agricultural pumpsets. By December 1974, 38 villages had been electrified and 9437 agricultural pumpsets energised.

25. The Sircilla Rural Electric Co-operative which has been established in the State in Karimnagar District has been functioning well and two more Rural Electric Co-operatives—One at Anakapalli and the other at Rayachoti-have been established.

26. With the intensive rural electrification during past few years there has been a set back in system-improvement works owing to paucity of funds. The Electricity Board has therefore proposed to utilise the special assistance funds granted by Government of India mostly for these works.

27 LOANS TO ANDHRA PRADESH STATE ELECTRICITY BOARD

During 1974-75, loans to the tune of Rs. 6 8 crores has already been released by the State Government. This is in addition to the central assistance of Rs· 2.98 crores under the Six Point Formula.

28 WORKING OF THE ANDHRA PRADESH STATE ELECTRICITY BOARD.

The following statement gives a comparison of the achievements of the Board:

| | Achievements in | | Targets for 1975-76 |
|---|---|---|---|
| | 1973-74 (Actuals) | 1974-75 (Preliminary) | |
| (1) | (2) | (3) | (4) |
| Units sent out (Millions) | 3336 | 3537 | 4129 |
| Units sold (Millions) | 2479 | 2635 | 3140 |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| Revenue receipts (Rs. in crores) | 56.70 | 66.00 | 69.84 |
| Working expenses (Rs. in crores) including Depreciation Reserve fund and General Reserve and excluding interest) | 46.27 | 56.04 | 60.42 |
| Capital expenditure (Plan) (Rs. in crores) | 39.33 | 43.04 | 41.75 |
| Installed capacity (MW) | 667.9 | 858 | 958 |
| Villages electrified (Numbers) | 418 | 380 | 3 0 |
| Services connected (Numbers) | 96989 | 55000 | 50000 |
| Agricultural services connected (Numbers) | 25324 | 11000 | 6000 |
| Rate of return on average capital base (%) | 6.4 | 5.4 | 4.6 |

## CONCLUSION

Inspite of the steady progress in the past and the promising future in store in respect of power generation, I should like to sound a note of caution. Owing to the steep decline of water levels in the hydel reservoirs on account of failure of monsoon in the catchment area in this year, there has been quite a heavy reduction in the total grid capacity The present storage of Machkund reservoir is 5.5 TMC as compared to 9 TMC at this time last year. The situation would certainly improve when the recently commissioned two units of Kothagadem 'B' Station get stablised. Till then, the power position will not be as comfortable as one would wish. Nevertnless, all efforts will be taken to see that vital industries and agricultural production do not suffer. At present there are, of course, no power cuts as such on agricultural consumers. But, in order to even out load a judicious system of staggering will have to be introduced. An appeal in this behalf has been made by the Board to the agriculture consumers all over the State. Adherence to this system, which may cause some inevitable but marginal inconvenience to the agriculturists, would ensure the benefit of proper voltage and the required quantum of energy to every agricultural consumer without the need for load shedding by the system. In working out the roster schedule, the field officers will ensure that to the maximum extent possible local conditions with regard to watering hours, the type of crops etc., are fully taken into account.

No survey of the Power scheme can be complete without mentioning the raising casts of capital equipment, wages and fuel. The latter

two make deep in roads into available resources for putting up fresh plant, and the increase in capital cost calls for greater and greater input at the same time.

Taking, however, an overall view, encouraged by past performance and with a will to put in sustained unstinted efforts at the present, we have every hope for a bright and prosperous future

Thank you

G. RAJARAM,
Minister for Power.

## డిమాండు నెం. XLVI పై వివరణ

## ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి అభివృద్ధి. 1975-76

## బడ్జెటు అంచనాలు

*సభాపతి మహాశయా,*

XLVI విద్యుచ్ఛక్తి అభివృద్ధి అనే పద్దు క్రింద రూ. 42,37,20,000 కు మించని మొత్తాన్ని మంజూరు చేయవలసిందిగా సభ వారిని కోరుచున్నాను. ఇందులో ప్రభుత్వ నియంత్రణ క్రింద వున్న విద్యుచ్ఛక్తి పథకాలపై అయ్యే నిర్వహణ వ్యయం, ప్రభుత్వం అమలుపరుస్తున్న విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణంపై అయ్యే వ్యయం చేరి వున్నాయి.

2. సాధించిన ఫలితాలు, తలపెట్టిన ప్రాజెక్టుల వివరాలను తెలియజేయడానికి ముందు విద్యుచ్ఛక్తి రంగానికి సంబంధించిన కొన్ని ముఖ్యాంశాలను మనవి జేస్తాను.

3. నాలుగవ ప్రణాళికలో ఎడతెగని విద్యుచ్ఛక్తి కొరత మూలంగా, కొన్నితరగతుల వినియోగదార్ల విషయంలో 50 శాతంవరకు వాడకంలో కోతలు విధించడం జరిగిందన్న విషయం గౌరవనీయ సభ్యులకు విదితమే అనావృష్టి పరిస్థితులు తరచుగా ఏర్పడినందువల్ల జలవిద్యుత్ వుత్పత్తి బాగా పడిపోయింది. ఉత్పత్తిని సమతుల్యంగా వుంచే నిమిత్తం థర్మల్ విద్యుత్ ఉత్పత్తి అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవడం అవసరం బొగ్గు సమృద్ధిగా లభించే ఆంధ్రప్రదేశ్, ఈ విషయంలో అదృష్టవంతమైనదని చెప్పవచ్చును. అభివృద్ధి రంగంలో కీలకపాత్ర వహిస్తున్న విద్యుచ్ఛక్తి రంగానికి, ప్రభుత్వం ప్రాధాన్యత యిచ్చి విద్యుత్ వుత్పాదన పంపిణీలకు ఎక్కువ మొత్తాలను కేటాయిస్తున్నది మూడవ ప్రణాళిక వ్యయం రూ, 93.6 కోట్లు కాగా నాలుగవ ప్రణాళిక పెట్టుబడి సుమారు రూ. 186.4 కోట్లు.—యిది సుమారు రెండు రెట్ల పెరుగుదల 1974-75 లో, రాష్ట్రం మొత్తం వార్షిక ప్రణాళిక వనర్లలో 35 శాతం కంటే

కొంత ఎక్కువగానే విద్యుచ్ఛక్తి రంగానికి కేటాయించబడింది. ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా యిదే విధమైన దామాషాను కొనసాగించాలని సంకల్పించడం జరిగింది.

4. క్రిందటి సంవత్సరం విద్యుచ్ఛక్తి డిమాండ్లపై గ్రాంట్లను సభ వారికి సమర్పించే సమయంలో, రాష్ట్రంలోని స్థాపితశక్తి 867.9 మెగావాట్లు వుండగా అది యిప్పుడు 870.4 మెగావాట్లకు పెరిగిందని తెలియచేయడానికి నేనెంతో సంతోషిస్తున్నాను. వివరాలు యీ క్రింది విధంగా వున్నాయి :

| | జలవిద్యుచ్ఛక్తి | | మెగావాట్లు |
|---|---|---|---|
| (1) | మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రం (ఆంధ్ర వాటా) | ... | 80.3 |
| (2) | తుంగభద్ర డాం, హంపీ కేంద్రాలు (ఆంధ్ర వాటా) | ... | 57.6 |
| (3) | ఎగువసీలేరు జల విద్యుత్ కేంద్రం | ... | 120.0 |
| (4) | నిజాంసాగర్ పవర్ హౌస్ | ... | 10.0 |
| | మొత్తం | ... | 267.9 |
| | **థర్మల్** | | |
| (1) | నెల్లూరు థర్మల్ కేంద్రం | ... | 30.0 |
| (2) | రామగుండం థర్మల్ కేంద్రం (ఎ)+(బి) | ... | 82.5 |
| (3) | కొత్తగూడెం థర్మల్ కేంద్రం (ఎ)+బి() | ... | 460.0 |
| (4) | హుస్సేన్ సాగర్ (ఎ), (బి) కేంద్రాలు | ... | 10.0 |
| | మొత్తం | ... | 582.5 |
| | **గ్యాస్ టర్బో విద్యుచ్ఛక్తి :** | | |
| (1) | ఎర్రగడ్డ వద్ద గల గ్యాస్ టర్బో సెట్లు | ... | 20.0 |
| | పెరశి మొత్తం | ... | 870.4 |

1-00 p.m.

5. విద్యుచ్ఛక్తి గరిష్ట గిరాకి 1978-79 నాటికి 1300 మెగావాట్లకు, ఆరవ ప్రణాళిక అంతం నాటికి 2100 మెగావాట్లకు పెరగగలదని ఆశించబడుతున్నది ఈ గిరాకీని తీర్చడానికి 1985 నాటికి స్థాపిత శక్తిని 2800 మెగావాట్లకు పెంచవలసి ఉంటుంది ప్రతి అయిదు సంవత్సరాలకు స్థాపిత శక్తిని సుమారుగా రెట్టింపు చేయాలని ప్రస్తుత ప్రాతిపదికను బట్టి స్పష్టమవుతుంది ఆర్థిక వనరులు, సంస్థా స్వరూపం, చర్యల సమన్వయం వాటికి సంబంధించి ముఖ్యంగా విపరీతమైన ద్రవ్యోల్బణం పరిస్థితులు వున్న సమయంలో జరుగవలసి వున్న కృషి బృహత్తరమైనదని వేరుగా చెప్పనవసరం లేదు.

ఈ సందర్భంలో మనం మరొక ముఖ్య విషయాన్ని దృష్టిలో ఉంచుకోవలసి వుంటుంది నిధులు, సాధన సామాగ్రి లభించినప్పటికీ భారీ థర్మల్ స్టేషనును నిర్మించేందుకు దాదాపు అయిదు సంవత్సరాలు, హైడల్ స్టేషనుకు ఆరు సంవత్సరములు పడుతుంది. అనుకున్న గిరాకీని తీర్చే నిమిత్తం దిగువ తెలిపిన పథకాలను చేపట్టాలని సంకల్పించబడింది

(మెగావాట్లు)

| పథకం పేరు. | మొత్తం శక్తి | 5వ ప్రణాళికలో ప్రారంభించనున్న ఉత్పత్తి పరిమాణ లక్ష్యం. | | | | |
|---|---|---|---|---|---|---|
| | | 1974-75 (ఆశించినది.) | 75-76 | 76-77 | 77-78 | 78-79 |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) |
| కొత్తగూడెం 3వ దశ (థర్మల్) | 220 | 220 | ... | | .... | ... |
| దిగువ సీలేరు (జలవిద్యుత్) | 400 | | 100 | 200 | 100 | .. |
| కొత్తగూడెం 4వ దశ (థర్మల్) | 220 | . | .. | 220 | .... | .. |
| నాగార్జునసాగరు (జలవిద్యుత్) | 110 | ... | . | .. | 110 | .. |
| శ్రీశైలం (జలవిద్యుత్) | 440 | . | .. | .... | 110 | 220 |
| విజయవాడ (థర్మల్) | 400 | . | .. | .. | .... | 200 |
| మొత్తం. | | 220 | 100 | 420 | 320 | 420 |

6 భారీ కార్యక్రమాన్ని తలపెట్టినప్పటికి సంవత్సరాలు గడచిన కొద్ది ఇప్పుడున్న కొరత మరింత ఎక్కువ కావచ్చును. నిర్ణయించుకున్న గడువు నాటికి లక్ష్యాలను సాధించినట్లయితే 1978-79 లో మాత్రమే సరఫరా పరిస్థితి గణనీయంగా మెరుగు కాగలదని ఆశించబడుతున్నది పరిస్థితి దిగువ చూపబడింది :

## అయిదవ ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్‌లో ఆశించిన విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి (మెగావాట్లలో)

| సంవత్సరం. | స్థాపిత శక్తి | సామర్థ్యం | అధిక లోడు. | మిగులు. | తరుగు. |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 1974-75 | 858* | 600 | 885 | ... | (—)285 |
| 1975-76 | 958 | 670 | 955 | ... | (—)285 |
| 1976-77 | 1378 | 964 | 1045 | ... | (—) 81 |
| 1977-78 | 1698 | 1188 | 1230 | ... | (—) 42 |
| 1978-79 | 2118 | 1482 | 1300 | +182 | ... |

ఈ పరిస్థితిని ఎదుర్కొనే నిమిత్తం కొత్తగూడెం 4 వ దశను త్వరగా నిర్మించేందుకు, నాగార్జునసాగర్ జలవిద్యుత్ కేంద్రాన్ని ఇంకా ముందు తేదీ నాటికి పూర్తి చేసేందుకు కృషి జరుగుతున్నది. అనుకున్న తేదీ నాటికి పూర్తి చేసేందుకు వీలుగా శ్రీశైలం ప్రాజెక్టుకు తగిన నిధులను సమకూర్చవలసిన అవసరం గురించి కూడ రాష్ట్ర ప్రభుత్వానికి తెలుసును. ఇందుకోసం ప్రత్యేక సహాయాన్ని చేయవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరడం జరిగింది

7. రాష్ట్రంలో ఒక అణు విద్యుత్ కేంద్రాన్ని, 2 సూపర్ థర్మల్ కేంద్రాలను నెలకొల్పవలసిన ఆవశ్యకత గురించి మన ప్రభుత్వం భారత ప్రభుత్వానికి వివరించింది. భారత ప్రభుత్వం నియమించిన స్థలనిర్ణయ సంఘం రాష్ట్రంలో అణు విద్యుత్ కేంద్రాన్ని, సూపర్ థర్మల్ కేంద్రాలను, నెలకొల్పడానికి ప్రతిపాదించిన వివిధ స్థలాలను పరిశీలించి కావలసిన సమాచారాలను సేకరించింది ఒక్కొక్కటి 1050 మెగావాట్ల శక్తి గల 2 సూపర్ థర్మల్ కేంద్రాలు "భద్రాచలం థర్మల్ పవర్ స్టేషన్" అనే పేరుతో ఒకటి మంగూరు వద్దను "గోదావరి థర్మల్ పవర్ స్టేషన్" అనే పేరుతో మరొకటి రామగుండం వద్దను నిర్మించేందుకు ప్రాజెక్టు నివేదికలు తయారుచేసి, ప్రపంచ బ్యాంకు రుణం పొందడం కోసం భారత ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది.

ఐదవ ప్రణాళికా కాలంలో ఈ ప్రాజెక్టులు అమలు జరగగలవని ఆశిస్తున్నాను. కల్పకంవద్ద గల అణు విద్యుత్ కేంద్రం నుండి అణు విద్యుత్ వాటాను

* పాతబడిన, గిట్టుబాటు గాని 80 మెగావాట్ల స్థాపిత శక్తి మినహా.

పొందడానికిగల అవకాశాలను గురించి ప్రభుత్వం భారత ప్రభుత్వంతో కూడా సంప్రదిస్తూనే ఉన్నది

8. 1974-75 సవరించిన అంచనాలో విద్యుచ్ఛక్తి బోర్డు ప్రణాళికా పథకాలపై పెట్టుబడి వినియోగం రూ 4303 87 లక్షలు. 1975-76 లో విద్యుచ్ఛక్తి రంగం క్రింద వార్షిక ప్రణాళికలో చేసిన మొత్తం కేటాయింపు రూ. 5400 00 లక్షలు ఈ మొత్తంలో ప్రభుత్వ పథకాలపై రూ 1225.00 లక్షలు ఖర్చు చేయబడుతుంది. మిగతా రూ. 4175 00 లక్షలు విద్యుచ్ఛక్తి బోర్డు పథకాలపై వినియోగించబడుతుంది

9. విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల విషయంలో సాధించిన ప్రగతిని గురించి 1974-75 సవరించినా అంచనా, 1975-76 బడ్జెటు అంచనాలలోని కేటాయింపులను గురించి ఇప్పుడు సంగ్రహంగా మనవి జేస్తాను.

## విద్యుత్ ఉత్పత్తి

### ప్రభుత్వ పథకములు

**బలిమెలలో ఆంధ్రప్రదేశ్ పవర్ హౌస్**

ఆమోదం నిమిత్తం ప్రణాళికా సంఘానికి సమర్పించిన బలిమెల డాము వద్ద ఆంధ్రప్రదేశ్ పవర్ హౌస్‌కి సంబంధించిన ప్రాజెక్టు నివేదిక 60 మెగావాట్ల విద్యుచ్ఛక్తి, 207 మిలయను కిలో వాట్ల ఎనర్జీ ఉత్పత్తి చేయడానికి సంకల్పిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాటా క్రింద బలిమెల రిజర్వాయరు నుండి వార్షికంగా విడుదలయ్యే 2,100 క్యూసెక్కుల నీటిలో ఈ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది దీని మొత్తం సవరించిన అంచనా ఖర్చు రూ 1225 00 లక్షలు. ప్రధాన బలిమెల డాము సంయుక్త ప్రాజెక్టుతో పాటు నీరు పొందే నిర్మాణం మళ్లింపు సొరంగంతో సహా పవరు చెన్నెల్ వంటి కొన్ని సివిలు పనులు చేపట్టబడినాయి. పథకం మంజూరు అయిన తరువాత పవరు హౌస్, ఎలెక్ట్రికల్ వర్క్సుకు సంబంధించిన ఇతర సివిలు పనులు చేపట్టబడతాయి 1973-74 వరకు ఈ పథకంపై రూ 97.25 లక్షల మొత్తం ఖర్చుచేయడం జరిగింది. 1974-75 బడ్జెటు అంచనాలో రూ. 40.00 లక్షలు, 1975-76 లో రూ. 25.00 లక్షల మొత్తం సమకూర్చబడింది.

**10. శ్రీశైలం ప్రాజెక్టు.**

ప్రతి యేటా లభ్యమయ్యే నిధులను బట్టి ఈ ప్రాజెక్టుపై పని పురోగమిస్తున్నది. నదీ మళ్ళింపు ఏర్పాట్లతో నదీ గర్భ భాగంలోని లోతు నీటి క్రింద అత్యంత కష్టతరమైన డాము నిర్మాణం దశ పూర్తి అయింది. ఇతరమైన డాము పని ఇప్పుడు శీఘ్ర గతిని సాగుతున్నది. 1974-75 లో ప్రాజెక్టుకు రూ. 11.00 కోట్లు

సమకూర్చడం జరిగింది. 1975 జనవరి మాసాంతం వరకు అయిన ఖర్చు రూ 7 62 కోట్లు. శ్రీశైలం ప్రాజెక్టుకు 1975-76 బడ్జెటు కేటాయింపు రూ. 12 00 కోట్లు ప్రతిపాదించబడింది ఈ మొత్తంలో సివిలు వర్క్సుకు రూ. 7 4 కోట్లు, ఎలక్ట్రికల్ వర్క్సుకు రూ. 4 కోట్లు. భూసేకరణకు రూ 0 6 కోట్లు వినియోగించబడతాయి 1975 జూన్ నాటికి పవర్ హౌస్ త్రవ్వకం పని పూర్తి చేయడం, 1975 సెప్టెంబరు నాటి విద్యుచ్ఛక్తి సొరంగం పూర్తి చేయడం 1975-76 లో ప్రధానమైన లక్ష్యాలుగా ఉన్నాయి.

11. రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు పనులు

(ఎ) కొనసాగింపు పథకాలు :

(i) కొత్తగూడెం థర్మల్ పథకం మూడవ దశ (బి. స్టేషను) :

మొదటి దశ, రెండవ దశ కొనసాగింపుగా కొత్తగూడెం వద్ద ఒక్కొక్కటి 110 మెగావాట్ల శక్తిగల రెండు థర్మల్ సెట్ల స్థాపనకు ఈ పథకం సంకల్పిస్తున్నది పథకం సవరించబడుతున్నది. రూ. 5166 లక్షలకు పైగా ఖర్చు కాగలదని ఆశించబడుతున్నది. 1974 ఆగస్టులో మొదటి సెట్టు, 1974 డిసెంబరుకు రెండవ సెట్టు పని చేయడం ప్రారంభించాయి. 1974 మార్చి చివరకు అయిన ఖర్చు రూ.4588.95 లక్షలు మిగులు పనులకు గాను 1974-75 సవరించిన అంచనాలలో రూ. 325.00 లక్షలు, 1975-76 బడ్జెటు అంచనాలలో రూ. 80.00 లక్షలు కేటాయించబడినాయి.

(ii) దిగువ శీలేరు జలవిద్యుత్ పథకం :

ఈ పథకం 100 మెగావాట్ల శక్తిగల 4 సెట్ల స్థాపనను ఉద్దేశిస్తున్నది. మొదటి, రెండవ యూనిట్లు రష్యానుంచి దిగుమతి అయ్యాయి. మూడవ నాల్గవ యూనిట్లు మెస్సర్స్ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ కు ఉత్తరువు చేయబడినాయి. ఈ పథకం సవరించబడుతున్నది. దీనికి రూ 9550 00 లక్షలు ఖర్చు కాగలదని ఆశించబడుతున్నది. సివిలు పనులు అనగా డాము, సాడిలు డైకు నీరు పొందే నిర్మాణం, పవర్ కెనాల్, ఫోర్ బే-డాము మున్నగునవి పురోగతిలో ఉన్నాయి. హెడ్రేస్ టన్నెల్ దాదాపు పూర్తి అయింది. 1, 2 యూనిట్లకు పరికరాలన్నీ అందాయి. 1, 2 నెంబర్ల యూనిట్లు స్థాపన చేపట్టబడింది. మొదటి యూనిటు 1975 ఆగస్టులో పని చేయడం ప్రారంభించగలదని ఆశించబడుతున్నది. 1974 మార్చి ఆఖరునాటికి ఖర్చు రూ. 4,126 20 లక్షలు, 1974-75 సవరించిన అంచనాలో రూ. 1,590.00 లక్షలు, 1975-76 బడ్జెటు అంచనాలో రూ. 1,400.00 లక్షలు కేటాయింపు చేయబడింది.

(బి) క్రొత్త పథకాలు :

(1) కొత్తగూడెం థర్మల్ పథకం, నాల్గవ దశ (బి కేంద్రం విస్తరణ) :

ఇటీవల పనిచేయడం ప్రారంభించిన కొత్తగూడెం మూడవ దశ లేక 'బి' స్టేషనుకు విస్తరణగా ఒక్కొక్కటి 110 మెగావాట్ల శక్తిగల రెండు యూనిట్లు స్థాపనకు ఈ పథకం సంకల్పిస్తున్నది. ఇప్పుడు అంచనా వేసిన పథకం ఖర్చు

రూ. 5,951.35 లక్షలు 1973-74 లో రెండు నెంబర్ల జనరేటరు సెట్లు, ఇన్స్ట్రుమెంటేషను మున్నగు వాటిని సరఫరా చేసేందుకు 1973-74 లో 10% అడ్వాన్సుగా చెల్లింపు చేయడం జరిగింది మొదటి యూనిటు 1976 సంవత్సరాంతానికి రెండవ యూనిటు 1977 సంవత్సరం మొదటి భాగంలోను పనిచేయడం ప్రారంభించగలదని ఆశించబడుతున్నది సివిలు, విద్యుచ్ఛక్తి పనులకుగాను 1974-75 కు రూ. 400 00 లక్షలు, 1975-76 బడ్జెటు అంచనాలో రూ 850.00 లక్షలు కేటాయించబడినాయి.

(ii) విజయవాడ థర్మల్ పథకం .

హైదరాబాదు-విజయవాడ రోడ్డులో విజయవాడ నుండి సుమారు 10 మైళ్ల దూరంలో ఇబ్రహీంపట్నం సమీపానగల స్థలంలో రెండు 210 మెగావాట్ల థర్మల్ యూనిట్ల స్థాపనకు ఈ పథకం సంకల్పిస్తున్నది విద్యుచ్ఛక్తి స్టేషనుకు ఫీడ్ కూలింగ్ నీటిని సరఫరా చేసేందుకు బ్యారేజి రిజర్వాయరు వినియోగించబడుతుంది. మంజూరైన అంచనా వ్యయం రూ 7,690.00 లక్షలు. ముందు చర్యగా ఒక సెట్టు, ఇన్స్ట్రుమెంటేషను మున్నగువాటిని సరఫరా చేసేందుకు 10% అడ్వాన్సు చెల్లింపునకుగాను 1973-74 లో రూ 230.60 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. రెండవ సెట్టుకోసం 1974-75 లో మెస్సర్స్ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ వారికి అడ్వాన్సుగా రూ. 260 00 లక్షల మొత్తం చెల్లించడము జరిగింది. అత్యవసరమైన సివిలు పనులు అమలుకు చేపట్టబడినాయి 1974-75 సవరించిన అంచనాలలో రూ 360 00 లక్షలు 1975-76 బడ్జెటు అంచనాలలో రూ 150 00 లక్షలు కేటాయింపు చేయబడినాయి.

(iii) నాగార్జున సాగర్ డాము జల విద్యుత్ పథకము.

సాగు అవసరాల కోసం దిగువ ప్రాంతానికి విడుదల అయ్యే నీటిని వినియోగించుకోవడం ద్వారా విద్యుత్ ఉత్పత్తికి నాగార్జునసాగరు డాము పాద భాగం వద్ద ఏర్పాటుచేయబడిన 110 మెగావాట్ల సెట్టు స్థాపనకు ఈ పథకం సంకల్పిస్తుంది ప్రస్తుతం అంచనా వేసిన ఖర్చు రూ 1552.00 లక్షలు. సామాగ్రి సరఫరా కోసం అడ్వాన్సు క్రింద 10 శాతం చెల్లించడానికి సివిలుపనులకుగాను 1974-75 సవరించిన అంచనాలో రూ 160 00 లక్షల మొత్తం కేటాయించబడింది ఈ సెట్టు అమకున్న 1978-79 దానికంటే ముందుగా పనిచేయడం ప్రారంభించగలదని ఆశించబడుతున్నది. 1975-76 బడ్జెటు అంచనాలో రూ. 300 00 లక్షలు కేటాయించబడింది

(iv) ఎగువ సీలేరు విస్తరణలు

విశాఖపట్నం జిల్లాలో ఇప్పుడున్న ఎగువ సీలేరు పవరుహౌసుకు విస్తరణగా 60 మెగావాట్ల శక్తిగల రెండు హైడల్ యూనిట్లను నెలకొల్పడానికి ఈ పథకం సంకల్పిస్తున్నది ఈ పథకానికి మంజూరయిన అంచనా వ్యయం రూ. 1197.87 లక్షలు కాగా 1975-76 లో దీనికోసం ఏమీ కేటాయించబడలేదు. 1974-75

బడ్జెటు అంచనాలో కేటాయింపు ఏమీ జరగలేదు. అయితే హారిద్వార్ లోని మెస్సర్స్ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడువారికి సామాగ్రికొరకు ఉత్తరవు చేయడం కోసం అడ్వాన్సుగా పాక్షిక చెల్లింపుగా 1974-75 సవరించిన అంచనాలో రూ 75 00 లక్షల అదనపు సహాయం కేటాయించబడింది

12 కొత్త ప్రాజెక్టు పరిశీలన :

హైడల్ విద్యుత్ ఉత్పత్తి కోసం అత్యంత అనుకూలంగాను గిట్టుబాటుగాను ఉన్న స్థలాలను ఎంపిక చేయడం కోసం జల ఎనర్జుగల పెక్కు హైడల్ స్థలాలలో పరిశీలనలు జరుగుతున్నాయి. ఈ దర్యాప్తు పని 1-11-1974 నుండి విద్యుచ్ఛక్తి మండలికి అప్పగించబడింది ఈ క్రింది పథకాల జేర్రి పరిశీలనలు పూర్తి కావస్తున్నాయి .

| | | |
|---|---|---|
| 1 | తుంగభద్ర ఎగువ కాల్వ జలవిద్యుత్ పథకం ... | అనంతపురం జిల్లా |
| 2 | కుంతల జల విద్యుత్ పథకం ... | ఆదిలాబాదు జిల్లా |
| 3 | పోచంపాడు జల విద్యుత్ పథకం | నిజామాబాదు జిల్లా |
| 4 | ఎగువ కృష్ణా జల విద్యుత్ పథకం .. | మహబూబ్ నగర్ జిల్లా |
| 5. | ప్రాణహిత జలవిద్యుత్ పథకం ... | ఆదిలాబాదు జిల్లా |
| 6 | సింగారెడ్డి జల విద్యుత్ పథకం .. | ఖమ్మం జిల్లా |
| 7. | పులిచింతల జల విద్యుత్ పథకం . | కృష్ణా జిల్లా |
| 8. | కె సి. కాల్వ జలవిద్యుత్ పథకం ... | కర్నూలు జిల్లా |

ఇంచంపల్లి జలవిద్యుత్ పథకానికి సంబంధించి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ లలో నీటి ముంపునకు గురిఅయ్యే ప్రాంతాలను తెలుసుకోవడానికి తీరప్రాంతపు సర్వేలవంటి తదుపరి పరిశీలనలు జరుగుతున్నాయి. దిగువ గోదావరి జల విద్యుత్ పథకం దర్యాప్తు ఇటీవలే చేపట్టబడి, కొనసాగుతున్నది. 1974-75 సవరించిన అంచనాలో రూ 15 00 లక్షలు, 1975-76 బడ్జెటు అంచనాలో రూ. 10 00 లక్షలు కేటాయించబడ్డాయి.

13. ట్రాన్సుమిషను పథకాలు :

ఉత్పాదనలో సమానాభివృద్ధి సాధించవలసిన అవసరం ఉన్నదని నేను ఇదివరకే మనవిచేసి వున్నాను. ఉత్పాదనశక్తి లభ్యత విషయంలో నేకాక, సక్రమంగాను, తగిన వోల్టేజితోను విద్యుచ్ఛక్తి ట్రాన్సుమిషను జరిగే విషయంలో కూడ, వినియోగదారుకు ఆసక్తి వుంటుంది. లైను నష్టాలను సాధ్యమైనంతవరకు తగ్గిస్తూ, వినియోగదార్లకు సక్రమమైన సరఫరా కలిగించే నిమిత్తం ట్రాన్సుమిషను ఏర్పాటును పటిష్ఠం చేయాలి. ఇరుగు పొరుగు రాష్ట్రాలతో కలిపిన పటిష్ఠమైన ట్రాన్సుమిషను ఏర్పాటు పెంపొందించడం వల్ల అవసర సమయాలలో భారీ మొత్తంలో విద్యుచ్ఛక్తి మార్పిడికి వీలుకలుగుతుంది. అంతేకాక ఈ రంగంలో సామర్థ్యం పెరుగుతుంది. ఖర్చులు తగ్గుతాయి. ఉత్పత్తి అయిన విదుచ్ఛక్తిని వాడకం కేంద్రాలకు పంపేందుకు వీలుగా ట్రాన్సుమిషను ఏర్పాటు అభివృద్ధిని

ఉత్పాదన శక్తి పెంపుదలతో జోడించవలసి ఉంటుంది. 1967 వరకు ట్రాన్సుమిషను వ్యవస్థ ప్రధానంగా మాచ్ ఖండ్ నుండి నెల్లూరు వరకుగల 132 కె. వి లైనుతో కూడివుండేది ఎగువసీలేరు, దిగువ సీలేరు, కొత్తగూడెం థర్మల్ స్టేషను, నాగార్జున సాగర్, శ్రీశైలం విద్యుదుత్పాదన కేంద్రాలను కలిపే 220 కె వి. డబుల్ సర్క్యూట్ లైను పూర్తి చేయబడింది. ఈ లైను ఉత్తరాన విశాఖపట్నం జిల్లాలోని గాజువాక వద్ద మాచ్ ఖండ్ వ్యవస్థకు, దక్షిణాన కడప మీదుగా తమిళనాడుకు కలపబడింది. దరిమిలా అనేక క్రొత్త ట్రాన్సు మిషను లైన్లు, ఉదాహరణకు, కొత్తగూడెం—గుణదల (విజయవాడ), కొత్తగూడెం - హైదరాబాదు (రెడూ 200 కె వి. లైన్లే) కలపబడ్డాయి వినియోగదార్లకు సరఫరా మెరుగుపరచే నిమిత్తం పెక్కు 132/133 కె వి. సబు స్టేషన్లు, 33/11 కె. వి. సబుస్టేషన్లలను స్థాపించాలని సంకల్పించడం జరిగింది 1973-74 సంవత్సరంలో, రూ 21 03 లక్షల మొత్తం వ్యయ పరచబడింది, 1974-75 సవరించిన అంచనాలో రూ. 37 00 లక్షలు కేటాయించి బడ్డాయి ఇతర పనులకు బదిలీ చేసిన వస్తువులు, సాధన సామగ్రిపై ఖాతా సర్దుబాటు రూపంలో క్రెడిట్ల నిమిత్తం రూ (-) 11.00 లక్షల మైనస్ కేటాయింపు తప్ప 1975-76 లో ఎట్టి కేటాయింపు చేయలేదు.

## 14. శ్రీశైలం ట్రాన్సుమిషను పథకం

ఈ పథకం క్రింద నాగార్జునసాగర్ -శ్రీశైలం శ్రీశైలం-కడప వంటి ముఖ్యమైన 220 కె వి. ట్రాన్సుమిషను లైన్లు చేర్చబడినాయి. ఈ రెండు లైన్లు ఇదివరకే పనిచేయడం ప్రారంభించాయి 1974-75 సవరించిన అంచనాలో రూ 11 00 లక్షలు, 1975-76 బడ్జెటు అంచనాలో రూ 30 00 లక్షలు కేటాయించడం జరిగింది.

## 15. నాలుగవ ప్రణాళిక ట్రాన్సుమిషను పథకం, రైల్వే విద్యుదీకరణ

నాలుగవ ప్రణాళికలోని ట్రాన్సుమిషను పథకం, రైల్వే విద్యుదీకరణ రెండు వేర్వేరు పథకాలు. ఉత్పాదక శక్తి, కనెక్షను లోడుకు అనుగుణంగా గ్రిడ్‌ను పటిష్ఠవంతం చేయడానికిగాను అవసరమైన ట్రంకు ట్రాన్సుమిషన్ లైన్లు, మేజర్ సబ్ స్టేషనులు ఇతర సంబంధితపనుల నిర్మాణానికి ట్రాన్సుమిషను పథకం ఉద్దేశిస్తున్నది

కొత్తగూడెం — హైదరాబాదు 220 కె వి. లైను ఛార్జి అయింది. దిగువ సీలేరు — బొమ్మూరు, విజయవాడ — నెల్లూరు లైన్ల పనులు జరుగుతున్నాయి

గుత్తి — అదోని, కొత్తగూడెం — ఖమ్మం, నెల్లూరు — గూడూరు — సూళ్లూరుపేట, రామచంద్రపురం — సదాశివపేట, రామగుండం — కరీంనగర్, కన్నమోలు — పామర్రు, కర్నూలు — పాణ్యాం 132 కె వి. లైన్ల పనులు సాగుతున్నాయి. నెల్లూరు — సూళ్లూరుపేట లైను శ్రీహరికోటలోని అంతరిక్ష

పరిశోధన కేంద్రానికి విద్యుచ్ఛక్తి సరఫరాకు ఉద్దేశించబడింది. 1974-75 సవరించిన అంచనాలో రూ. 572.00 లక్షలు, 1975-76 బడ్జెటు అంచనాలో రూ. 711.00 లక్షలు కేటాయించబడ్డాయి

16. రైల్వే విద్యుద్దీకరణ :

విజయవాడ – మద్రాసు మార్గం. వాల్తేరు — కిరండల్ లైను విద్యుద్దీకరించడానికి ప్రత్యేక నిధుల కోసం భారత ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. వారి నిర్ణయం అందవలసి వున్నది. 1975-76 బడ్జెటు అంచనాలో రూ. 10.00 లక్షల నామ మాత్రం కేటాయింపు చేయబడింది.

17. కేంద్ర ప్రతిపాదిత పథకాలు :

రూ 254 లక్షల ఖర్చు కాగలదని అంచనా వేసిన నెల్లూరు - ఎన్నూరు 220 కె వి లైను నిర్మాణాన్ని ప్రణాళిక సంఘం ఇదివరకే ఆమోదించింది ఈ అంచనాలో ఆంధ్ర ప్రదేశ్ వాటా రూ 183 00 లక్షలు, తమిళనాడు వాటా రూ 71 00 లక్షలు ఈ లైను పూర్తయినపుడు, అది ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు మధ్య పరస్పర ప్రయోజనాలకు విద్యుచ్ఛక్తి మార్పిడి చేసుకొనే సౌకర్యం కలుగజేస్తుంది

ఇప్పుడు రూ 148 50 లక్షలు ఖర్చు కాగలదని అంచనా వేసిన హంపి, గుత్తిల మధ్య 220 కె వి. లైను కార్యక్రమం కూడ రూపొందించబడింది ఈ పథకానికి ప్రణాళిక సంఘం ఆమోదం లభించింది. ఇది ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల మధ్య విద్యుచ్ఛక్తి మార్పిడికి వీలుకలిగిస్తున్నది.

18. ఐదవ ప్రణాళిక ట్రాన్స్మిషను పథకం :

ఈ పథకానికి ప్రణాళిక సంఘం ఆమోదం రావలసివున్నది. ముందు చర్య నిమిత్తం 1975-76 బడ్జెటు అంచనాలో రూ. 10.00 లక్షలు నామ మాత్రంగా కేటాయించబడ్డాయి.

19. పంపిణీ, గ్రామాల విద్యుద్దీకరణ :

గ్రామీణ విద్యుద్దీకరణకు తగిన ప్రాధాన్యత ఇవ్వబడింది. రాష్ట్రంలోని మొత్తం 27,807 పట్టణాలు, గ్రామాలలోను 1974 మార్చి 31 నాటికి రాష్ట్రంలో 10.485 గ్రామాలు, పట్టణాలు విద్యుద్దీకరించబడ్డాయి. వీటి శాతం 38.4.

20. 31-3-74 వరకు మొత్తం 2.6 లక్షల వ్యవసాయ సర్వీసులు విడుదల అయ్యాయి. నాల్గవ ప్రణాళిక కాలంలో 1.4 లక్షల కంటె హెచ్చు వ్యవసాయ సర్వీసులను విడుదలయ్యాయి ఇది అయిదేళ్ళ కాలము ప్రారంభం నాటికి వున్న వ్యవసాయ పంపు సెట్ల సంఖ్యకు సమానం.

21. ఇదివరకే విద్యుద్దీకరించబడిన గ్రామాలలోని హరిజనవాడలను విద్యుద్దీకరించడానికి ప్రత్యేక కృషి జరుగుతున్నది. రూ. 66.25 లక్షల వ్యయంతో

కూడిన, 1391 హరిజన వాడలకు వర్తించే పథకాలు మంజూరు చేయబడ్డాయి. అవి అమలు చేయబడుతున్నాయి

22. అయిదవ పంచవర్ష ప్రణాళికలో కనీస అవసరాల కార్యక్రమం క్రింద రూ 5.00 కోట్ల వ్యయంకాగల 480 ఆదివాసీ గ్రామాల విద్యుద్దీకరణను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది నిధులు గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థ ద్వారా కేటాయించబడ్డాయి దాదాపు అన్ని ప్రాంతాలలోని పథకాలకు తుదిరూప మీయబడింది అవి మంజూరు దశలో ఉన్నాయి. రంపచోడవరం, అశ్వారావు పేటలో రెండు పథకాలు ఇదివరకే చేపట్టబడ్డాయి

23. ముఖ్యంగా గ్రామీణ విద్యుద్దీకరణ సంస్థ ఇచ్చే రెండు క్రొత్త తరహా ఋణాలు అంటే-కనీస అవసరాల కార్యక్రమం ప్రాంతాలలో గ్రామీణ విద్యుద్దీకరణ ప్రాజెక్టులకు 30 సంవత్సరాల ఋణం, వ్యవసాయ అభివృద్ధికి అవకాశాలున్న ప్రాంతాలకు వర్తించే ప్రాజెక్టులకు అడ్వాన్సు ఋణం-వినియోగించుకోవడం జరిగింది దాదాపు రూ 28.00 కోట్లు ఖర్చు కాగల సుమారు 2500 గ్రామాలకు, 300 లకు పైబడి శివారులకు వర్తించే 71 పథకాలను ఇంతవరకు మంజూరు చేయడం జరిగింది, వాటిలో 847 గ్రామాలు, 84 శివార్లు ఇదివరకే విద్యుద్దీకరించ బడినాయి.

24 1974–75 లో 380 గ్రామాలను విద్యుద్దీకరించాలని, 8,000 వ్యవసాయ పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని సంకల్పించబడింది 1974 డిసెంబరు నాటికి 88 గ్రామాలు విద్యుద్దీకరించబడినాయి. 9,437 వ్యవసాయ పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి సమకూర్చబడింది

25. కరీంనగర్ జిల్లాలో స్థాపించిన సిరిసిళ్ళ గ్రామీణ విద్యుత్ సహకార సంఘం బాగానే పని చేస్తున్నది మరో రెండు గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలు ఒకటి అనకాపల్లిలోను, మరొకటి రాయచోటిలోను స్థాపించడం జరిగింది

26. గత కొద్ది సంవత్సరాల్లోను గ్రామీణ విద్యుద్దీకరణ అధికంగా జరుగుతున్నది. అందుచేత నిధుల కొరత మూలంగా వ్యవస్థ అభివృద్ధి పనులు వెనుకబడినాయి. అందువల్ల ఎక్కువగా ఈ పనుల కొరకు భారత ప్రభుత్వం మంజూరు చేసిన ప్రత్యేక సహాయ నిధులను వినియోగించాలని విద్యుచ్ఛక్తి బోర్డు సంకల్పించింది.

27. ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు ఋణాలు :— 1974–75 లో రాష్ట్ర ప్రభుత్వం రూ. 6.83 కోట్ల మేరకు ఋణాలు విడుదల చేసింది. ఆరు సూత్రాల పథకం క్రింద కేంద్ర సహాయం రూ. 2.98 కోట్లకు ఇది అదనం,

28 ఆంధ్ర ప్రదేశ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు నిర్వహణ: బోర్డు సాధించిన ఫలితాల తులనాత్మక వివరణ ఈ క్రింద ఇవ్వడమైనది:

| | సాధించిన ఫలితాలు | | 1975–76 |
|---|---|---|---|
| | 1973-74 వాస్తవాలు | 1974-75 ప్రాథమికాలు | లక్ష్యాలు |
| పంపిన యూనిట్లు (మిలియన్లు) | 3836 | 3687 | 4129 |
| అమ్మిన యూనిట్లు (మిలియను) | 2479 | 2656 | 3140 |
| రెవిన్యూ రాబడులు (రూ. కోట్లలో) | 56 70 | 60.00 | 69.34 |
| నిర్వహణ ఖర్చులు (రూ. కోట్లలో) తరుగుదల, రిజర్వు నిధి, సాధారణ రిజర్వుతో సహా, వడ్డీ మినహా | 46 37 | 56 01 | 60 42 |
| పెట్టుబడి వ్యయం (ప్రణాళిక) (రూ. కోట్లలో) | 39.33 | 43.04 | 41.75 |
| స్థాపిత శక్తి (మె. వా) | 667 9 | 767 | 958 |
| విద్యుద్దీకరించిన గ్రామాలు (సంఖ్య) | 415 | 830 | 360 |
| కనెక్టు చేసిన సర్వీసులు (సంఖ్య) | 96,980 | 55,000 | 50,000 |
| కనెక్టు చేసిన వ్యవసాయ సర్వీసులు (సంఖ్య) | 25,824 | 11,000 | 6,000 |
| సగటు పెట్టుబడిపై ఆదాయపు రేటు (శాతం) | 6.4 | 5 4 | 4.6 |

## ముగింపు

విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు సంబంధించి గతంలో క్రమాధికంగా అభివృద్ధి జరిగింది భవిష్యత్తు ఆశాజనకంగా వున్నది. అయినప్పటికీ మరొక సంగతి గమనించవలసి వుంటుంది. ఆరగాణి ప్రాంతంలో ఈ సంవత్సరం ఋతు పవనాలు విఫలమైనాయి, తత్కారణంగా హైడల్ రిజర్వాయర్లలో నీటి మట్టాలు బాగా పడిపోయాయి. మొత్తం గ్రిడ్ సామర్థ్యం ఎక్కువగా తగ్గిపోయింది. మాచ్‌ఖండ్ రిజర్వాయరులో ప్రస్తుతం వున్న నిల్వ 5.5 శత కోటి ఘనపుటడుగులు. ఇదే కాలంలో పోయిన సంవత్సరం నిల్వ 9.00 శత కోటి ఘనపుటడుగులు. క్రొత్తగా ప్రారంభించిన కొత్తగూడెం 'బి' స్టేషను రెండు యూనిట్లు స్థిరపడినపుడు పరిస్థితి తప్పక మెరుగు పడుతుంది. అప్పటివరకు విద్యుచ్ఛక్తి పరిస్థితి ఎక్కువ అనుకూలంగా వుండదు. అయితే ముఖ్యమైన పరిశ్రమలు, వ్యవసాయ ఉత్పత్తి దెబ్బతినకుండా చూడటానికి అన్ని చర్యలు తీసుకోబడతాయి. ప్రస్తుతం వ్యవసాయ వినియోగదార్లకు విద్యుచ్ఛక్తిలో ఎట్టి కోత లేదు. విద్యుచ్ఛక్తిని సమంగా అందజేసేందుకు సరియైన పంపిణీ పద్ధతిని ప్రవేశ పెట్టవలసి ఉన్నది. ఈ విషయమైన విద్యుచ్ఛక్తి బోర్డు, రాష్ట్రమంతటాగల వ్యవసాయ వినియోగదార్లకు ఒక విజ్ఞప్తి చేసింది. ఈ పద్ధతిని అనుసరించినట్లయితే తప్పని సరిగా వ్యవసాయదార్లకు స్వల్పంగా అసౌకర్యం కలిగినప్పటికీ

దాని మూలంగా ప్రతి వ్యవసాయ వినియోగదారుకు సరైన వోల్టేజిలో కావలసిన మేరకు విద్యుచ్ఛక్తి లభిస్తుంది అప్పుడు లోడ్ తగ్గించవలసిన అవసరం ఉండదు. రోస్టరు షెడ్యూలు తయారుచేయటంలో క్షేత్ర అధికారులు సాధ్యమైనంతవరకు నీళ్లు పెట్టే గంటలు, పంటల రకాలు మొదలైన స్థానిక పరిస్థితులను దృష్టిలో వుంచుకుంటారు.

పెట్టుబడి, సాధన సామగ్రి, వేతనాలు, ఇంధనం ఖర్చులు పెరిగిపోతున్న విషయాన్ని ఉదహరించకుండా విద్యుచ్ఛక్తి పథకం గురించి ఎట్టి పరిశీలన పూర్తి కానేరదు. క్రొత్త ప్లాంటు నెలకొల్పడానికై లభ్యమయ్యే వనరులతో వేతనాలకు ఇంధనానికి ఎక్కువ వ్యయమవుతున్నది అంతేగాక మూల ధనం, వ్యయం పెరిగిపోవడంతో మరింత ఎక్కువ వనరులు అవసరమవుతున్నాయి.

గతంలో జరిగిన అభివృద్ధి ప్రోత్సాహకరంగా వున్నది ముమ్ముందు అవిరళ కృషి జరపడానికి మనం కృత నిశ్చయులమై ఉన్నాం. తద్వారా భవిష్యత్తు ఉజ్వలంగా వుండగలదని మనం గట్టిగా విశ్వసించవచ్చును.

ధన్యవాదాలు !

జి. రాజారాం,
విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి.

## Policy Statement on the Demands for Minor Irrigation Grants 1975-76

## Demand No. XXXV-MINOR IRRIGATION

Mr. Speaker, Sir, I move that the House be pleased to grant a sum not exceeding Rs 12,30,54,000/- against the Demand No. XXXV Minor Irrigation.

Before proceeding to outline the financial expenditure incurred during the current year, the physical benefits attained, the outlay proposed for the ensuing fiscal year and the irrigation potential planned to be created, I should like to well in brief on some salient general aspects of Minor Irrigation,

As Honourable Members are aware, Minor Irrigation is the only hope for irrigation facilities to the chronically drought affected areas and other upland areas. The gulf between irrigation and dry zones can be reduced only by vigorous improvement of minor irrigation facilities in the dry areas. The perspective of Minor Irrigation, with its wider geographical base, is thus not confined only to the objective of increasing farm production but encompasses within itself broader goals of reducing regional and social disparities. And from the economic standpoint, it has the merit of being quick-yielding. Also Minor Irrigation programmes have the least potential for disturbance

of ecological balance unlike huge reservoirs, which though they may make barren areas green, could in some cases have consequential ecological disturbances in other areas

Despite these advantageous factors, Minor Irrigation sector has, however, remained the 'weaker section' of the total Irrigation sector. Many schemes hopefully launched years ago have been stalling owing to paucity of funds. The gravity of the problem could be gauged by the fact that the spill-over requirement of the schemes taken up during the IV Plan under normal Irrigation programme is a little over Rs,7.5 crores, whilst the commitments on schemes taken up under special programmes run to another Rs 3.75 crores. A new hope has now drawned with the sizeable grants from the Six Point Formula Central Aid and assistance under the Drought prone Areas Programme. Under the former, estimating from the current year's allocation, the total outlay during the V Plan period might be Rs. 17 crores, and under the Drought Prone Areas Programme the proposed investment during the V Plan is Rs 9.3 crores. These are in addition to the normal plan outlay of Rs 16 crores indicated, The Government are gearing up the technical and administrative machinery to rise to the occasion and utilise this substantial aggregate amount fruitfully and in time. For instance, a little over 900 works including spill-over works with an estimated outlay of Rs. 14 crores, has been approved under the Six Point Formula Assistance, which would stand completed at the end of the V Plan.

I would now proceed to outline the expenditure particulars and physical benefits. The Annual Plan ceiling for Minor Irrigation for 1974-75 has been fixed at Rs 218.50 lakhs. This is in addition to an amount of Rs, 56 59 lakhs provided under the Special Telangana Development Scheme and Rs. 331.66 lakhs under the Central Assistance Programme. The details are as follows:

| | 1974-75 (Rs. in lakhs) |
|---|---|
| 1. Normal Plan Schemes: | |
| (i) Minor Irrigation Schemes .. | 131.90 |
| (ii) Minor Irrigation Schemes in Tribal Areas | 10 00 |
| (iii) Lift Irrigation Schemes | 9.10 |
| (iv) Tubewell Programme | 13.50 |
| (v) Investigation of Minor Irrigation Schemes | 54.00 |
| Total: | 218.50 |

| | 1974-75 (Rs. in lakhs) |
|---|---|
| II Special Provisions | |
| (i) Telangana Development Programme | 56.59 |
| (ii) Special Central Assistance — | |
| a) Coastal Andhra | 97 31 |
| b) Rayalaseema | 67 54 |
| c) Telangana | 166 81 |
| Total | 331 66 |

In drought affected area, irrigation works are undertaken to ameliorate recurrent wide-spread sufferings and to insure against frequent failure of crops Special emphasis has therefore, been laid on executing Minor Irrigation Works under the special Drought Prone Areas Programme, sponsored by the Government of India This programme has been taken up in the districts of Ananthapur, Kurnool, Cuddapah, Chittoor, Mahboobnagar, three taluks of Prakasam district and one taluk of Nalgonda district During 1974-75, an amount of Rs 75 7 lakhs has been provided for execution of Minor Irrigation schemes in these areas

Against the provisions made, expenditure incurred till the end of December, 1974 was Rs 145 36 lakhs under normal Plan, Rs. 30 59 lakhs under Special Telangana Development Scheme and Rs 20 23 lakhs under Drought Prone Areas Programme Initial release of funds under the Six Point Formula Assistance was made by mid-December, and by the end of the month an expenditure of nearly Rs 20 lakhs was alreedy incurred The details of expend ture are as follows

| | Expenditure incurred till the end of December 1974 (Rs. in lakhs) |
|---|---|
| 1) Normal Plan provision | |
| i) Minor Irrigation schemes in Ordinary areas | 101.00 |
| ii) Minor Irrigation schemes in Tribalareas | 4 75 |
| iii) Lift Irrigation schemes | 4.31 |
| iv) Tubwell Progomme | 3 50 |
| v) Investigation of Minor Irrigation schemes | 31 80 |
| Total .. | 145 36 |

| | | Expenditure incurred till the end of December, 1974. (Rs. in lakhs) |
|---|---|---|
| 2) Special Development Schemes | | |
| a) Telangana Development Programme | | 30.59 |
| b) Drought Prone Areas Programme | | |
| Anantapur | | 1.76 |
| Kurnool | | 0.58 |
| Cuddapah | | 11.43 |
| Chittoor | | 2.07 |
| Prakasam | | 3.59 |
| Mahbubnagar | | 0.80 |
| Nalgonda | | |
| | Total .. | 20.23 |
| c) Six Point Formula Assistance | | |
| Coastal Andhra | | 10.59 |
| Rayalaseema | | 2.52 |
| Telangana | | 6.69 |
| | Total . | 19.80 |

The working season has just commenced and there is every hope that the allocations made would be fully expended by the close of the financial year.

It is anticipated that a new potential of 38,000 acres would be created during 1974-75, besides stabilisation of an ayacut of 24,000 acres. Against this, 15,000 acres had come under irrigation by the end of June, 1974 and about 18.000 acres of existing ayacut stabilised

Progamme for 1975-76:

The proposed normal Plan outlay for the ensuing financial year is Rs 210 lakhs. Besides, a financial investment of Rs. 361 66 lakhs has been envisaged under Special Central Assistance Programme The details are as follows:

| | | (Rs. in lakhs) |
|---|---|---|
| 1) Normal Plan Provision: | | |
| i) Minor Irrigation Schemes | | 125.00 |
| ii) Minor Irrigation Schemes in tribal areas | | 10.00 |
| iii) Lift Irrigation Schemes | | 10,00 |
| iv) Tubewell Programme | | 5,00 |
| v) Investigation of Minor Irrigation Schemes | | 60.00 |
| | Total . | 210.00 |
| 2) Special Central Assistance Programme. | | |
| i) Coastal Andhra | | 99.43 |
| ii) Rayalaseema | | 75.84 |
| iii) Telangana | | 186.39 |
| | Total.. | 361 66 |

The provision of Rs 10 lakhs made for tribal areas is intended for execution of Minor Irrigation schemes in tribal areas of Srikakulam, Visakhapatnam. East Godavari West Godavari districts of Coastal Andhra Pradesh, Warangal Khammam and Adilabad districts of Telangana.

The outlay under Drought Prone areas Programme for Minor Irrigation is yet to be indicated by the Government of India.

Utilising provisions under all the three heads, about 86,000 acres is sought to be brought under irrigation afresh by the end of June, 1975, in addition to benefitting an existing ayacut of about 55,000 acres The details are as follows

Physical achievements anticipated under Minor Irrigation Scheme by the end of June, 1975

| | in acras | | |
|---|---|---|---|
| | New acreage | Stabilisation of existing ayacut | Total |
| Normal Programme | 31,000 | 25,000 | 56,000 |
| Drought Prone Area Programme | 9,000 | 1,000 | 10,000 |
| Central Assistance Programme | 46,000 | 29,000 | 75,000 |
| Total | 86,000 | 55,000 | 1,41,000 |

Tubewells Programme.

A programme of rapid ground water survey through exploratory drilling and testing has been taken up by the State Government in collaboration with Central Ground Water Board Adequate data regarding the existing wells, tubewells and bore wells, their design, yield and location, safe speacing of tube-wells, chemical quality of ground water and the like can be collected With this end in view a pilot scheme of construction of 88 exploratory tube wells in delta areas of Krishna and Godavari and adjoining upland areas in the districts of Guntur, Krishna. Nellore, West Godavari and East Godavari was sanctioned at a total estimated cost of Rs 57 lakhs Eighty eight tubewells were constructed of which 41 were considered successful

Another scheme of construction of 20 exploratory tubewells in Srikakulam and Visakhapatnam districts has been sanctioned at a cost of Rs. 14 10 lakhs for construction of ten exploratory tubewells in each district. Work commenced on 1st october 1973 The expenditure during 1974-75 on this programme is Rs 10 lakhs A provision of Rs. 5.00 lakhs has been made for 1975-76.

Conclusion

As I stated earlier, the Government attach very great importance to the timely and proper execution of Minor Irrigation Scheme I should like to mention here one or two areas that have to be strengthened with a view to achieving this end There can be no two opinions that sound investigation is a prerequisite to the execution of a sound irrigation project Investigation work, though it demands technicians with high academic calibre and the desired aptitude, it is a hard and arduous job, which denies creature comforts and basic facilities that are available to engineers working in the executive branch. With a view to attracting good talent this important field of work, it is necessary that some appropriate form of incentive be provided.

Greater attention has also to be paid to the collection, collation and publication of irrigation statistics

The question of inservice training for irrigation engineers is also of crucial importance The irrigation engineer is basically a specialist in hydraulics and structural engineering. But the fulfilment of the aims of irrigation' namely getting the maximum "food and fibre" from land, requires knowledge of diverse subjects like soil moisture, crop-water relationships, water application and management, use of manures and fertilizers, water-logging and drainage and the like No doubt, our engineers get practical knowledge of these whilst on the job, but this cannot be a substitute for a systematic inservice training and refresher course. Some thought requires to be given to this urgently.

In the matter of execution, we have to face many bottle-necks beyond the control of the excuting agency like land acquisition hurdles, scarcity ef construction material and delay in procurement of equipment and spares Mesaures are being worked out to minimise the time-lag caused by these. As for proverbial administrative delays and unimaginativeness, many are guilty and none is entirely blameless. A close review of financial and administrative procedure governing sanction of estimates and the implementation phase has been made, and all possible steps are being taken to see that the shadow of red tape does not fall between "the conception and the creation'.

Thank you.

A. Venkata Reddy

Minister for Minor Irrigation

## డిమాండు నెం. XXXV–1975–76
## చిన్నతరహా నీటిపారుదల పై వివరణ

సభాపతి మహాశయా,

డిమాండు నెం XXXV చిన్నతరహా నీటిపారుదల క్రింద రూపాయలు 12,30,54,000లకు మించని మొత్తాన్ని మంజూరు చేయవలసిందిగా సభవారిని కోరుతున్నాను

ప్రస్తుత సంవత్సరంలో ఖర్చుచేసిన ఆర్థిక వ్యయాన్ని, సాధించిన ఫలితాలను, రానున్న ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన వినియోగాన్ని, ఏర్పరచ దలచిన సాగు సదుపాయాలను వివరించడానికి ముందుగా చిన్నతరహా నీటి పారుదలకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన అంశాలను గూర్చి సంక్షిప్తంగా మనవి చేస్తాను.

దీర్ఘకాలికంగా అనావృష్టికి గురి అవుతున్న ప్రాంతాలకు ఇతర మెరక ప్రాంతాలకు సాగు సదుపాయాలను చిన్న తరహా నీటి పారుదల ద్వారామాత్రమే సమకూర్చగలమని గౌరవనీయ సభ్యులకు విదితమే. మెట్ట ప్రాంతాలలో చిన్న తరహా నీటి పారుదల సదుపాయాలను త్వరిత గతిని మెరుగు పరచడం ద్వారా మాత్రమే నీటి పారుదల ఉన్న ప్రాంతాలకు మెట్ట ప్రాంతాలకు మధ్య గల వ్యత్యాసాన్ని తొలగించ డానికి దోహదం చేకూరుతుంది. చిన్నతరహా నీటి పారుదల ద్వారా ఎక్కువ ప్రాంతాలకు సదుపాయం కలిగించడానికి వీలున్నది. ఇది కేవలం వ్యవసాయ ఉత్పత్తిని ఇనుమడింప చేయడమే కాకుండా ప్రాంతీయంగాను సాంఘికంగాను ఉన్న తేడాలను తొలగిస్తుంది ఆర్థిక దృష్ట్యా చూచినట్లయితే దీని ద్వారా ఫలితాలు సత్వరంగా చేకూరుతాయి. భారీ రిజర్వాయర్లు ఎంజగు భూములను సస్యశ్యామలం చేస్తాయి అయితే కొన్ని సందర్భాలలో పరిసర సంబంధమైన ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నది చిన్న తరహా నీటి పారుదల కార్యక్రమాల మూలంగా ఇటువంటి ఇబ్బందులు ఏర్పడవు.

చిన్నతరహా నీటి పారుదల రంగంలో ఈ రకమైన ప్రయోజనాలు ఉన్నప్పటికి మొత్తంమీద నీటి పారుదల రంగంలో ఈ రంగం 'బలహీన రంగం' గానే ఉంటున్నది. పెక్కు సంవత్సరాలక్రితం ఆశాజనకంగా ప్రారంభించిన అనేక పథకాలు నిధుల కొరత మూలంగా నిలిచిపోయి ఉన్నాయి. చిన్నతరహా నీటి పారుదల కార్యక్రమం క్రింద నాల్గవ ప్రణాళికా కాలంలో చేపట్టిన పథకాలలో పూర్తికాని పనుల కోసం రూ 7.5 కోట్లకు మించి అవసరం అవుతుంది. కాగా ప్రత్యేక కార్యక్రమాలక్రింద చేపట్టిన పథకాలపై ఖర్చు రూ 3 75 కోట్లు. దీన్నిబట్టి మిగిలిపోయిన పనులకు సంబంధించిన సమస్య ఎంత తీవ్రమైనదో విదిత మౌతుంది. ఆరు సూత్రాల పథకం క్రింద లభించే కేంద్ర సహాయం, అనావృష్టికి గురి అయ్యే ప్రాంతాల కార్యక్రమం క్రింద లభించే సహాయం మూలంగా వచ్చే నిధులు ఇప్పుడు క్రొత్త ఆశలను జనింపజేస్తున్నాయి. ఆరు సూత్రాల పథకం

క్రింద ప్రస్తుత సంవత్సరానికి చేసిన కేటాయింపు ప్రకారం లెక్కించినట్లయితే ఐదవ ప్రణాళికా కాలంలో మొత్తం వినియోగం రూ. 17 కోట్లు ఉండగలదని అంచనా వేయబడింది. అనావృష్టి గురి అయ్యే ప్రాంతాల కార్యక్రమం క్రింద ఐదవ ప్రణాళికా కాలంలో రూ 9 03 కోట్లు వినియోగించడానికి ప్రతిపాదించబడింది. సాధారణ ప్రణాళిక వినియోగానికి ఉద్దేశించిన రూ. 16 కోట్లకు అదనంగా ఈ మొత్తాలు ఉంటాయి. ఈ పెద్ద మొత్తాలను ప్రయోజనకరంగాను సకాలంలోనూ వినియోగించుకునేందుకు వీలగా ఎంకేనిక పరిపాలనా యంత్రాంగాన్ని ప్రభుత్వం పటిష్టవంతం చేస్తున్నది ఉదాహరణకు మిగిలిపోయిన పనులలోనహా 800కు పైగా పనులకు రూ. 14 కోట్ల వ్యయం అంచనా వేయబడింది ఆరు సూత్రాల పథకం సహాయం క్రింద ఈ పథకాలు ఆమోదించబడినాయి. ఈ పనలు ఐదవ ప్రణాళిక అంతం నాటికి పూర్తి కాగలవు

ఇప్పుడు ఖర్చుకు సంబంధించి వివరాలను సాధించిన ఫలితాలను మనవి చేస్తాను 1974-75 చిన్నతరహా నీటి పారుదలకు వార్షిక ప్రణాళిక పరిమితి రూ. 218.50 లక్షలుగా నిర్ణయించబడింది. ఈ మొత్తం తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి పథకం క్రింద కేటాయించిన రూ. 56.59 లక్షల మొత్తానికి, కేంద్ర సహాయక కార్యక్రమం క్రింద కేటాయించిన 331 66 లక్షల మొత్తానికి అది అదనంగా ఉంటుంది. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

I. సాధారణ ప్రణాళికా పథకములు :

| | | 1974-75 (రూ. లక్షలలో) |
|---|---|---|
| చిన్నతరహా నీటి పారుదల పథకములు | .... | 181.90 |
| ఆదివాసీ ప్రాంతాలలో చిన్నతరహా నీటి పారుదల పథకములు | .... | 10 00 |
| తోడిపోత సాగు పథకము | ... | 9.00 |
| గొట్టపు బావుల కార్యక్రమం | . | 18.50 |
| చిన్న తరహా నీటి పారుదల పథకాల పరిశీలన | ... | 54.00 |
| మొత్తం | ... | 218.50 |

II. ప్రత్యేక కేటాయింపులు :

| | | | |
|---|---|---|---|
| (i) | తెలంగాణా అభివృద్ధి కార్యక్రమం | ... | 56.59 |
| (ii) | ప్రత్యేక కేంద్ర సహాయం | | |
| | (ఎ) కోస్తా ఆంధ్ర | ... | 97.31 |
| | (బి) రాయలసీమ | ... | 67.54 |
| | (సి) తెలంగాణా | .... | 166.81 |
| | మొత్తం | ... | 331.67 |

అనావృష్టికి గురి అయ్యే ప్రాంతాల్లో ప్రజలు తరచు ఎదుర్కొనే కష్టాలను తొలగించి వారి పంటలను తరచు దెబ్బతినకుండా కాపాడుకోవడం కోసం అక్కడ నీటి పారుదల పనులు చేపట్టబడుతున్నాయి. భారత ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రత్యేక అనావృష్టి ప్రాంతాల కార్యక్రమం క్రింద చిన్న తరహా నీటి పారుదల పనులను అమలు పరచే విషయంలో ప్రత్యేక ప్రాధాన్యత చూపబడుతున్నది అనంతపురం. కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలలోను ప్రకాశం జిల్లాలోని మూడు తాలూకాలలోను, నల్లగొండ జిల్లాలోని ఒక తాలూకాలోను ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ ప్రాంతాల్లో చిన్న తరహా నీటి పారుదల పథకాలను అమలు జరపడం కోసం 1974-75లో రూ. 75.7 లక్షలు మొత్తం సమకూర్చబడింది.

1974 డిశెంబరు ఆఖరు నాటికి సాధారణ ప్రణాళిక క్రింద రూ. 145 36 లక్షలు, తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి పథకం క్రింద రూ. 30 59 లక్షలు, అనావృష్టి ప్రాంతాల కార్యక్రమం క్రింద రూ. 20 23 లక్షలు వ్యయముఅయింది. ఆగు సూత్రాల పథకం సహాయం క్రింద డిశెంబరు మధ్య భాగంలో నిధులు మొదటిసారి విడుదల అయ్యాయి. ఈ నెలాఖరుకు అయిన ఖర్చు దాదాపు రూ. 20 లక్షలు. ఖర్చు వివరాలు దిగువ చూపబడినాయి.

## 1974డిశెంబరు చివరి నాటికి అయిన వ్యయం

(రూ. లక్షలలో)

1. సాధారణ ప్రణాళికా కేటాయింపు :

| | | |
|---|---|---|
| మామూలు ప్రాంతాలలో చిన్న తరహా నీటి పారుదల పథకములు | .. | 101 00 |
| ఆదివాసీ ప్రాంతములో చిన్న తరహా నీటి పారుదల పథకములు | .... | 4 75 |
| తోడి పోతసాగు పథకములు | ... | 4 31 |
| గొట్టపు బావుల కార్యక్రమం | ... | 3 50 |
| చిన్న తరహా నీటి పారుదల పథకముల పరిశీలన | ... | 31 80 |
| మొత్తం | ... | 145 36 |

2. ప్రత్యేక అభివృద్ధి పథకములు; (రూ. లక్షలలో)

ఎ. తెలంగాణా అభివృద్ధి కార్యక్రమము 30.59

బి. అనావృష్టికి గురి అయ్యే ప్రాంతముల కార్యక్రమము :

| | | |
|---|---|---|
| అనంతపూరు | .... | 1.76 |
| కర్నూలు | ... | 0.58 |

| | | |
|---|---|---|
| కడప | ... | 11.48 |
| చిత్తూరు | ... | 2.07 |
| ప్రకాశం | ... | 3.59 |
| మహబూబ్‌నగరు | ... | 0.80 |
| నల్గొండ | ... | — |
| | మొత్తం | 20.28 |

సి. ఆరు సూత్రాల పథక సహాయం

| | | |
|---|---|---|
| కోస్తా ఆంధ్ర | ... | 10.59 |
| రాయలసీమ | .... | 2.52 |
| తెలంగాణా | ... | 6.69 |
| | మొత్తం | 19.80 |

పనుల కాలం యిప్పుడే ప్రారంభమయ్యింది. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి కేటాయింపులు పూర్తిగా వినియోగం కాగలవని గట్టిగా విశ్వసించబడుతున్నది.

24,000 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడానికి అదనంగా 1974-75 లో 38,000 ఎకరాలకు కొత్తగా నీటిపారుదల సౌకర్యాన్ని ఏర్పాటు చేయవచ్చునని ఆశించబడుతున్నది. 1974 జూన్ మాసానికి సుమారు 15,000 ఎకరాలు సాగు క్రిందకు వచ్చాయి. ప్రస్తుతమున్న సుమారు 18,000 ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడింది.

**1975-76 కు కార్యక్రమం :**

వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన సాధారణ ప్రణాళిక వ్యయం రూ.210 లక్షలు, దీనికి అదనంగా ప్రత్యేక కేంద్ర సహాయక కార్యక్రమం క్రింద రూ 361.66 లక్షలు ఆర్థిక వినియోగం సంకల్పించబడింది. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. సాధారణ ప్రణాళిక కేటాయింపు : (రూ. లక్షలలో)

| | | | |
|---|---|---|---|
| చిన్నతరహా నీటిపారుదల పథకాలు | | ... | 125.00 |
| ఆదివాసీ ప్రాంతాలలో చిన్నతరహా నీటిపారుదల పథకాలు | | ... | 10.00 |
| తోడి పోత సాగు పథకాలు | ... | ... | 10.00 |
| గొట్టపు బావుల కార్యక్రమాలు | ... | ... | 5.00 |
| చిన్నతరహా నీటి పారుదల పథకాల పరిశీలన | ... | ... | 60.00 |
| | | మొత్తం | 210.00 |

2. ప్రత్యేక కేంద్ర సహాయక కార్యక్రమాలు : (రూ. లక్షలలో)

| | | | | |
|---|---|---|---|---|
| కోస్తా ఆంధ్ర | ... | ... | ... | 99.48 |
| రాయలసీమ | ... | ... | ... | 75.84 |
| తెలంగాణా | ... | ... | ... | 136.89 |
| | | | మొత్తము... | 361.66 |

ఆదివాసీ ప్రాంతాలకు చేసిన కేటాయింపు రూ. 10 లక్షలు కోస్తా ఆంధ్రాలోని శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలు, తెలంగాణాలోని వరంగల్లు, ఖమ్మం, అదిలాబాదు జిల్లాలోని ఆదివాసీ ప్రాంతాలలో చిన్నతరహా నీటిపారుదల పథకాల అమలుకు ఈ మొత్తం ఉద్దేశించబడింది

చిన్నతరహా నీటిపారుదల కోసం అనావృష్టికి గురి అయ్యే ప్రాంతాల కార్యక్రమం క్రింద కేటాయింపును భారత ప్రభుత్వం ఇంకా తెలియజేయవలసి ఉన్నది.

ఈ మూడు పద్దుల క్రింద కేటాయింపులను వినియోగించుకుంటూ ప్రస్తుతమున్న సుమారు 55,000 ఎకరాల ఆయకట్టుకు ప్రయోజనం చేకూర్చడానికి, అదనంగా 1975 జూన్ నెలాఖరు నాటికి సుమారు 86,000 ఎకరాలకు క్రొత్తగా నీటిపారుదల సదుపాయం సంకల్పించబడుతున్నది వివరాలు దిగువ చూపబడినవి.

1975 జూన్ మాసాంతానికి చిన్నతరహా నీటి పథకాల క్రింద ఆశించినఫలితాలు

| | | క్రొత్తగా నీటిపారుదల క్రిందికివచ్చే ఎకరాలు | ప్రస్తుతమున్న ఆయకట్టలను స్థిరీకరించడం | మొత్తం |
|---|---|---|---|---|
| సాధారణ కార్యక్రమం | ... | 31,000 | 25,000 | 56,000 |
| అనావృష్టికి గురిఅయ్యే ప్రాంతాల కార్యక్రమం | ... | 9,000 | 1,000 | 10,000 |
| కేంద్ర సహాయక కార్యక్రమం | ... | 46 000 | 29,000 | 75,000 |
| మొత్తం | ... | 86,000 | 55 000 | 141,000 |

గొట్టపు బావుల కార్యక్రమం.

కేంద్ర భూగర్భ జలాల మండలి సహకారంతో రాష్ట్రప్రభుత్వం అన్వేషణాత్మకమైన డ్రిల్లింగు, పరిశోధన ద్వారా భూగర్భ జలాల గొట్టపు బావుల కార్యక్రమాన్ని చేపట్టింది ప్రస్తుతమున్న బావులు, గొట్టపు బావులు, బోరింగుబావులు వాటి నమూనా. నీటి దిగుబడి,ఉనికి, గొట్టపు బావులమధ్య దూరం,భూగర్భ జలాల రసాయనిక నాణ్యత తదితర అంశాలకు సంబంధించిన వివరాలు సేకరించబడగలవు. ఈ ఉద్దేశ్యంతో కృష్ణా,గోదావరి, డెల్టా ప్రాంతాలలోను,గుంటూరు కృష్ణా, నెల్లూరు, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలో ప్రక్కన ఉన్న మెరక ప్రాంతాలలోను 88 అన్వేషణాత్మక గొట్టపు బావుల నిర్మాణానికి సంబంధిచిన పైలెటు పథకానికి రూ. 57 లక్షల మొత్తం అంచనా ఖర్చును మంజూరు చేయడం జరిగింది. ఇప్పటికి నిర్మించిన 88 గొట్టపు బావులలో 41 గొట్టపు బావులు విజయవంతమైనాయి

శ్రీకాకుళం జిల్లాలో 10 అన్వేషణాత్మకమైన గొట్టపుబావులు, విశాఖపట్నం జిల్లాలో 10 అన్వేషణాత్మకమైన గొట్టపు బావులు మొత్తం 20 అన్వేషణాత్మకమైన బావుల నిర్మాణం కోసం మరో పథకం క్రింద రూ. 14.10 లక్షలు మంజూరు చేయబడింది. 1973 అక్టోబరు 1 వ తేదీన పని ప్రారంభమయింది. ఈ కార్యక్రమంపై 1974-75 లో అయిన ఖర్చు రూ. 17 లక్షలు. ఇందు నిమిత్తం 1975-76 కు రూ. 5 లక్షలు కేటాయించబడింది.

ముగింపు :

ఇంతకు ముందు మనవి చేసిన రీతిగా చిన్నతరహా నీటిపారుదల పథకాలను సకాలంలోను సక్రమంగాను, అమలుపరచడానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నది. ఈ లక్ష్యాన్ని సాధించే దృష్ట్యా పటిష్టపరచవలసియున్న ఒకటి రెండు రంగాలను గురించి ప్రస్తావించదలుస్తున్నాను. ఉన్నతమైన నీటిపారుదల ప్రాజెక్టును సక్రమంగా అమలుపరచేందుకు ముందుగా సక్రమరీతిలో దర్యాప్తు చేయడం అవసరమనే విషయంలో విభిన్న అభిప్రాయాలకు తావులేదు. దర్యాప్తు పనికి ఉన్నత విద్యార్హతలుగల సాంకేతిక నిపుణులు, తగిన అభిరుచిగల వారు కావలసి ఉన్నప్పటికిని ఇది చాలా సాధక బాధకాలతో కూడుకొన్న పని, నిర్వహణ శాఖలో పని చేసే ఇంజనీర్లకు లభించే సౌకర్యాలు, సదుపాయాలు వీరికి సమకూరకపోవచ్చును. అందుచేత ఈ ముఖ్యమైన పనికి ప్రతిభావంతులను ఆకర్షించే దృష్ట్యా వారికి తగు ప్రోత్సాహాన్ని కల్పించడం అవసరం.

నీటిపారుదలకు సంబంధించి గణాంకము వివరములను సేకరించి పరిశీలించి ప్రచురించడానికి కూడా అధిక శ్రద్ధ చూపవలసి ఉన్నది.

సర్వీసులో ఉన్న నీటిపారుదల శాఖ ఇంజనీర్లకు శిక్షణ ఇచ్చే సమస్య కూడా అత్యంత ప్రధానమైనట్టిది. నీటిపారుదల ఇంజనీరు ప్రాథమికంగా హైడ్రాలిక్స్ లోను, స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ లోను ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉండును. అయితే నీటిపారుదల లక్ష్యాలను సాధించడానికి అంటే భూమి నుండి గరిష్ఠ ఫలసాయము, పొందడానికి ఈ క్రింది విషయాలలో పరిజ్ఞానం అవసరం. నేలలో తేమ, పంటకు నీటికి ఉన్న సంబంధం. నీరు పెట్టడం. నీటి నిర్వహణ, ఎరువులను రసాయనిక ఎరువులను ఉపయోగించడం నీటి నిలువ, మురుగు పారుదల మొదలైన అంశాలు పని చేసేటప్పుడు మన ఇంజనీర్లు నిస్సందేహంగా ఈ ఆచరణాత్మకమైన పరిజ్ఞానాన్ని సముపార్జిస్తారు. అయితే ఇది సర్వీసులో ఉన్నవారికి క్రమబద్ధమైన శిక్షణ, పునశ్చరణ కోర్సులకు ప్రత్యామ్నాయంగా ఉండదు. దీనిని గురించి వెంటనే పరిశీలించడం అవసరం

పథకాల అమలుకు సంబంధించి మనం అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉంటుంది. భూసేకరణలో ఆటంకాలు, నిర్మాణానికి కావలసిన వస్తు సామాగ్రి కొరత, సామాగ్రి విడి భాగాల సేకరణలో జాప్యం-మొదలైన వాటిని ఇందుకు ఉదహరణగా పేర్కొనవచ్చును. ఈ సాధక బాధకాల మూలంగా జరిగే కాల

యాపనను తగ్గించడానికి తీసికొనదగు చర్యలు రూపొందించబడుతున్నాయి. పరిపాలనా సంబంధమైన జాప్యాలు. సరిగా ఆలోచించకపోవడం కూడా ఆ సందర్భాలలో జరుగుతుంది. అంచనాల మంజూరుకు వర్తించే ఆర్థిక పరిపాలక విధానాలను గురించి, అమలు దశను గురించి, శ్రద్ధగా సమీక్షించబడింది. 'పథకం రచనకు—దాని అమలుకు' మధ్య అడ్డంకు లేవీ ఏర్పడకుండా చూడటం కోసం సాధ్యమైన చర్యలన్నీ తీసుకోవడం జరుగుతున్నది.

ధన్యవాదాలు.

ఆనం వెంకటరెడ్డి,
చిన్నతరహా నీటిపారుదల శాఖ మంత్రి.